Introducing Re appearence of Jesus Christ by Djwhalakul

# Reappearance of Christ

## Reappearence of the Avatar

Dr . M . Sri Ramakrishna MSc, Ph.D.

# Reappearance of Christ

Dr . M . Sri Ramakrishna MSc, Ph.D.

www. missionrk.com

### మొదటి అధ్యాయము

# సంక్రమణ కాలము

# నాలుగు ముఖ్యమైన పరిణామాలు

ప్రకృతిలో యెప్పుడూ మూడు శక్తులు పనిచేస్తూ వుంటాయి. అవి ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి. ఖనిజ, వృక్ష, జంతు జగత్తులలో ప్రకృతి యొక్క ఇచ్ఛాశక్తియొక్క ప్రోద్బలమ్మీద సహజమైన క్రియాశక్తి, పరిణామక్రమము కొనసాగిస్తూ వుంటుంది. జంతువులలో జ్ఞానశక్తియొక్క ప్రాకట్యము జరుగుతూ వుంటుంది. ఉదా॥ గబ్బిలము అనేక తీగల మధ్య నుంచి యెగరటము. గుడ్లగూబ చీకట్లో శబ్దము ఆధారముగా ఆకులమాటున దాగిన ఆహారాన్ని పొందటము. చీమ మెదడు మన కంప్యూటర్ కన్నా గొప్పగా వుండటము. ఇవంతా జంతువులలో వుండే జ్ఞానశక్తికి వుదాహరణలు. మొదట్లో ప్రకృతియొక్క ఇచ్ఛాశక్తిని తెలుసుకోలేరు కనుక అది తెలిసికునేటందుకు ఇచ్ఛాశక్తికి, క్రియాశక్తికి మధ్య వారధిగా జ్ఞానశక్తి వుపయోగపడుతుంది. మానవజాతి యీ జ్ఞానశక్తిని ఒక విజ్ఞానముగా రూపొందించుకున్నది. అదే గురుపరంపర. వీరు మానవజాతికి మార్గదర్శకులైన రాజనీతిజ్ఞులు, వ్యాపారవేత్తలు, వైజ్ఞానికులు, కళాకారులు, సాహితీవేత్తలకు యీ విజ్ఞానాన్ని వాక్కుగా అందజేస్తారు. తద్వారా యీనాటి ఆధునిక సామాజిక అభివృద్ధి జరిగినది.

ఇచ్ఛాశక్తి దానినే వాక్‌శక్తి అనికూడా అంటారు. ఇది హిమాలయాలలోని శంబళ అనే శక్తి కేంద్రమునుండి వస్తుంది. దానినే

www. missionrk.com

నందనవనము అనికూడా అంటాము. ఈ శక్తి నాలుగు చేతనత్వస్థితుల ద్వారా పనిచేస్తుంది. ఆ నాలుగు చేతనత్వాలు 1. పర 2. పశ్యంతి 3. మధ్యమ 4. వైఖరి. అవి మనలోనూ వున్నాయి. పురాణాలలో యీ నాలుగు చేతనత్వాలని 'సనక, సనంద, సనత్సుజాత, సనత్కుమారులు' అంటారు. భాగవతాది పురాణాలలోకూడా యీ నలుగురు కుమారులు ఒకేసారి మాట్లాడినట్లు చెపుతారు. 'కూమారా ఊచుః' అంటే మనకి వినిపించే వైఖరీవాణి పర, పశ్యంతి, మధ్యమా వాణుల ద్వారా ఆవిర్భవిస్తుంది. ఆ నాలుగు వాక్కులయొక్క శక్తి కేంద్రము శంబళ. అది మన శరీరములో మస్తిష్కములో వుంటుంది. భారతవర్షములో హిమాలయాలలో వుంటుంది. మన సౌరకుటుంబములో సూర్యుడిలో వుంటుంది. మన సూర్యుడు యే 'మహాసూర్యుడు' చుట్టూ తిరుగుతున్నాడో ఆ కేంద్రములోకూడా యీ శంబళ వుంటుంది. ఈ కేంద్రాలు step down transformers లాగ high voltage ని low voltage కి తెస్తూవుంటాయి.

కొన్ని విశేష కారణాల వలన శంబళ యెప్పుడూ తిన్నగా మానవజాతితో యీనాటివఱకు సంబంధము పెట్టుకొనలేదు. ఏమి చేసినది? గురుపరంపరను తమకి మానవజాతికి మధ్యన వారధిగా వుంచింది. దీని వివరాలు థియోసాఫికల్ రచనలలో మఱియు పురాణాలలో దొరుకుతాయి.

దేశకాల పరిస్థితులకు అనుగుణ్యముగా శంబళశక్తిని గురుపరంపర రాజనీతిజ్ఞక్షేత్రములో అందజేస్తే ఆ రంగంలో మార్పులు వస్తాయి. వైజ్ఞానికక్షేత్రములో అందజేస్తే, వైజ్ఞానిక రంగంలో మార్పులు వస్తాయి. ఆధ్యాత్మికజగత్తులో అందజేస్తే క్రొత్తక్రొత్త మతాలు వస్తాయి. గురుపరంపర కేవలము ఆధ్యాత్మిక జగత్తులోనే పనిచేయదు. ఈ శంబళాశక్తి 7 శక్తులుగా లేక 7 కిరణములుగా మానవజాతికి

అందుతున్నది. మొదటికిరణము రాజనీతిని ప్రభావితము చేస్తుంది. రెండవ కిరణము ప్రజ్ఞను తద్వారా ప్రేమను పెంచుతుంది. మూడవకిరణము క్రియాశీలతను అన్ని రంగాలలోనూ పెంపొందింపజేస్తుంది. నాల్గవకిరణము సంతులనను, ఐదవకిరణము విజ్ఞానాన్ని, ఆఱవకిరణము భక్తి లేక ధనమును, ఏడవ కిరణము వ్యవస్థను పెంపొందింపజేస్తాయి. ఓ కార్లమార్క్సు దాస్‌కాపిటల్ రూపొందించటానికి పొందిన Intuition, హిట్లర్ పొందిన Intuition, గాంధీజీ పొందిన శక్తి యివన్నీకూడా శంబళాశక్తే. స్టాలిన్, ముస్సోలిన్ మొదలగు పేరుపొందిన మహామహులందఱుకూడా శంబళశక్తియొక్క మొదటి కిరణమునకు స్పందించినవారే. వీటిని కారణ శరీరములో వుత్పన్నమయ్యే భావాలుగా గుర్తించవచ్చు. హృదయము దీని కేంద్రము. ఇదే సాయితత్త్వము.

ఇదికాక విద్యావిధానపరముగా స్పందించిన వ్యక్తులుకూడా వున్నారు. Montessory School, How to change education లాంటివి. ఇవికాక యింకా పెద్దపెద్ద రచయితలు కాళిదాసు, షేక్‌స్పియర్, భవభూతి, బెర్నాడ్‌షా, అనీబిసెంట్, లెడ్‌బీటర్‌లాంటివాళ్ళు కూడా వున్నారు. నవలా రచయితలు తులసీదళము వ్రాసిన యండమూరి వీరేంద్రనాథ్, జయం వ్రాసిన మల్లాది వెంకటకృష్ణమూర్తి వీళ్ళంతా రెండవ కిరణ స్పందనకి లొంగినటువంటివాళ్ళు. They educate humanity. వీరి సాహిత్యము మనిషిలో ఒక విశేషమైన స్పందన తెస్తుంది. ఒక విశేషమైన శక్తిధార రచయితలని తనకు అనుగుణ్యంగా మల్చుకుంటోందని వాళ్ళకీ తెలియదు. **జంతూనాం నరజన్మ దుర్లభం.** శాస్త్రజ్ఞులైన న్యూటన్, ఐన్‌స్టీన్, ఫేరడే మొదలగువారు శంబళనుండి వచ్చిన ఐదవ కిరణానికి, వాళ్ళకి తెలియ కుండానే స్పందించి ఆ దేశకాల పరిస్థితులకి అనుగుణ్యమైన దానిని కని పెట్టారు. ఆ ప్రేరణని శంబళశక్తి అంటాము.

www. missionrk.com

మేడమ్‌క్యూరి రేడియో యాక్టివిటీని కనిపెట్టింది. ఒక్కసారి రేడియో యాక్టివిటీని కనిపెట్టిన తర్వాత దానిని అందఱూ వుపయోగించుకోవచ్చు. దానికి స్పందించటము తేలిక. ఎందుచేత? వైఖరీ జగత్తులోకి వచ్చేసింది గనుక. ఇటువంటి క్రియాకలాపాలకు గురుపరంపర వారధిగా పనిచేసింది, పనిచేస్తోందికూడా. దేనికి వారధిగా పనిచేస్తోంది? శంబళాశక్తికి (సంకల్ప శక్తికి), క్రియాశక్తికి మధ్య వారధిగా వున్నది. అంటే గురుపరంపర మానవులు చేయగలిగే క్రియకు దిశనిచ్చారు. అరవిందో చాల స్పష్టంగా ఆ శంబళ శక్తిని గమనించి, ఆ శక్తి యెటువంటి యుగాన్ని తీసుకురావాలని కోరుకుం టుందో, దానికి తగినట్లుగా జ్ఞానశక్తిని వుపయోగించుకుని యెలా పనిచేయాలి? అనేది చెప్పిన వాళ్ళలో మొదటివాడు. దానికి supramental descent అనే మాట వాడాడు.

కుండబద్దలుకొట్టి యీ మార్పులు, ఈవిధంగా చేస్తేనే వస్తాయి అని స్పష్టంగా చెప్పిన మహనీయుడు శ్రీరామశర్మ ఆచార్య. అలాగే ఇ.కె., శార్వరీ, బ్లావెట్స్కీ..... మొదలైనవారు శంబళశక్తికి సమర్పణ చేసుకున్న వారు. కనుక మిగతావాళ్ళకన్నా యెక్కువ స్పందించి మానవజాతికి యెక్కువ జ్ఞానాన్ని అందజేయగలగటమే కాకుండా ప్రణాళికను స్పష్టంగా చెప్పగలి గారు. మిగతా గురుపరంపరలో ఓ రైదాస్‌గానీ, మీరాబాయిగానీ, సంత్ జ్ఞానేశ్వర్‌గానీ, సక్కుబాయిగానీ, తులసీదాస్‌గానీ, పోతనగానీ... వీళ్ళందఱు భక్తి కిరణము- అనగా ఆఱవ కిరణానికి సంబంధించిన శంబళాశక్తికి స్పందించినవారు. ఆఱవ కిరణము అనగా విశ్వాసము- faith. భక్తి- Devotion.

శంబళాశక్తికి అనుగుణ్యంగా ఒక గురువు యిచ్చిన ప్రణాళికకు అనుగుణ్యంగా స్పందించే క్రియాశక్తి అభివృద్ధి చెందుతుంది. అది పెద్ద వ్యవస్థగా యేర్పడుతుంది. ఉదా॥ గాయత్రీ పరివార్, శిరిడీసాయి పరివార్,

సత్యసాయి సేవాసమితి. ఆ సంస్థలలో యివ్వబడే సాధనలు సాధకుల క్రియాశక్తి వారి గురువు తన జ్ఞానశక్తితో దింపుకున్న శంబళాశక్తికి అనుగుణ్యంగా వుంటుంది. రాజనీతిక రంగములో యీ శక్తి అనేక పార్టీలుగా బహిర్గతమౌతుంది. వ్యాపారరంగములో అనేక సంస్థలుగా రూపొందుతుంది. అలాగే మిగతా కిరణాలు వాటివాటి క్షేత్రములను ప్రభావితము చెయ్యటాన్ని గుర్తించవచ్చు.

గురుపరంపర ఇంతవఱకు తెర వెనకాతల పనిచేసింది. అక్బర్ 'దీన్– ఇ– ఇలాహి' అని పేరుపెట్టి ఏక మతస్థాపనకు కావలసిన బీజాలు వేసినప్పుడు, కబీర్‌దాస్ హిందువులు, ముస్లిములు కలవాలని చెప్పినప్పుడు, ఆ శంబళాశక్తి యొక్క కోరిక వీళ్ళ యొక్క వ్యక్తిత్వములో వడకట్టబడినట్లు అవుతుంది. అంటే శంబళాశక్తి యెవరి ద్వారా పనిచేస్తుందో వారి మానసిక స్థితి బట్టి కూడా మాటలు, చేతలు మారతాయి. 1934లో ఈ విషయాన్ని గురించి చెప్తూ--

The Externalisation of Hierarchy

లో జ్వాలాకూల్ మహర్షి ఇలా చెప్పారు.

There are 3 factors which have to be taken into account

ఈనాడు ప్రకృతిలో జరుగుతున్న యీ గందరగోళాలకి కారణము తెలియాలంటే మూడు సత్యాలు మీరు గుర్తుంచుకోవాలి.

మీనయుగము నుండి కుంభయుగానికి మార్పు.

1.This is a transition period between the <u>passing out of the Piscean Age,</u> with its emphasis upon authority and belief, and the <u>coming in of the Aquarian Age,</u> <u>with its emphasis upon individual understanding</u>

and direct knowledge.

1. మీనయుగము నుండి కుంభయుగంలోకి ప్రపంచము మారుతున్నది. ఏమిటి యిందులో ముఖ్యమైన మార్పు? ప్రతీవ్యక్తి యేవిషయాన్నైనా స్వతంత్రంగా అర్థము చేసికుంటాడు. ఒక గురువు చెప్పాడు గనుక వినాలి అనేది వుండదు. ఇది ముఖ్యమైన మార్పు. మిగతావన్నీ దీనిమీద ఆధారపడి వుంటాయి. కుంభరాశి స్వాతంత్ర్యానికి సంబంధించిన సంకేతాలు యిస్తుంది. అందుకే యీనాడందఱూ మర్యాదను యిచ్చి పుచ్చుకో (Give Respect and Take Respect) అని అంటున్నారు. ఈనాడు మనము అనేకచోట్ల మానవీయ అధికారులుగా, అగ్రజాతివాళ్ళు క్రింది జాతివాళ్ళతో యిష్టమొచ్చినట్లు మాట్లాడకూడదు అని అంటున్నారు. ఇది కుంభరాశికి స్పందించే మానవీయ చేతనత్వంలో వచ్చిన మార్పు.

ఇలా (sensitive) అవ్వమని శంబళాశక్తి చెప్పలేదు. శంబళాశక్తి యేమి చెప్తోంది? నువ్వు స్వతంత్ర్యంగా వుండు (be independent).

అలా అనేసరికల్లా రాజనీతిజ్ఞులు యేమి చేశారు? ప్రజాస్వామ్యము అన్నారు. దేశము స్వతంత్రముగా వుండాలే తప్ప ఒకే రాజు వుండకూడదన్నారు.

ఆర్థికవేత్తలు యెలా స్పందించారు? కమ్యూనిజమ్ పేరుతో స్పందించారు. కమ్యూనిజమ్‌లో – సంపాదించిన డబ్బు అందఱికీ చెందుతుంది అని అన్నారు.

సాహితీవేత్తలు యెలా స్పందించారు? అందఱూ చదువుకోవాలి. చదువు ఒకరి సొత్తేమి కాదు. అందఱికీ చదువుకునే హక్కు వున్నదని వాళ్ళు స్పందించారు.

www. missionrk.com

శాస్త్రవేత్తలు యెలా స్పందించారు? మనము ఒక్కసారి చరిత్రలో వెనక్కివెళ్ళి పరిశీలిస్తే పెద్దగా చదువుకోని వ్యక్తులు అనేక క్రొత్తక్రొత్త విషయాలు కనిపెట్టటము జరిగింది. ఉదా॥ ఫేరడే విద్యుచ్ఛక్తిని కనిపెట్టాడు. డాల్టన్ ఇంగ్లీష్ గ్రామర్ టీచర్. ఆయనకు సైన్స్ యేమీ రాదు. కానీ ఆయన డాల్టన్ థియరీ కనిపెట్టాడు. ఇక్కడ మనకేమర్థ మౌతోందంటే– క్రొత్తక్రొత్త విషయాలు కనిపెట్టాలంటే పెద్దపెద్ద చదువులు చదవాల్సిన అవసరము లేదు. ఆ మానసిక స్థితి వుంటే చాలు అని.

అలాగే ఆధ్యాత్మికవేత్తలు కూడా గాయత్రీ మంత్రమును అందఱూ చేసుకోవచ్చుని, తంత్రముకూడా అందఱు చెయ్యవచ్చుని చెప్పారు.

ఎందుకు యిదంతా చెప్తున్నాను? శంబలాశక్తికి స్పందించటము మొదలెడితే రాజనీతిజ్ఞులు ఒకలా స్పందిస్తే, సాహితీవేత్తలు ఒకలా స్పందిస్తే, విద్యావేత్తలు యింకోలా స్పందిస్తారు. కానీ వాళ్ళ స్పందన యొక్క ముఖ్య ఉద్దేశ్యము యేమిటంటే స్వతంత్రము కావాలి, అందఱికీ అన్నీ రావాలి అని. మీనరాశిలో ఒకడికే అధికారము వుంటుంది, వాడ్నిబట్టి మిగతావాళ్ళు పనిచేసుకోవాలి. కానీ కుంభయుగంలో అందఱికి అన్నిరకాలుగా స్వతంత్ర ముంటుంది.

అందుచేత యీ సంధికాలంలో వ్యవస్థ మొత్తము అధికార భేషజం వైపు నుండి స్వాతంత్ర్యము వైపుకి మారటమువల్ల గందరగోళాలు వస్తున్నాయి. ఆధ్యాత్మిక జగత్తులో వచ్చిన అతి పెద్ద మార్పు యేంటంటే భౌతికమైన గురువు చెప్పినట్లు కాదు, నీలో వున్న గురువు చెప్పినట్లు చెయ్యి అనేది. సాధకులకి, మనుష్యులకి ఆ మార్పు అర్థమవ్వటంలేదు. మీరు చెప్పండి మేం చేస్తా మంటారు. కానీ గురువు యెప్పుడూ చెప్పడు. గురువు లక్ష్యము యేమిటో చెప్తాడు, యేమి చెయ్యాలో చెప్తాడు. దాన్నిబట్టి ఎలా

www. missionrk.com

వెళ్ళాలో నువ్వే నిర్ణయించుకోవాలి. అదీ స్వాతంత్ర్యము అంటే. ఇదివరకైతే యీ సాధన చేసుకో, ఆ సాధన చేసుకో అని గురువే చెప్పేవాడు. కానీ యిప్పుడు నువ్వు యే సాధన చేసుకోవాలో కూడా చెప్పడు. నీకు యే సాధన నచ్చితే ఆ సాధన చేసుకో. ఎంతసేపు కావాలంటే అంతసేపు చేసుకో. ఈ యుగసంధి కాలంలో వున్న స్వాతంత్ర్యము అదే.

అందువల్లనే యీనాడు అనేకమంది గురువులు అనేక సిద్ధాంతాలను, అనేకవిధమైన సాధనా విధానాలను యెలాంటి రహస్యము లేకుండా అందరికీ అందిస్తున్నారు. ఈ మార్పువల్ల అధికార మున్నవాడు చెప్పిన మాటను మాత్రమే వినేటటువంటి ఆధ్యాత్మిక భూమిక వున్న భారతవర్షము యీ మార్పును అర్థము చేసుకోలేక సర్వనాశమైపోయింది.

గురుపరంపర యెప్పుడూ వుంటుంది. శంబళలో వున్న గురువులు యేమి చెయ్యాలో చెప్పేవాళ్ళు, భారతభూమిలో వున్నవాళ్ళు అది చేసేసేవాళ్ళు. గురువులు చెప్పినట్లు చేస్తే అభివృద్ధికాక మఱేమౌతుంది. అందుచేత ఆనాడు భారతవర్షము రత్నగర్భ అయిపోయింది. కానీ యీ యుగముయొక్క ఒక లక్షణము యిప్పుడు గుర్తుంచుకోవాలి. ఏంటది?

గురువుల ఆదేశాన్ని అర్థము చేసికొని నువ్వు స్వతంత్రంగా ఆచరించాలే తప్ప, గురువు చెప్పాడు గనుక చేస్తాననకూడదు.

ఈ మార్పు చాల ముఖ్యమైనది. జ్వాలాకూల్‌మహర్షి 'నేను చెప్తున్నాను గనుక నువ్వు చెయ్యకు, ఇది మంచిది, తర్కానికి సరిపోతున్నది అని నీవు అనుకుంటే చెయ్యి' అన్నాడు. ఈవిధంగా చెప్పటము 5000 సంవత్సరాల క్రిందటనుండే మొదలైంది. ఎందుచేతనంటే మార్పు రాక ముందే, గురువులు ఆ మార్పుకు తగిన వాతావరణము తయారుచేసు కుంటారు. కంప్యూటర్ తరగతులు మొదలవ్వకముందే అన్ని కళాశాలల్లో

కంప్యూటర్స్ వచ్చేస్తాయి, ఉపాధ్యాయులు వచ్చేస్తారు, పాఠ్యాంశము తయారవుతుంది.

అందుకే 'కృష్ణం వందే జగద్గురుం' అనేది. భగవద్గీతలో 'కరిష్యే వచనం తవ'(నీవు చెప్పిందే నేను ఆచరిస్తాను) అని అర్జునుడంటే కాదు 'యథేచ్ఛసి తథాకురు' అన్నాడు శ్రీకృష్ణుడు. అంటే నేను చెప్పినది చేస్తాననకు, నీకు యేది నచ్చితే అది చెయ్యి. నేను మాత్రము తటస్థంగా వుంటాను. ఏది మంచిదో నేను చెప్తానుగానీ, నువ్వు చేసితీరాలి అని మాత్రము అనను అన్నాడు శ్రీకృష్ణుడు.

'నాకు మీ పని చేయటానికి కావల్సిన శక్తి ఇవ్వు' అని చాలామంది గురువులను అడుక్కుంటారు. కానీ ఆయన యివ్వలేడు. పాత్రత వుంటే దానికి తగిన పనులు చేస్తే వనరులు అవే వస్తాయి. ఆ మార్పు మనకు అర్థము కావాలి. నువ్వు గనుక మారదల్చుకుంటే కచ్చితంగా మారవచ్చు. కానీ నీవు కోరే మార్పుకు అనుగుణ్యంగా నీ ఆచరణ వుండాలి. గురువుకు సమర్పణ చేసుకున్నాను కానీ నాకు యిది కావాలి అని అనకూడదు.

## 2. అన్నమయ పొర తొలగుట - దివ్య శక్తుల ఆవిర్భావము :-

2. The world war marked a climax in the history of mankind, and its subjective effect was far more potent than hitherto been grasped. Through the power of prolonged sound, and through the intense emotional strain of the entire planetary populace, the web of etheric matter which separates the physical and astral planes was rent or torn asunder

AND THE AMAZING PROCESS OF UNIFYING THE TWO WORLDS OF THE PHYSICAL PLANE LIVING AND OF ASTRAL PLANE EXPERIENCE WAS

www. missionrk.com

BEGUN AND IS SLOWLY GOING ON.

భౌతిక జగత్తులో జీవించటము, సూక్ష్మ జగత్తులో అనుభూతి చెందటము అనే మార్పు ప్రపంచ యుద్ధాల వల్ల వచ్చింది. దేన్ని వుపయోగించుకొని అంటే ధ్వనిని వుపయోగించుకొని. దీర్ఘకాలీన శబ్దకాలుష్యమువల్ల తీవ్రమైన మానసిక ఒత్తిడి(స్ట్రెస్ అండ్ స్ట్రెయిన్) వల్ల పృథ్వి మఱియు మానవుల అన్నమయపొర (etheric web) చిరిగిపోతోంది. మన ప్రాణమయకోశానికి, అన్నమయకోశానికి మధ్య అన్నమయద్రవ్యంతో తయారైన సన్నని పొర వున్నది. అదే అన్నమయపొర. ఆ పొర లేకపోతే మన సూక్ష్మ శరీరముయొక్క దివ్యదృష్టి, దివ్యశ్రవణము... అన్నీ పనిచేయటము మొదలెడతాయి. కానీ యిప్పుడు పనిచేస్తే యెంత గందరగోళము జరుగుతుందో చూసుకోండి. ఆ పొర వల్లే మన సూక్ష్మ యింద్రియాలు పనిచేయటము లేదు.

ఉదాహరణకు నీ స్నేహితుడున్నాడు. వాడేదో నీ మేలుకోరి చెప్తున్నాను- నువ్వు యీ పనిచెయ్యి బాబు, నీకీ లాభాలొస్తాయి అని నోటితో చెప్తున్నాడు. అయితే లోపల నువ్వు నష్టపోవాలని కోరుకుంటున్నాడు. కానీ యిదంతా నిన్ను మోసము చెయ్యటానికి చెప్తున్నా డనేది నీ సూక్ష్మదృష్టికి తెలుస్తుంది. అప్పుడు నీ పరిస్థితి యెలా వుంటుంది? నీవు ఆ స్నేహితుడితో యెలా ప్రవర్తిస్తావు? అది తెలిసినా నీవు మామూలుగా వుండగల్గినప్పుడే నీకా శక్తులొస్తాయి. ఎందుచేతంటే వాక్‌శక్తి ద్వారా యేమి జరుగుతుందో అది జరగనిచ్చే మానసిక స్థితి తెచ్చుకోవాలి. నీట ముంచినా, పాల ముంచినా నీదే భారము- అని నోటితో అనటము కాదు, మనస్ఫూర్తిగా అనగల్గాలి. Nature is always right అనుకోవాలి. ప్రకృతిలో జరిగే మార్పులు వైజ్ఞానికంగా త్వరితగతిలో జరగాలి అనుకుంటే, పరిణామక్రమంలో తొందరగా మనము ముందుకు దూసుకుపోవాలి అనుకుంటే ప్రస్తుత యుగసంధిలో మానవజాతి

www. missionrk.com

మూడు స్పష్టమైన పరిస్థితులు యేర్పరచటానికి నీవు ప్రయత్నము చేయాలి. అవి –

1. The age of understanding - **పరస్పర అవగాహన ః-**

ఏంటా అవగాహన? (Nature is always right) ప్రకృతి యెప్పుడు సరిగ్గానే చెపుతుందని అనుకోవాలి. మీకు మేలు జరిగినా, చికాకులు వచ్చినా, ఆనందంగా వున్నా, బాధగా వున్నా అది మీ మంచికోసమే జరుగుతుంది, యితరులవల్ల మీకు బాధలు రావటము లేదు. ఒకవేళ వచ్చినా ఆ బాధ యెందువల్ల వచ్చిందో మీరు అవగాహన చేసుకోవాలి. మీ వున్నతికి ఆ పరిస్థితులు యెలా తోడ్పడతాయో తెలుసుకోవాలి.

2. The age of brotherhood – **సౌభ్రాతృత్వము ః–**

చాల ఆధ్యాత్మిక సంస్థలలో ఆడవాళ్ళని అక్కా అని, మగవాళ్ళని అన్నా అని పిలుస్తూంటారు. నక్సలైట్స్ కూడా అలానే పిల్చుకుంటారు. అంటే యేమిటి? ఒక లక్ష్యముకోసం మేమందఱము కలిసి అన్నదమ్ముల వలే పని చేస్తున్నామనే భావన వచ్చేసింది. కానీ యే సంస్థలోనూ యింకా లక్ష్యశుద్ధి రాలేదు. ప్రభావము వచ్చిన తరువాత లక్ష్యశుద్ధి రావటము యెంతసేపు. లక్ష్యము మార్చుకోవటము పెద్ద కష్టంకాదు. కానీ అన్నదమ్ములలాగా ప్రవర్తించగల్గటము కష్టము. అదీ వచ్చేస్తోందికదా! మనకి బాహ్యజగత్తులో కనిపిస్తున్న నక్సలైట్స్, కమ్యూనిష్ట్స్, ఆధ్యాత్మిక సంస్థలలో కనిపించే యీ అక్కలు అన్నలు అందఱూ మానవజాతి సౌభ్రాతృత్వము కోసము పనిచేస్తున్నారు.

3. The age of illumination – **ప్రజ్ఞ ః-**

అనగా అర్థము చేసికోవడము. ఏది జరిగినా యిది యెందుకు

జరుగుతున్నది? ఎలా జరుగుతున్నదని- అర్థము చేసుకోవటమే ప్రజ్ఞ. ఇదంతా ధనాత్మకమైన స్పందన, యెక్కడైతే ధనాత్మకమైన స్పందన వుంటుందో, అక్కడ ఋణాత్మకతకూడా వుంటుంది. It will also bring about psychic reaction. ఈ శంబళాశక్తికి పై మూడు విధానాలు ధనాత్మక స్పందనైతే, దానికి విరుద్ధంగా 1) నా కష్టాలకి కారణము యితరులు, 2) అన్నదమ్ముల, అక్కాచెళ్ళెళ్ళ మధ్య విద్వేషాలు, 3) పరిణామక్రమము మనలను యెక్కడికి తీసుకుపోతుందో తెలియకపోవుట. అంటే స్వార్థము పెరుగుట- ఇవంతా ఋనాత్మక స్పందనలు.

శంబళాశక్తిధారలు, ఇదివరకు గురువుల ద్వారా అత్యంత సరళతచెంది మానవజాతికి లభించేవి. ఇప్పుడు గురువులు, శంబళాశక్తికి మానవజాతి సూటిగా యెలా స్పందిస్తుందో చూస్తున్నారు. ఎందుకు వాళ్ళలా చూస్తున్నారు. వాళ్ళు సర్వజ్ఞులు కనుక, వాళ్ళకి తెలుసు మానవజాతి సరిగ్గానే స్పందిస్తున్నదని. కాకపోతే యిది సంధికాలముకనుక గందరగోళమవుతున్నది.

స్వాతంత్ర్యము వచ్చింది కనుక విచ్చలవిడితనము వచ్చింది. హిప్పీల తెగ, సినిమాలు, గుండాలు, మాఫియాలు యివంతా శంబళాశక్తే. శంబళాశక్తి అంటే సంకల్పశక్తి. ఈ సంకల్పశక్తి యొక్క దురుపయోగము వల్ల యీ వర్గాలు అభివృద్ధి చెందాయి. 'మాఫియా' రాజ్యాలనే నియంత్రణ చేస్తోంది. పేరుకు యెవరో ఒకరు మంత్రిగా వుంటారుగానీ అసలు నియంత్రించేవాడు యెక్కడో వుంటాడు. వీళ్ళందటినీ డబ్బులిచ్చి కొనుక్కుంటారని యీనాడు చాలామందికి తెలుసు. పాపం తప్పు వాళ్ళదీ కాదు. మానవజాతిలో యీవిధంగా ప్రవర్తిస్తున్న మాఫియా Don కూడా ఈ శంబళాశక్తికి తనదైన రీతిలో స్పందిస్తున్నాడు. వాళ్ళ శరీరాలలో పవిత్రత లేదు. దానివల్ల ఋణాత్మక స్పందనలు వస్తున్నాయి, వీటిని మానవజాతి

అనుభవించక తప్పదు. సవ్యమైన మార్గంలో మానవుడు వెళ్ళాలంటే యీ మూడు విషయాలను పూర్తి అవగాహనతో ఆచరించాలి.

**a)** understanding – ముందు పరిస్థితులు ఎప్పుడు సరైనవే అనే విషయాన్ని అవగాహన చేసుకోవటం.

**b)** brotherhood – సౌభ్రాతృత్వము.

**c)** illumination – ప్రకాశము, కాంతి, ప్రజ్ఞ – అంటే పై రెండూ ఎలా ఉపయోగపడతాయో తెలుసుకోవటం.

ఈ మూడు లక్షణాలు అభివృద్ధి చేసుకుంటే మానవజాతి శంభాలాశక్తి బాగా ఉపయోగపడుతుంది. మామూలు అలవాట్లనే వదులుకోలేకపోతున్నాము మనం. ఏంటవి? త్రాగుడు, సిగిరెట్ మొదలగునవి. అవి మనం శరీరంలో తెచ్చిపెట్టుకున్న బలహీనతలు. విద్యుచ్ఛక్తి ప్రవహిస్తునప్పుడు ఎక్కడైనా బలహీన బిందువు ఉంటే ఫ్యూజ్ ఎగిరిపోతుంది. అలానే మన శరీరములోనూ జరుగుతుంది. అందుచేత ఏంచేసుకోవాలి? మన శరీరం లోని బలహీనతలను దూరం చేసుకోవాలి. ఎలా? ఎలాగంటే క్రమంతప్పకుండా యోగాసనాలు, ప్రాణాయామాలు నిత్యమూ చేసుకోవాలి. చేసుకోకపోతే ఏమౌతుంది? శంభాలాశక్తి ఫ్యూజ్ ఎగరగొడుతుంది. మానవుడు శంభాలా శక్తికి స్పందిస్తూ సరైన దారిలో ఉన్నాడనటానికి పెద్ద నిరూపణ ఏమిటంటే ఆసన ప్రాణాయామాల మీద ఈనాడున్న విశేషమైన ఆకర్షణ. అది ఒక మంచి లక్షణం.

**గురుపరంపర ఏం చెయ్యబోతున్నది?ః-**

3. It has been known for a long time by the mystics of religions and by esoteric students everywhere, that certain members of the plan-

www. missionrk.com

etary hierarchy are approaching closer to earth. Some of Them are also preparing to break Their long silence and may appear later among men.

చాల ముఖ్యమైన మూడవ విషయము యేమిటంటే – చాలాకాలము తరువాత – భూగ్రహాన్ని నియామకము చేసే గురుపరంపర తమ మౌనాన్ని విడనాడబోతున్నది. అంతేకాక మేము భౌతిక శరీరాలతో మీ మధ్యకొస్తున్నా మంటున్నారు. ఇది మనకి చాల ముఖ్యము. ఈ పుస్తకము చదువుతున్న వాళ్ళకి యింకా ముఖ్యము.

పరిస్థితులపట్ల యీ అవగాహన వుండాలి, విశ్వభ్రాతృత్వము వుండాలి. ప్రఖరప్రజ్ఞ వుండాలి. కుంభరాశి వస్తుంది గనుక అందఱూ స్వతంత్రంగా, సరిగ్గా బ్రతకాలి. ఇదంతా అందఱికీ తెలిసినదే. కానీ చాలామందికి తెలియనిది, తెలిసినా నమ్మలేనిదేంటంటే ఋషిపరంపర తమ మౌనాన్ని వీడబోతున్నది. అందులో కొంతమంది వ్యక్తులు భూమికి చాల దగ్గఱికి వచ్చేశారు. మనము చెయ్యి అందిస్తే చాలు వాళ్ళు అందుకుంటారు అని.

భాగవతంలో కూడా రాబోయే కాలంలో –దేవాపి, మరు– అనే యిద్దఱు వ్యక్తులు హిమాలయాలనుండి భారతావనికి కావల్సిన సహాయము చేయటానికి వస్తారు అని చెప్పబడివున్నది.

ఈ యిద్దఱు గురువులమీద ఆధారపడి అభివృద్ధి చెందిన సంస్థ–– థియోసాఫికల్ సొసైటి, ఆ థియోసాఫికల్ సొసైటి ప్రేరణ పొందిన అనేక సంస్థలు గురుపరంపర వునికిని ప్రపంచానికి చాటి చెప్పాయి. అతి త్వరలో గురువులే మానవ శరీరధారులుగా భూమి మీద అవతరిస్తారు, మన మధ్య తిరుగుతారు కూడా. ధునీవాలా దాదా, శిరిడిసాయి, సి.వి.వి., సత్యసాయి, అరవిందో, శ్రీరామకృష్ణ పరమహంస, వీళ్ళందఱూ మన మధ్యన

www. missionrk.com
తిరుగుతూనే వున్నారు కదా! 'వీళ్ళ ద్వారానే ఆ సంకల్పశక్తియొక్క మార్గదర్శనము మానవజాతికి లభిస్తున్నది గనుక, వీళ్ళు చెప్పిన దారిలో వెళితేనే లాభము' అని మనము స్వయంగా నిర్ణయించుకోవాలి.

**4. ఖగోళ శక్తిధారలు :-**

4. It might be added also that certain astrological relationships between the constellations are releasing <u>new types of force</u> which are playing through our solar system and on to our planet and thereby making possible developments hitherto frustrated in expression, and bringing about the demonstration of latent powers and the manifestation of new knowledge.

ఇంకా యేమి జరుగుతుందంటే ఖగోళంలో నక్షత్రాల మధ్య కొన్ని విచిత్ర శక్తుల వినిమయము జరుగుతోంది. ఆ వినిమయమువల్ల ఆ శక్తిధారలు సూర్యుడికి, దాన్నుండి భూమి మీదకు వస్తున్నాయి. వీటివల్ల యీనాడు నిరాశ కలిగించే దిక్కు తోచని పరిస్థితులకు స్పష్టమైన మార్గము గోచరిస్తుంది. ఈ బ్రహ్మాండీయ శక్తిధారలు స్వార్థము నుండి పరమార్థము వైపు, అవ్యవస్థ నుండి సువ్యవస్థ వైపు ముందుకు నడిపిస్తాయి. ఈ శక్తిధారలతో తిన్నగా సంబంధము పెట్టుకొని పనిచేసిన వ్యక్తులలో చాల మహత్వపూర్ణమైన వ్యక్తి సి.వి.వి.. తమాషా యేంటంటే ఆయన పుట్టింది కుంభరాశిలోనే. ఆయనెప్పుడూ కుంభయుగ దృష్టికోణము కలిగివుండేవారు (Aquarian angle). ఆయన పుట్టిన ఊరుకూడా కుంభకోణము.

కుంభయుగము యెలాంటి మార్పు తెస్తుందో తెలిసుకోవటానికి నేను మిమ్మల్ని రెండు శాస్త్రాలు నేర్చుకోమన్నాను. ఒకటి జ్యోతిష్యము, రెండవది హోమియోపతి. హోమియోపతిని దేనికి వుపయోగించుకుం

www. missionrk.com

టాము? పదార్థములో దాగివున్న శక్తులని బయటికితీసి రోగనివారణకి చేసేందుకు వుపయోగించుకుంటున్నాము. దాన్ని పొటెన్సీ అంటున్నాము. రేపు యీ జ్యోతిష్యశాస్త్రమ్మీద అవగాహన పెరిగినటువంటి వాళ్ళు హోమియోపతిని దేనికైనా వుపయోగించుకోవచ్చు.

ఇటు గురుపరంపరకి, అటు మానవజాతికి కూడా ప్రస్తుతము ఒక పెద్ద సమస్య తలెత్తి వున్నది. అది మానవజాతే పరిష్కరించుకోవాలి. గురువులు దానికి సహాయపడలేరు. ఏంటా సమస్య అంటే (increase in crime rate) – నేరాలు చేసే మార్గంలో వెళ్ళే వ్యక్తుల సంఖ్య పెరగటము. తప్పు చేసే వాళ్ళ సంఖ్య (crime rate) పెరగటమే కాదు, ఆలోచించకూడని ఆలోచనలు బుఱ్ఱలోకి వచ్చినా తప్పే. తప్పు చేసిన వ్యక్తి మీద ఱాయి విసరబోతే క్రీస్తు యేమి చెప్పాడు. మీలో తప్పు చేయని వారెవరున్నారో వారు ఱాయి విసరండి అన్నాడు. క్రీస్తు చెప్పాడు కనుక, వాళ్ళు నిజాయితీపరులు కనుక యెవ్వఱు ఱాయి విసర్లేదు. ఆలోచించకూడని ఆలోచన రావటమే తప్పు అనే మానసిక స్థితికి వచ్చిన తరువాత అసలు ఆలోచనలను రాకుండా పూర్తిగా నియంత్రించే స్థితిని ప్రాణాయామము అంటాము. అంటే మనకి నచ్చిన ఆలోచనే వస్తుంది తప్ప అసలు మనకు నచ్చని ఆలోచన రానేరాదు. కానీ నేడు తప్పు మార్గంలో ఆలోచించే వ్యక్తుల సంఖ్య(increase in crime rate) పెరుగుతోంది, తప్పుడు పనులు చేసేవాళ్ళే కాదు, తప్పుడు ఆలోచనలు చేసేవాళ్ళు కూడా నేరస్తులే. వారి సంఖ్య పెరుగుతోంది.

But there is no denying of the fact that great and frequently devastating forces have been let loose upon the earth, and that the effect is a cause of grave concern to all the Masters, Their disciples and workers.

www. missionrk.com

ఈనాడు ప్రమాదకరమైన భీషణ శక్తిధారలు భూమ్మీదకు విడుదల అవుతున్నాయి. ఇవి గురువులకు, వారి శిష్యులము కావాలనుకుని పనిచేసే వారికి ఒక సవాల్. ఈ ప్రచండ శక్తిధారలు భౌతిక జగత్తును ఏమీ చేయటం లేదు. వ్యక్తుల ఆలోచనా విధానముమీద తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. భౌతిక ప్రభావాలను గుర్తించగలిగే వారికీ భయంకర పరిస్థితి అర్థం కాదు. దానికి స్పందించగల్గితేనే కుంభయుగంలోకి ప్రవేశం లభిస్తుంది. దీనినే పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్యగారు 'విచారక్రాంతి అభియానము' అని అన్నారు.

మానవజాతిని బాధిస్తున్న అతి పెద్ద ప్రమాదము ఏమిటంటే– విపరీత ఆలోచనలు చేయటం. ఆలోచనలలో విచారక్రాంతి (Thought revolution) అనే మాట వాడిన ఏకైక వ్యక్తి శ్రీరామశర్మ ఆచార్య గురుదేవులు. దాన్నిబట్టి ఆయన ఏ గురు పరంపరో, ఎక్కడినుంచి వచ్చారో మనం అర్థము చేసుకోవచ్చు. మిగతా వాళ్ళందరూ కూడా ఈ విషయాల్ని చెప్పారు కానీ, అసలు ఆలోచనలలోనే క్రాంతి రావాలి అనే మాట ఎవ్వరూ వాడలేదు. దీనికంతటికి కారణమేంటి?

The difficulty can, in the main, be traced back to the over stimulation and undue strain placed upon the mechanism of the body to respond to their environment

వాతావరణానికి సరిగా స్పందించలేకపోవటం వల్ల వ్యక్తులు విపరీతంగా (Over strain ) అలసిపోతున్నారు. ఇప్పుడు ఇక్కడ కూర్చున్నాము. టి.వి.లో సినిమా వస్తూవుంటుంది, బయట కార్ హారన్ వినిపిస్తూవుంటుంది. దేనికి స్పందించాలి. శరీరం అన్నిటికి స్పందిస్తూ ఉంటుంది. కానీ నువ్వు నీకు నచ్చిన దానికి స్పందిస్తావు. డయాబిటిస్, బి.పి., క్యాన్సర్, ఎయిడ్స్ రాబోయే క్రొత్త రోగం ఎయిక్స్ ఇవన్నీ కూడా

(Over stimulation) అతిగా స్పందించటం వల్ల వచ్చే రోగాలు. రాత్రి సూర్యాస్తమయం అయిపోతే, వెలుతురు లేకపోతే నువ్వు హాయిగా పడుకుంటావు. కరెంట్ వచ్చింది. దీపాలు వెలిగాయి, క్లబ్‌కి వెళతావు, సినిమాలకి వెళతావు. ఒకవేళ నువ్వు పడుకోవాలన్నా దీపము వెలుగుతూ వుంటుంది. కాబట్టి పడుకోలేవు.

కాంతి వుంటే –కాంతికి స్పందించే పిట్యూటరిగ్రంధి ఆజ్ఞాచక్రంలో నుండి వచ్చే స్రావాలు ఆగిపోతాయి. నిద్రపట్టడానికి వుపయోగపడే మెలానిన్ అనే స్రావము చీకటిలో మాత్రమే స్రవిస్తుంది. నువ్వు దీపము వెలిగించావు కనుక అది స్రవించదు. దానితో రకరకాలైన సమస్యలు వస్తున్నాయి. దీనికి పరిష్కారము యేమిటంటే అవగాహన (understanding). అంటే దీనివలన యీ సమస్యలొస్తున్నాయని అర్థము చేసికోవటము. అదే నివారణోపాయాలను తెలుపుతుంది.

But the inflow of this energy has brought many thousands of people into a new and deeper spiritual realization. It has opened a door through which many will pass before long and take their second initiation. Always many are called and a few are chosen. This is the occult law.

ఈ బ్రహ్మాండీయ శక్తిధారలు లక్షలాదిమందిని ఆధ్యాత్మిక మార్గంలోకి తీసుకొచ్చాయి. ఆధ్యాత్మిక నియమమేటంటే చాలామందికి అవకాశము వస్తుంది కానీ చాల తక్కువమంది దాన్ని వుపయోగించుకుంటారు. అందుచేత చాలామంది స్పందిస్తున్నాకూడా కొద్దిమంది మాత్రమే దాన్ని వుపయోగించుకోగల్గుతారు. వారిలో చాలామంది రెండవ దీక్ష తీసుకునే స్థాయికి వచ్చేస్తారు. ఈ విషయాలు జ్వాలాకూల్ మహర్షి ద్వారా 1934లోనే చెప్పబడ్డాయి. ఆ తరువాత

చనిపోయిన వాళ్ళే కదా యిప్పుడు పుట్టారు. 1934 తరువాత పుట్టినటువంటి ప్రతీ వ్యక్తి రెండవ దీక్షకి సిద్ధమై పోయాడని అర్థము. గురుపరంపర ముఖ్యంగా దీక్షా విజ్ఞానము అందించటానికి పనిచేస్తోంది. ఇప్పుడున్న వాళ్ళందఱికి కూడా కచ్చితంగా రెండవ దీక్ష అయిపోయి వుండాలి!!

ఉపాధ్యాయుడు యింతకుముందు చెప్పిన పాఠాన్నే తిరిగి చెప్పాలంటే మళ్ళీ చదువుకోవాలి. ఎటొచ్చి మొట్టమొదట చదువుతున్న విద్యార్థిలాగా గంటలు గంటలు చదివి బుఱ్ఱబద్దలు కొట్టుకోనక్కర్లేదు. కానీ మళ్ళీ చదవాలి లేకపోతే చెప్పలేడు. అలాగే ఆధ్యాత్మికజగత్తులో కూడా ప్రతి జన్మలోనూ అన్ని దీక్షలూ తీసుకుంటూనే వుండాలి. ప్రతి జన్మలోనూ యిదివరకటి జన్మలలో తీసుకున్న దీక్షలు త్వరగా జ్ఞప్తికి వస్తాయి.

తల్లికి దీక్షా విజ్ఞానంలో స్పష్టమైన అవగాహనుంటే– గర్భస్థ శిశివు పుట్టకముందే జన్మించబోయే శిశువు యిదివఱకు జన్మలో యే స్థాయిలో వున్నాడో ఆ స్థాయికి శిశువును గర్భంలో వుండగానే తీసుకువచ్చేయగలదు. అందుచేత పుట్టిన తర్వాత యీ జన్మలో అత నందుకోవాల్సిన స్థాయికి తగిన బీజాలు వేయగల్గుతుంది. వాటినే సంస్కారాలు అంటారు. అందులో – 1). వివాహసంస్కారము, 2.) గర్భాదానము, 3). పుంసవనము, 4.) సీమంతము. ఇవి గర్భంలో జరిగేవి. జన్మించిన తర్వాత 5). నామకరణము, 6). అన్నప్రాసన, 7). చూడాకర్మ, 8). విద్యారంభము మఱియు 9). యజ్ఞోపవీత సంస్కారములు చేస్తారు. క్రొత్త దీక్షలకి చాల కష్టపడాల్సి వస్తుంది. క్రిందటి జన్మలలో అయిపోయిన దీక్షలు యీ జన్మలో తేలికగా పొందవచ్చు. ఈ దీక్షా విజ్ఞానము యొక్క లోతులు యెంత తొందరగా అవగాహనైతే అంత తొందరగా ఋషిపరంపర బాహ్య ప్రకటీకరణ జరుగుతుంది.

www. missionrk.com

అందుకు గురుపరంపర అనేక రహస్యాలను పుస్తకాలద్వారా అందించింది. బ్లావెట్స్కీ వ్రాసిన గుప్తవిద్యని (serect doctrine) మీరు చదివితీరాలి. Savitri, The Yoga of Synthesis, Divine Life ఇవి మూడు అరవిందో వ్రాసిన పుస్తకాలు, ఇవీ చదివితీరాలి. శ్రీరామశర్మఆచార్య వ్రాసిన గాయత్రీ మహావిజ్ఞాన్ అసలు పునాది. అదికాక ఆయన యెన్నో పుస్తకాలు వ్రాశారు. అవీ తప్పక చదివితీరాలి. శ్రీరామకృష్ణపరమహంస, వివేకానంద సాహిత్యముకూడా చదివితీరాలి. శిరిడీసాయి, సత్యసాయిల సాహిత్యము ద్వారా విశ్వాసము యెలా అభివృద్ధి చెందుతున్నవో అవగాహన చేసికోవాలి.

వాళ్ళు చేసే చమత్కారాల ద్వారా విశ్వాసము కుదురుతుంది. సి.వి.వి. ద్వారా ధ్యానము కుదురుతుంది. లాహరీమహాశయ, పరమహంస యోగానంద ద్వారా శ్వాస విజ్ఞానము తెలుస్తుంది. ఇవన్నీ చదువుకుంటే తప్ప రెండవ దీక్షలో మన మేమి తెలిసుకున్నామో మనకి గుర్తుకురాదు.

This is no doubt an hour of opportunity to many,

ఇది చాలామందికి ఒక అద్భుతమైన అవకాశము.

but it is an hour of danger for the unwary and the unready,

కానీ యిది చాల ప్రమాదకరమైన సమయము. ఎవటికి? ఎవరైతే జాగ్రత్తగ లేరో, దీనికి సిద్ధంగా లేరో వాళ్ళకీ,

the ambitious –నేను గొప్పవాడినైపోవాలి అనే మహత్వకాంక్ష వున్నవాళ్ళకీ, ignorant – తెలియకుండా సాధనలు చేస్తున్నవాళ్ళకీ, వాళ్ళ స్వార్థము కోసము ఆ దారిలో వెళ్ళేవాటికీ, those who refuse to tread the path of service with pure motive – అన్నిటికంటే ముఖ్యమైనది పరిశుద్ధమైన లక్ష్యంతో, పవిత్రమైన భావనతో సేవా మార్గంలో వెళ్ళనటువంటి వాళ్ళకి

ఇది చాల ప్రమాదకరమైన కాలంకూడా. శాస్త్రీయంగా పై భావాలని అర్థము చేసికోవటానికి జ్వాలాకూల్ మహర్షి వ్రాసిన 24 పుస్తకాలు చదవాలి. ఈ కాలములో యెలా జీవించాలో తెలిసుకోవాలంటే రెండు ప్రశ్నలకి మనము జవాబు చెప్పుకోవాలి.

1. How shall we train our sensitives and psychics so that the dangers can be avoided and men can go safely forward to their new and glorious heritage?

నూతనమైన అద్భుతమైన వారసత్వము వైపు మనము యెలా వెళ్ళగలము?వారసత్వము– అనే మాట వాడింది యెవఱు? శ్రీరామశర్మ ఆచార్య. అందుచేత ఆయన యెక్కడినుండి వచ్చినవారో ఆయన వుపయోగించిన పదజాలాన్నిబట్టి మనము పట్టుకోవచ్చు. ఏ విధమైన ప్రమాదము లేకుండా ఆ నూతనమైన అద్భుతమైన భవిష్యత్తు వైపు మనము యెలా వెళ్ళగలము? మనము sensitive – ఏదో ఒక మంచిపని చేద్దామనుకునేవాళ్ళకి, psychics కి అనగా అవగాహనతో చేసేసేవారికి, యేవిధమైన శిక్షణ యివ్వాలి అన్నది ప్రశ్నించుకోవాలి.

ఇటువంటి పరిస్థితిని మానవజాతి మొదటిసారిగా యెదుర్కొంటున్నది కాబట్టి ప్రాచీన గ్రంథాలలో దీనికి తగిన సమాధానాలు దొరకవు. నేటి సద్గురువుల జీవిత విధానము, మార్గదర్శనంలో ప్రాచీన సద్గ్రంథములను అవగాహన చేసికోవాలి.

2. How can esoteric schools or 'disciplines", as they are some times called, make right use of the opportunity?

చర్చ్‌లకి, మసీదులకి, దేవాలయాలకి ఒక అద్భుతమైన

www. missionrk.com
సమయము ఆసన్నమైనది. అవి మానవజాతికి మార్గదర్శనము చేయాలి. అవి మార్గదర్శనము చేయాలంటే, ఆ దేవాలయాల వెనకాతల వున్న చేతనత్వము- అంటే వైష్ణవాలయాలకి జియ్యర్స్వామి, శిరిడీసాయి ఆలయాలకి సాయి సంస్థ, రామకృష్ణ మిషన్ ద్వారా నడుస్తున్న మఠాలు, దేవాలయాలు.......... యీ ఆధ్యాత్మిక సంస్థలు నూతన యుగపు అవకాశాన్ని యెలా వుపయోగించుకోగలవు? అనేదాన్ని గురించి చాల జాగ్రత్తగ అవగాహన చేసుకోవాలి. దానికి మీకు రెండు ప్రశ్నలకి జవాబు తెలియాలి.

1. మనయొక్క చేతనత్వాన్ని ఆ అద్భుతమైన వారసత్వము వైపు యెలా మళ్ళించగలము? అనేది వ్యక్తిగతంగా చూసుకోవాలి

2. ఆధ్యాత్మిక సంస్థలు యీ కాలంలో యెలా వుపయోగపడతాయి? అన్నది జాగ్రత్తగ అవగాహన చేసికుని దానికి తగిన సామూహిక కృషి జరపాలి.

www. missionrk.com

## 2. రెండవ అధ్యాయము

అవకాశము –ప్రమాదము

జపము, ప్రాణాయామము, ధ్యానము యీ మూడింటిని విశేషంగా అధ్యయనము చేయటానికి సన్నాహాలు చేసుకుంటున్నాము. ఈ సన్నాహాలు చేసికోవటానికి ప్రధాన కారణము యేమిటంటే ప్రపంచములో యీనాడు ఆధ్యాత్మిక జగత్తులో వచ్చిన మార్పులు. 1934 లో జ్వాలాకూల్ మహర్షి ఎలీస్.ఎ. బెయిలీ ద్వారా అనేక పుస్తకాలను అందజేశారు. అందులో మనము మూడింటిని ఆధారభూతమైన పాఠ్యపుస్తకాలలాగా పెట్టుకున్నాము. అవి Soul & its Mechanism, The Externalisation of Hierarchy, The Reappearance of Christ.

వీటిలో– Soul & its Mechanism, "జీవాత్మ– దాని పరికరాలు" అనే పేరుతో మొదటి పుస్తకాన్ని విడుదల చేసేశాము.

The Reappearance of Christ ని కూడా 'సర్వగత అవతార నిత్య సందర్శనము' అనే పేరుతో రెండవ పుస్తకంగా విడుదల చేశాము.

ఈ మూడు పుస్తకాలలో – The Externalisation of Hierarchy – 'ఋషిపరంపర బాహ్య ప్రకటీకరణ' ఈనాడున్న మానవజాతికి చాలా అవసరము.

ఎందుచేతంటే మనము యిష్టపడితేనే ఆ 'ఋషిపరంపర బాహ్య ప్రకటీకరణ' జరుగుతుంది. మనము యిష్టపడకపోతే అది జరగదు. మానవజాతి అంటే మానవజాతిలో వున్నటువంటి ప్రతిఒక్కళ్ళు యిష్టపడ నక్కర్లేదు. ఉదాహరణకి భారతావనికి స్వాతంత్ర్యము కావాలని అప్పుడున్న

www. missionrk.com

మొత్తం 40 కోట్లమంది యేమి కోరుకోలేదు. కోరుకున్న కొంతమంది వ్యక్తుల యొక్క ప్రాణశక్తి, వాళ్ళ సంకల్పశక్తి యీనాడు మనందఱికి స్వతంత్రముగా జీవించటానికి తగిన అవకాశ మిచ్చింది. అందుచేత నేను మొత్తము మానవజాతి యొక్క కోరిక గురించి మాట్లాడట్లేదు.

గురువుల ఆవేదన అర్థము చేసికొన్నవారి కోరిక యెంత తీవ్రంగా వున్నది? అన్నదానిమీద మాట్లాడుతున్నాను. ఏ కోరిక?

**"ఋషిపరంపర బాహ్య ప్రకటీకరణ".**

వాళ్ళ యొక్క ఆశ్రమాలు అనాదిగా ప్రకృతిలో; భూమి మీద; హిమాలయాలలో యెప్పటినుంచో వున్నాయి, ఎప్పటికీ వుంటాయి. ఆ ఆశ్రమాల్లో అతిఅతి తక్కువ వయ స్సున్నటువంటి వ్యక్తికి 20,000 సంవత్సరాలు. అంటే చాల చిన్నవాడన్న మాట! అతి యెక్కువ వయస్సు, అంటే యీ పృథ్వి వుత్పత్తి కానప్పటినుంచి వున్నవాళ్ళూ వున్నారు.

అప్పటికి యీ భూగోళము యేర్పడను కూడా లేదు. ఆ ఆశ్ర మాలున్న ప్రదేశాలకి అనేక పేర్లున్నాయి. శ్వేతద్వీపమని, నందనవనమని, కైలాసమని, మహర్లోకమని, ఇంద్రలోకమని యిలా రకరకాల పేర్లున్నాయి. సామాన్య మానవజాతికి ఆ లోకాల యొక్క పేర్లే తెలుసుతప్ప ఆ లోకాలతో సంబంధము లేదు. పూర్వకాలములో కొంతమంది వ్యక్తులకి వాటితో సంబంధము వుండేది. ఆ సంబంధము ప్రతీ యుగములో, ప్రతీ కాలంలో కొంతమందికి వుంటూనే వుండేది. నానక్, తులసీదాస్, తుకారామ్, క్రీస్తు, మహ్మద్ యింకా మనకి తెలియని యెంతోమంది యోగులందఱికి కూడా ఆ ఆశ్రమముతో అంటే బాహ్య ప్రకటీకరణ కానటువంటి ఆశ్రమముతో సంబంధాలున్నాయి.

1934 వ సంవత్సరంలో రెండో ప్రపంచ యుద్ధము ముందు

నుండి ఆ ఆశ్రమాలల్లో వున్నటువంటి వ్యక్తులు **"ఇప్పుడున్న మానవజాతి మేము బయటికి వస్తే మమ్మల్ని సరిగ్గా వుపయోగించుకోగలదు"** అని అనుకున్నారు. వాళ్ళు సర్వసమర్థులు, సర్వవ్యాపకులు, సర్వజ్ఞులు కనుక వాళ్ళ నమ్మకము సరైనదిగానే వుంటుంది. కానీ వుప్పుడు మనమున్న పరిస్థితి చూస్తే అది సరికాదేమో అనిపిస్తుంది, కానీ వాళ్ళ నమ్మకాన్ని, నిర్ణయాన్ని ప్రశ్నించే దమ్ము మానవజాతికి లేదు. ఇప్పుడు మనము చేయ గలిగింది ఒక్కటే– వాళ్ళు చెప్పినట్లు మనము నడుచుకోగలమా, నడుచు కోలేమా?అని ఆలోచించుకోవడమే! మన మీ పుస్తకము చదువుతున్నప్పుడు మూడు ముఖ్యమైన పరిస్థితులు ప్రపంచంలో యేర్పడి వున్నాయని గుర్తుంచుకోవాలి. అవేంటంటే–

**1. మానసిక స్థితిలో మార్పు:-**

పృథ్వి మీనరాశి నుండి కుంభరాశి వైపు వెళుతుందని జ్యోతిష్కులు చెప్తుంటారు. దాన్నిగురించి నేను చాలాసార్లు చెప్పాను. ముఖ్యమైన విషయము యేమిటంటే, మీనరాశిలో – కరిష్యే వచనం తవ– గురువు యేది చెపితే అదే ఒప్పు. ఇప్పుడు పాఠశాలలో, కళాశాలల్లో అంతేకదా!! ఉపాధ్యాయుడు చెప్తాడు, మనమది నేర్చుకుంటాం. అంటే యిప్పుడున్న యీ విద్యావిధానము మొత్తము మీనరాశి విద్యావిధానము. అంటే ఒక అధికార ముంటుంది, అది చెప్పిందే సరైనది. దాన్ని నువ్వు యెదిరించకూడదు. ప్రభుత్వ మున్నది, అది చెప్పిన చట్టమే సరైనది. ఒక ఎకానమిక్ పాలసీ ంఉంటుంది, అది చెప్పినదే సరైన నియమము, సరైన చట్టము.

ఇప్పుడు వచ్చే యుగాన్ని కుంభరాశియుగము అంటాము. కుంభరాశిలో యేంటంటే స్వాతంత్ర్యము (Independence) వున్నది. అంటే

యేంటి – యింకొకరెవరో చెప్పారు గనుక నువ్వు చెయ్యవు. నువ్వు యిష్టపడితేనే చేస్తావు. అప్పుడు సైన్స్ అభివృద్ధి చెందుతుంది. ఈ కారణాల వల్ల నువ్వు యిది చేస్తే మంచిది. మంచిది అనేది ఫలానావాడు చెప్పాడు గనుక నువ్వు చెయ్యటంలేదు. నువ్వు స్వతంత్రంగా ఆలోచించుకుని, తార్కికంగా అది మంచిదనిపించిదీ అని అనిపిస్తేనే చేస్తావు. అదీ యీనాటి యుగప్రభావము. ఈ యుగప్రభావము మనకి యెలా కనిపిస్తోంది. స్వాతంత్ర్యంలాగా కనిపిస్తుంది. ప్రతివారికి స్వాతంత్ర్యము కావాలి.

తండ్రి, తల్లి చెప్పారు గనుక విను అంటే కుదరదు. ఈ కాలపు పరిస్థితి యేంటంటే ప్రతీదాన్ని గురించి అది యెలా సరైన విషయమో నువ్వు అర్థమయ్యేటట్లు చెప్పాలి. ఏ కారణాల వల్ల, ఏ తర్కం వల్ల అది మంచి పనో వివరించాలి. ఈరకమైన విధానానికి భగవద్గీతలోనే బాటలు పడ్డాయి. జగద్గురువు అనే మాట శ్రీకృష్ణుడికి యెందుకు వర్తిస్తుందంటే, యీ యుగం గురించి, యీ కాల పరిస్థితులను గురించి ముందే పూర్తిగా అర్థము చేసుకుని యెలాంటి విద్యావిధానము వుండాలో శ్రీకృష్ణుడే గీతలోని 18 అధ్యాయాలలో నేర్పాడు. అది పునాది. మీ ఆలోచనా విధానాన్ని భగవద్గీతకి అనుగుణంగా మార్చేసుకోగలిగితే అసలు మీకు కష్టాలు వుండవు.

ఏంటక్కడ– "యథేచ్ఛసి తథాకురు" –నీకేది యిష్టమైతే అది చెయ్యి. కానీ నువ్వు నాకు యిష్టమైనవాడివి కనుక, నువ్వు నాకు మిత్రుడివి కనుక నేను మళ్ళీ మళ్ళీ నీకు చెప్తుంటాను. చెప్పటమువరకే నా పని కానీ, నువ్వు ఆచరించేటట్లు చూసే బాధ్యత నాది కాదు. నేను కేవలము ద్రష్టని మాత్రమే అన్నాడు. మొదట యీ మానసిక స్థితి మీకు అర్థమవ్వాలి. ఈ కాలంలో యీ వాతావరణంలో వున్న మానసిక స్థితి యేంటి? నువ్వు యేది చెయ్యాలనుకున్నా నీకు ముందు దానివెనకాతల వున్నటువంటి సైన్స్

తెలియాలి, దానివెనకాతలున్న తర్కము తెలియాలి, దాని వెనకాతలున్న కార్యకారణ సంబంధాలు, ఫలితాలు తెలియాలి. Causes, Relationships, Results తెలియాలి. ఇది మొదటిది.

**2. భౌతిక జగత్తులో వచ్చిన మార్పుః-**

ఒక విచిత్రమైన మార్పు వచ్చింది. ఇదివరకు కాలంలో వున్న భౌతిక శరీరాలకి యిప్పుడున్న భౌతిక శరీరాలకి మధ్య చాల తేడాలున్నాయి. అది మీరు గమనించుకోవాలి. ఏంటా తేడా– భౌతిక శరీరానికి సూక్ష్మ శరీరానికి మధ్య యిదివఱకు ఒక తెర వుండేది. దాన్ని ఈథరిక్ వెబ్ అని అంటారు (అన్నమయతెర). దీనివలన దివ్యశక్తులున్నాయని యెవ్వటికీ తెలిసేదికాదు. పూర్వకాలంలో దివ్యదృష్టి, దివ్యశ్రవణం....... మొదలగునవి సాధకులకు మాత్రమే అందుబాటులోకి వచ్చేవి. అందుచేత సూక్ష్మలోకాలలో దివ్యదృష్టి, దివ్యశ్రవణము వుంటాయని వినటమే తప్ప మనము నమ్మము. నమ్మినా ఆ శక్తి కలిగిన వ్యక్తులు మనకు కనిపించరు.

ఈ కాలంలో ముఖ్యంగా రెండో ప్రపంచ యుద్ధంలో వచ్చిన ధ్వని తరంగాల ప్రకంపనాలవల్ల, యిప్పుడున్న యీ చప్పుడులవల్ల, కాంతి వల్ల, సినిమాలు, రేడియోలు, లౌడ్‌స్పీకర్స్ వీటన్నిటివల్ల యేమౌతోందంటే –సూక్ష్మజగత్తుకి, భౌతికజగత్తుకి మధ్యనున్న తెర చిరిగిపోతోంది. తెర చిరిగిపోతే బాగానేవుంది. కానీ ఆ చిరిగిపోతున్న విధానము చాల బాధా కరంగా వున్నది. ఎందుకు?

సూక్ష్మ జగత్తు గురించి సరిగ్గా తెలియటం లేదు, ఎందుకంటే తెర పూర్తిగా చిరిగిపోలేదు కాబట్టి. కానీ దాని యొక్క ప్రతిస్పందనలు మాత్రము మన జీవితంలో కనిపిస్తున్నాయి.

www. missionrk.com

మనకి చాలాసార్లు ఒక సంఘటన జరిగిపోయాక అనిపిస్తుంది– ఇది మనకి ముందే తెలిసింది, తెలిసినదే అవుతోంది గానీ, క్రొత్తగా యేమీ జరగట్లేదు అని. ఇది చాలామందికి అనుభవమయ్యే వుంటుంది. కానీ వాళ్ళు దాన్ని గమనించుకోవట్లేదు. అంటే ఒకవిధంగా భవిష్యత్తు ముందే తెలిసిపోయే పరిస్థితి యేర్పడుతున్నది. దానివలన సూక్ష్మజగత్తుకి, భౌతిక జగత్తుకి మధ్య పొర తొలగిపోతే మీకు కూడా శిరిడీసాయి, సత్యసాయి, శ్రీరామశర్మ ఆచార్య.....లాగా దివ్య దృష్టి, దివ్య శ్రవణము అన్నీ వచ్చేస్తాయి. ప్రకృతిలో ఆ పొర దానంతటఅది చిరుగుతోంది. ప్రకృతిలో దానంతటదే అది జరుగుతోంది. చెవులకి పెట్టుకొనే Ear phones, ప్రతీ ఆటోలో వుండే టేప్ రికార్డర్ ....ఇవన్నీ శబ్ద కాలుష్యాన్ని సృష్టిస్తున్నాయి. ఆటో గతుకుల మీద వెళ్ళేటప్పుడు చేసే చప్పుడుకి విసుగేస్తుంటే, అందులో మళ్ళా టేప్ రికార్డర్ వుంటుంది. అది మీకు విసుగ్గాకూడా అనిపించటము లేదు. ఎందుకంటే ప్రకృతిలో అది చాలా అవసరము.

ఆ పొర చిరగటానికి శబ్ద కాలుష్యము అవసరము. మన భౌతిక శరీరానికి, సూక్ష్మ శరీరానికి మధ్యనున్న పొరని Etheric Web అంటాము, దానినే “అన్నమయ పొర” అని తెలుగులో అంటాము. పేరు ఏదైనా అదొక పొర మాత్రమే. శ్రీరామకృష్ణపరమహంస జీవితంలోవున్న గొప్పతనమేమి టంటే– ఆయన యిటూ వుండేవాడు. అటూ వుండేవాడు. ఆ పొర చిరగలేదు. కానీ ఆయన అటు సూక్ష్మజగత్తు చూస్తే అదీ కనిపించేది. ఇటు భౌతికజగత్తును చూస్తే యిదీ కనిపించేది. ఆయన్ను కాళికాదేవి ఆ స్థితిలో వుండమన్నది అని ఆయనే చెప్పేవారు. ఈ రెండు విషయాలు బాగా అర్థమయ్యాయి కదా!!

మొదటిది స్వతంత్రంగా ఆలోచించుకుని చేయగల్గటము.

రెండవది ఈ తెరని యెంత తొందరగా మనము తీసేయగల్గితే

www. missionrk.com

అంత తొందరగా సుఖపడతాము. చిరిగిపోయిన బట్ట ఎప్పుడూ అడ్డు తగులుతూనే వుంటుంది.

ముఖ్యమైన మూడవ విషయమేమిటంటే– సూక్ష్మజగత్తులో వున్న గురువులు, కొన్ని లక్షల సంవత్సరాల మౌనాన్ని విడనాడబోతున్నారు. They want to come out. వాళ్ళు మనలోకి వచ్చేయటానికి ప్రయత్నము చేస్తున్నారు. ఎందుకు ప్రయత్నము చేస్తున్నారు? వాళ్ళు చెప్పే మాటలు కొంతమందైనా వింటారని కచ్చితంగా వాళ్ళకి నమ్మకముంది కనుక. ఇది మన సమూహానికి చాలా ముఖ్యము. మనము దీనిగురించి ప్రయత్నము చేస్తున్నాము. గురువులతో వున్నటువంటి సంబంధాలని మెరుగుపరచుకోవటానికి, వీలైతే ఆ గురుపరంపరని భౌతిక జగత్తులోకి దింపటానికి మనము ప్రయత్నము చేసుకుంటున్నాము.

**మానవుల ఆలోచనల - ఆచరణల మధ్య తేడా :-**

గురువులు మానవజాతిని రెండు సమస్యలని పరిష్కరించుకోమంటున్నారు.

1. How shall we train our sensitives and psychics so that the dangers can be avoided and men can go safely forward to their new and glorious heritage?

2. How can esoteric schools or ‘disciplines”, as they are some times called, make right use of the opportunity?

ఇవి యెవరు తొందరగా పట్టుకొని దానిచుట్టూ వాళ్ళ జీవితాలు అల్లుకుంటారో, వాళ్ళ జీవితాలు కచ్చితంగా ధన్యమైపోతాయి. ఈ పని చేయటానికి వీలైన పరిస్థితులు మాత్రము మీకు కచ్చితంగా రావు. నాకు పరిస్థితులు వీలైనప్పుడు చేస్తానంటే, ఆ యుగము వచ్చేసుంటుంది, తత్సం

www. missionrk.com

బంధమైన పాఠశాలలు అవీ వచ్చేసుంటాయి. ఇవి చదువుకోకపోతే అప్పుడు మిమ్మల్ని వెక్కిరిస్తారు. అప్పుడు నేను యిందులో చేరతాను అంటే చేరవచ్చు. కానీ fore runner వి కాలేవు. ఇప్పుడేంటి? ఇప్పుడు అసలు యిలాంటి విద్య వుందని, జీవితవిధానములో మార్పు రాబోతోందని చాలామందికి అసలు తెలియదు. మరి దీనికి యేమి చెయ్యాలి?

sensitives – అంటే మీలాంటి వాళ్ళు. అంటే యేంటి? ఆ చెప్పే భాష మీకు నచ్చుతుంది, చెప్పగానే యిది సరైనదే అని అనిపిస్తుంది, లోపల ఒక విచిత్రమైన ఆవేశమొస్తుంది, ఏదో చేసెయ్యాలి అనే ఒక తపన వస్తుంది. కానీ యెలా చెయ్యాలో తెలియదు కనుక చెయ్యలేకపోతున్నారు. sensitive అంటే అర్థమైందికదా!! దానికి స్పందించగలవు కానీ, ఆ స్పందనని యే దారిలో పెట్టుకోవాలో నీకు తెలియదు. వీరికి ఆధ్యాత్మిక విద్య గురించి యేమీ తెలియదు. కానీ మంచి చేద్దాము అని వున్నది. ఉదా:– రోటరీ క్లబ్, లైన్స్ క్లబ్ సభ్యులందఱూ మంచి పనులే చేస్తున్నారు. They are sensitive. మంచిపని చేస్తున్నారు. కానీ వాళ్ళు చేస్తున్న మంచిపని– ఇలా హిమాలయాలలో జ్వాలాకూల్ మహర్షి వున్నాడు. యుగము మారుతుంది, దీని తరువాత గురువులు బయటకి వస్తారు అనే అవగాహనతో కాదు. అందఱికి మంచి చేద్దాము అనే వుంటుంది వాళ్ళకి. అందుకని చేస్తున్నారు.

psychics – అంటే వాళ్ళకి సూక్ష్మ దృష్టి వుంటుంది కాబట్టి దాని ప్రకారము వాళ్ళకి యే దారిలో వెళ్ళాలో తెలుస్తూవుంటుంది.

ఎండాకాలంలో అందఱు యేదోఒక మంచిపని చేద్దామనుకుంటారు, కానీ కొంతమంది మాత్రమే దాన్ని ఆచరించగలుగుతారు. ఉదా॥ కొంతమంది చలివేంద్రాలు పెడతారు. psychic. అంటే వాళ్ళు సున్నితంగా స్పందించేవాళ్ళు. దివ్యస్థాయిలో స్పందించే

వాళ్ళు. మంచినీళ్ళు పెడదామనుకునేవాడు sensitive. ఏదో ఒక మంచిపని చేద్దామనుకునేవాళ్ళు sensitive. అవగాహనతో చేసేసేవాడు psychic. తమాషా యేంటంటే చాలాసార్లు వాళ్ళిద్దటికి యెందుకు వాళ్ళలా ప్రవర్తిస్తున్నారో వాళ్ళకే తెలీదు. ఉదాహరణకి మనమే వున్నాము. కొంతమంది గురువుల పేర్లు చెపితే మనకి పులకింత వస్తుంది. మరికొంతమంది పేర్లు చెపితే... ఎందుకులెండి మాస్టారు వాళ్ళగురించి అనంటారు. వాళ్ళు sensitive. మనలో యింకా కొంతమంది వాళ్ళకిష్టమైన గురువులు చెప్పారంటే ప్రాణాలు గూడా ఇచ్చేయవచ్చు. అన్నీ వదులుకొని ఆ గురువుల పంథాలోకి వెళ్ళిపోవచ్చు. వాళ్ళు ఏమవుతారు? psychics. ఈ రెండురకాలవారికి సవ్యమైన అవగాహన వచ్చేవిధమైన శిక్షణ యివ్వాలి. ఇది మొదటి బాధ్యత.

రెండవ బాధ్యత యేమిటి? అనేక ఆధ్యాత్మిక సంస్థలున్నాయి. అనేక మతాలున్నాయి. క్రైస్తవమతం, హిందూయిజమ్, జైనిజమ్, బుద్ధిజమ్.... ఇవి ఎలాంటి పాత్ర పోషించాలి. వీటి పని యేంటి? అనేది యెవ్వరికి తెలియటము లేదు. ప్రస్తుతము వాటి పరిస్థితి యెలావుందంటే వాళ్ళవాళ్ళ ధర్మాలలో చెప్పబడినటువంటి మానవత్వము, ప్రేమ, భ్రాతృత్వము అనే వాటినెవ్వరూ పాటించటములేదు సరిగదా పైగా యేమి చేస్తున్నారంటే కొట్టుకుంటున్నారు. కొట్టుకోవడము సంగతి తరువాత; అసలు దగ్గటికే రానియ్యని స్థితిలో వున్నారు. అందుచేత ఈ esoteric schools అంటే యీ ఆధ్యాత్మిక సంస్థలు యేది చెయ్యాలో అది చెయ్యటంలేదు. అవి యేమి చెయ్యాలి? ఎలా చెయ్యాలి? అనేది నిర్ణయించేది ఆ సంస్థలో వున్న sensitives, psychics. అందుచేత మిమ్మల్ని మీరు విశ్లేషించుకుని, మీరు యేవిధమైన కార్యక్రమానికి వుపయోగపడతారో నిర్ణయించుకోవటానికి వుపయోగపడే పుస్తకమిది.

**గురునామము - ఆదర్శాలు పట్టుకోవటానికి చెయ్యవల్సిన పనులు :-**

www. missionrk.com

THE TRAINING OF PSYCHICS —

What they should do is to STICK TO THE IDEALS AND NOT TO THE GROUP OR A SINGLE INDIVIDUAL AND CONTINUE THEIR CHOSEN WORK, NEVER SHOULD ONE ABANDON THEIR CHOSEN PATH THOUGH YOU MAY FOR THE TIME BEING CANNOT WORK WITH SOMEONE OR A GROUP.

sensitives and psychics వీళ్ళిద్దఱుకూడా వాళ్ళ ఆదర్శాలకి అతుక్కుపోవాలి. సంస్థలకి కాదు. ఇది చాలా జాగ్రత్తగా అర్థము చేసికోండి. దానినే గురుదేవులు ఒక కాగడ, జ్ఞానజ్యోతి పెట్టి అందఱూ చేతులు దానికి అందించండి అని అన్నారు. ఈ మతమా! ఆ మతమా! ఈ ధర్మమా! ఆ ధర్మమా! ఈ సంస్థా! ఆ సంస్థా! ఇవేమి వద్దు. ఆదర్శాలకి అతుక్కుని, ఆ ఆదర్శాల కోసము పనిచేయగలిగిన వాళ్ళతో మొదట మీ చేతులు కలిపేయండి. ఎవరైతే ఆదర్శవంతముగా పనిచేస్తున్నారో ఆవ్యక్తి యే సంస్థవాడైనాసరే నీకు నచ్చితే అతనితో కల్సి పనిచెయ్యి లేదా నువ్వు వేఱుగా చేసుకుంటూ వెళ్ళు. STICK TO THE IDEALS. ఆదర్శాలకి అతుక్కో అంటోంది గురుసత్తా.

" THE EXTERNALIZATION OF HIERARCHY "

**ఋషిపరంపర బాహ్య ప్రకటీకరణ**

లో గురువుల యొక్క మార్గదర్శనము మీకు కావాలంటే మీరు గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైన విషయము యేంటంటే భౌతిక జగత్తులో మీకు గురువు దొరకడు. గురువు యెప్పుడు దొరికినా సూక్ష్మజగత్తులోనే దొరుకుతాడు. భౌతిక జగత్తులో లభించిన గురువు కేవలము మీకు మార్గ దర్శకుడు మాత్రమే. నువ్వు యిలా చేసుకుంటూపోతే నీకు గురువు లభించవచ్చు అని చెపుతాడు. శ్రీరామశర్మ ఆచార్యకి గురువు యెక్కడ

కనిపించాడు? సూక్ష్మజగత్తులో కనిపించాడు. కానీ సూక్ష్మజగత్తులో ఆ గురువు కనిపించటానికి మదనమోహనమాలవ్యా ద్వారా పొందిన గాయత్రీ మంత్రము ఆయనకి వుపయోగపడింది.

దయానంద సరస్వతీగారిచే స్థాపించబడిన ఆర్యసమాజంలో కూడా శ్రీరామశర్మఆచార్యగారు ప్రెసిడెంట్‌గా వుండేవారు. మథురలో ఆయనకి గాయత్రీపరివార్ వున్నాకూడా ఆర్యసమాజానికి ఆయన ప్రెసిడెంట్. ఆదర్శాలకి అతుక్కోండి (STICK TO THE IDEALS). ఆర్యసమాజములోని వాళ్ళు ఒక గీత గీసేసుకున్నారు– అంటే దేవుడికి మూర్తి లేదు, వేదాలని తప్ప మేము దేన్నీ నమ్మము అని అలా ఒక ఒఱవడికి యెప్పుడైతే అంటుకుపోయారో, ఆదర్శాలని అంటి పెట్టుకున్న గురువుగారు యేమిచేశారు? అందులో పనిచెయ్యడము మానేసి **–గాయత్రిపరివార్–** అనే సంస్థని స్థాపించారు.

కానీ ఆ గాయత్రి పరివార్ మళ్ళా యేదైనా ఒక ఒఱవడికి అత్తుకు పోతే యేమి చెయ్యాలి మీరు? గాయత్రిపరివార్1, గాయత్రిపరివార్ 2, .... అలా పెట్టుకుంటూపోవాలి. కానీ యీ పరివార్లు వాళ్ళ ఆదర్శాల కోసము పెట్టుకుంటున్నారా లేక అహంకారాల కోసము పెట్టుకుంటున్నారా? అన్నది వ్యక్తుల ఆచరణ ద్వారా నిర్ణయించుకోవాలితప్ప మాటల ద్వారా మనము నిర్ణయించలేము. అది మన విశ్లేషణే. ఎందుచేత? కుంభయుగము యొక్క లక్షణము–స్వాతంత్ర్యము గనుక.

I APPEAL to all those who are interested in the growth of psychic knowledge to <u>study,</u> and <u>think,</u> and <u>experiment,</u> and <u>teach,</u> and <u>learn</u> until such time as the entire level of psychic phenomena has been lifted out of its present ignorant, speculative and negative position to one of potent assurance, proved technique, and spiritual expression.

www. missionrk.com

జ్వాలాకూల్ మహర్షి ఐదు పనులు చెయ్యమన్నాడు. ఏంటవి?

**మొదటిది** –to study – ముందు పుస్తకాలు చదవాలి. ఆధ్యాత్మిక జగత్తులో అదేమి ఖర్మో పుస్తకాలు యెవరు ముట్టుకోరు. చదవరు. ఆధ్యాత్మిక జగత్తులోనే కాదు యిప్పుడు భౌతికజగత్తులోకూడా యెవ్వడు పుస్తకాలు ముట్టుకోవటము లేదు.

ఆధ్యాత్మికజగత్తులో యెన్ని పుస్తకాలు చదవాలి మీరు? అసలేమి చదువుతున్నారు? చదివింది కూడా యెందుకు చదువుతున్నారో తెలియదు. భగవద్గీత పారాయణ చేసేస్తూంటారు, దుర్గాసప్తశతి పారాయణ చేస్తారు. పారాయణ చేస్తే యేమి లాభము? అది యెక్కడ వుపయోగించుకోవాలి? ఎలాంటి పరిస్థితులలో వుపయోగించుకోవాలో తెలియాలి మీకు. గాంధీగారు యేమన్నా రంటే– తనయొక్క మొత్తము స్వాతంత్ర్య పోరాటంలో వచ్చిన సమస్య లన్నింటికి భగవద్గీతే పరిష్కారము చూపించిందని. ఆయన యేప్రణాళిక వేసినా గీతనే ఆధారముగా చేసుకునేవారు. గోఖలేకి అయినా, తిలక్‌కి అయినా వాళ్ళ సమస్యలకి మార్గదర్శనము చేసింది యేదంటే భగవద్గీత. ఆ భగవద్గీతే శ్రీకృష్ణుడికికూడా మార్గదర్శనము చేసింది.

**గీతాశ్రయోఽహం తిష్ఠామి గీతా మే చోత్తమం గృహం ।**

**గీతా జ్ఞానముపాశ్రిత్యా త్రీన్లోకాన్పాలయామహ్యామ్ ॥**

**( గీతా మహాత్మ్యమ్ -7)**

అర్థము :- నేను గీత నాశ్రయించియున్నాను. గీతయే నాకు నుత్తమమైన మందిరము మఱియు గీతా జ్ఞానము నాశ్రయించియే నేను మూడు లోకములను పాలించుచున్నాను.

ఈ గీతా జ్ఞానాన్ని వుపయోగించుకొని జగద్గురువుగా వున్న నేను

www. missionrk.com
యీ మూడు లోకాలను పాలిస్తున్నాను అని శ్రీకృష్ణుడే స్వయంగా చెప్పాడు. శ్రీకృష్ణుడు లాంటి వ్యక్తి గీతలో ఉన్న జ్ఞానమును వుపయోగించుకుని మూడు లోకాలను పాలిస్తుంటే, ఆ భగవద్గీత మీ కుటుంబాన్ని పాలించలేకపోతున్నదా? ప్రశ్న అది. కానీ యెందుకు అది  ఉపయోగించుకోలేకపోతున్నామంటే, దాన్ని మనము చదవటము లేదు. అధ్యయనము చేయటము లేదు కనుక. అర్జునుడులాంటి మహామేధావి, మహాతపస్వి, పరమజ్ఞాని యుద్ధ సమయంలో యేమి చెయ్యాలో నిర్ణయించుకోలేకపోతే నిర్ణయించుకునేటట్లు చేసింది భగవద్గీత. మఱి మనకి?

అంత పెద్దపెద్ద వాళ్ళ సమస్యలకే అది మార్గదర్శనము చెయ్యగల్గినప్పుడు మీ జీవితంలో వుండే చిన్నచిన్న సమస్యలకి అది పరిష్కారము చేయలేదా? చేస్తుంది. కానీ చెయ్యకపోవటానికి కారణము మీరు ఆ దృష్టితో చదవరు కనుక. ఇప్పుడు కాదండి, ముసలివాళ్ళమయ్యాక చదువుతామంటారు. ముసలివాళ్ళయ్యాక కళ్ళు కనిపించకుండా వున్నాక, చేతులు, కాళ్ళు వణుకుతూవుంటే మీరేమి చదువుతారు. చదివినా మీరేమి చేయగలరు? మీ మాట యెవరు వింటారు? అందుచేత చిన్న వయస్సులో చదవటము  ముఖ్యము.

**రెండవది** to think — అందులో యేమి చెప్పబడివున్నదో ఆలోచించండి. శ్రీకృష్ణుడు అర్జునునికి గీత చెప్పటము అయిపోయిన తర్వాత యదువంశాన్నికూడా నాశనము చెయ్యటానికి భగవద్గీతలో వున్న జ్ఞాన మాధారంగా ప్రణాళిక వేసుకుంటాడు. అప్పుడు ఉద్ధవుడు శ్రీకృష్ణుణ్ణి అడుగుతాడు– 'అన్నీ తెలిసిన నువ్వు వెళ్ళిపోతున్నావు, నువ్వు యేమి చెప్పావో నాకే గుర్తులేదు, అర్జునుడికీ అసలేమి గుర్తులేదు (అర్జునుడంతటివాడే మర్చిపోయాడు), నీలాంటి అద్భుతమైన వ్యక్తి మళ్ళీ రాడు **(అందులో శ్రీకృష్ణుడి  యొక్క అలౌకికత ఏంటంటే, అతని శరీరము భౌతిక**

www. missionrk.com

**జగత్తుకు సంబంధించిన శరీరము కాదు, మాయాపొర ముక్కలైపోయిన తర్వాత సూక్ష్మజగత్తులో వున్న కణాలతో నిర్మించబడిన శరీరము. అందుచేత ఆయన చావక్కర్లేదు)** నువ్వు యెందుకు చనిపోతున్నావు, యదువంశాన్నంతా నాశనము చేసేశావు; ఇప్పుడు మాకేమి చేయాలో అర్థము కావటము లేదు' అని. అప్పుడు శ్రీకృష్ణుడు ఒక మాట అంటాడు. 'నా మొత్తము చేతనత్వాన్ని భాగవతంలో నింపేస్తున్నాను' అని. అంటే భాగవతము అధ్యయము చేస్తే శ్రీకృష్ణుని భావాలు అర్థమౌతాయి.

ఇది యెందుకు చెప్తున్నానంటే THE EXTERNALIZATION OF HIERARCHY అన్నా భాగవతం అన్నా ఒకటే. భాగవతము పూర్తిగా చదివి, అర్థము చేసికుని, ఆచరణలో పెట్టగలిగితే యీ పుస్తకము చదవక్కర్లేదు. భారతీయులము కనుక మనము ఆంగ్లములో చదవక్కర్లేదు.

think – ఆలోచన – అనేదానికి భాగవతంలో చెప్పబడిన ఏకాదశ స్కంధము మీరు పారాయణ చెయ్యటము మొదలెట్టండి. అది మీకు బాగా వుపయోగపడుతుంది.

**మూడవది–** experiment — చదువటము, ఆలోచించటము తర్వాత చదివిన దాన్ని అభ్యాసములో పెట్టడము. దానిమీద ప్రయోగము చెయ్యటము. సైన్స్‌లో కొన్ని వందల సంవత్సరాలబట్టి అనేక కోట్లమంది విద్యార్థులచేత నిరూపించబడిన ప్రయోగాలే మళ్ళీ క్రొత్త బాచ్‌కి నేర్పుతారు. తిరిగి చెపుతున్నారుగా. ఏముందండీ యిది చదివేస్తే చాలదా!! అంటే చాలదు. బాగా నలిగిన యీ ప్రయోగాలనే మళ్ళీమళ్ళీ చెయ్యండి అంటాము. ఆ ప్రయోగాలు చెయ్యడానికే ప్రభుత్వం ప్రతి సంవత్సరము కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెడుతోంది. కానీ దాన్ని మనము వృథా అని అనుకోవటము లేదు. ఎందుకంటే అవి అవసరము కనుక. అందుకనే

ఆ ప్రయోగాలు చేస్తున్నాము.

అందుచేత యీ పుస్తకము మనము చదువుతున్నప్పుడు చెప్పబడిన విషయాల మీద మీరు ప్రయోగాలు చెయ్యాలి. ప్రయోగాలు చెయ్యాలంటే ముందు దాన్ని చదవాలి. చదివిన తరువాత ఆలోచించాలి. ఏమని ఆలోచించాలి? దానికి మీరేమి చెయ్యగలరని. మీ దగ్గఉన్న వనరులతో మాత్రమే మీరు ప్రయోగము చెయ్యగలరు కానీ; మీ దగ్గఅలేని వాటితో మీరు ప్రయోగాలు చెయ్యలేరు. మీకున్న వనరులేంటి? మీ శరీరమే మీకున్న వనరు. దాన్ని వుపయోగించుకోవాలి. మీరు మీ శరీరాన్ని తప్ప అన్నీ వుపయోగించుకుంటున్నారు.

మనస్సునేమీ వుపయోగించుకోలేరు. ధ్యానానికి కూర్చుంటే మనస్సు చెదిరిపోతోంది. దాన్నెలా నియంత్రించాలి మాస్టరుగారు అని అడుగుతారు. సినిమా చూస్తున్నప్పుడు మనస్సు చెదిరిపోతోంది. దానిమీద మనసెలా పెట్టాలి మాస్టరుగారు అని ఒక్కడు అడగలేదు. మీకెప్పుడైనా సినిమా చూస్తున్నప్పుడు మనస్సంతా చెదిరిపోతోందని అనిపించిందా! లేదు. మఱి యిక్కడెందుకు నిలవటము లేదు. మీరు ఆలోచించటము లేదు కనుక. మనస్సు నిలవకపోవడానికి యేకైక కారణము యేంటంటే ఆసక్తి లేకపోవటము. ఏకాగ్రత లేకపోవటము. ఏకాగ్రత రాలేదంటే అర్థము ఆసక్తి లేదనేగా!! మనుష్యులకి చదువుకోవాలని లేదు. అయినా యిన్ని బడులు, కళాశాలలూ వున్నాయి. డబ్బు ఖర్చు పెట్టాలని వుండదు. అయినా యిన్ని కళాశాలల్లో విద్యార్థులు లక్షల్లక్షలు ఖర్చుపెట్టి చదువుతున్నారుకదా! ఎందుకు చదువుతున్నారు? ఎందుకు పెద్దలు పిల్లలని లక్షలు ఖర్చుపెట్టి చదివిస్తున్నారంటే లాభ మున్నది కనుక.

మఱి ఆధ్యాత్మిక జగత్తులో యీ జపము, ధ్యానము,

www. missionrk.com

ప్రాణాయామము చేస్తే యెంత లాభము వస్తుంది. మీరు చనిపోరు. రోగరహితమైన శరీర ముంటుంది. మీరు కోరిన ప్రతీ కోరికా తీరుతుంది. మీ కోరికే కాదు మీ దగ్గఱికొచ్చిన వాళ్ళ కోరికలూ తీరుతాయి. ఇసుక తీసి యిస్తే బంగారమై పోతుందని మీరు విన్నారు. కానీ మీకు అది నేర్చుకోవాలని ఆసక్తి కలగటము లేదు. ఆ ఆసక్తిని యెవరూ తీసికొనిరాలేరు. ఇదంతా మీరు చదువుకుని యిన్ని లాభాలున్నాయి'ట'– కనుక చేస్తామంటారు. ట–కారాలెందుకు? ఉదాహరణగా ఓ వివేకానంద కనిపిస్తున్నారు, ఓ శ్రీరామశర్మ ఆచార్య కనిపిస్తున్నారు, ఓ అరవిందో కనిపిస్తున్నారు .........ఇప్పుడు బ్రతికి వున్న అనేకమంది మహాత్ములు కనిపిస్తున్నారు.

మీరు టి.వి.లో సంస్కార్ చానెల్ ఆన్ చెయ్యండి. ఆ మహాత్ములు వుచ్చే వుపన్యాసాన్ని కొన్ని లక్షలమంది కూర్చుని వింటున్నారు. మీరు కూడా ఆ విద్యని నేర్చుకుని చెప్పగలిగితే మీ మాటలు కూడా కొన్ని లక్షలమంది వింటారుగా! కష్టము మాస్టరుగారు. చదువు కష్టమే. ప్రయోగము చేస్తున్నప్పుడు దాని యొక్క తర్కాన్ని అర్థము చేసికోండి. మీరు గురునామము చేసుకుంటే మీరే గురువైపోతారు. దానికి మీరేమి చెయనక్కఱ్లేదు. లైక్ ఎట్రాక్ట్స్ లైక్. మీరు యేవిధమైన ఆలోచనలు ఆలోచిస్తూంటారో అటువంటి వాతావరణమే యేర్పడుతుంది. అదీ సిద్ధాంతము. **మీకు యే ఆలోచన లేదు కనుక యేమీ జరగటము లేదు. ఒకవేళవున్నా ఆ ఆలోచన సరిగ్గా వుండదు. ఆలోచనలను మార్చేసుకుంటూ వుంటారు. ప్రయోగమంటే ఆలోచనల నియంత్రణ. అదీ అర్థము. అది చెయ్యటము అభ్యాసము చెయ్యండి.**

ఆ స్థితికి వెళ్ళాలనుకుంటూ యీ గురునామాన్ని పట్టుకొండి. 'ఓం శ్రీరామశర్మ ఆచార్య సద్గురు పాదుకాభ్యాన్నమః – అనండి. గురు నామమే యెందుకంటే అది వాతావరణంలో మార్పు తెస్తుంది. ఉదా॥

www. missionrk.com

మేఘమాల వున్నదా? అని అడిగాను. వెంటనే దానికి స్పందించి మేఘమాలే స్వయంగా నేను యిక్కడున్నా నని జవాబిస్తుంది. ఆమె లేకపోతే? ఉందనో లేదనో మీరు జవాబిస్తారుకదా! మీరు స్పందించారుగా! మఱి శ్రీరామశర్మ ఆచార్య సద్గురు పాదుకాభ్యాన్నమః– అంటే యెవరు స్పందిస్తారు. ఆయన స్పందిస్తారు. మరి ఆయన సర్వజ్ఞుడు, సర్వసమర్థుడు, సర్వవ్యాపకుడు కదా!! మరి మీరు పిల్చిన ప్రతీ పిలుపు ఆయన దగ్గఱికి వెళుతుందికదా! మఱి మీకా నమ్మక ముండాలికదా! ఆ నమ్మక ముంటే మీరు పిలుస్తున్నప్పుడు ఆయన కదులుతున్నాడని తెలిస్తే మీ ద్వారా ఆయన పలుకుతాడు. మీరు దాన్ని పట్టుకోవాలి అంటే, నిశ్చలమైన మానసిక స్థితిని తెచ్చుకుంటారు కనుక. ఎందుకంటే యేదో వినాలని వున్నది. మీకు వినాలని లేకపోతే గురువు ఆ మానసిక స్థితిని తేలేడు.

ఏకలవ్యుడు చేసిన ఘనకార్యమిదే. అలాగే నిజానికి మీరేమీ చెయ్యక్కఱ్లేదు. నేను ద్రోణాచార్యుడిని అని అనుకుంటే ఆయనలాగ బాణము వేసేయగలుగుతారు. ఏకలవ్యుడికి ఆ సమర్పణ వున్నది. అందుకనే

**గురుర్బ్రహ్మా ర్గురుర్విష్ణుర్గురుర్దేవో మహేశ్వరః ।**

**గురుసాక్షాత్ పరబ్రహ్మా తస్మై శ్రీగురవే నమః ॥**

ఆ గురువు పేరు అంటారేతప్ప గురుస్వరూపాన్నికానీ ఆయన మనకి పలుకుతున్నాడని కానీ ఆలోచించరు. అలా ఆలోచించటమే ప్రయోగమంటే. ఏ గురువైతే మీకా మంత్ర దీక్షనిచ్చారో ఆయనే మీకు గురువు. మనకి దీక్ష యెవరిచ్చారు? శ్రీరామశర్మ ఆచార్య. మీకు గాయత్రి మంత్ర దీక్షనిచ్చేవారంతా మైకుల్లాంటివారే. ఆయన యివ్వమన్నాడు కనుక యిస్తున్నారు. ఆయన చెప్పమన్నాడు కనుక చెప్తున్నారు. అందుచేత యీ మధ్యన చెపుతున్నవాళ్ళు ఆయన వల్ల పలుకుతున్న మైకులు.

www. missionrk.com

అందుచేత మనకి అసలు గురువెవరు? శ్రీరామశర్మ ఆచార్య! ఆయన యు స్థాయి వ్యక్తి? మీకు తెలుసుకదా ఆయనము లేదంటే మీరు ఆయనని పిలవటము లేదు. నువ్వు పలకాలి గురుదేవా! అన్నట్లు పిలవాలి. ఆ ఆర్తి రావాలి. అప్పుడు పలుకుతాడు.

శ్రీరామకృష్ణపరమహంస యెంత ఆర్తితో అమ్మని పిలిచేవాడు! ఏది చేసినా ఆ ఆర్తితో చెయ్యండి. మంత్రజపము ఆర్తితో చెయ్యండి. అప్పుడు ఫలితాలు వస్తాయి. దాన్ని ప్రయోగము అంటారు.

**నాల్గవది–** to teach — అందుకని యితరులకి చెప్పండి. జపము యెలా చెయ్యాలో యితరులకి చెపితే మీకు జపము యెలా చెయ్యాలో అర్థమౌతుంది. ఆ చెప్పటంలోనే అసలు మీకే ధ్యాన మెలా చెయ్యాలి? జప మెలా చెయ్యాలి? అనేది అర్థమౌతుంది. అందువల్ల చెప్పుకుంటూ వెళితే యేది యెలా చెయ్యాలనేది అర్థమౌతుంది. పైవాడు క్రిందివాడికి తన అనుభవాలు చెపుతూవుంటాడు.

**ఐదవది–** learn — చదవటము– ఆలోచించడము– ప్రయోగము చెయ్యటం, చెప్పటమే మఱియు దాన్ని నేర్చుకోవటము. నువ్వెప్పుడైతే యితరులకి చెపుతావో అప్పుడు నీకే విషయము తెలుస్తుంది, తెలుసుకుంటావు.

ఈ 5 చరణాలని గుర్తుంచుకోండి.

1. చదవటము, 2. ఆలోచించటము, 3. ప్రయోగము చెయ్యటము, 4. బోధించటము, 5. నేర్చుకోవటము.

until such time as the entire level of psychic phenomena has been lifted out of its present ignorant, speculative and negative position

to one of potent assurance, proved technique, and spiritual expression.

ఈ ప్రక్రియ యెంతవఱకు కొనసాగాలి? యెంతవఱకు అంటే సాధకునకు సిద్ధాంతాల మీద (potent assurance) దృఢమైన విశ్వాసము యేర్పడేంతవఱకు. తద్వారా అతనిలో ఆధ్యాత్మిక ప్రస్ఫురణ (spiritual expression) జరగాలి. ఈనాడు ఆధ్యాత్మికత అంతా ఒక గందరగోళంగా వున్నది. మామూలు కళాశాలకి, కార్యాలయాలకి చిన్న పిల్లలని తీసికెళ్ళరు. కానీ ఆధ్యాత్మిక తరగతులకు పిల్లలని తీసికెళ్ళటమే కాకుండా వాళ్ళు అల్లరి చేస్తే చూసి ఆనందిస్తూంటారు కూడా.

చిన్మయానందగారి జ్ఞానయజ్ఞంలో జరిగిన సంఘటన యిది. ఒకసారి ఆయన యెవరో అల్లరి చేస్తే కోప్పడ్డారుట. ఆయనేం గురువండీ కోపము తెచ్చుకున్నారు అని అన్నారు. అంటే ఆధ్యాత్మికవిద్య పనికిఱాని విద్య. అల్లరి చేస్తే యేమీ అనకూడదు. నేర్చుకోవల్సిన పనిలేదు. నువ్వు వినాల్సిన పని లేదు. ఆ చెప్తున్నాయన కోపము తెచ్చుకుంటే ఆయనకి ఆధ్యాత్మికత గురించి యేమీ తెలీదు. నీకే అంతా తెలుసన్నమాట. ఆ నిర్లక్ష్యస్థితి నుంచి ముందు మీరు బయటపడండి.

భారతీయులకి వున్న పెద్ద అహంభావమేంటంటే– వాళ్ళకి మాత్రమే ఆధ్యాత్మికత గురించి అంతా తెలుసునని. ఎంత తెలుసో నాకు హైదరాబాద్‌లో వున్నప్పుడు తెలిసింది. నేను అక్కడ ఒక పుస్తకము చదివాను. ఆ పుస్తకము వ్రాసినాయనకి డాక్టరేట్ ఇచ్చారు. ఆయన యే విషయము మీద థీసెస్ వ్రాశారంటే– శివుడి యొక్క యే చేతిలో శంఖము వుంటుంది? అన్నదాని మీద. ఆయన చివరికేమి తేల్చాడో తెలుసా! అసలు శివుడి చేతిలో శంఖము వుండదని. ఆ కాస్త మాట చెప్పటానికే ఆయనంత అధ్యయనము చేసి, చర్చించి మఱీ చెప్పాడు.

www. missionrk.com

ఆధ్యాత్మికతలో వాదించే హక్కు లేదు. ఎప్పుడు మీకా హక్కు వుంటుంది? ఒక విషయాన్ని బాగా చదివి, ఆలోచించి, ప్రయోగము చేశాక. నువ్వు చెప్పిన ఫలితాలు రాలేదంటే అప్పుడు వాదించే హక్కు వుంటుంది. అప్పుడు అతనుకూడా యే కారణాల వలన ఆ ఫలితాలు రాలేదో చెప్తే చెపుతాడు లేకపోతే లేదు. అలాగే ఆడవాళ్ళు గాయత్రీ మంత్రము చెయ్యవచ్చా! చెయ్యకూడదా! అని చర్చించుకుంటారు. అసలు గాయత్రీ అంటే యేమిటో యిద్దఱికీ తెలీదు. కానీ దానిగురించి చర్చిస్తారు.

ESOTERIC SCHOOLS AND DISCIPLINES:

**ఆధ్యాత్మిక సంస్థలు-శిష్యులు :-**

ఈనాడు చాల ఆధ్యాత్మిక సముదాయాలున్నాయి. శిరిడిసాయి సముదాయమున్నది. సత్యసాయి సేవా సమితి...... ప్రతీ సముదాయములో ఒక్కొక్కళ్ళు కొన్ని నియమాలు చెపుతారు. సి.వి.వి. వాళ్ళేవము చేస్తే చాలు అంటారు. ఇంకొంతమంది యేమంటారు? మీరు గాయత్రీ చెయ్యవచ్చు అని. ఇంకోళ్ళు మీరు గాయత్రీ చెయ్యకూడదంటారు. ఇంకో సమూహము వాళ్ళు యేమంటారు? మేము చెప్పినట్లే చెయ్యాలి, యింకోళ్ళు చెప్పినట్లు చెయ్యకూడదని అంటారు.

ఒక ఊళ్ళో ఒక సాధనా శిబిరము పెట్టారు. బాగా వర్షము కుఱిసింది అప్పుడు. దానికి నేను వెళ్ళాను. నాతో పాటు మౌనస్వామి అనే ఆయనకూడా వున్నాడు. అక్కడ ఒకాయన నన్ను కలిశాడు. ఆయన ‘ఈ మౌనస్వామి చెపితే వినటము లేదు, మీరైనా చెప్పండి మాస్టరుగారు గాయత్రీ చెయ్యవద్దని, మీరు కూడా యీ వర్షంలో సాధనా శిబిరానికి వచ్చి మీ సమయాన్ని వృథా చేసుకుంటున్నారు– అని అన్నాడు. పైగా మీరు యిదంతా చెయ్యకుండా ధ్యానము చేసుకుంటే చాలు, ప్రపంచము మారిపోతుంది’ అన్నాడు. మీరు చెప్పింది సరైనదే. ఇంతకీ నన్నేమి

చెయ్యమంటారు అని నేను ఆయన్ని అడిగాను.

ఆధ్యాత్మికవిద్యలో మీ గురువు రెండవ తలంలో వున్నాడు, మా గురువు ఏడవతలంలో వున్నాడు. అందుచేత మీరు మా గురువు దగ్గఱికి వచ్చి దీక్ష తీసుకుంటే మీరుకూడా ఏడవ తలంలోకి వెళ్ళిపోతారు అన్నాడు. అలాగా! అన్నాను. ఇంతకీ మీ గురువేమి చేస్తూ వుంటాడని అడిగాను నేను. ఏమీ లేదండీ మా గురువు భృకుటి దగ్గఱ యిలా నొక్కుతాడండీ మీకు జ్ఞానజ్యోతి కనిపిస్తుంది అన్నాడు. నేనూ నొక్కుతానయ్యా, భృకుటి స్థానంలో నొక్కితే వెలుతురు కనిపిస్తుంది, దీనికి ఏడవ తలంలో వుండనక్కఱ్లేదు అని అన్నాను. అయినా అతను లేదండీ మా గురువుగారు జ్ఞానజ్యోతిని చూపిస్తారు అన్నాడు. ఇంతకీ నీకు జ్ఞానజ్యోతిని చూపించారా, అయితే నీకు ఆత్మసాక్షాత్కారం అయితే నాకేదన్నా చెప్పు వింటానన్నాను. అతనేమీ మాట్లాడలేదు.

అలా ఆధ్యాత్మికవాదులము అని అనుకువాళ్ళు విపరీతమైన భ్రమలో పడుతున్నారు.

EMPHASIS MUST BE LAID UPON THE AVOIDANCE OF ALL FANATICISM AND INTOLERANCE.

FANATICISM AND INTOLERANCE ఈ రెండు లక్షణాలు నేడున్న ఆధ్యాత్మిక సంస్థలో చేరదల్చుకున్న వ్యక్తికి వుండకూడదు.

FANATICISM –అంటే ఏమిటి? మా గురువే గొప్ప. మా సంస్థే గొప్ప.....అని.

ఒకసారి థియోసాఫికల్ సంస్థవాళ్ళు పిలిస్తే నేను ఆస్ట్రేలియా వెళదామనుకున్నాను. నాకు అక్కడ తెలిసున్న స్నేహితులున్నారు. అక్కడ థియోసాఫికల్ సంస్థ అంతర్జాతీయ సమావేశము జరుగుతోంది. దానికి

www. missionrk.com

నా పేరుకూడా యిచ్చారు. కావల్సిన విషయాన్ని సేకరించి వాళ్ళు కరపత్రంలో వేసుకోవటానికి పంపించాను. సరే నేను మామూలుగా సంతకము పెట్టినట్లే **'మారెళ్ళ. శ్రీరామకృష్ణ'** అని సంతకము పెట్టి పంపించాను. నా స్నేహితులు అలా బావుండలేదని మాస్టర్ ఆర్.కె. అన్నారు. దానితో కొంపలంటుకుపోయాయి. థియోసాఫికల్ వాళ్ళేమన్నారంటే హిమాలయాలలో యిద్దతే మాస్టర్లున్నారు. మళ్ళా యీయన మాస్టరేంటని. వాళ్ళ యొక్క ఆ మూర్ఖత్వము మీకు అర్థమైందా!

నేను వెళ్ళి వుంటే వాళ్ళకి విషయం అర్థమయ్యేటట్లు చెప్పేవాడిని. మాస్టర్ ఆర్.కె. అంటే మనవాళ్ళ వుద్దేశ్యం యేమిటి? మారెళ్ళ. శ్రీరామకృష్ణని. వాళ్ళేమి అర్థము చేసికొన్నారు? హిమాలయాలలోని మాస్టర్ మౌర్య, మాస్టర్ ఆర్.కె. కి సమానంగా నేను వున్నానని చెప్పుకుంటున్నానని. అడిగితేకదా తెలిసేది. FANATICISM అది. చాలా ఆధ్యాత్మిక సంస్థల్లో యిది వున్నది. ఒక సంస్థ యొక్క ఉదాహరణ యిచ్చానంతే. మీలోకూడా ఆ మూర్ఖత్వము వుందేమో! మా రామకృష్ణ మాష్టర్‌గారు చెప్పిందే సరైనది, ఇతరులు చెప్పింది తప్పు అని. FANATICISM అంటే అర్థమైంది కదా! FANATICISM వద్దు, అంటే మంకుపట్టువద్దు. ఇది సరైనదని నువ్వనుకుంటే నువ్వు ఆ మార్గంలో వెళ్ళు.

తరువాతది INTOLERANCE – నీకు అసహనము వుండకూడదు. ఇంకో మతంపట్ల, సంస్థపట్ల అసహనము వుండకూడదు. అందఱూ కల్సి ఒకేచోట సాధన చేసుకోవచ్చు. మనకి ఇంటర్మీడియెట్‌లో ఎమ్.పి.సి. మఱియు బై.పి.సి.లో రసాయనశాస్త్రము వుంటుంది. బయోకెమిష్ట్రీలో కూడా వుంటుంది.......వాళ్ళందఱూ రసాయనశాస్త్రమును అధ్యయనము చెయ్యాలి. వాళ్ళంతా ఒకే తరగతిలో కూర్చుని చదువుకుంటారు. అప్పుడు వాళ్ళు దెబ్బలాడుకోరు. అలాగే యీ ఆధ్యాత్మికవిద్య గురించి నేర్చుకుంటున్నప్పుడు మీరూ దెబ్బలాడుకోనక్కఱ్లేదు. కానీ మీకు

దెబ్బలాటలెందుకు వస్తున్నాయంటే మీరు ఆధ్యాత్మిక జగత్తులో వున్న విద్యని గురించి మాట్లాడటము లేదు. ఆధ్యాత్మికతను గురించి చెప్పే గురువు గురించి మాట్లాడుతున్నారు. ఆయనకి మీసాలున్నాయా లేవా? ఆయన పిలక పెట్టుకున్నాడా...... అంటే బాహ్య ఆడంబరాలకి మాత్రమే మీరు ప్రాముఖ్యమిస్తున్నారు తప్ప ఆధ్యాత్మికతకి ప్రాముఖ్య మివ్వడము లేదు. ఎప్పుడైతే ఆధ్యాత్మికతకి ప్రాముఖ్యమివ్వరో యెదుటివాడు మిమ్మల్ని వెక్కిరించేసరికి మీరు గాభరాపడిపోతావు. తప్పక్కడ జరుగుతోంది.

మీ గురువు, గాయత్రీమాత యేమి చేసిందయ్యా!...అంటారు. నువ్వు ఇంజనీరింగ్ చదువుతున్నావు కదా. ఏమయ్యిందయ్యా! అని యెవరైనా అడుగుతున్నాడా?అడగటము లేదుకదా. బాహ్యజగత్తులో జరిగే సంఘటన లేవో జరుగుతున్నాయి. జరగనివి జరగటము లేదు. కానీ ఆధ్యాత్మికత దగ్గటికి వచ్చేసరికి యేమౌతోంది? అసహనము వస్తోంది. అసహనము వుండకూడదు.

**ప్రాణాయామంతో నూతన ప్రపంచ ఆవిర్భావము :-**

Breathing exercises or pranayama should not be undertaken without expert guidance and only after years of spiritual application, devotion and service.

ప్రాణాయామాన్ని మాత్రము చాల జాగ్రత్తగ అర్థము చేసికోండి, ప్రాణాయామాలలో మీకు ఆధ్యాత్మికతలో అనేక సంవత్సరాల భూమికవుండి, సాధన చేసిన తరువాతే తీవ్రమైన, కష్టమైన ప్రాణాయామాలకి వెళ్ళాలి. మన అదృష్టమేంటంటే యేదిచేసినా ప్రమాదము లేదు. ఎందుకంటే సరిగా చెయ్యము కనుక. ప్రాణాయామమనగా **మనస్సును శ్వాసతో జోడించగల్గటము. శ్వాసలోనికి వెళ్ళినప్పుడు మనస్సు లోపలికి వెళ్ళాలి.**

www. missionrk.com

శ్వాస బయటికెళ్తున్నప్పుడు మనస్సు బయటికెళ్ళాలి. మనస్సు అనగా ఐదు ఇంద్రియాలని నియంత్రించే శక్తి. ఇప్పుడు మన మనస్సులు బాహ్య అనుభూతులకి స్పందిస్తు న్నాయి. మనస్సులోనికి వెళ్తున్నప్పుడు అంతర్జగత్తు భౌతిక జగత్తులాగే దృగ్గోచరమవ్వాలి. దాన్నే దివ్యస్పర్శ, దివ్యదృష్టి, దివ్యశ్రవణము, దివ్యరసము, దివ్యగంధములుగా అనుభూతి చెందాలి. ఆపకుండా ఒక సంవత్సరంపాటు యేదైనా చేస్తేనేకదా మీకు ఫలితము వచ్చేది. మీరసలు మొదలెట్టేటప్పుడే మీకు మనస్సు దానిమీద వుండదు. వాయువు లోపలికి వెళుతుంటే మీ మనస్సు యెటో వెళుతుంది.

ప్రాణాయామాలలో రెండు మాత్రమే మీరు నిరాఘాటంగా చేసుకోవచ్చు.

1. సుఖ ప్రాణాయామము, 2. లోమ–విలోమ ప్రాణాయామము. ఈ రెండు ప్రాణాయామాలలో మీరు గుర్తుంచుకోవల్సింది యేంటంటే – చాల నిదానంగా చెయ్యాలి వాటిని. ఎంత నిదానంగా గాలి పీల్చుకోగలిగితే అంత నిదానంగా గాలి పీల్చుకోండి. ఎంత మెల్లిగా వదలగలిగితే అంత మెల్లిగా గాలి వదలండి. ఈ ప్రాణాయామాలు మీరు యెన్నిసార్లు యెలా చేసుకున్నా పర్వాలేదు. మీరు ప్రాణాయామము 15 నిమిషాలు కూర్చుని చేసేటప్పుడు యేకాగ్రతతో చెయ్యండి. శ్వాస లోపలికి వెళుతూ యెప్పుడో వెనక్కి తిరుగుతుంది. ఆ బిందువుని పట్టుకోవాలి. అలాగే శ్వాస వదులుతున్నప్పుడు అది యెప్పుడో తిరిగి లోపలికి వెడుతుంది. ఆ బిందువుని పట్టుకోవాలి. దాన్నే బాహ్య అంతర్ కుంభకములని అంటారు. అది కేవలము మీరు కూర్చుని చేసేటప్పుడే పట్టుకోగలరు. దాన్ని రోజుకి 15 నిమిషాలపాటే చేసుకోండి. అంతకుమించి చెయ్యకండి.

## The present urgency

Esoterically speaking, a point of contact, a moment of ‘spiritual intercourse’ is imminent, and out of that moment a new world can be born.

www. missionrk.com

బిందువుని పట్టుకున్న ఆ క్షణములో ఒక క్రొత్త ప్రపంచము వుద్భవించవచ్చు. ఏ క్షణంలో? శ్వాస లోపలికి వెళుతూ వెనక్కి తిరగక ముందు క్షణంలో అంతః కుంభకములో అయినా; లేక వెనక్కి తిరుగుతూన్న క్షణంలో బాహ్య కుంభకములో అయినా. ఈ రెండు క్షణాలు చాలా అద్భుత మైన క్షణాలు. a new world can be born. అప్పుడు ఒక నూతన ప్రపంచము మళ్ళీ పుట్టవచ్చు. అందుకే మన శాస్త్రములలో యీ సృష్టిని భగవంతుని యొక్క ఉచ్ఛ్వాస నిశ్వాసాలంటారు. ఆ మాట విన్నారా యెప్పుడైనా? అది నూటికి నూఱుశాతము సరైనదే. అది ఆషామాషీగా అలంకారికంగా చెప్పిన మాట కాదు. నిజంగా మీ యొక్క ఉచ్ఛ్వాస నిశ్వాసాలతోనే మీరు పుడుతున్నారు. చనిపోతున్నారు. ప్రతీ క్షణము మీరు ద్విజులే. ద్విజత్వమంటే తిరిగి పుట్టడమనేగా అర్థము!

శ్వాస లోపలికి వెడుతున్నప్పుడు మీరు పుడుతున్నారు. శ్వాస బయటికి వెడుతున్నప్పుడు మీరు చనిపోతున్నారు. కంప్యూటర్‌లో బొమ్మలేర్పడతాయి. నిజానికి అక్కడ యే బొమ్మా వుండదు. ఉన్నది బిందువే. కానీ అవే బొమ్మలుగా కనిపిస్తాయి. అవి ప్రక్కప్రక్కనుండేసరికి అక్కడ బొమ్మ వుందనే భ్రాంతి కలుగుతోంది. అలాగే యీ బిందువులున్నాయి. శ్వాస లోపలికి వెళ్ళి– బయటికి తిరిగి వచ్చేయటము. ఈ రెండు క్షణాలలో ఓ క్రొత్త ప్రపంచము పుట్టవచ్చు. అందుకనే ప్రాణాయామాన్ని చాల జాగ్రత్తగా అనుభవజ్ఞుడైన గురువు దగ్గఱ నేర్చుకుని చెయ్యమని చెప్పేది. అంటే ప్రమాదమేదో జరుగుతుందని కాదు. మీకు విసుగువస్తుంది. ఆ బిందువు తెలియకుండా వుంటే, ఎలా చెయ్యాలో తెలియకుండా మీరు సంవత్సరాల తరబడి ప్రాణాయామాలు చేస్తే అప్పుడు దాని ప్రభావము వుంటుంది. కానీ మనస్సేమో శాంతించదు, విసుగు వస్తుంది. దానితో అక్కడ ద్వంద్వము వస్తుంది.

www. missionrk.com

విద్యుచ్ఛక్తి చాలా ప్రమాదము కనుక దాన్ని పీకెయ్యండి. గ్యాస్ చాలా ప్రమాదము కనుక దాన్ని తీసెయ్యండి అంటామా! అనము. ప్రమాదము యెప్పుడు? అవగాహన లేకుండా చేస్తే. అవగాహనతో చేస్తే? అన్నీ మంచివే. మీరు లోతైన శ్వాసని బాగా మెల్లిగా పీల్చుకోమని చెపుతున్నానుకదా! మెల్లిగా గాలి పీల్చుకోండి. మెల్లిగా వదలండి. అది యెప్పుడైనా చేసుకోండి. 15 నిమిషాలు ప్రాణాయామము చేస్తున్నప్పుడు యీ శ్వాస ముఖ్యము కాదు. గాలి లోపలికి వెడుతోంది. అది యెక్కడో వెనక్కి తిరిగి బయటికి వస్తుందికదా! ఆ బయటికి వచ్చే గాలి అలా బయటికి వస్తూండదు. అది యెప్పుడో లోపలికి వెడుతుంది. ఆ బిందువుని పట్టుకోండి. అది ముఖ్యము.

and out of that moment a new world can be born. Read this again. CAN BE BORN,

దాన్ని పట్టుకున్న క్షణములో నూతన ప్రపంచము రావచ్చు. కానీ ఆ నూతన ప్రపంచము యెప్పుడు వస్తుందంటే మానవజాతి దానికొఅకు ప్రయత్నిస్తే. ప్రయత్నించకపోతే రాదు. అందుకు యీ గందరగోళమంతా. పాపము గురువుల ధ్యానంతోనే నూతనసృష్టి తెచ్చెయ్యగలిగితే వాళ్ళీ పుస్తకాలూ అవీ యేమీ వ్రాయరు, మన జోలికీ రారు. మన జోలికి యెందుకు రావల్సివస్తోందంటే కొంతమందైనా యీ కార్యక్రమాలకి సహకరించకపోతే ఆ నూతన సృష్టి రాదు కనుక.

If that can be brought about, then there can be re-established on earth the condition which was brought to an end in earlier days, when the Hierarchy [in order to further man’s mental development] withdrew behind the scenes for a period of time.

ఇక్కడ మనము కోల్పోయిన సంఘటన గురించి చెపుతున్నాడు.

www. missionrk.com

పూర్వకాలంలో విశ్వామిత్రుడు, వశిష్ఠుడు మొదలగు గురువులు మానవుల తోపాటు కలిసివుండేవారు. వాళ్ళ ఆశ్రమాలు కూడా భూమిమీదే వుండేవి. రాముడు, కృష్ణుడు మొదలగు వారుకూడా ఆ ఆశ్రమాలకి వెళ్ళి విద్య నేర్చుకుని వస్తూండేవారు. కానీ యిప్పుడు? ఆ స్థాయి వ్యక్తులుకానీ, ఆ స్థాయి గురువులుకానీ కనిపించడము లేదు. ఎందుకంటే మీరు ప్రాణాయామము చెయ్యటం లేదు కనుక. అందుకే ప్రాణాయామము చెయ్యటము చేతకానివాడు అశ్వమేధ యజ్ఞము యేమి చేస్తాడన్నారు శ్రీరామశర్మ ఆచార్య గురుదేవులు. అసలు మామూలు యజ్ఞము చెయ్యటానికి కూడా ప్రాణాయామము చెయ్యడము రావాలి. ప్రాణాయామంలో యీ బిందువుని పట్టుకోవటము కనుక వస్తే... ద్రుపదుడు యజ్ఞము చేస్తే దృష్టద్యుమ్నుడు, ద్రౌపది 16 ఏళ్ళ వయస్సుగల వారిగా సకలాభరణాలంకారాలతోపాటు యజ్ఞకుండమునుండి బయటికి వచ్చారు; అలాగే మీరు కోరుకున్నవి వస్తాయి. లలితాదేవి యొక్క సహస్ర నామాలలో దీన్నే యిలా చెప్పారు–

**శ్రీమాతా శ్రీమహారాజ్ఞీ శ్రీమత్సింహాసనేశ్వరి**

**చిదగ్ని కుణ్డ సమ్భూత దేవకార్య సముద్యతా॥ (ల॥ స॥ నా॥ -1 శ్లో)**

**చిదగ్ని కుణ్డ సమ్భూత – దేవకార్యసముద్యతా–** దేవతల కార్యము చెయ్యటముకోసము చిదగ్ని కుండములోంచి ఆవిర్భవించినది లలితాదేవి. ఆ లలితాదేవిని మా అమ్మాయికి వుద్యోగ మిప్పించెయ్యి అని అడిగితే పాపము ఆవిడేమి చేస్తుంది? ఏమి చెయ్యలేదని నేను అనటము లేదు. చెయ్యగలదు. కానీ లలితాదేవి యెవరికి వుపయోగపడుతుంది? దేవకార్య సముద్యతా – దేవకార్యము చేసేవాళ్ళకి. ఆ దేవకార్యము గురించి మాట్లాడుతున్నారు గురువులు. దానికోసం మీరందఱూ కల్సి పనిచెయ్యాలి, కల్సి సాధనలూ చెయ్యాలి. అందుకే నేను మీరందఱూ కల్సి సాధనలు

www. missionrk.com

చేసికోమని చెపుతూంటాను. పైగా ఇవన్నీ ఒక్కరోజులో చెప్పేవికూడా కాదు. చెయ్యగా చెయ్యగా.... అప్పుడు మీరొక క్రమంలో, ఒక వరుసలో పడతారు.

దీన్ని క్రమంతప్పకుండా చేసికోవటమే. రోజూ భోజనము చెయ్యాలా! అని యెవఱు అడగరు. ఇవాళ సెలవురోజుకదా మాస్టరుగారు యివాళ భోజనము చేయనక్కర్లేదా అని యే విద్యార్థీ అడగడు. పైగా ఆ రోజు యింకా యెక్కువ తింటాడుకూడా. కానీ ఆధ్యాత్మికజగత్తులో యివాళ సెలవురోజుకదా! కాబట్టి యజ్ఞము వద్దు, పూజ వద్దు అంటారు. మళ్ళీ గురువులు మనతో కల్సి మనకి మార్గదర్శనము చేస్తూ మనతోపాటు జీవించాలంటే యీ కార్యక్రమాలు మాత్రము వదలకుండా చెయ్యాలి. వాటిని వదలకండి. జపము, ధ్యానము, ప్రాణాయామము కల్సి చేసికుందాము. మీరు వాటి ప్రాముఖ్యతను అర్థము చేసుకోండి.

Two thoughts should engage our attention;

ఈ కార్యక్రమాలు చేస్తున్నప్పుడు రెండు ఆలోచనలమీద మీ దృష్టివుండాలి. ఏంటవి?

1. The re-establishing of this closer relation –

గురుశిష్యల మధ్య మళ్ళీ సంబంధము యేర్పడటానికి కావల్సిన ప్రయత్నము మన మెలా చెయ్యగలము?

2. Work of practical kind that each of us can do to bring about this recognition.

ప్రయోగాత్మకంగా ప్రపంచంలో అసలిలాంటి పరిస్థితులు యేర్పడటానికి మానవజాతి యే ప్రయత్నము చెయ్యాలి అన్నదానికి మీరు యేమి చెయ్యగలరు? ఈ రెండు ప్రశ్నలకి మీరు జవాబిచ్చుకున్నప్పుడు యీ

పుస్తకముయొక్క అధ్యయనము మీకు వుపయోగపడుతుంది. 1. మీరు రెండు గంటల సాధన చేసుకోవాలి. ఎందుకు చేసుకోవాలి? గురువు మీ దగ్గరికి రావటానికి. ఋషులకి బాహ్య ప్రకటీకరణ కావాలనే కోరిక వున్నది. వాళ్ళంతా బాహ్య ప్రపంచంలో యీ భారతభూమిలో 7 చోట్ల తమ ఆశ్రమాలని పెట్టుకోవటానికి సిద్ధంగావున్నారు. కొన్నిచోట్ల ఈ ఆశ్రమాల నిర్మాణము కూడా పూర్తైపోయివున్నది. తమాషా యేంటంటే విద్యార్థులు లేరు. కొన్ని విశ్వ విద్యాలయాలలో యేంటంటే– ఫలానా కోర్స్ వున్నది, మేము విద్యార్థులని చేర్చుకుంటాము అని చెప్పి విద్యార్థులని చేర్చుకుంటారు. తరువాత వాళ్ళు వుత్తరము పంపిస్తారు. ఏమని? ఆ కోర్స్‌కి కావల్సినంత మంది విద్యార్థులెవఋ రాలేదు కనుక ఆ విషయము చెప్పటము లేదని. ఇక్కడా అలాగే వున్నది. మేము బాహ్యంగా ఆశ్రమాలని తెరిచిపెట్టాం. ఫలానాఫలానా ఆశ్రమాలున్నాయి. ఎవరైనా వచ్చి చేరితే మేము పాఠాలు చెపుతాము అని అంటున్నారు గురువులు.

5 కోట్లమంది 2003వ సంవత్సరము పుష్కర స్నానానికి వెళ్ళారుకానీ గురువుల ఆశ్రమాలకి ఒక్కరు వెళ్ళలేదు. గురువులు పిల్చినా! ఎందుకంటే గురువులకు మనము యేమాత్రము విలువివ్వడము లేదు కనుక.

2. Work of practical kind that each of us can do to bring about this recognition.

IT SHOULD BE REMEMBERED THAT THE FINAL ACTIVITY, WHICH WILL BRING ABOUT THIS SPIRITUAL EVENT MUST COME FROM OUTER PLANE ACTIVITY. ALL OF US WHO ARE OCCUPIED WITH THE PLAN ARE SEEKING EARNESTLY FOR THOSE <u>WHO CAN HELP US AND TO WHOM APPEAL CAN BE MADE FOR PUTTING FORTH THE FINAL EFFORT WHICH</u>

www. missionrk.com

WILL BRING THE DESIRED AND ANTICIPATED RESULT.

మీరు గురువుల యొక్క వ్యధా, వాళ్ళ యొక్క బాధా అర్థము చేసుకోండి. THE FINAL EFFORT – అంటే తుది ప్రయత్నము. అంతిమ ప్రయత్నము. దేనికి అంతిమ ప్రయత్నము చేస్తున్నారు వాళ్ళు? **సప్త ఋషుల యొక్క ఆశ్రమాలు బాహ్య జగత్తులో యేర్పడాలని.** ఎప్పుడు యేర్పడతాయి? మీరు రెసిడెన్షియల్ కళాశాలకని వెళ్ళి అక్కడ చేరకుండా ఆశ్రమంలో చేరితే. మీరు ఆశ్రమంలో వుంటేకదా ఆశ్రమము క్రియాన్వితమయ్యేది. కాదండీ మేము రెసిడెన్షియల్ కళాశాలకి వెళ్ళిపోతాము అంటే అదే సక్రియమౌతుంది. ఈ ఆశ్రమం క్రియాన్విత మవ్వదు.

మీరు చాల తీవ్రంగా యీ మాటలు విని అర్థము చేసుకోండి. వ్యక్తిగతంగా మీ జీవితాలు యే దాటిలో వెడుతున్నాయో, మీకున్న సమస్య లేంటో నాకు తెలీదు. ఏ దాటిన వెడుతున్న వారైనా గురువుయొక్క ఆశ్రమములోకి వెళ్ళిపోయి వుండవచ్చు. వెడుతూంటే మరేమి పర్వాలేదు. మీరు యిప్పుడు వెడుతూన్న దాటి ముఖ్యము కాదు. ముఖ్యము యేమిటి? గురువుల యొక్క ఆశ్రమంలో మీరు జీవించగలగటము.

IT SHOULD BE REMEMBERED THAT THE FINAL ACTIVITY, WHICH WILL BRING ABOUT THIS SPIRITUAL EVENT MUST COME FROM OUTER PLANE ACTIVITY.

ఈ బాహ్య జగత్తులో మీనుండి మాకిది కావాలనే క్రియ కని పించాలి. మాటలతో కాదు. మీయొక్క ఆచరణ, మీ యొక్క జీవిత విధానంలో అది తెలియజెయ్యాలి. ఈ బాధ IT MUST COME FROM OUTER PLANE ACTIVITY. ఈ ఋషి పరంపర గురించి చెపుతున్నాడు. జ్వాలాకూల్ మహర్షి హిమాలయాలలో వున్న తన గురువు, తన గురువు యొక్క గురువులు వాళ్ళ గురించి చెపుతున్నాడు.

ALL OF US WHO ARE OCCUPIED WITH THE PLAN – ఈ ప్రణాళికతో మనమందఱము సంబంధము పెట్టుకున్నాము. మీలో ఆసక్తి వున్న వాళ్ళు వెంటనే రంగంలోకి దూకెయ్యండి. తరువాత యేమి చెయ్యాలి?

మీ చుట్టప్రక్కల యిలాంటి ఆలోచనా ధోరణి వున్నవాళ్ళకీ విషయం గురించి చెప్పి మీరూ దీనిలో పాలుపంచుకోగలరా!! అని అడగండి. ఈ తీవ్ర అంతిమ ప్రయత్నము వూహించిన ఫలితాన్ని తేగల్గుతుంది.

మూడవ అధ్యాయము

## విశ్వ ప్రణాళికలో రాబోయే విజ్ఞానము విశ్వ ప్రణాళికలో పాలుపంచుకోవాలంటే....?:-

Ask yourself sincerely the following questions:

1. Do I really and in truth desire the establishment of this closer interplay between inner and outer worlds? If so, what am I prepared to do

in order to bring this about?

2. What definite contribution can I make? What more can I give in:

A] Meditation, B] Understanding the plan, C] Love of my fellow men?

Remember that *meditation* gives a clear picture of the plan

*Understanding* brings the Plan into the world of desire

*Love* releases the desire into physical manifestation

3. The goal is to educate public opinion on this event.

a. Have I spoken to all I could or have I been held back by fear?

b. Have made all possible efforts to distribute pamphlets on this subject?

c. Have I aided in material and financial way and in any other possible way I could? Can I do more? Can I not dedicate some more time every-day to this definite idea and to service?

SAMAYA DAN, AMSA DAN, PRATIBHA DAN.

గురువుల ఆశ్రమాల అభివ్యక్తీకరణ చెందటానికి మఱియు వారి ప్రణాళికలను మనము నిత్యజీవితంలో దింపుకుంటూ తదనురూపమైన సమాజాన్ని నిర్మించటానికి నిజాయితీగా రెండు ప్రశ్నలకు మనము సమాధానము చెప్పుకోవాలి.

**1. నేను అంతర్జగత్తు, బాహ్యజగత్తుకు మధ్య చాలా దగ్గఱ సంబంధాలు, యిచ్చిపుచ్చుకోటాలు నేను నిజముగా ఆశిస్తున్నానా? అలా కోరుకునేటప్పుడు ఆ పరిస్థితులేర్పడటానికి నేను యేవిధమైన సంసిద్ధతను కలిగివున్నాను?**

**2. దానికి నావంతుగా కచ్చితంగా యిలా సహకరిస్తాను అనే నిర్ణయాలు తీసుకున్నానా?**

www. missionrk.com

ముందు పుటలలో యీనాటి ప్రపంచ పరిస్థితులన్నీకూడా పృథ్వి యొక్క అన్నమయపొర, వ్యక్తులయొక్క అన్నమయపొరలు కరిగించి వేయబడ్డాయని తెలుసుకున్నాము. ఈ అన్నమయపొర లేనప్పుడు బాహ్య అంతరంగ జగత్తుల మధ్య సంవాదమేర్పడుతుంది.

ఈ అన్నమయపొరను చీల్చుకోవడానికి మీరు సిద్ధంగా వున్నారా? సిద్ధంగా వుంటే దానికి మీరేమి ప్రయత్నము చెయ్యాలి?

**ప్రతీ సాయంత్రము రెండుగంటలపాటు సామూహికంగా జపము, ప్రాణాయామము, ధ్యానము చేసుకోవాలి. అలా చేస్తున్న వాళ్ళందరూ విశ్వప్రణాళికలో పాలుపంచుకుంటున్న వారేనని గుర్తుంచుకోండి.**

ఏకాకిగా యింట్లో కూర్చొని సాధన చేస్తాను అంటే జరగదు. దానికి హైవోల్టేజ్ కావాలి. ఇంట్లో వుంటే ఒక వోల్టు బ్యాటరీ మాత్రమే వుంటుంది. గొలుసుకట్టులాగ 20మంది కూర్చుంటే 20 వోల్ట్స్ అవుతుంది. మనలో, గురువులకున్నంత ఆధ్యాత్మిక శక్తి వుండకపోవచ్చు. కానీ మనమందరము కలిసి కూర్చుంటే గురువులకంటె యెక్కువ పని చేయగలుగుతాము. **సామూహికంగా** చేస్తున్న సాధనా కార్యక్రమము కచ్చితంగా మంచి ఫలితాలకి దోహదము చేస్తుంది. దీనిని యుగసంధ్యారాధన అంటారు.

**యుగసంధ్యారాధన ః-**

**రెండుగంటల సాధనా వివరాలు ---**

సాయంత్రము ః 6-6.15 -- మూడు ఆసనాలు.

6.15-6.30- సుఖ ప్రాణాయామము లేక లోమవిలోమ ప్రాణాయామము.

6.30-7.15-- గాయత్రీమంత్ర జపము.

7.15-7.30-- ఓంకార సాధన.

7.30 - 8.00 --- స్వాధ్యాయము.

ఇవి యెవరైనా యెప్పుడైనా రెండుగంటలపాటు చేసుకోవచ్చు.

2. What definite contribution can I make? What more can I give in:

A] Meditation

B] Understanding the plan

C] Love of my fellow men?

జపము, ప్రాణాయామము, ధ్యానము యీ మూడు చేయాలని చెప్పానుకదా! రెండు గంటలకంటె యెక్కువ మీరు యివి చేయనక్కర్లేదు. ఎక్కువ చేసినా దానికి మీ శరీరాలు సహకరించవు. ఈ రెండు గంటలు పూర్తిగా యీ ప్రణాళికకు యిచ్చేయండి. మిగిలిన 22 గంటలు మీ యిష్టమొచ్చినట్లు జీవించండి. అంతకంటే మీకు యేమి స్వేచ్ఛ యివ్వగలము. ఎక్కువేమి చేయమనటము లేదు, తక్కువే చేయమంటున్నాము.

1.Remember that meditation gives a clear picture of the plan.

2.Understanding brings the Plan into the world of desire.

3. Love releases the desire into physical manifestation.

A] Meditation – ధ్యానము :– ఇది చేయటమువలన మీకు గురువుల ప్రణాళిక అర్థమౌవుతుంది. అర్థమైన తర్వాత మీరు మీ జీవితములో ఆ ప్రణాళికను యేవిధంగా మల్చుకుంటారు? అని

ప్రశ్నించుకోవాలి. దానిని గాయత్రిమంత్ర జపముతో మలుచుకోవచ్చు.

B] Understanding the plan –విశ్వ ప్రణాళికనర్ధము చేసుకోవటముః – జపము, ప్రాణాయామము, ధ్యానము యీ మూడు అర్థమయ్యాయికదా! తర్వాత స్వాధ్యాయము. స్వాధ్యాయము అంటే యిలాంటి పుస్తకాలు చదవటము. అసలు మనము యేమిచెయ్యాలో యివి చదివితే తెలుస్తుంది. లేకపోతే ముక్తి కోసము చేస్తున్నా మనే అపోహ రావచ్చు. భగవంతుడికే ముక్తి లేదు పాపము! ఇక మనమెంత?

**యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత ।**

**అభ్యుత్థాన మధర్మస్య తదాఽఽత్మానం సృజామ్యహమ్ ॥**

**(భ.గీ 4-7)**

అర్థం: భరతకులోద్భవుడవగు ఓ యర్జునా! అట్లు నేనవతరించుచుండుట యెందుకనగా యియెప్పుడు ధర్మము క్షీణించుచున్నదో, అధర్మము అభివృద్ధి యగుచున్నదో అప్పుడు అధర్మము నణచుటకును, ధర్మము నుద్ధరించుటకును నన్ను నేనే సృజించు కొనుచున్నాను. అనగా నేను స్వయముగా అవతరించుచున్నాను

అని సాక్షాత్ శ్రీకృష్ణుడే చెప్పుకున్నాడు. ఎప్పుడెప్పుడైతే అధర్మా నిది పైచెయ్యి అవుతుందో, అప్పుడు కచ్చితంగా ఆయన పుట్టాలి. పుట్టకపోతే సృష్టే నశిస్తుంది. అందుచేత మీరు యే భగవంతుని ఉపాసన చేస్తున్నారో ఆ భగవంతునికే ముక్తి లేకపోతే మఱి మీకు ముక్తి వస్తుందని యెలా అను కుంటున్నారు? మీరు చేస్తున్న యింకో తప్పు ఆలోచన చేస్తున్నారు. అది యేమింటి? ఖనిజజగత్తు నుండి మానవజగత్తు వఱకు యెదిగాము మనము. ఇది అందఱికీ తెలుసుకదా! ఇలా యెదగటానికి కొన్ని కోట్ల సంవత్సరాలు పట్టింది. ఇంతలా యెదిగిన యీ జగత్తు భగవంతునిలో

www. missionrk.com

లీనమైయిపోవడానికా? ఇది యింకో మూర్ఖమైన ఆలోచన. అంతకాడికి యీ కష్టమంతా యెందుకు?

ఒక కుఱ్ఱవాడు కుర్చీలో కాలుమీద కాలు వేసుకుని కూర్చుని యేదో వారపత్రిక చదువుతుంటే తండ్రి వచ్చి 'నాయనా! బాగా చదువుకో, కష్టపడి చదువుకొని మంచి మార్కులు తెచ్చుకో, వుద్యోగము వస్తుంది ..' అని చెప్పుకొస్తున్నాడు. దానికి ఆ కుఱ్ఱవాడు మాత్రము అయితే యేంటిట! అయితే యేంటిట? అని ప్రశ్నిస్తున్నాడు. అప్పుడు ఆ తండ్రి నువ్వు బాగా చదువుకుని మంచి వుద్యోగము సంపాదిస్తే కాలుమీద కాలు వేసుకొని హాయిగా జీవించవచ్చునని జవాబిచ్చాడు. ఇప్పుడు నేను చేస్తున్నది అదేకదా!! అని కుఱ్ఱాడు సమాధానమిచ్చాడు. అంటే తండ్రి ఒక భావముతో చెపితే కొడుకు యింకొక భావముతో అర్థము చేసుకున్నాడు.

ఆధ్యాత్మికజగత్తులో కూడా అదే జరిగింది. ఒకటి చెపితే యింకోటి అర్థము చేసుకున్నారు. ముక్తి కోరుకోవటము అనే దాన్ని చరమపురుషార్థము అన్నారు వేదాంతులు. ధర్మము, అర్థము, కామము, మోక్షాలలో మోక్షము అన్నది చరమపురుషార్థము అన్నారు. పురుషార్థము అంటే అత్యంత తీవ్రమైన ప్రయత్నము. ఎందుకయ్యా పురుషార్థము అంటే నువ్వు లేకుండా పోవడానికి! నువ్వు లేకుండా పురుషార్థము యెందుకయ్యా? పిచ్చిగా కోరికలతో జీవిస్తూంటారు. ఆ లేనిపోని కోరికలు తీరలేదని యేడుస్తూంటారు. మాస్టరుగారు! గురువుల పని చేయలేకపోతున్నాము అని యేడుస్తూంటారు. కానీ జపము, ధ్యానము, ప్రాణాయామము మాత్రము చెయ్యరు. అదే బాబు నువ్వు చెయ్యవలసింది. అంతకంటే యేమి చెయ్యక్కఱ్ఱేదు. కానీ ఒక షరతు, మీ యింట్లో చేసుకుంటే కుదరదు, సామూహికంగా చేసుకోవాలి. నా యింట్లో భగవంతునికి నైవేద్యము పెట్టకపోతే ఆయనకు ఆకలి వేస్తే తిండి యెవరు పెడతారు? అనంటారు చాలామంది. ఆ మూర్ఖత్వము అర్థమౌతోందా? నువ్వా! భగవంతునికి

www. missionrk.com
తిండి పెట్టేది? ఆయనే నీకు పెడుతూవుంటే నీవు తింటున్నావు. మఱి యెప్పుడు మీరు యీ మూర్ఖత్వంలో నుండి బయటపడతారు? అవగాహనతో యీ పద్ధతి ప్రకారము సాధన చేసుకుంటూ, మీరు చదువుకునే విషయాలు కబుర్లుగా కాకుండా, దైనందిన జీవితములో ప్రయోగాలుగా మార్చుకుంటే బయటపడతారు. ముఖ్యంగా మానవజాతి పట్ల ప్రేమ వుండాలి. అంటే – **స్వస్తి ప్రజాభ్యః పరిపాలయన్తాం --- శాంతిః శాంతిః ॥** అనేది మనస్ఫూర్తిగా చెయ్యాలి.

ఒకసారి తాతయ్యగారు(కొత్తా రామకోటయ్యగారు) నా దగ్గఱికి వచ్చి 'నేను ధ్యానము చేస్తున్నాను, నువ్వూ చేస్తావా?' అన్నారు. ఆయనతోపాటు కూర్చుని ధ్యానము చేయటంకన్నా అదృష్టము యేముందని కూర్చున్నాను. కూర్చున్న కొద్దిసేపటికి ఆయనకు శ్వాస ఆగిపోయింది.

అప్పుడు నాకు భయం వేసింది. ఆయన చేసిన ప్రాణాయామాన్ని 'కేవల కుంభకము' అంటారు. మఱి నువ్వు యిలా చేయగలవా! అన్నారు. నాకు రాదండి అన్నాను.

ఆయన చాలామందికి క్యాన్సర్లు, డయాబెటిస్ నయము చేసేవారు. 'తాతయ్యగారు! రోగాలు నయము చేసే శక్తి మీకెలా వచ్చిందని నువ్వు యెప్పుడూ అడుగుతుంటావు కదా! మా గురువుగారు నాకు ఒక మంత్రము చెప్పారు. నలభై యేళ్ళపాటు దానిని నేను మనస్ఫూర్తిగా 24 గంటలు ఆచరణలో పెట్టడానికి ప్రయత్నము చేశాను. అది చేసిన తరువాత నాకీ శక్తి వచ్చింది' అన్నారు. నీకు అదేంటో తెలుసుకోవాలని లేదా అని కూడా అన్నారు. ఇంతవఱకు నేను యే గురువుని కూడా యేమి అడగలేదు. అనేకమంది గురువులు నాకు అనేక మంత్రాలను యిచ్చారు. అలాగే యీయనకూడా అర్ధరాత్రి వేళలో నేను నీకో మంత్రము చెప్తాను నేర్చుకో

www. missionrk.com

అన్నారు.

ఇంతకూ ఆ మంత్రము యేమిటంటే-

**స్వస్తి ప్రజాభ్యః పరిపాలయన్తాం ।**

**న్యాయేన మార్గేణ మహీం మహీశాః ॥**

**గో బ్రాహ్మణేభ్యోః శుభమస్తు నిత్యమ్ ।**

**లోకాః సమస్తాః సుఖినో భవన్తు ॥**

**కాలే వర్షతు పర్జన్యః పృథ్వీ సస్యశాలినీ ।**

**దేశోఽయం క్షోభరహితో బ్రాహ్మణాస్సన్తు నిర్భయాః ॥**

**సర్వేభవన్తు సుఖినః సర్వేసన్తు నిరామయా: ।**

**సర్వేభద్రాణి పశ్యన్తు మాకశ్చిత్ దుఃఖమాప్నుయాత్ ॥**

**అపుత్రాః పుత్రిణః స్సన్తు పుత్రిణః సన్తుపౌత్రిణః ।**

**నిర్ధనాః సధనాః సన్తు జీవన్తు శరదాం శతమ్**

**ఓం శాంతిః శాంతిః శాంతిః ॥**

అందఱూ సుఖంగా వుండాలి. పిల్లలు లేనివాళ్ళకు పిల్లలు కల్గాలి, డబ్బులేని వాళ్ళకు డబ్బు రావాలి అని నువ్వు కోరుకుంటే నీకొస్తుంది. కర్మ సిద్ధాంతము అదే చెపుతుంది. కాని అది ఒక రోజు, రెండు రోజుల్లో రాదు. చదువు రావాలంటే యెన్ని సంవత్సరాలు పడుతుంది. 5 ఏళ్ళ వయస్సు నుండి 21 సంవత్సరముల వఱకు కష్టపడితే పట్టా చేతికి వస్తుంది. అది కూడా రోజుకి ఏడు నుండి ఎనిమిది గంటలు కష్టపడి చదివితే. ఇదంతా యెందుకు చెబుతున్నానంటే త్వరలో స్వాధ్యాయము బాగా చేయగలిగిన సమూహం ఒకటి యేర్పడాలి.

www. missionrk.com

భగవద్గీత, రామాయణము, భాగవతము యివి చాలా అద్భుతమైన పుస్తకాలు. కాబట్టి అవి స్వాధ్యాయానికి చదువుకోండి. ఐన్‌స్టీన్ ఒక ప్రపంచ ప్రఖ్యాత వైజ్ఞానికవేత్త. సైన్స్ ప్రపంచంలో ఆయన యెన్నో క్రొత్త సిద్ధాంతాలు కనుగొన్నాడు. రాతియుగము నాటి మనిషి మేధస్సుకు, ఈ ఐన్‌స్టీన్ మేధస్సుకు కొన్ని కోట్లరెట్లు తేడా వుంటుంది. కానీ మన మహర్షుల మేధస్సు ముందు ఐన్‌స్టీన్ మేధస్సు రాతియుగపు మనుష్యులదిగా వుంటుంది. మనకు ఐన్‌స్టీన్ చాలా గొప్పవాడు. ఎందుకంటే ఆయన 7% మస్తిష్కాన్ని వుపయోగించుకున్నాడు కనుక.

కానీ ఆ మాట అన్నప్పుడు మనము యెంత సిగ్గుపడాలో ఆలోచించుకోండి. ఐన్‌స్టీన్‌లాంటి మహామేధావి ఏడు శాతం మస్తిష్కాన్ని వుపయోగించుకున్నప్పుడు మన మెంత వుపయోగిస్తున్నాము? ఆయనని చాలా గొప్పవాడంటున్నారు. 7% మెదడును వుపయోగించుకున్న వాడు నీకు మహామేధావిగా కనిపిస్తే అసలు మన మేధస్సు యెంత అనే ఆలోచన రాదు. అందుకు మనము సిగ్గుపడాలి. ఐన్‌స్టీన్‌ని చూచి సిగ్గుపడమని కాదు, అలాంటి వ్యక్తులే లేక అంతకన్నా తక్కువ మెదడును వుపయోగించుకుంటున్నవాళ్ళే సమాజాన్ని శాసిస్తున్నారని సిగ్గుపడండి.

వందకు ఏడు మార్కులు వచ్చినవాడు వుత్తీర్ణుడయినట్లా? లేక ప్పినట్లా? ఈనాడు అలాంటి మేధావి వర్గము మీకు మార్గదర్శకత్వము చేయగలిగే స్థాయిలో వున్నట్టేకదా? వాళ్ళూ మనకి మార్గదర్శకులు. జ్వాలాకూల్ లాంటి వాళ్ళు వ్రాసిన పుస్తకాలు చదివితే మనకు యీ తేడా అర్థమవుతుంది. ఈ చదువులు మనకి అనవసరమనిపిస్తుంది. మనంతట మనము ఇలాంటి ఆధ్యాత్మిక వైజ్ఞానిక పుస్తకాలు చదివితే ప్రపంచాన్నే శాసించగలము.

భారతజాతి వుంటే జగద్గురుపీఠంలో వుంటుంది లేకపోతే

www. missionrk.com
ప్రపంచమే నాశనమౌతుంది.

ఆ పని చేయటానికి యెవరొస్తారు? ఐన్‌స్టీన్‌లాంటి ఒక వ్యక్తి చాలుకదా అణుబాంబు యివ్వటానికి! అలాగే యీ పుస్తకాలు చదువుతున్న వాళ్ళలో యే ఒక్కరైనా ఋషిసమూహ స్థాయిలోకి వెళ్ళిపోయినా చాలు, మొత్తము ప్రపంచము రక్షింపబడుతుంది. కానీ ఆ వ్యక్తి యీ ప్రపంచంలో యెక్కడున్నాడో తెలియదు. జ్వాలాకూల్‌మహర్షిలాంటి వారియొక్క వుద్దేశ్యంలో ప్రస్తుతమున్న సమాజంలో ప్రతి ఐదుగురిలో ముగ్గురికి ఆ స్థాయికి యెదగటానికి కావల్సిన అర్హతున్నది. కానీ వుపయోగించుకోవాలి కదా!

ఐన్‌స్టీన్‌ని అప్పటి పత్రికా విలేఖరులు ఒక ప్రశ్న అడిగారు. ఏమని? మీరసలు (Theory of relativity) సాపేక్ష సిద్ధాంతము యెలా కనిపెట్టారని. దానికాయన 'అది నేను కనిపెట్టివుండకపోతే యింకొక పన్నెండుగురు శాస్త్రవేత్తల పేర్లు చెప్పి వీళ్ళలో యెవరైనా కనిపెట్టి వుండేవారు. నేను ముందు కనిపెట్టాను అంతే!' అని అన్నాడు. ముందు కనిపెట్టాడు కనుక అతని పేరు చెప్పుకుంటున్నాము, ఇంకొకడు కనిపెడితే ఆయన పేరు చెప్పుకునేవాళ్ళము. ఆ అవకాశాన్ని అర్థము చేసుకోండి. అది ప్రకృతి మీకు యిచ్చిన వరము, అవకాశము. ఏదో పది నిమిషాలు ధ్యానము చేసేసుకుని, యేదో పది నిమిషాలు మంత్రజపము చేసేసుకొని మేము గొప్ప సాధకులమనే అపోహ మీకు రాకుండా వుండటానికి యిదంతా చెబుతున్నాడు జ్వాలాకూల్.

మనము యేమి చదువుకుంటున్నామంటే ప్రకృతిలో జరుగుతున్న మూడు ముఖ్యమైన సంఘటనలను గూర్చి.

1. పృథ్వీగ్రహము మీనరాశినుండి కుంభరాశియుగము వైపుకి

www. missionrk.com
నడుస్తోంది. మనము పృథ్వి మీద వున్నాము కనుక పృథ్వి మీద ఎండాకాలము వుంటే మనందరికి యెండ వస్తుంది. పృత్వి మీద వానాకాలముంటే మనందరికి వాన వస్తుంది. అందుచేత పృథ్వి కుంభరాశి యుగములోకి వెళితే ప్రపంచము మొత్తము కుంభరాశియుగంలో జీవించాలి. కొంతమంది పై చదువుల కోసమని, వుద్యోగాల కోసమని విదేశాలకు వెళ్తూంటారు. అక్కడున్నవారు వీరికి యేమేమి తెచ్చుకోవాలో సూచనలిస్తారు. ఉదాహరణకు అక్కడ వాతావరణము గనుక చల్లగా వుంటే దానికి తగిన బట్టలు, సరంజామా అన్నీ తెచ్చుకోమని ముఖ్య గమనికగా చెప్తారు. అక్కడకు వెళ్ళాక చూచుకుంటానులే అని నువ్వంటే, చూసుకునే లోపల నువ్వు గడ్డకట్టుకొనిపోవచ్చు. ఎందుకంటే అక్కడి పరిస్థితి అలాంటిది. అలాగే నువ్వు పృత్వి మీనరాశిలో వుంటే నాకెందుకు, కుంభరాశిలో వుంటే నాకెందుకు? అని కనుక అంటే నువ్వే గడ్డకట్టుకొనిపోతావు.

రాజకీయ నాయకులుయీ తేడాని చూపిస్తారు. వాళ్ళు ఇచ్చే ప్రసంగాలు, చేసే పాదయాత్రలు అన్నీ కూడా జనంతో సంబంధము పెంచుకోవటానికి చేసే ప్రయత్నాలు. కుంభరాశి లక్షణాలలో సమూహాలకి ప్రాధాన్యత వుంటుంది. ప్రపంచము కుంభరాశిలోకి వెళ్తోందనికానీ, వాళ్ళు మారుతున్నారనికానీ వాళ్ళకి తెలియదు. కానీ వాళ్ళు తెలివైనవారు గనుక వాతావరణము చూసి అంచనా వేసుకుంటారు, విజయము సాధిస్తారు. కనుక యీ సూచనని మీరు చిలుకపలుకులుగా కాక, మనస్ఫూర్తిగా నమ్మి ఆచరించండి. ఎందుకంటే మీకు మీనరాశి అంటే తెలియదు, కుంభరాశి అంటే యేమిటో కూడా తెలియదు. కానీ ఆ కుంభరాశి లక్షణాలు మీ జీవితంలో రానంతవరకు మీరు చాలా కోల్పోయినట్లే. ఈ విషయాలన్నీ తెలియటానికి జ్యోతిష్యశాస్త్రము తెలిసుకోవాలి. మీనరాశి అంటే యేమిటో, కుంభరాశి అంటే యేమిటో, అసలు యీ రెంటికి మధ్య తేడా యేమిటో,

www. missionrk.com

మిగిలిన పది రాశులకు మధ్య సంబంధ మేమిటో తెలిస్తే మీ జీవితాలలో చాలా స్పష్టమైన మార్పు వస్తుంది.

మీనరాశి కుంభరాశి అనే పేర్లు మాత్రమే తెలిస్తే యేమి లాభము? లక్షణాలు తెలియాలి.

## 1. పృథ్వీగ్రహము మీనరాశినుండి కుంభరాశియుగము వైపుకి నడుస్తోంది.

యుగసంధికాలంలో పుట్టాము అన్నది నోస్ట్రడామస్ 1555లో చెపితే అప్పటినుండి యిప్పటివఱకు వచ్చిన గురువులు కూడా దానిగురించే చెబుతున్నారు. యుగసంధి సుమారు 500 సంవత్సరాలవఱకు వుంటుంది. అంటే 1750 నుండి 2250 వఱకు. మన అదృష్టమో దురదృష్టమో మనము ఆ మధ్యలో యిరుక్కున్నాము. ఇది దాటేస్తే తరువాత మీరు యిదంతా చర్చించుకోవాల్సిన అవసరము లేదు. చదువుకోవల్సిన అవసరము లేదు. కానీ మీరు 2250 సంవత్సరమువఱకు ఇది చదువుకోవాలి.

కుంభరాశి అంటే మీకు మీ యొక్క గత జన్మ తెలియాలి. ఆ జన్మను గురుప్రణాళికకు యెలా వుపయోగించుకున్నారో తెలియాలి. ఇది మీ జాతకంలో 9వ స్థానము తెల్పుతుంది. ఈ జన్మలో యేమి చేయాలో తెలియాలి. ఋణానుబంధపరంగా మఱియు గురువుల ప్రణాళికపరంగా. ఇది మీ జాతకంలో 10, 11 స్థానాలు తెల్పుతాయి. రాబోయే జన్మ మీరు యెక్కడ, యెలా తీసుకోవాలో కూడా మీకు తెలియాలి. ఇది జాతకంలో 12వ స్థానము తెల్పుతుంది. మన భూత, భవిష్య, వర్తమాన జన్మల వివరాలు తెల్సుకోవటానికే గురువులు తమ మూడు జన్మల గురించి చెపుతారు.

www. missionrk.com
మీకు యేమి గుర్తుండాలంటే యీనాడు వున్నటువంటి విద్యుచ్ఛక్తి యొక్క అభివృద్ధి, వినాశకరమైన పరిస్థితులను నిర్మిస్తోందని. ఏమిటా పరిస్థితులు అంటే సూక్ష్మ జగత్తుకి– భౌతిక జగత్తుకు మధ్యనున్న పొరను అది చీల్చి చెండాడుతోంది. ఇది ఫేరడే విద్యుచ్ఛక్తి కనిపెట్టినప్పటినుంచి మొదలైంది. ఇప్పుడున్న గందరగోళమంతా విద్యుచ్ఛక్తి వల్లనే. విద్యుత్ పరికరాలు అన్నమయపొర మీద ప్రభావము చూపిస్తాయి.

మనము కూడా యీ ఫాన్‌ల చప్పుడులు, ఎ.సి. చప్పుడులకు అలవాటు పడిపోయాం. మనకు ఆ చప్పుడు లేకపోతే నిద్రపట్టదు. కానీ ఆ చప్పుడు చాలా మెల్లిమెల్లిగా మన శరీరంలో భౌతికజగత్తు, సూక్ష్మ జగత్తు మధ్యనున్న పొరను కోసివేస్తోంది. చాలామందికి కోసివేసింది కూడా.

సరే మనకు ఇది అర్తమైపోయింది. బయటటివాళ్ళ దగ్గఱకు వెళ్ళినప్పుడు వాళ్ళతో‘ నీ అన్నమయపొర తొలగిపోయింది’ అని చెప్పావనుకో. అతనికేమీ తెలియదు. చెప్పిన నీకూ యేమి తెలియలేదు. నీకు యీ మాటలు మాత్రమే తెలుసు, కానీ దాని వెనకాతలున్న సూక్ష్మము నీకూ తెలియదు. మాస్టారు పొర చిరిగిపోయిందని చెప్పారు అని మాత్రమే తెలుసు. ఆ మూర్ఖత్వము జరుగుతున్నది. రెండు పుస్తకాలు చదివేసి మనకేదో చాలా తెల్సు, మనము చాలా గొప్పవాళ్ళము అని అనుకుంటాము.

**“ శబ్దము - కాంతి” రాబోయే యుగ విజ్ఞానానికి ఆధారము :-**

ఈ కాలంలో నీవు పుట్టావు కనుక ప్రకృతి కచ్చితంగా నిన్ను మారుస్తుంది. పిల్లవాడు పుట్టిన క్షణము దగ్గఱ్నుండి యెదుగుతూనే వుంటాడు. ఎదుగుతున్నానని బాలునికి తెలియకపోవచ్చు. కానీ యెదుగుతూనే వుంటాడు. అలాగే మీకు తెలియకపోవచ్చు మీరు మీనరాశి నుండి కుంభరాశిలోకి మారుతున్నారని. మీకు తెలియకపోయినా ప్రకృతి

www. missionrk.com

వలన మీరు మారుతున్నారు. కానీ నేను మీకు యీ విషయము తెలియాలి అంటున్నాను. మీ జీవితంలో యీ యుగ మార్పులకి సంబంధించిన కొన్ని ఉదాహరణలు చెప్పగలరా? చెప్పలేరు. అయితే నేను కొన్ని ఉదాహరణలు చెపుతాను. ఉదా॥ 1. కుల మత జాతి విచక్షణ అనేది అంతరించిపోయిందా? 2. స్త్రీలు గాయత్రీ చెయ్యవచ్చా? చెయ్యకూడదా! మొదలగునవి.

ప్రపంచము మొత్తము సంధికాలంలో వుంటే మీ జీవితంలో ఆ మార్పులు రావాలి, అందఱి జీవితాలలో కూడా ఆ మార్పులు రావాలి. ఎలాగైతే చిన్న కుఱ్ఱవాడు యువకుడిగా యెదిగినప్పుడు వాడి స్వభావంలో, చేతనత్వంలో, జీవించే విధానంలో మార్పు వస్తుందో అలాంటి మార్పు మఱి అకస్మాత్తుగా మీ జీవితాలలో యెప్పుడైనా వచ్చిందా? కుంభరాశి లక్షణాలు మీకేమైనా వచ్చాయా? అన్నది గమనించుకోవాలి.

**మొదటిది కాంతి :-** రాబోయే రోజుల్లో సైన్స్ అంతాకూడా- శబ్దము, కాంతి మీద ఆధారపడివుంటుంది. విద్యుత్తుమీద ఆధారపడదు. లేజర్ శస్త్రచికిత్సలు అనేవి ప్రచారంలోకి వచ్చేశాయి. కంటిజబ్బున్నవారు అది కనుక చేయించుకుంటే యింక వాళ్ళకి కళ్ళజోడు అక్కఱ్ఱేదు. లేజర్ శస్త్రచికిత్సలు కాంతితో చేస్తారు. కేవలము రెండు సెకన్ల వ్యవధిలోనే చేసేస్తారు. తరువాత ఒక పది రోజులు కాస్త జాగ్రత్తగా వుంటే కళ్ళజోడు అక్కఱ్ఱేదు. మీనరాశి నుండి కుంభరాశికి వచ్చే తేడా, మీనరాశిలో వున్న దృష్టిదోషము కుంభరాశిలో పోతుంది. ఎలా పోతుందంటే విశేషమైన కాంతి వలన. దృష్టిదోషాల్ని పోగొట్టుకోవడానికి కాంతిని యెలా వుపయోగించుకోవాలో తెలిస్తే మీ జీవితాలు యెట్లా మారుతాయో మీరు వూహించగలరా?

అదేదో చూపు సరిచేసుకోవటానికి శస్త్రచికిత్సలు అనుకుంటు

www. missionrk.com

న్నారు. కంటి దోషమున్నది, కళ్ళజోడు వుందంటే అర్ధ మేమిటి? కళ్ళజోడు లేకపోతే వాడికి యేమి కనిపించదు. వాడు జీవితంలో యేమీ చేయలేడు. అలాంటిది ఆ లేజర్ వల్ల వాడికి కళ్ళు వచ్చాయంటే యేమి వచ్చినట్లు? దృష్టి వచ్చినట్లేగా. మఱీ దృష్టి వాడి జీవితంలో యెంత మార్పు తెచ్చింది. కాంతి మీకు యెలా వుపయోగపడబోతోందో అనే దానికి యిదొక వుదాహరణమాత్రమే!

**రెండవది శబము ః-** ఆ రెండు మీరు జప, ధ్యానములలో నేర్చుకుంటారు. 1. జపము, 2. ధ్యానము. జపము చేస్తున్నప్పుడు శబ్ద తరంగాలు వస్తాయి. లేజర్‌లో, కాంతిలో వుండే విభిన్న తరంగాలు వేత్రై యేదో ఒక తరంగము మాత్రమే వుంటుంది. నీలం రంగు, ఎఱుపు రంగు...... అలా అన్ని రంగులు కలిస్తే తెలుపురంగు వస్తుంది. కానీ లేజర్ తరంగాలకి విశేషమైన శక్తి వుంటుంది. మనము గాయత్రిజపములో శబ్దంలో యే తరంగాన్ని పట్టుకుంటున్నాము? గాయత్రి మంత్ర శబ్దతరంగములను పట్టుకుంటున్నాం. అప్పుడు గాయత్రీ లేజర్ యేర్పడాలి. ఇది ఒక రోజులో అవుతుందనా మీ వుద్దేశ్యము? అవదు.

ఓం భూర్భువః స్వః కి సంబంధించి ఒక శబ్ద లేజర్ వుంటుంది. దాన్ని పట్టుకుంటే మీరెంత అదృష్టవంతులో. ఎప్పుడు అది ఫలిస్తుందో చెప్పలేము, కానీ మీరు గాయత్రిమంత్రమును స్పష్టంగా ప్రతీ అక్షరము పలుకుతూ, యెంత వేగముగా చేయగలరో అంత వేగంగానే చేసుకోండి. ఎవఠి వేగమే వారిది. ఎవఠి లేజర్ వారిది. శబ్ద లేజర్ గూర్చి నేను మాట్లాడుతున్నాను గానీ కాంతి లేజర్ గురించి కాదు. ఆ మంత్రశక్తి యెప్పుడైతే వస్తుందో అప్పుడా లేజర్ యేమైనా చెయ్యగలదు. దాన్నిపొందితే అది యెన్ని చమత్కారాలనైనా చెయ్యగలదు.

**కాంతిని యెలా వుపయోగించుకుంటున్నాము?**

www. missionrk.com

కాంతిని ధ్యానంద్వారా వుపయోగించుకుంటున్నాము. ధ్యానములో ఆజ్ఞాచక్రం మీద దృష్టి నుంచుతాము. అక్కడ కచ్చితంగా మీకు కాంతి కనిపిస్తుంది. కనిపించట్లేదంటే అప్పుడు మీ మనస్సులో యేదో ఆలోచన వుండివుంటుంది.

ఇది అద్భుతమైన విద్య. కానీ ఒక్కరోజులో రాదు. ఇది నేర్చుకుంటే రేపు భవిష్యత్తులో ప్రపంచమంతా మీ పాదాల వద్దకు వచ్చి ఆ విద్య నేర్చుకోవచ్చు. కానీ చెపుతున్నది చాల తీవ్రంగా, యిష్టంగా నేర్చుకోండి.

స్వాధ్యాయము జపంకంటే ముఖ్యము. కాబట్టి ప్రతిరోజు స్వాధ్యాయము చేసుకోండి. వీటన్నింటికంటే ముందు అరగంటపాటు ఆసన ప్రాణాయామములు చేసుకోండి. ఇవి మనిషికి శారీరకంగా, మానసికంగా వేడినిస్తాయి.

మూడు విషయాలు గుర్తుంచుకోండి.

**1. మీనరాశినుండి కుంభరాశికి యుగము మారుతోంది.**

మీరు దీన్నిగూర్చి చర్చించుకుని ఆ 'భాష'ను మాట్లాడుకోండి.

**2. నేడు ప్రపంచమంతా శబ్ద కాలుష్యంతో నిండివున్నది. ప్రస్తుతము అది మీకు ధ్వని యొక్క దుర్వినియోగంగా అనిపించినా మెల్లిమెల్లిగా అది మీ అన్నమయపొరను తీసివేసి మీలో వున్న దివ్య శక్తులను మేల్కొల్పుతుంది.**

**3. నేను మీరు కలిసి చేయదలుచుకున్నవి.**

ధర్మము అనేది మీకు దిశ తెలుపుతుంది. ఉప్పు యెందులో

వేస్తాము? పరమాన్నములో వేస్తామా? వెయ్యము. ఎందుకు వెయ్యము? పరమాన్నము తియ్యగా వుంటుంది. ఉప్పు యొక్క ధర్మము పరమాన్నంలో యిమడదు కాబట్టి. అందుచేత ధర్మము తెలిస్తే యేమౌతుంది? ఎలా జీవించాలో తెలుస్తుంది. నువ్వు యెలా ముందుకు వెళ్ళాలో తెలుస్తుంది. ఈ కాలంలో వున్న యే ధర్మమూ మీకు జీవించే విధానాన్ని చెప్పటము లేదు. ఆధ్యాత్మికత కేవలము ఒక నటనలాగ మిగిలిపోయింది. దేవాలయాలు కావచ్చు, మసీదులు కావచ్చు...... యేవైనా కావచ్చు. అవి ధర్మంగురించి చెప్పడము లేదు. కేవలము కర్మకాండ మాత్రమే వుందక్కడ. దేవాలయాలలో అయితే కొబ్బరికాయలు కొట్టి ఆరతులిస్తారు. చర్చిలో అయితే కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు చేస్తారు. అందుచేత యే మతంలో అయినా కేవలము కర్మకాండ మాత్రమే వున్నది తప్ప కర్మకాండ వెనకాతలున్న జ్ఞానము లేదు. ఆ జ్ఞానంతో జీవించే విధానము లేదు. ఆ జీవించే విధానాన్ని మీరిక్కడ నేర్చుకోండి.

భగవంతుని ఆలయంలో చేసే కర్మకాండ మన మెలా జీవించాలో తెలుపుతుంది. దాన్ని మనము పంచాయతనపూజ అని అంటాము. అంటే పంచదేవతలని లేక పంచతత్వాలని యెలా వుపయోగించుకోవాలో నేర్పే కర్మకాండ అది. మహావీరుడు చెప్పిందీ అదే, బుద్ధుడు చెప్పిందీ అదే, శంకరాచార్యులు చెప్పిందీ అదే..... అలా జీవించిన మహాత్ముల గురించి చెప్తున్నానుతప్ప యిప్పుడున్న పూజారుల గురించి నేను మాట్లాడటము లేదు. వాళ్ళూ మనమూ ఒకేలాగ వున్నాము. కానీ వాళ్ళకి కర్మకాండ వచ్చు. మనకి అదీ రాదు. పూజ ద్వారా జీవించేవిధానములో మార్పు రావటము లేదు. అలా తెచ్చుకోవాలని తెలియటము లేదు. మతాలు పోయి జీవించే విధానము చెప్పే మతం రాబోయే కాలంలో రాబోతోంది. అప్పుడు నేడున్న మతాలన్నీ మ్యూజియంలో వుంటాయి.

www. missionrk.com

అప్పుడున్న పిల్లలు మ్యూజియంకి వెళతారు. అక్కడ మనము పేరుతో అలా చేశాడురా!' అని చెప్పుకుని నవ్వుకుంటారు. తర్వాతి రోజులలో యీ మతాలన్నీ కలిసిపోయి **జీవించే విధానము చెప్పే ఒకే ఒక్క మతము వుంటుంది. దానికి కావలసిన పునాదులు, దానికి కావల్సిన ప్రయోగాలే మన సమూహము చేస్తోంది.** ఈ యుగము మీనరాశి నుండి కుంభరాశికి వెళుతోంది కాబట్టి దాని యొక్క లక్షణాలు మఱియు శబ్దము, వేడి, వెలుతురు యొక్క వుపయోగాలు మీకు తెలియాలి. అది తెలిస్తేనే మీరు యీ జీవించే విధానంయొక్క ప్రయోగాన్ని చేసుకోగలరు. నేను మీకు థియరీ చెప్పటము లేదు కానీ ప్రయోగాలు యెప్పటినుంచో చేయిస్తున్నాను.

**మీరు సాధనా కాలంలో నేను చెప్పినట్లే జపము (ధ్వని), ధ్యానము (వెలుతురు), ఆసన ప్రాణాయామాలు(వేడి) చేసుకుంటుంటే యీ మూడు సత్యాలు మీ జీవితంలోకి వాటంతటవే వస్తాయి.**

సమాజంలో రెండు రకాలైన వ్యక్తులు మనకు కనిపిస్తారు. sensitives and psychics.

వాళ్ళలాగ అవ్వటానికి ఆధ్యాత్మిక విద్య తెలియాల్సిన పనిలేదు. ఆ జ్ఞానము తెలియాల్సిన పనిలేదు. మీరు ఆ విషయాలకి sensitives గా వుంటే చాలు. ఉదా॥ చివటం అమ్మ. ఆవిడ మొదట కూరగాయలు అమ్ముకునేది. ఎప్పుడైతే అవధూతగా అయ్యిందో అప్పుడు కలెక్టర్ పట్టా తీసుకున్న భరద్వాజ మాస్టరుగారు ఆవిడ జ్ఞానానికి శరణాగతి అయ్యారు. ఈ కాలము మీనరాశి నుండి కుంభరాశికి మారుతోందని కూడా ఆవిడకి తెలియదు. తెలియకపోయినా వాళ్ళు మారిపోయారు. ఆ మారిన చేతనత్వము సర్వజ్ఞత్వము, సర్వవ్యాపకత్వము, సర్వసమర్థత కలిగివుంటుంది. అలా పొందటమనే జన్మ హక్కు ఒక్క చివటం అమ్మ లేక సత్యసాయి లేక సి.వి.వి., శిర్డీసాయి......కే కాదు మీకూ వున్నది.

www. missionrk.com

రాబోయే కుంభయుగము 24,000 సంవత్సరాలు వుంటుంది. కాబట్టి మీరు మారిపోతే యిప్పుడే మారిపోండి. లేకపోతే 24,000 సంవత్సరాలలో యెప్పుడైనా సరే మారండి. మీకు మారటము తప్ప గతి లేదు. ఎంత తొందరగా మారితే అంత మంచిది.

మారదలచుకున్న వాళ్ళకి నేనిచ్చే సలహా యేమిటంటే మీరు ప్రతిరోజు రెండు గంటల సాధనా కార్యక్రమంలో 15 నిమిషాలు ఆసనాలు, 15 నిమిషాలు ప్రాణాయామము, 45 నిమిషాలు జపము, 15 నిమిషాలు ధ్యానము, 30 నిమిషాల సమయము స్వాధ్యాయము చేసుకోవాలి. కచ్చితంగా దీన్ని చేసుకోండి. అయితే యింట్లో ఒక్కళ్ళూ చేసుకోకుండా సామూహికంగా చేసుకోండి. అలా చేస్తే యేమౌతుంది? ఈ మూడింటివల్లా యీ సత్యాలు మీ జీవితంలోకి వస్తాయి. దీనికి 3 ప్రశ్నలు వేసుకోమని చెప్తున్నాడు జ్వాలాకూల్

2. What definite contribution can I make? What more can I give in:

అంటే ఆ పని జరగటానికి కచ్చితమైన నావంతు సమకారము నేనేమివ్వగలను? ఒక పని జరగటానికి యింకా నేనేమి యివ్వగలను?

A] Meditation – ధ్యానము చేస్తున్న వాళ్ళకి నేనెలా సహకరించగలను? వాళ్ళకి నేనేమి యివ్వగలను మఱియు సహకరించగలను? ఈ రెండు మాటలని జాగ్రత్తగా అర్థము చేసికోండి. ఆధ్యాత్మిక జగత్తులో ఒక విచిత్రమైన నియమమున్నది. Knowledge not used is sin – ఏ జ్ఞానమునైతే నువ్వు వుపయోగించుకోవో అది పాపము నిస్తుంది. ఈ నియమాన్ని మీరు గుర్తుంచుకోండి. ఈ నియమాన్ని గుర్తుంచుకుంటే మీరు నిమ్న యోనులలోకి వెళ్ళరు. ఎలా?

ఉదాహరణకి – ఒక ప్రమాదము జరిగింది. మీకు వైద్యంగురించి

తెలియదు. అక్కడే వున్న ఒకతనికి వైద్యంగురించి తెలుసు. ప్రమాదము జరిగిన వాడికి నువ్వేమీ సహాయం చెయ్యలేవు. కానీ అక్కడేవున్న వైద్యుడు సహాయము చెయ్యగలడు. కానీ అతను సహాయము చెయ్యలేదు. వైద్యముగురించి తెలిసున్న వ్యక్తి సహాయము చేయకపోయినట్లైతే పాపము చేసినట్లే. ఈ కోణములో ఆ విషయాన్ని అర్థము చేసికోండి. చందమామలోని భేతాళ – విక్రమార్క కథలో నేనడిగే ప్రశ్నకు జవాబు చెప్పకపోతే నీ తల 1000 చెక్కలౌతుందని అంటాడు కదా! అలాగే యిప్పుడు మీకు మూడు రకాలుగా తలలు బ్రద్దలయ్యే ప్రమాద మొచ్చింది. మొదటి ప్రమాదము యేమిటి?

మనము మీనరాశి నుండి కుంభరాశికి వెడుతున్నాం అని తెలిసీ దాన్ని మానవజాతికి చెప్పలేదనుకోండి; మీ తల 1000 చెక్కలౌతుంది. రెండవ ప్రమాదము – శబ్దము మఱియు కాంతి వలన ఈథరిక్ వెబ్ అనే పొర చిరిగిపోతోంది. ఇది తెలిసీ చెప్పలేదనుకోండి మీ తల 1000 చెక్కలౌతుంది. మూడవది – దేవాలయాలు, మసీదులు, మతాలు పనికిరాని స్థితిలో వున్నాయి. ప్రస్తుత కాలంలో అవి కొట్టుకోవటానికి వుపయోగపడుతున్నాయి. ఇతఱ మానవులని బాధపెట్టడానికి వుపయోగపడుతున్నాయితప్ప పరస్పరము అందఱు కలిసి సుఖంగా జీవించే విద్య నేర్పటానికి వుపయోగపడటము లేదు. అసలు మతము యెందుకంటే సుఖంగా జీవించడానికి. అంతేకాక మతము యెలా జీవించాలో చెపుతుంది. ఇది తెలిసీ చెప్పలేదనుకోండి మీకేమౌతుందో తెల్సుకదా!!

మీరు హిందువూకాదు, ముస్లిమూ కాదు....... మీరు యే మతానికి చెందినవారూ కాదు. ఎందుకంటే మీరు మీరున్న మతానికి సంబంధించిన యే నియమావళిని పరిపూర్ణముగా పాటించటంలేదు. ఏదో

www. missionrk.com

హిందువుగా పుట్టారు కనుక గుడికెళ్ళి దేవుడికి దణ్ణము పెడుతున్నారు. ముస్లిమ్‌గా పుట్టారు కనుక నమాజ్ చేస్తున్నారు అంతే; కానీ యిద్దఱి కోరికలకి తేడా యేమీ లేదు. కనుక దయచేసి మీరు నేను హిందువుని, నేను ముస్లిమ్‌నని చెప్పుకోకండి.

What definite contribution can I make? What more can I give in:

A] Meditation B] Understanding the plan C] Love of my fellow men?

ఈ మూడూ మీరు చేస్తున్నారో లేదో చూసుకోండి. ఈ మూడూ చేస్తుంటే ప్రపంచంలో వున్న యే శక్తీ మీరు యోగిగా కాకుండా ఆపలేదు. ఇవాళే కాకపోవచ్చు. కానీ యెప్పుడో అప్పుడు తప్పకుండా అవుతారు. వెంకయ్యస్వామిని కూడా ముందు పిచ్చి వెంకయ్యస్వామి అన్నారుకదా? తరువాత భగవాన్ వెంకయ్యస్వామి అని అంటున్నారు. శ్రీరామకృష్ణ పరమహంసని చనిపోయేవరకూ కూడా పగలా ఠాకూరు అనే పిల్చేవారు. అందుచేత మీరందఱు యుగసంధ్యారాధన 2గంటల సాధనగా చేసుకుంటూ ఈ మూడు ప్రశ్నలకి జవాబిచ్చుకుంటే మీరు ఆధ్యాత్మికజగత్తులో ముందుకు వెళ్ళగలరు.

**1. ధ్యానానికి నేనేమి యివ్వగలను? ఏ సహాయము చెయ్యగలను?**

**2. ఈ విశ్వపరిణామక్రమము తెలియాలి. అందులో ముఖ్యంగా మీనరాశి నుండి కుంభరాశికి వెళ్ళే మార్గంలో గురువులకి నేనేమి సహకరించగలను? నేను యేమి యివ్వగలను?**

**3. అన్నింటికంటే ముఖ్యమైనది యేమిటంటే - మానవజాతిని ప్రేమించటము. మీరు తోటి మానవుణ్ణి ప్రేమించటము లేదు. ఒక సంస్థకున్న లేబుల్‌ని ప్రేమిస్తున్నారు. ఆ సంస్థలో అందఱూ కలిసి వేషాలే**

www. missionrk.com

**వేస్తున్నారు తప్ప నిజమైన ప్రేమలు లేవు. సత్యాన్ని చూసే దృష్టిని అలవరచుకోవాలి. మీరు నోటితో యేమి చెపుతున్నారో అది మీ మానసికస్థితి మాత్రము కాదు.**

పునర్జన్మను నమ్మను అనే వాళ్ళకి, నమ్ముతాము అనే వాళ్ళకి యిద్దఱికి పునర్జన్మను గురించి యేమీ తెలియదు. నీకు పునర్జన్మను గురించి అర్థమైందంటే పూర్వజన్మలో నువ్వు యెవరో చెప్పు. నీకు తెలీదు. అంటే పునర్జన్మను గురించి తెలియదని చెప్పేవాడికంటే నీది హీనమైన జన్మ. ఎందుకంటే నీకు తెలుసని చెపుతున్నావు కానీ నీకు యేమీ తెలియదు. నేర్చుకోవాలని ప్రయత్నము కూడా చేయటంలేదు. వాడు తెలియదని చెప్పి దానిగురించి మాట్లాడటము లేదు, తెలుసుకునేందుకు ప్రయత్నించటము లేదు. ఎందుకంటే వాడది నమ్మడు కనుక. కానీ ఆచరణలో పునర్జన్మ వుందనే నమ్మకంతో కూడిన ఆచరణ కనిపించటంలేదు. తోటి మానవుణ్ణి ప్రేమించటము నేర్చుకోవాలి.

**ఋణానుబంధము :-**

పునర్జన్మను నమ్మేవాళ్ళు చెప్పేది యేంటంటే – ఋణానుబంధ రూపేణా పశుపత్ని సుతాలయాః. అంటే అర్ధ మేమిటి? పశువు, పత్ని, సుతుడు, ఆలయము ఇవన్నీ ఋణానుబంధము వుండటమువలన లభిస్తాయి. ఇక్కడ పశువు అంటే జంతువు కాదు. శరీరమనే గుంజకి అలవాటనే త్రాడుతో కట్టబడ వుండటము. మీరు దేనికి కట్టబడివున్నారు. అలవాట్లకి. ఉదా॥ సిగిరెట్ త్రాగకూడదని తెలుసు. కానీ ఆ అలవాటును మానుకోలేరు. అంటే సిగిరెట్ త్రాగటమనే వ్యసనానికి కట్టబడివున్నారు. అది వాడి పశుత్వము.

www. missionrk.com

నేను యిక్కడ తప్పొప్పుల గురించి మాట్లాడటము లేదు. అలవాటు గురించి చెపుతున్నాను. ఒక వ్యక్తి రోజూ పూజ చేసుకునే వాడున్నాడు. వాడు పూజ చేసుకోకుండా అన్నము తినలేడు. అంటే వాడు పూజ అనే అలవాటుకి పశువులాగ కట్టబడివున్నాడు. పశుత్వము అంటే అది. మంచికైనా లేక చెడు కైనా పశువులాగ కట్టబడి వుండటము. అలా కట్టబడి వుండటమే ఋణానుబంధము.

పత్ని - అంటే భార్య అనే కాదు. నీతోపాటు కలిసి వుండేది. దాన్ని భాగస్వామి అంటారు. రైలులో యెవరికో చిన్ననాటి స్నేహితుడు కనిపించాడనుకోండి. వాణ్ణి బలవంతంగా తన ఇంటికి తీసికెళ్ళాడు. వాళ్ళటు వెళ్ళగానే యీ రైలుకి ప్రమాదము సంభవిస్తుంది. స్నేహితుడితో వెళ్ళటమువలన అతనికి ప్రమాదము తప్పిపోయింది. ఇలాంటి సంఘటనలు మన జీవితంలో చాలాసార్లు జరుగుతూనే వుంటాయి. పశువు అంటే -బంధము. పత్ని అంటే భాగస్వామి. కాబట్టి వాడికి స్నేహితుడు అనే బంధంతో భాగస్వామ్యము వుండటము వలన ప్రమాదము తప్పింది.

ఏదో సినిమాలో కథానాయకుడు పెళ్ళి చేసుకుంటాడు. పెళ్ళికి స్నేహితులు వస్తే యీరోజు నా జీవితంలో చాలాపెద్ద ప్రమాదము జరిగిందిరా అని అంటాడు. అది హాస్యానికే అన్నా నిజమే. హాస్యాలన్నీ కూడా సత్యాల మీద ఆధారపడుంటాయి. కనుక పత్ని అంటే ప్రమాదంలో భాగస్వామ్యు లవ్వటము లేదా ప్రమాదమునుండి తప్పించే భాగస్వామ్యులవ్వడము. అంటే కొన్ని పరిస్థితులలో మీ స్వేచ్ఛను పోగొట్టే పరిస్థితి కూడా రావచ్చు. స్వేచ్ఛనూ కలిగించవచ్చు.

సుత- అంటే ప్రసవించబడటము లేదా వుత్పత్తి చేయటము. పశు- పత్ని బంధము కలయిక వలన యేర్పడే ఫలితము సుత.

www. missionrk.com

ఆలయాః – మన ఆలోచనలు యెక్కడ తేలుతాయో దాన్ని ఆలయము– అంటాము. మనము కనుక బాగా చదువుకుని పెద్ద వుద్యోగము సంపాదించుకుని విమానాలలో తిరగాలి అనుకుంటే విమానాలలో తిరగవచ్చు. మన ఆలోచనలు అలా సాగాలి. అప్పుడు అనుకున్న ఆలోచన రూపు దాలుస్తుంది. అలాగే భగవంతుణ్ణి గురించి ఆలోచించుకుంటూ పడుకుంటూ వుంటే ఆయన్నే చేరతాము. అంటే మన లక్ష్యము యేదైతే పెట్టుకుంటామో మనము చివటికి అక్కడికే చేరతాము.

ఋణానుబంధ రూపేణా పశుపత్ని సుతాలయాః– ఇవి నాలుగూ కూడా నువ్వు యిదివఱకు చేసిన పనుల వలన లేక సంఘటనల వలన నియంత్రింపబడతాయితప్ప వాటికి విలువ లేదు. అలాగని యిదంతా తప్పని అనటము లేదు. అందుకని ఱేపు యిలాంటి పరిస్థితులు రాకుండా వుండాలంటే యేమి చేయాలి? వీటిని వదిలించుకోవాలి. ఇక్కడ వైరాగ్యము గురించి మాట్లాడటము లేదు. జ్ఞానంగురించి చెపుతున్నాము. దానికి నువ్వు యేమివ్వగలవు? నువ్వు మానవజాతికి యీ విషయంగురించి అర్థమయ్యేటట్లు చెప్పగలవా? అన్ని మతాలు, మత ప్రవక్తలు యీ విషయాన్ని గురించే చెపుతున్నారు. కానీ మానవజాతి దాన్ని అర్థము చేసుకోవటము లేదు.

శిరిడీసాయి పుట్టినప్పుడు ఆయన తల్లి చాల సంతోషించిందట. అప్పుడు సాయి నేను పుట్టినదెప్పుడు? చనిపోయినదెప్పుడు? ఈ తల్లి నేను పుట్టానని యెందుకింత సంతోషిస్తోంది? అని అనుకుంటాడు.

ఈ ఋణానుబంధం గురించి మీకు అర్థమైతే మీకు కావలసిన ఋణానుబంధము వుంచుకుని మిగతా బంధాలను త్రెంచుకోగలగాలి. అదీ జ్ఞానము అంటే. గురువుతో మీకు పశుత్వము లేదు. అనగా బంధము లేదు. నీకు వుద్యోగము లేదు. కానీ గురువు దగ్గఱికి వెళ్ళాక వచ్చింది.

www. missionrk.com

అంటే నీకు వుద్యోగము వచ్చిన దగ్గఱ్నుండి పదవీ విరమణ చేసేవఱకు దానికి కట్టుబడి వుంటావు. ఏమి జరిగినా నువ్వు అక్కడికి వెళ్ళి పని చెయ్యవలసినదే. అది పశుత్వము. నేను మిమ్మల్ని వుద్యోగము చెయ్యవద్దనటము లేదు. గురువుల దగ్గఱున్న ఆ శక్తిని అర్థము చేసుకోండి. గురువుల దగ్గఱ నీ పశుత్వము లేదా బంధము వుద్యోగంలాగా కావాలంటే వాళ్ళటువైపు త్రిప్పగలరు. లేదా గురువులే కావాలనుకుంటే వాళ్ళవైపే త్రిప్పుకోగలరు.

జీవితాన్ని నీకు కావలసిన స్థాయిలో, నీకు కావలసిన దిశలో మార్చుకోవచ్చు. ఒకడు నేను రోజూ దేవికి పూజ చేస్తాను, అయినా నా కోరిక తీరలేదు, నీ కోరిక తీరిందంటాడు తన స్నేహితుడితో. అంటే దానర్థమేమిటి? ఆచరణ

**పర్జన్య వర్షము :-**

Love of my fellow men? –తోటి మానవుణ్ణి ప్రేమిస్తూ స్వస్తి ప్రజాభ్యః ....... అనేది మనస్ఫూర్తిగా చెపితే మీ జీవితాలే మారిపోతాయి. మీకున్న అనేక రోగాలు బి.పి., గుండె నొప్పి .....పోతాయి. మీ కుటుంబాలలో పిల్లలు లేనివాళ్ళకి పిల్లలు పుడతారు. వుద్యోగము లేనివాళ్ళకి వుద్యోగమొస్తుంది..... మీ అన్ని కోరికలు తీరుతాయి. ఇన్ని లాభాలున్నాయని తెల్సినా మిగతా పనులన్నీ చేస్తారుకానీ ఇది చెయ్యరు. పైగా ఇది చేస్తే మా కోరికలు తీరుతాయా? అనే అనుమానము కూడా వున్నది.

సకాలంలో వర్షము కుఱవాలి అని అంటారు. కానీ మళ్ళీ వర్షము కుఱిస్తే వెధవ వర్షము అని తిట్టుకుంటారు. వర్షము కుఱవాలని నోటితో అంటారు. కానీ మీ మనసుకి అది నచ్చదు. వర్షము మీ యింటి ప్రక్కన కుఱవాలి కానీ మీకు దానివలన యిబ్బంది వుండకూడదు. అంటే నోటితో

www. missionrk.com
చెప్పేది ఆచరణలోకి రావటంలేదు.

భూమి తన సారము కోల్పోతోంది. మనము పండించే పంటలు వాటికి కావలసిన సారము యెక్కడనుంచి తీసుకుంటున్నాయి? భూమి నుండి తీసుకుంటున్నాయి. అంటే నువ్వు ఒక పంట పండించావు. భూమిలోని సారము దానిలోకి వెళ్ళింది. మళ్లీ పంట పండించావు. సారము పంటలోకి వెళ్లిపోయింది. ఇలా మనము యెన్ని వేల సంవత్సరాలబట్టీ పండిస్తున్నాము? మఱి మళ్ళీ భూమిలోకి సారము యెలా వస్తోంది!! ఇప్పుడు భూమిలో సారము యెందుకు లేదని యెవఱూ ప్రశ్నించటము లేదు.

ఋషులు చెప్పిందేమిటంటే అంతరిక్షంలో సోమరసము వుంటుంది. వర్షము కుఱవడమువలన అంతరిక్షంలో వున్న ఆ సోమరసము భూమిలోకి దిగితే భూమి సారవంతమౌతుంది. అప్పుడు నువ్వు విత్తనాలువేసి పంట పండిస్తే వనరులు సమకూరుతున్నాయి అని. ఆ సారమును 'పర్జన్యము' అని అంటారు. అందుకని అసలైన సారము యెక్కడుంది? ఆకాశంలో వుంది. దాన్ని రష్యన్ శాస్త్రవేత్తలు నిరూపించారు. వాళ్ళు మన ఋషులు చెప్పిందే ప్రయోగాలు చేసి చెప్పారు. తర్కము ప్రకారము చూస్తే ఇన్నివేల సంవత్సరాల బట్టీ పంటలు పండిస్తుంటే భూమిలోని సారము యెప్పుడో అయిపోవలసినదే. కానీ యెందుకు అయిపోలేదంటే భూమిలోకి సారము యెక్కడనుంచో వస్తోంది అనేది తెలుసుకున్నారు.

'స్వస్తి ప్రజాభ్యః........' లో ఋషులు కోరుకోమన్నది అదే. పృథ్వీ సస్యశాలినీ..... అని కోరుకోమన్నారు. కాబట్టి మీరు ఇది అంటున్నప్పుడు ధ్యానస్థితిలోకి వెళ్ళి అనండి తప్ప వుత్తినే అనకండి. భావము కలపండి. ఇది ఒక అద్భుతమైన ప్రయోగము. ఇది గురువుల ప్రణాళికలో మీరు భాగస్వాము లయ్యేటట్లు చేస్తుంది.

www. missionrk.com

గోరఖ్‌పూర్‌లో ఒకమారు అకాలము వచ్చింది. వానలు కురవలేదు. అప్పుడు హిమాలయాలలో వున్న ఒక గురువుగారిని తీసుకొచ్చి వర్షము కురిపించమని ప్రార్థించారు. దానికి ఆయన లాభము లేదు. మీ వేళ్ళో వాన కురవకపోవటానికి కారణము మీ భావాలే. వర్షము కావాలని నోటితో అనటంకాదు మీ భావాలలో అది వుండాలి. నేను యజ్ఞము చేసినా మీ భావాలలో అది లేకపోతే వాన కురవదని చెప్పారు.

అయినా వాళ్ళందరూ బలవంతము చెయ్యగా ఆయన వచ్చారు. యజ్ఞము చెయ్యడము మొదలెట్టారు. అప్పుడు అక్కడికి ఒక కుర్రాడు గొడుగు తెచ్చుకున్నాడు. ఎందుకురా గొడుగు తెచ్చుకున్నావని వాడిని చూసి అందరూ నవ్వారు. దానికి ఆ బాలుడు గురువుగారు యజ్ఞము చేస్తే వాన కురుస్తుందని చెప్పారుకదా అందుకని గొడుగు తెచ్చుకున్నానని జవాబిస్తాడు. అంటే పెద్దలకి లేని విశ్వాసము ఆ బాలునికి వున్నది. ఆ బాలుని విశ్వాసమువలన వర్షము కురిసింది అని ఆ యోగి తెలిపాడు.

అలాగే మీరు స్వస్తి ప్రజాభ్యః....అని నోటితో అంటున్నారే తప్ప మీకు ఆ పరిస్థితులు వస్తాయనే నమ్మకము లేదు. కనుక యికనుండైనా దాన్ని మనసుతో భావాలు కలిసి అనండి తప్ప వుత్తినే అనకండి.

www. missionrk.com

నాల్గవ అధ్యాయము

# నవ నిర్మాణ సమూహాలు

ఋషిపరంపర బాహ్య ప్రకటీకరణ గురించి మనము చదువు కుంటున్నాము. మీరు అవగాహన చేసుకోవల్సిన విషయము యేమిటంటే – క్రీస్తు యొక్క జీవితములో 30 యేళ్ళు యెలా గడిచాయో యెవరికీ తెలీదు. ఆయన ఈజిప్టుకి వెళ్ళాడు, రష్యాకి వెళ్ళాడు. ఇంకా అనేక ప్రాంతాలకి వెళ్ళాడు. ఆఖరికి భారతావనికి కూడా వచ్చాడు. చివరి మూడేళ్ళు ఆయన చేసింది మాత్రమే మనుషులకి తెలుసు. కానీ ఆయన సాధనాత్మక జీవితము చాలామందికి తెలియదు.

ఈ సాధనాత్మకమైన వివరణలో గమనించుకోవల్సిన విషయ మేమిటంటే – ఆయన అనేక మహిమలు చేశాడు. శ్రీకృష్ణుడి తర్వాత నాకు తెలిసి చమత్కారములు చూపించటమనేది క్రీస్తు నుండి మొదలయ్యిందేమో! శిరిడీసాయి చమత్కారాలు చేశాడు, సత్యసాయి సంగతి సరేసరి! ఆయన గురించి అందటికి తెల్సిందే. క్రీస్తుకూడా యీ విధమైన చమత్కారాలన్నీ చేశాడు. ఇవన్నీ చేసిన తరువాత ఆయనకి పట్టిన గతేమిటంటే అందఱూ కల్సి ఆయన్ని శిలువనెక్కించారు సరే. కానీ 2000 సంవత్సరాల తరువాత కూడా క్రీస్తు గురించి అందఱూ చెప్పుకుంటున్నారు.

అందుచేత మీరు ఒక విషయమును గమనించుకోవాలి. మీరు యెంత ప్రయత్నించారో అది ముఖ్యముతప్ప దానికెంత గుర్తింపు వచ్చినదన్నది ఆధ్యాత్మికతలో అంత ముఖ్యము కాదు. గుర్తింపురావచ్చు. రాకపోవచ్చు. కానీ క్రీస్తు జీవించి వున్నా, లేకున్నా రారాజేకదా! మీ జీవితాలు కూడా అలాగే అవుతాయి. అందుచేత మీకు యెంత అర్థమైనది

www. missionrk.com
అన్నదే ముఖ్యముగానీ మీరెంత గొప్పగా చెయ్యగలిగారన్నది అంత ముఖ్యము కాదు.

ఇంకోటేమి చెప్పాను? మీరు నిజముగా అవగాహన చేసుకోవటానికి ప్రయత్నిస్తే కచ్చితముగా నాకున్న జ్ఞానమంతా మీకు యిచ్చెయ్యటానికి ప్రయత్నిస్తాను. అది యెప్పుడంటే నేను చెప్పింది మీరు సవ్యముగా చేసినప్పుడే.

ఉదాహరణకి– నేనొక పాట వినమని చెప్పాను. మీరు ఆ పాటను వినకుండా కబుర్లు చెప్పుకుంటూ వుంటే నేను నా జ్ఞానమును మీకందించలేను. మీకు జ్ఞానము రావాలంటే ఆ జ్ఞానము మీద మీకు గౌరవభావము లేకపోతే నేనేం చెయ్యలేను. కానీ ఆ నేర్చుకునే దానివల్ల మీకు ప్రజలలో గుర్తింపు రావచ్చు, అసలు రాకపోవచ్చు. క్రీస్తుకి యీనాడూ గుర్తింపు లేదనుకోండి. ఆయన గొప్పతనము యేమైనా తగ్గుతుందా! ఆయన జీవించిన జీవితవిధానము మారుతుందా! ఏమీ మారదుకదా! మఱి ఆ జీవించే విధానము నేర్చుకోమంటున్నాను. కానీ యీ విద్యలో వున్న చాల పెద్ద సమస్య యేమిటంటే –మీరు మారాలి. ఇతరులను మార్చాలనుకుంటే కుదరదు. మీరు మారాలి. అలా మారటానికి ప్రయత్నము చేసిన ప్రతివ్యక్తీ దగ్గఱికి గురువులు వెళ్ళి జ్ఞానమునందించారు. ఒక కబీర్‌కి చెప్పారు. ఒక సమర్థ గురురామదాస్‌కి చెప్పారు. శ్రీరామకృష్ణపరమహంసకీ చెప్పారు.

కానీ యిప్పుడేమి చెపుతున్నారు? మీరు వ్యక్తిగతముగా సాధనలు చేసుకోకుండా సమూహముగా యేర్పడి చేసుకోండి అంటున్నారు. ఈ విషయాలు అవగాహన చేసుకునేవాళ్ళు యీనాడు ప్రపంచములో చాలా మందున్నారు. ఈ మాటలు వింటున్న మీరు కచ్చితంగా ఆ స్థాయి వ్యక్తులే. ఏ స్థాయి వ్యక్తులు? గురువులు మీ దగ్గఱికి వచ్చి చెప్పే స్థాయిలో వున్న

www. missionrk.com

వ్యక్తులే. అదెలా వుంటుందంటే వివేకానందకూడా శ్రీరామకృష్ణ పరమహంస దగ్గఱికి రామకృష్ణపరమహంస యొక్క పని చెయ్యాలనే భావనతో వెళ్ళలేదు.

జరిగిన సంగతి మీకు తెలుసుకదా! వివేకానంద శ్రీరామకృష్ణ పరమహంస యొక్క సాహచర్యములో వున్నప్పుడు ఆధ్యాత్మికవిద్య నేర్చుకున్నా డంతే. ఏ సంస్థనూ పెట్టలేదు. అది నేర్చుకున్న తరువాత 8 సంవత్సరాలపాటు భారతదేశమంతా తిరిగాడు. ఆయన్ని యెవఱూ గుర్తించలేదు. చాలాసార్లు ఆయనకి తినటానికి కూడ యేమివుండేది కాదు. అయినా నిరాశ చెందలేదు. ఒకసారి కన్యాకుమారి దగ్గఱ కూర్చున్నప్పుడు ఒక భావన యేర్పడింది. సమూహము యేర్పడాలి. ఒక మఠము యేర్పరచుకోవాలి కానీ అవి యేర్పరచుకోవాలంటే దానికి తగిన వనరులుంటే, తగిన సాధకులుంటే మఠము యేర్పడుతుందికానీ కేవలము భవంతులు కట్టేస్తే దానిలో గబ్బిలాలుంటే యేమి లాభము? అని.

అందుచేత మొదట మీరు యేమి చెయ్యాలి? నేను చెప్పే సాధనా విధానాన్ని మొదలెట్టేస్తే ఆ విధానము మనుష్యులకి నచ్చితే ఆ నచ్చిన వ్యక్తులు దాన్ని ఒక మహాసంస్థగా మారుస్తారు. అంతేకదా! వివేకానందని భారతభూమిలో యెవఱూ పట్టించుకోకపోతే కొన్ని విచిత్ర పరిస్థితులలో విదేశాలలో జరుగుతున్న **' ప్రపంచ మహా సభలకి '** వెళ్ళాడు. ఇప్పటిలాగ అప్పుడు యెప్పుడుపడితే అప్పుడు విమానాలు లేవుకదా! ఎంతో కష్టపడి వెళ్ళాడు. వార్తా సౌకర్యాలుకూడా లేవుకదా! తారీకులు కూడా సరిగ్గా తెలీవు. అక్కడికి 6 నెలలు ముందే వెళ్ళాడు. అక్కడికి వెళ్లాక వుండేందుకు సరైన వసతులు లేవు. కనీసము ఆహారము పెట్టే వారుకూడా లేరు.

కానీ ఆయన అలాంటి పరిస్థితులలో కూడా తన లక్ష్యాన్ని మర్చిపోలేదు. దేశము కానీ దేశము. యుక్తమైన ఆహారము లేదు. సరైన

www. missionrk.com
బట్టలు లేవు. తీరా మహాసభలకి వెడితే అసలు నువ్వు డెలిగేట్‌వే కాదు పో అన్నారు. డెలిగేట్‌వైతే నీకు రిజిస్ట్రేషన్ వుంటుంది. నీకా విషయము తెలీదా? అనికూడా అన్నారు. ఆయనని పంపించిన వాళ్ళకీ అలాంటి వాటి గురించి అసలు తెలీదు.

మఱి ఆయన భారతదేశానికి తిరిగివచ్చి తనని అమెరికా పంపిన మహారాజుని వాళ్ళని "మీకా మాత్రము తెలియదా నన్ను యిలా పంపించేస్తారా" అని దూషించలేదు. వచ్చినపని యెలా పూర్తికావాలో చూసుకున్నాడుతప్ప యివన్నీ పట్టించుకోలేదు. అక్కడే వున్నాడు. యేమిచెయ్యాలో చెప్పేవారెవఱూ లేరు. దేశము కానీ దేశము. పైగా తాను భారతవర్షము నుండి వచ్చినట్లుగా భూమిక లేక ఆధారము వుమైనావున్నదా! లేదు. ఏదైనా ఆధ్యాత్మిక సంస్థకు సంబంధించిన సభ్యుడిగానో లేక కాగితము మీద నిరూపణ చేసే ఆధారాలు కూడా లేవు.

అతి కష్టముమీద ఒక ప్రొఫెసర్ యీయన యొక్క బాధ చూడలేక ఆ సభలో వుపన్యాసమిచ్చే అవకాశము కోసము ప్రయత్నించాడు. ఆ సభకి వెళ్ళాక వ్యవస్థ యొక్క సెక్రెటరీ వుంటాడుగా. ఆయన దగ్గఱికి వెళ్ళి నేను 10 నిమిషాలు మాట్లాడతానని ఆయన వెంటపడ్డాడు ఛీ పో! అసలు నువ్వెవరివయ్యా మాట్లాడటానికి. మేము యెంతెంత గొప్పవాళ్ళని పిలిచాము!! అని అన్నాడు ఆయన. అప్పుడు వివేకానంద అంటే యెవఱికి తెలీదు. ఇప్పుడు మీరు చాలా గొప్పవాడయ్యాడని అనుకోవచ్చు. మనము ముందు మాకు ఆరతిచ్చి గౌరవించకపోతే మేం అక్కడికి వెళ్ళమంటాము. మాకు అక్కడికి వెళ్ళాల్సిన అవసరంలేదండీ అంటాము. మాకు అసలు గుర్తింపే లేదండీ అంటాము. అసలు అడిగి యిప్పించుకునే గుర్తింపు యెంత నీచమైన గుర్తింపో తెలుస్తోందా మీకు? మఱి గుర్తించకపోతే యేమిచెయ్యాలి? గుర్తింపబడేటట్లు విషయాన్ని నేర్చుకుని దానిని అందఱికీ

www. missionrk.com

చెప్పగలిగితే గుర్తింపు అదే వస్తుంది. దాన్ని అభ్యాసములో పెట్టుకోవాలి.

వివేకానంద జీవితము నుండి మీరు అది నేర్చుకోవాలి. విషయ పరిజ్ఞానం లేనిదే యెక్కడా గుర్తింపు వుండదు. అది వుంటే ఆ ఆసక్తి వున్నవాడు కచ్చితంగా గుర్తిస్తాడు. ఆ ఆసక్తి వున్నవాళ్ళు కచ్చితంగా వుంటారు. ఏ విషయమైనా ఫర్వాలేదు.

మొదటిరోజు, రెండవరోజు వివేకానంద జోలికి యెవ్వరూ రాలేదు. మూడవరోజు మాట్లాడటానికి అదీ విరామ సమయంలో 10 నిమిషాలు సమయమిచ్చారు. అంటే వాళ్ళ వుద్దేశ్య మేమిటి? నువ్వెవరివో యెవటికీ తెలీదు. ఇలాగ చెవిలో జోరీగలాగ నేను వుపన్యాసమిస్తానని అరుస్తున్నావు కాబట్టి 10 నిమిషాలు విరామ సమయంలో మాట్లాడమన్నారు. వివేకానంద తర్వాత మాట్లాడబోయేవాడు చాలా గొప్ప వక్త అనే భావన తెప్పించటానికి వివేకానంద వుపన్యాసము చాలా చప్పగా అవ్వాలని ఆ సమయాన్నిచ్చారు. పార్లమెంట్ ఆఫ్ రెలిజియన్స్‌లో నీ మతము గురించి చెప్పుకోవటానికి అసలు ఆ సమయము దేనికి సరిపోతుంది? 10 నిమిషాలలో అసలు హిందూమతము గురించి యేమి చెప్పగలడు? అయినా లేచి నుంచున్నాడు. అంతా గందరగోళముగా వున్నది.

అందులోనూ మొదటిసారి మాట్లాడే వ్యక్తి యొక్క వుపన్యాసమెలా వుంటుందో మీరు వూహించగలరా! గురువులు కావాలని యిదంతా చేశారు. ప్రకృతీ కావాలనే అలాంటి పరిస్థితులు కల్పిస్తుంది. ఇదంతా వివేకానందకి యేమి తెలుసు? క్రొత్తగా మొదటిసారి ప్రజాసమ్ముఖంలో మాట్లాడుతున్నాడు. ఆయన యెప్పుడూ ప్రజాసమ్ముఖములో వుపన్యాస మియ్యలేదు. శ్రీరామకృష్ణ పరమహంస దగ్గఱ మాట్లాడేవాడంతే. మిగతాదంతా రాజుల దగ్గఱికి, అక్కడికి వెళ్ళినప్పుడు మమూలుగా

www. missionrk.com
ముఖాముఖీ మాట్లాడుకోవటమే తప్ప యిలా వుపన్యాసమియ్యలేదు.

అప్పుడు శ్రీరామకృష్ణపరమహంసని తలుచుకొని ఒకే ఒక్క మాట అన్నాడు. ఏంటది? Brothers and sisters of America!! – అన్నాడు. అంతే 10 నిమిషాలపాటు అంతా చప్పట్లే కొట్టారు. ఏమిటీ ఆయన చెప్పిన గొప్ప విషయము? ఏమీ లేదు. కానీ ఆయన వెనకాతలున్న ఆ గురువు యొక్క శక్తి పనిచేసింది. ఆ శక్తి పనిచెయ్యకపోతే యెంత గొప్పవాడు యేమి మాట్లాడినా యేమి జరగదు. రాజకీయవేత్తలు మాట్లాడుతున్నప్పుడు నాకేమనిపిస్తుందిదంటే యిలా మాట్లాడేవాళ్ళు యింత పెద్ద నాయకులెలా అయ్యారని. తరువాత నా కనిపిస్తుంది యెవఱొ ఒకరు నుంచుంటేకదా గురువులు మాట్లాడేది అని. ఎవంఱు నుంచున్నా మాట్లాడతారు. గురువుల పనిచేసేవాళ్ళుగా నుంచోండి.

భారతావని రాయబారిగా యెవరైనా విదేశాలకి వెళ్ళాడనుకోండి. వాళ్ళ వెనకాతల మొత్తము భారతవర్షము వుంటుంది. ఎందుకు? భారతావన్ని గురించి చెప్పటానికి ఆయన విదేశాలకి వెళ్ళాడు కనుక. భారతావనికి యేది మంచిదో, భారతదేశాన్ని యెలా అభివృద్ధి చెయ్యాలో అదే మాట్లాడతాడు కనుక. కాదండీ నేను అమెరికా వెళ్ళాను కదా! అక్కడ మా అమ్మాయికి ఇంజనీరింగ్‌లో సీట్ వస్తుందో లేదో అది చూసుకుంటానన్నాడనుకోండి. కుదరదుగదా!

కానీ చూసుకోవచ్చా? చూసుకోకూడదా! చూసుకోవచ్చు. అమెరికా వెళ్ళాడు కనుక చూసుకోవచ్చు. కానీ అలా చూసుకోవటానికి అవకాశము యెందుకొచ్చిందంటే – భారతావని తరుపున భారత రాయబారిగా వెళ్ళాడు కనుక. కానీ ఆ పని చేస్తూ మీ పనులెన్నైనా చక్కబెట్టుకోవచ్చు.

www. missionrk.com

**సమయ, అంశ, ప్రతిభా దానాలను నాటుకొనుట :-**

ఎన్నిసార్లు చెప్పినా మీకది అర్థము కావటము లేదు. దీన్ని బాగా అర్థము చేసుకోండి. అందుచేత యిక నుంచి సమయదానము, అంశదానము, ప్రతిభాదానము అనదల్చుకోలేదు. నాటుకోవటము అనండి. సమయాన్ని నాటుకోవటము, ప్రతిభలని నాటుకోవటము, వనరులని నాటుకోవటము. నాటుకోవట మంటేనే దాని విలువ మీకు తెలుస్తుందేమో! దానము అంటే మీకేమనిపిస్తోందంటే – ఇచ్చింది మర్చిపోతామని.

ఆడపిల్లకి పెళ్ళి చేసినప్పుడు దాన్నేమంటాము? కన్యాదానము అంటాము. అంటే దానము చేస్తే యేమవ్వాలి? బాధ్యతలు పెరుగుతాయా? తగ్గుతాయా? పెరుగుతాయి. ఆడపిల్ల పెళ్ళిచేస్తే బాధ్యతలు పెరుగుతాయి. కానీ ఇక్కడ దానము అంటే యిప్పుడు మీ మానసిక స్థితి యెలా వున్నది? మీరు యెవరికైనా 10 పైసలిచ్చారంటే వాడిని అనుగ్రహించినట్లు భావిస్తారు. అవునా? అందుచేత అసలా మాటలు మార్చేస్తున్నాను. తప్పు యెక్కడ జరిగింది? ఇక్కడ. దానము చేస్తున్నారంటే మీరేదో గురువులని వుద్ధరిస్తున్నామని అనుకుంటున్నారు. మీమీదే వాళ్ళు పరాన్నభుక్తులుగా బ్రతుకుతున్నారని భావిస్తున్నారు. ఆ భావనను పోగొట్టుకోవాలి. అందుచేత యిప్పటినుంచి మనము యేమంటాము? నాటుకోవటము. సమయాన్ని నాటుకుంటాము. శ్రమనికూడా నాటుకుంటాము.

ఏమీ చెయ్యలేని శబరి రాముడు అడవిలో ఫలానా మార్గములో వస్తాడని తెలుసుకుని యెన్ని సంవత్సరాలు ఆ ప్రదేశాన్నంతా చిమ్మిందో మనకి తెలియదు. ఆవిడ పనేమిటంటే చిమ్మటమే. రాముడు వస్తే ముళ్ళు గుచ్చుకుంటాయేమోనని చిమ్మింది. రాముడికి ఆహారము పెట్టాలి? దానికి ఆవిడేమి చేసేది? ప్రతిరోజు రేగి పళ్ళు కోసిపెట్టేది. అక్కడున్న చెట్టు అదేకాబట్టి రోజూ అవే పండ్లు కోసిపెట్టేది. పులుపు వుంటుందేమోనని

కాస్త రుచి చూసేది. రోజూ తియ్యని పండ్లు యేటి ప్రక్కన పెట్టేది. అలా యెన్ని సంవత్సరాలు ఆవిడ సేవ చేసిందో నాకు తెలీదుకానీ ఆమె అంతలా చేసింది కాబట్టే రాముడు తప్పని సరిగా ఆ మార్గములో రావల్సివచ్చింది. వనవాసము చేస్తానని రాముడికే ముందు తెలియదు. నాటుకోవటమంటే యేమిటో అర్థమౌతోందికదా! వనరులలో శ్రమకూడా ఒక వనరే. మీరు మీకు చేతనైనంత శ్రమ ఇవ్వవచ్చు. ఇదీ చెయ్యండి. కానీ నాటుకోవటము మనస్ఫూర్తిగా నాటుకోండి. నేను యిది చేస్తున్నాను యిది చేస్తే నాకీ ఫలితము వస్తుంది అని పూర్తి అవగాహనతో చెయ్యండి.

సమయమును, వనరులను, ప్రతిభలను నాటుకోవటము నేర్చు కోండి. ఈ మూడూ నాటుకోవటము నేర్చుకోండి. సమయాన్ని నాటుకోవట మంటే మీరు చాలా తీవ్రంగా దీనికి ప్రయత్నించాలి. నిద్ర లేచిన దగ్గఱ్నుంచి పడుకునే వఱకు మీ యొక్క సమయాన్ని యీ పుస్తకాలు చదవటంలోనూ, ఆ పుస్తకాలలోని జ్ఞానాన్ని పెంచుకోవటానికి వుపయోగించుకోవాలి. ఇతరులకి కచ్చితంగా వాటిని చదవమని చెప్పాలి. ఎవరండీ నా మాట వినేది అనిమాత్రము అనవద్దు.

మంచమ్మీద కూర్చుని అదే వేదిక అనుకుని మీ ముందు వందలాది మంది వున్నారనుకుని వుపన్యాసము చెప్పటము నేర్చుకోండి. దానికి ముందు మీరు ఓ అద్దము ముందు కూర్చుని మాట్లాడటము అభ్యసించండి. ఇదీ సమయాన్ని నాటుకోవటమే అవుతుంది. అలా వుపయోగించుకున్న సమయమే జీవితాలలో చాలా మార్పులు తెస్తుంది. సమయము అనేది ఒక అద్భుతమైన వనరు. దాన్ని మీరు చాలా రకాలుగా వుపయోగించుకోవచ్చు.

అలా సమయాన్ని నాటుకోవటమనేది నేర్చుకోండి. టి.వి.లు ఆ చూస్తూ, పాటలు పాటుకుంటూ... ఎవడూ నా మాట వినటము లేదే

www. missionrk.com

ఆలోచిస్తూ, అదే నాటుకుంటున్నావు నువ్వు. ఏమి జరుగుతున్నదో మీకర్థమౌతోందా! అందుకనే నీ వల్ల నేను యిలా అయిపోయాను. నాకీ కష్టములు వచ్చాయనే మాటని యెప్పుడూ వాడకండి. మీకు తెలీదు యెవరివల్లా కష్టాలేమి రావు. కష్టములు వచ్చినా, రోగము వచ్చినా, ఆనందము వచ్చినా అవంతా మీవల్లే వస్తాయి అనేది మీరు బాగా నాటుకోండి.

చాలా ముఖ్యముగా మీరు గుర్తుంచుకోవల్సిందేంటంటే వాక్ శక్తిని వుపయోగించుకోవటము. మాటలు యితరులని బాధపెట్టేవిధముగా, యిబ్బందిపెట్టే విధముగా యెప్పుడూ మాట్లాడకండి.

ఇతరులని యెప్పుడూ నిందించకండి. పని జరిపించుకోవటానికి యేదైనా చెప్పండి. అది వేఱే విషయము. కానీ నిజముగా మీరు యేదో భావించేసుకుని అసలు నీవల్లే నా జీవితము యిలా అయిపోయిందని మాత్రము అనకండి. అది పరమ మూర్ఖత్వము. మాటలతో యితరులని బాధించకండి. నిజముగా మీ అదృష్టమే బావుండివుంటే మీతోటివాళ్ళు బయట ఎండలో మ్రగ్గుతుంటే మీరు ఎ.సి. గదిలో సుఖముగా వుంటారు.

నా స్నేహితుడు ఒకతను నేను చెప్పానని కంప్యూటర్ కోర్స్ నేర్చుకున్నాడు. కొంతకాలము తరువాత వాళ్ళ కార్యాలయానికి కంప్యూటర్ మంజూరయ్యింది. ఆ పని యెవఱు చెయ్యాలని అనుకుంటుంటే యితను కంప్యూటర్ విద్య నేర్చుకున్నాడు కాబట్టి యితనికి కంప్యూటర్‌ని యిచ్చి ఎ.సి గదిలో కూర్చోబెట్టారు. తనకన్నా పై అధికారి బయటగదిలో కూర్చుంటే యితను కేవలము కంప్యూటర్ నేర్చుకుని వుండటము వల్ల ఎ.సి. గదిలో కూర్చున్నాడు. అదీ అదృష్టమంటే!

జ్వాలాకూల్ వ్రాసిన యీ పుస్తకాలు ప్రపంచంలో చాలా

www. missionrk.com
మార్పులు తెస్తాయి. మీకు కొంచెం అర్థమైనా చాలు. కానీ అర్థమైన దాన్ని ఆచరణలో పెట్టాలి. ఆచరణలో యెలా పెడతారు మీరు? సమయాన్ని నాటుకోవాలి. ఈ తరగతులలో మీరు సమయాన్ని నాటుకుని విద్యని నేర్చుకుంటున్నారు. ఆ నేర్చుకున్న విద్య మీ జీవితాలని మార్చేస్తుంది. ఆ నాటుకున్నది పుష్పిస్తుంది, ఫలిస్తుంది.

ప్రతిభ– ప్రతిభ అంటే యేమిటి? ఈ కార్యక్రమాల ప్రచారము కోసము అంటే యితరులకి అది అర్థమయ్యేటట్లు చెప్పటానికి యెన్ని రకాలుగా  మీరు వుపయోగపడగలరు. ఆశ్రమములోని గదిని శుభ్రము చెయ్యవచ్చు. ఇదీ ప్రతిభ నాటుకోవటమే. మీకున్న ప్రతిభ అది. వూడ్చటమంటే వున్న వస్తువులని తీసి పారెయ్యటము కాదు.

స్వాతంత్ర్య సంగ్రామము జరుగుతున్నప్పుడు మహాత్మాగాంధీ 'ఊడవటము యెలాగ?' అనే ఒక వ్యాసము వ్రాసి దాన్ని ఒక పత్రికలో ప్రచురించాడు. అది నాటుకోవటము వస్తే మీకు వుపయోగపడుతుంది.

పనిమనిషి రాలేదు నా ఖర్మ యిలా కాలిందనుకుంటూ తుడిచే వాళ్ళని యెవరేమి చేస్తారు? గురువుల ప్రణాళికను మీరు ఆచరణలో పెట్టదలచుకుంటే ముందు యిళ్ళని, స్నానాలగదిని శుభ్రపరచటము నేర్చుకోండి. శ్రీరామకృష్ణపరమహంస తన జుట్టుతో హరిజనుల టాయిలెట్స్‌ని తుడిచే వాడు. గురువుల యొక్క ఆచరణలో వాళ్ళు కాషాయ బట్టలు వేసుకున్నారా? మెడలో రుద్రాక్షలు వేసుకున్నారా......... అవన్నీ పట్టించుకుంటారు కానీ ఇది పట్టించుకోరు. మీరు యీ పని యెందుకు చెయ్యరు?

మీ యిళ్ళల్లో మీరు స్నానాలగదిలోకి వెళ్ళివచ్చిన తరువాత మీచేత్తో దాన్ని కడగండి. నాటుకోవటము అవుతుంది. గాంధీగారు వూడవటము

www. missionrk.com

వలన స్వాతంత్ర్యం వస్తుందని నిరూపించాడు. అలా చేసిన వారివల్లే స్వాతంత్ర్యము వచ్చింది. ఇది చాలామందికి తెలియదు. తెల్సినా దాన్ని ఆచరించటానికి ప్రయత్నించరు.

శ్రీరామశర్మ ఆచార్య గురుదేవులు గాంధీగారు ఒక యోగి అనీ, ఆయన దగ్గఱ యోగవిద్య నేర్చుకోవాలని వెళితే యేమి నేర్పారనే విషయము గురుదేవుల ఆత్మకథలో చెప్పారు. దాన్ని వ్రాసుకుని ఆచరణలో పెట్టండి. ఇప్పుడు నేను చెపుతున్నవి గురువుగారు చెప్పినవే. ఇవేమి కాకమ్మ కల్పనలు కావు. సాఫల్యము యొక్క సోపానాలు. గురువుగారు గాంధీగారి దగ్గఱ యోగవిద్య నేర్చుకునేందుకు వెళ్ళారు. అప్పుడు గురువుగారి వయస్సు 13 ఏళ్ళు వుండివుండవచ్చు. అంటే గాంధీగారు యేమి చెప్పారు? పాయిఖానాలు కడుగన్నాడు. ఆయన ఆ పనే చాలా రోజులు చేశారు. దేశాయ్‌గారు ఆ విషయము మీద తప్పొప్పులు చెప్పి తప్పులను సవరించేవారు.

ఒకరోజు గురువుగారు పళ్ళు తోముకుందామని వేపపుల్ల విరిచారు. అది కాస్త పెద్ద ముక్క అయ్యింది. మీరా బెహన్ వచ్చి 'ఇంతపెద్ద ముక్క యెందుకు విరిచావు? దాన్ని రెండు ముక్కలుగా చేసి యింకోళ్ళెవరికైనా యివ్వమని మెల్లగా చెప్పింది. మీ యిళ్ళలో కూడా పిల్లలని సవ్యముగా పనులు చెయ్యటము లేదని తిట్లు తిడుతూనేవుంటారు కానీ వాళ్ళని పట్టించుకోరు. ఇలా చెయ్యమని వాళ్ళకి నేర్పరు.

**సామూహిక భోజనంతో లక్ష్మీ కటాక్షము :-**

**"ఋషిపరంపర బాహ్య ప్రకటీకరణలో జీవించట మెలా?" అన్నది నేర్చుకోవటానికే యిదంతా చెపుతున్నాను.**

www. missionrk.com

ఇప్పుడు దానికి నేను యేమి చెప్పాను? ఇతరుల వలన మీకు దౌర్భాగ్యము వచ్చిందని అనుకోవద్దు. అసలా మాట యెవరూ అనవద్దు. తప్పది. ఎవరి ఆనందము, చేతనత్వము, సుఖము వాడిదే. నిజంగా నీకు సుఖపడే యోగ్యత వేంటే అందఱు కష్టపడుతుంటే నువ్వు సుఖపడతావు. పైన నేను చెప్పానుకదా! కంప్యూటర్ వుదాహరణ. అలాంటివి మీరు కావల్సినన్ని చెప్పుకోవచ్చు. మీరు కష్టపడుతున్నారంటే అది మీ కర్మ. అదెలా పోతుంది? ముల్లు తియ్యాలంటే ఇంకో ముల్లుతోనే తీస్తారు. అందుచేత అది యెలా సవరించుకోవాలంటే ముందు మాటలు సరిగ్గా వాడాలి. ముఖ్యముగా భోజనము చేస్తున్నప్పుడు. భోజనము చేస్తున్నప్పుడు మీరు వాడిన మాటలు ముద్రపడిపోతాయి. అందుకని మౌనముగా భోజనము చేస్తే చాలా మంచిది. మీరు భోజనము చేస్తున్నప్పుడు అసలు నాటుకోవటమే లేదు. ఆ విద్య నేర్చుకోవాలి.

అందుకని పూర్వకాలంలో యేమి చెప్పేవారు? భోజనము వడ్డిస్తున్నప్పుడు భగవద్గీత 15వ అధ్యాయము చదువుకోమని చెప్పారు. అందరూ కల్సి తినండి. అలా తినేటప్పుడు యీ మంత్రము కూడా చెప్పుకోవాలి.

**సహనావవతు। సహనౌ భునక్తు సహవీర్యం కరవావహైః।**

**తేజస్వినావధీతమస్తు మావిద్విషావహైః।**

**ఓం శాంతిః శాంతిః శాంతిః ॥**

మీకు యేవిధమైన విభేధాలు వుండకూడదు. తేజస్వినావధీతమస్తు– నాలో తేజస్సు వుండాలి అనే శ్లోకాలు చదివేస్తూ వుంటారు కానీ యేమీ నాటుకోరు. అందుకని నేను కొన్ని సూచనలిచ్చాను

www. missionrk.com

మీకు. భోజనం చేస్తున్నప్పుడు మీరు యంత్రము వేసుకోవాలి. గాయత్రీ చెయ్యాలి అని చెప్పాను. యంత్రవము రోజూ వేసుకుంటూ వుంటే దాన్నెలా వుఉపయోగించుకోవాలో అదే మీకు చెపుతుంది. ఎందుకంటే అది లోపలికి వెడుతుంది కనుక. ఇంకా యేమి చెప్పాను?

**తతశ్చా విరభూస్సాక్షాచ్ఛ్రీరమా భగవత్పరా**

**రంజయన్తీ దిశః కాన్త్యా విద్యుత్సౌదామినీ యథా ॥**

ఈ శ్లోకం లక్ష్మీ దేవి యొక్క అవతరణ గురించి భాగవతంలోని 8వ స్కంధంలో 8వ అధ్యాయములో 8వ శ్లోకములో చెప్పబడివుంది. 3×8 =24. గాయత్రీ మంత్ర శక్తి తరంగాలు యిందులో వున్నాయి. ఇందులో లక్ష్మి యొక్క అవతరణ యెలా జరిగిందో చెప్పాడు. మఱి ఆ మంత్రము భోజనము చేసేముందు చదువుకోవచ్చుకదా! డబ్బేవరికి అక్కర్లేదో చెప్పండి. అందఱికి కావాలి. కల్సి భోజనము చేస్తేకూడా సంపదలు వస్తాయి. కానీ మీరు కల్సి భోజనము చెయ్యలేరు. కల్సి భోజనము చేసేచోట ధనము దానంతటదే వస్తుంది. అందుకనే యీ ఆధ్యాత్మిక సంస్థలన్నింటిలో కూడా కల్సి భోజనము చేస్తారు. అక్కడ నేను చీ మతము వాడిని, ఆ మతము వాడిననే నియమాలేమి లేవు. కల్సి భోజనము చెయ్యటమనేది సంపదలను నాటుకోవటమే!

ఒకసారి కలకత్తాలో సాధనా శిబిరము యేర్పాటుచేశారు. అందుకని నేను కలకత్తా వెళ్ళాను. అక్కడ సాధనా శిబిరము యేర్పాటుచేసిన చోట నేను బసచేశాను. కలకత్తాలో నేను యెవరింట్లో అయితే బసచేశానో వాళ్ళ తాతగారు 5 రూపాయలతో కలకత్తాకు వచ్చారుట. ఇప్పుడు వాళ్ళ ఆస్తి 500 కోట్ల రూపాయలు. కలకత్తాలో వాళ్ళకి చాలా వ్యాపారాలున్నాయి. వారికి నెలకి సుమారు ఓ 2, 00, 000 రూపాయల అద్దె వస్తుంది.

అయితే యీ విషయ మెందుకు చెపుతున్నానంటే అలా డబ్బు రావటానికి వాళ్లొక నియమము చెప్పారు. వాళ్ళింట్లో సాయంత్రము కచ్చితంగా 7 గంటలకి కుటుంబసభ్యులందఱు కల్సి భోజనము చేయాల్సిందేనట. అదీ నియమము.

వాళ్ళ తాతగారు యీ నియమము కచ్చితంగా పాటించేవారు. ఒకసారి వాళ్ళ నాన్నగారు చాలా యిబ్బంది పనుల వలన 7 గంటలకి భోజనమునకు రాలేకపోయారు. ఆ రోజు రాత్రల్లా ఆయన్ని బయటే పడుకోమన్నాడుట వాళ్ళ తాతగారు. ఇప్పుడో!! అవకాశము దొరికిందిగా! కాబట్టి వేళైపోదామనుకుంటారు.

కల్సి భోజనము చెయ్యటమనేది మీరు చెయ్యగలిగితే మీ జీవితంలో వనరులకి లోటు వుండదు. ఎప్పుడు యెంత అవసరమో అంత మీకు కచ్చితంగా వస్తుంది. అందుచేత మీరు తినటానికి ముందు యీ మంత్రము చదవమని చెపితే చదవరు. తమాషా అది. మీరందఱూ త్యాగులని నా కనిపిస్తుంది. గురువులు – ఇదంతా చెయ్యండి మీకు డబ్బు వస్తుందని చెపుతున్నారు. గురువులకి మీరు త్యాగులని అర్థము కాలేదు. మీకు డబ్బు అక్కర్లేదు. కావాలనుకుంటే మీరిది చేసుకోవచ్చుకదా! ఇంకా చాలా చిన్న చిట్కాలున్నాయి. ఉదా॥ ఇంటికి నైఋతి దిక్కులో రోజు మీరు ఒక చెంచా ఉప్పు పెడితే ధనము వస్తుందని ఋషులు చెపుతారు.

చిట్కాలు బాగా పనిచేస్తాయి. కానీ మీరు చిట్కాలు పాటిస్తూ ఆహారము తింటున్నప్పుడు 'వెధవా నువ్వు పనికిరావు. నీవల్ల యిలా అయ్యిందనే' మాటలు మాట్లాడితే ఆ చిట్కాలు పనిచెయ్యవు. అంతేకదా! దీపం వెలిగించుకుని కళ్ళు మూసుకుని నాకేమి కనిపించటము లేదంటే దీపము యేమి చేస్తుంది? అందుచేత ఈ చిట్కాలన్నీ పనిచేసే చిట్కాలే. కానీ దానితోపాటు యీ మానసిక స్థితి వుండాలి.

www. missionrk.com

**తతశ్చా విరభూస్సాక్షాచ్ఛ్రీరమా భగవత్పరా।**

**రంజయన్తీ దిశః కాన్త్యా విద్యుస్సౌదామినీ యథా ॥**

మీలో యెవరికైనా నేను చెప్పింది గుర్తుండిచేస్తే భాగవతంలోని 8 వ స్కంధంలో వున్న సన్నివేశాన్ని చదువుకోండి. మీకు పరోపకారబుద్ధి వుంటే ఆ సన్నివేశాన్ని వ్రాసి యితరులకి పంచండి. అందఱికి చెప్పవచ్చు. మీరు చెయ్యకపోతే మీరు చెప్పిన వాళ్ళు చేస్తారేమో! వాడు చేసినా మీకు ఆ పుణ్య ఫలితము వస్తుంది.

**అచ్యుతానన్త గోవిన్ద నామోచ్చారణ భేషజాత్।**

**నశ్యన్తి సకలా రోగాః సత్యమ్ సత్యమ్ వదామ్యహమ్ ॥**

అర్థము ః- అచ్యుత, అనంత, గోవిన్ద అనే మూడు నామాలు మందులాగా పనిచేస్తాయి. కనుక అవి సర్వ రోగాలను నయము చేస్తాయి. నేను నిజమే చెపుతున్నాను. నేను నిజమే చెపుతున్నాను.

ఇది చేస్తే మూడు రోగాలు డయాబెటిస్, గుండె జబ్బు, క్యాన్సర్ తగ్గుతాయి. ఈ మూడింటికి అచ్యుత, అనంత, గోవిన్ద అనే మూడు నామాలు పనిచేస్తాయి. నామోచ్చారణ భేషజాత్ – భేషజం అంటే మందు. మీ మాటలు మందులాగా పనిచేస్తాయి. సత్యమ్ సత్యమ్ వదామ్యహమ్– నేను నిజమే చెపుతున్నాను, నేను నిజమే చెపుతున్నాను– అని అగ్నిదేవుడు యీ విషయము చెపుతున్నాడు. దేవతలు అబద్ధము చెప్పరు. ఆయనంత కచ్చితంగా చెప్పినా కూడా వైద్యుల దగ్గఱికెళ్ళి లక్షల్లక్షలు ఖర్చుపెట్టుకుంటారు. కానీ ఇది చేసి మీ రోగవము పోగొట్టుకోరు. దానికి కారణము యేమిటంటే యిది మీరు అనలేరు. వడ్డన మొదలెట్టే ముందు యీ శ్లోకాలు వుచ్చారణ చెయ్యటవము మొదలెట్టేస్తే వడ్డన అయ్యేలోపు 12 సార్లు ఉచ్చరించటము అయిపోతుంది. అది చేసుకోవచ్చుకదా! ఇదంతా నేను

నాటుకోవటం గురించి చెపుతున్నాను. మీరు గురువుల యొక్క ప్రణాళికలో మూడు నాటుకోవాలి.

**1. సమయమును నాటుకోవాలి.**

**2. వనరులని నాటుకోవాలి.**

**3. ప్రతిభను నాటుకోవాలి.**

తరువాత మీకు యితరుల సహాయ మేమి కావాలో తెలుసు కోండి. సహాయంము యెలా వస్తుంది? మీరు యితరులకి యేదైనా చేస్తే మీకు సహాయము లభిస్తుంది. ఈ కార్యక్రమాలన్నీ వనరులను నాటుకునే కార్యక్రమాలు. మీరు భోజనము చేసే ముందు లేచివెళ్ళి మొదటి ముద్ద బయట పెట్టిరండి. మా అబ్బాయి చేత పెట్టిస్తామండి అంటే ఫలితము మీకు రాదు, మీ అబ్బాయికే వస్తుంది. వచ్చినా పర్వాలేదు. కానీ అది పద్ధతి కాదు. మీ అబ్బాయి ముద్ద అతను బయట పెట్టుకుంటాడు. మీది మీరు పెట్టుకోండి. భోజనానికి కూర్చునే ముందు యిది చెయ్యండి. ఇంకా మంచిగా చెయ్యాలంటే ఒక శుభ్రమైన చోట (ఆరోజు యంత్రం వేసి) ఒక ముద్ద బయట పెట్టండి. మీరు యెంత శ్రద్ధతో చేస్తే అంత చక్కని ఫలితాలు వస్తాయి.

భోజనమైపోయిన తరువాత మీరు వజ్రాసనము వెయ్యాలి. అది వేస్తే మీకు కడుపుమంటలు అవీవుండవు. తరువాత **"నేను తిన్న యీ ఆహారము అన్ని ప్రాణులకి చెందుగాక"** అన్న భావన చేసుకోవాలి. మీరు తినేశాక అదే ఆహారము పదిమందికి చెందుగాక అని అనుకుంటే మీ సొమ్మేమి పోతుంది? అనుకోరు. అనుకోండి. ఇదంతా చెయ్యకుండా ఫలితాలు రావాలంటే రావు. ధనము యెలా రావాలో చెపుతున్నాను.

www. missionrk.com
రోగములు యెలా పోగొట్టుకోవాలో చెపుతున్నాను.

ఇవాళే ఫలితాలు రావు. నాటుకోవటంలో, ఇవాళ నాటుకున్నాక రోజూ దాన్ని మరువకుండా చేస్తూ వుంటే మీ సంచితకర్మనిబట్టి అది ఫలిస్తుంది. పూర్వ జన్మల్లో యీ జన్మలో మీరు యెన్ని తప్పులు చేశారో! తెలీదుకదా! ఋషిపరంపర ప్రకటీకరణలో దీనిగురించి యిలా చెపుతాడు–

Accidents to individuals are the result, usually, of an explosion of force and that these explosions are caused by the hatreds and the unkind thoughts and the critical words of those involved in the accident. The world situation is not caused by the ambitions of any one person or race, or by materialism, aggression and pride of any one nation. It is not basically the result of wrong economic conditions existing in the world at this time. It is caused entirely by the wide spread hatred in the world- hatred of people and of races, hatred of individuals and of those in power, or of influence, and hatred of ideas and of religious beliefs.

critical words – నిందించే, తప్పుపట్టే మాటలు.

ఫలానా చోట ప్రమాదము జరిగింది. వీటన్నింటికి కారణము ప్రారబ్ధకర్మలు కావు. ఇదివఱకు మీరు చేసిన పురాకృత కర్మలు కావు. మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలతో సహా. ఇవెందుకు జరిగాయని మనకనిపిస్తుం దంటే కొంతమంది మహత్వకాంక్షలున్న వ్యక్తులవల్ల జరిగిన యుద్ధాలు అని. కానీ కాదు. ఉదా॥ నెపోలియన్, హిట్లర్.... వీళ్ళందఱుకూడా యేదో అయిపోవాలని చేసిన యుద్ధాలుగా కనిపిస్తాయి. మఱి అవంతా యెందుకు జరిగాయంటే

1. critical words – తప్పు పట్టుకునే అలవాటు వలన. మనము

www. missionrk.com

యెవరైనా ప్రక్కకెడితే వాడిలో వున్న లోపాలే తప్ప మిగతావేమీ మాట్లాడుకోము. ఈ అలవాటు కచ్చితంగా మిమ్మల్ని యేదో ఒక ప్రమాదంలో యిరికిస్తుంది. ఎవరిని విమర్శించకండి. అప్పుడు మీకు ప్రమాదాలు జరగవు.

2. Unkind thoughts - అంటే దయారహితమైన ఆలోచనలు, మాటలు. వాడు నన్నిలా అంటాడా! చూద్దాము వీడి పని పట్టిదావము అని అనుకోకండి.

3. Hatreds - అసహ్యించుకునే మాటలు.

సాధారణంగా కుటుంబాలలో కొన్ని విశేషమైన సంబంధాలు వుంటాయి. ఉదా॥ అత్తా –కోడలు, ఆడబడచు– మరదలు..... ద్వేషపూరిత మైన సంబంధాలు యివన్నీ. దాని ఫలితము రకరకాలైన రోగాలుగా వస్తూంటుంది. ప్రమాదాలుగా వస్తూంటుంది. ఉదా॥ స్నానాలగదిలో కాలు జాటి పడిపోవటము లాంటివి. అందుచేత ప్రమాదాలు జరగనివాళ్ళు చాలా గొప్పవాళ్ళా? కాదు. ఈ మాట అన్నారంటే మీరు ప్రమాదానికి సిద్ధపడుతున్నారన్నమాట. ఇంకోళ్ళ గురించి నీకెందుకు? నువ్వు సరిగ్గా వుండు. నాటుకోవటమంటే అది. యుద్ధాలు జరిగినా, ప్రమాదాలు జరిగినా కారణాలివే అని జ్వాలాకూల్ చెప్పాడు.

**నవనిర్మాణ సమూహాలు ః-**

THE WORK OF SEED GROUPS:

The time has now come, when there are enough people, who having established soul contact so that they can begin to touch the world of ideas together as a group and establish the ideals and develop the

www. missionrk.com

techniques and methods of the new schools of thought.

1. The first group is that of Telepathic Communicators [Sri Ram Sharma Acharya and and other religious organizations]

2. The second group is that of Trained Observers. They are wrestling with Glamour. Its work is closely linked with astral task of Hierarchy.

3. The third group is that of Magnetic Healers. They bridge the gap between Life and Death. The sick and the well. The physical plane and the world of souls. Esoteric Healing.

మూడు రకాలైన కార్యక్రమాలు మనము చెయ్యాల్సి వస్తుంది. దానికి మనము ఓపెన్ విశ్వవిద్యాలయాలను మొదలెట్టాల్సి వస్తుంది. బాధ్యతగల వ్యక్తి వుంటే దీన్ని చెయ్యగలడు. మీరేమి చెయ్యాలో మీరేమి నాటుకోగలరో యెలా నాటుకోగలరో నేను చెప్పబోతున్నాను. చాలా ముఖ్యమైన పని యిది. 6 నెలల సర్టిఫికెట్ కోర్సులు మనము సిద్ధము చెయ్యాలి.

**అందులో మొదటి సమూహం–** టెలిపతీ కమ్యూనికేటర్స్. అంటే ఒకళ్ళ మనస్సులో వవవున్నది యింకోళ్ళు తెలుసుకోవటము. మనము యెవటి మనస్సులో వున్నది తెలుసుకోవాలి? గురువుల మనస్సులో వున్నది తెలుసుకోవాలి. శ్రీరామశర్మ ఆచార్య, లాహిరీమహాశయ, రజనీష్....... మొదలగవారి పుస్తకాల ద్వారా అది తెలుస్తుంది. అందుకని వాళ్ళ పుస్తకాలని ప్రపంచానికి అందచేయాలి. ఈ గురువులు పుస్తకాలు వ్రాయడము వాటిని ప్రపంచానికి అందిచేయటము అనేది ఒక బృహత్ప్రణాళిక.

**సాధన ః-**

వెంటనే మీరు యేమి చెయ్యగలరంటే గురుసత్తా పటము ముందు

www. missionrk.com
పెట్టుకుని కళ్ళు మూసుకుని (సి.వి.వి.–బ్లావెట్స్కీ, లాహిరీ మహాశయ– యోగానంద, శ్రీరామశర్మ ఆచార్య– మాతా భగవతీ దేవి శర్మ, అరవిందో– శ్రీమాత, శ్రీరామకృష్ణపరమహంస– శారదా మాత, శిరిడీసాయి– సత్యసాయి మధ్యలో జగజ్జనని మహా యోగేశ్వరీదేవి – జగద్గురువు) వాళ్ళని వూహించుకుని వీళ్ళ ప్రణాళికను నేను ప్రపంచానికి అందచేయటానికి ప్రయత్నిస్తానని అనుకోండి. ఇది చేసినా ఫలితము వస్తుంది. నాటుకున్నట్లే అవుతుంది. కానీ యిది చేస్తే చాలా? సరిపోదు. ఇది మొదలెడితే అది బీజంగా పడుతుంది కనుక తరువాత ఆ బీజం మహావృక్షంగా మారవచ్చు. అందుచేత గురుసత్తా ధ్యానంతో మొదటి సమూహం కార్యక్రమాలు మొదలౌతాయి.

దానికి ఒక గదిలో కూర్చుని కళ్ళు మూసుకుని గురుసత్తా పని చెయ్యటానికి ధ్యానవము చెయ్యండి. దాని తరువాత శక్తి కావాలికదా! శ్రీరామశర్మ ఆచార్యతోపాటు భగవతీ దేవి వున్నట్లే గురుసత్తాతోపాటు జగజ్జనని మహాయోగేశ్వరీదేవి వుంటుంది. ఇది నాటుకోండి. అంటే మొదటి సమూహము గురుసత్తా మఱియు జగజ్జనని మహాయోగేశ్వరిదేవి యొక్క ధ్యాన కేంద్రము. అది విడిగా ఒక కేంద్రముగా తయారుచెయ్యాలి. దానికి కావల్సిన పాఠ్యపుస్తకాలు తయారుచేయాలి. ఆసక్తి కలవారు నన్ను సంప్రదించండి. మీరిది తొందరగా నాటుకోవాలి. బీజాలు పడితే అవి మహా వృక్షాలౌతాయి.

2. The second group is that of Trained Observers. They are wrestling with Glamour. Its work is closely linked with astral task of Hierarchy.

**రెండవ సమూహము –** సాధనాత్మకమైన యోగవిద్యను గురించి ముఖ్యంగా పతంజలి యోగ సూత్రాల గురించి చాలా స్పష్టంగా చెప్పగలిగే వాళ్ళు తయారుకావాలి.

3. The third group is that of Magnetic Healers.

www. missionrk.com

**మూడవ సమూహము –** రోగ నివారణ సమూహము. ఇందులో మీకు పి.పి.క్యుంబాయ్ అనే వ్యక్తి పేరు చాలా వుపయోగపడుతుంది మీకు. ఆయన బ్రతికున్న కాలంలో కుంటివాళ్ళకి, గ్రుడ్డివాళ్ళకి ఆయన రోగ నివారణ చేశారు. కేవలము నువ్వు ఆత్మవి, నువ్వు రోగగ్రస్తుడివి కావు అని అనేవాడంతే. దానితో రోగ నివారణ జరిగేది. మఱి ఆ మాట మనమూ అంటాము. మనకి ఫలితము రాదు. మనము నోటితో అంటాము. ఆయన నిజంగా అనేవాడు. అటువంటి రోగ నివారణా కేంద్రాలు పెట్టాలి. ఆ రోగ నివారణా కేంద్రానికి శక్తి గురువుల నుంచి వస్తుంది. ఆ ఆర్తి వుంటే చెయ్యగలరు. కానీ యివంతా చెయ్యాలంటే అంత సులభ మేమి కాదు. వివేకానంద 'వివేకానందగా' అవ్వటానికి కొన్ని సంవత్సరాలు పట్టింది. కారణజన్ముడైతేనే అంతకాలవము పట్టింది. మీరూ కారణ జన్ములే. లేకపోతే యిది వినరుగా! చేద్దాము అనుకుంటారు కానీ చెయ్యరు. అసలు తక్షణమే అమలు చెయ్యండి అనేది అందుకే. చేద్దాము అని అనుకొని చెయ్యనివారికి మీకూ తేడా యేంటి?

4. The fourth group deals with education. Education in New Age.

**నాల్గవ సమూహము –** ఇది రాబోయే రోజులలో విద్య యిలా వుంటుంది? అన్న దాని మీద దృష్టిని సారిస్తుంది. ఇప్పుడు నేను చెపుతున్న తరగతులు భవిష్య విద్యకు సంబంధించినవి. కచ్చితంగా రాబోయే 15 సంవత్సరాలలో విశ్వవిద్యాలయాలలో యీ విద్యే వుంటుంది. అయితే మీరు సవ్యంగా నేర్చుకుంటేనే. మిమ్మల్ని పిలిచి మాకు విశ్వవిద్యాలయాలలో మా అధ్యాపకులకి యీ విద్య నేర్పించండని అడుగుతారు. కానీ మీరు ఆ స్థాయిలో యీ విద్య నేర్చుకోవాలి. కాబట్టి విద్యావిధానములో రాబోయే తరాలలో రావల్సిన విద్యావిధానము యిది.

ఈ కోణంలో ఆసక్తి ఉన్నవాళ్ళు యిది చెయ్యండి. దీనికి ఒక

www. missionrk.com
కేంద్రాన్నిపెట్టండి. అనేక విభాగాలుగా యేర్పడండి. ఒకొొక్క సమూహము ఒకొొక్క విషయాన్ని క్షుణ్ణంగా నేర్చుకొని అందఱికి చెప్పండి.

5. The fifth group deals with political work.

**ఐదవ సమూహము –** రాజకీయాలలో మార్పు తేవటానికి వీరు నిరంతరము ప్రయత్నిస్తారు. వశిష్టుడు, విశ్వామిత్రుడు రాజకీయ రంగంలో యిప్పుడు కూడా ప్రపంచాన్ని నడిపిస్తున్నారు. ఇప్పటికీ ప్రపంచము ఆ కోణంలోనే వెడుతోంది. నాకు ఆనందము యేమిటంటే – ఆంధ్రప్రదేశ్‌లో స్వర్ణాంధ్రప్రదేశ్ అనే మాట వినిపిస్తోంది. అంటే చంద్రబాబునాయుడికి (అప్పుడున్న ముఖ్యమంత్రి) కానీ ఆయన సంబంధీకులకి కానీ యెక్కడో యీ గురుపరంపరతో సంబంధము వుండేవుంటుంది. ఈయన పదవిపోయి యింకోరు పదవిలోకి వచ్చాడంటే ఆ వచ్చిన వ్యక్తి యింతకంటే బాగా గురువుల పనిచెయ్యగలడు. మనిషి యెప్పుడు యేమి చేస్తాడో వాడికే తెలీదు. మనిషికి వున్న పెద్ద లొసుగు అదే!

హిమాలయాలలో వుండే గ్రీన్‌లాడ్జ్ అనే సంస్థ హిట్లర్ వెనకాతల వుండేది. అందువల్ల ఆయన అసంభవమైన యుద్ధాలు గెలిచాడు. తరువాత అతనికి తనవల్లే అన్నీ జరుగుతున్నాయనే అహంకారము వచ్చింది. అందువల్ల యేమి చేశాడు? తన బుఱ్ఱ వుపయోగించి యుద్ధము చెయ్యడము మొదలెట్టాడు. ఫలితంగా ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. అందుచేత గురుపరంపర భావాలు సరిగ్గా విని అర్థము చేసికుని చేస్తున్నారా? లేక మీ సొంత ఆలోచనలతో చేస్తున్నారా అన్నది మీకు గురువుల పుస్తకాల ద్వారా తెలుస్తుంది. గురుదేవుల ద్వారా వాటిలో రాబోయే రోజులలో యుగ నిర్మాణ యోజన అనే 108 ప్రణాళికలున్న ఒక అద్భుతమైన ప్రణాళిక వ్రాయబడి వుంది. వాటిలో యే రెండు ప్రణాళికలు యెన్నుకుని యెవరన్నా

www. missionrk.com
చెయ్యటము మొదలెడితే వాడు కచ్చితంగా పెద్ద రాజకీయ నాయకుడైపోతాడు. మంచి అవగాహనతో చేస్తే వాడు ప్రధానమంత్రికూడా అవుతాడు.

ఐదవ అధ్యాయము

ప్రమాదాలకి కారణము

గాయత్రీ దశభుజములు – దశమహావిద్యలు

The forces of destruction have “cornered” the money assets of the world and have turned the tide of prana-which automatically crystallizes into money and the financial wealth of the world- towards entirely material, separative and personal ends. It is not easily available, therefore, for the spread of culture, of good will and this applies equally to the money, which is in the hands of aspirants, as in the hands of those who are purely selfishly minded. [Try to learn how pranayama crystallizes the money of the world] So many aspirants have not learnt to give with sacrifice.

గురువుగారియొక్క సూక్ష్మీకరణ సాధనలోగానీ, జ్వాలాకూల్ మహర్షి వ్రాసిన ఋషిపరంపర బాహ్య ప్రకటీకరణలోగానీ యెలాంటి విద్య మనము నేర్చుకోవాలో చెప్పబడివుంది. దానిగురించి మనము చదువుకుంటున్నాము.

ప్రపంచంలో 10 రకాలైన స్కూల్స్ ఆఫ్ థాట్ – పది రకాలైన

www. missionrk.com
విద్యలు నేర్పబడతాయి. ఈ విద్యలే గాయత్రీ యొక్క 10 భుజములు. అవే దశమహావిద్యలు. అయితే 10 భుజములు దశమహా విద్యలనే విషయాన్ని మీరు మర్చిపోయారు. ఇది నేర్చుకోవటానికి వాడవల్సిన భాషను మీరు నేర్చుకోవాలి. దానికి ప్రాణశక్తి యెక్కువగా వుపయోగపడుతుంది. ప్రాణాయామము రెండు రకాలుగా చేసికోమని నేను మీకు చెప్పాను.

1. లోతైన దీర్ఘ శ్వాస. (డీప్‌బ్రీతింగ్)

2. లోమవిలోమ ప్రాణాయామము. మీరు యీ ఆధ్యాత్మికవిద్యను నేర్చుకోవాలంటే, ప్రకృతిలో వున్న శక్తులని వుపయోగించుకోవాలంటే వుద్యోగాలు, వ్యాపారాలు చెయ్యక్కర్లేదు.

మీకు కావల్సిన ఆహారము, మీకు కావల్సిన బట్టలు--- వీటికోసము మీకు వుద్యోగాలు అక్కర్లేదు. దీనికి నేను అనేకసార్లు ఒక వుదాహరణని చెప్పాను. ధునీవాలాబాబా అనే మహానుభావుడు నర్మదా నది ఒడ్డున వుండేవాడు. ఆయనకి యేమి చేయడము అలవాటు? ఆయనకి మనసు మారినప్పుడల్లా చనిపోవటము అలవాటు. ప్రజలు అయ్యో! అంతటి మహానుభావుడు చనిపోయాడని సమాధి కట్టేవారు. మళ్ళీ మూడురోజుల తరువాత ఆయన యింకో వూళ్ళో కనిపించేవాడుట. దీనికి కావల్సిన నిరూపణలను ఆనాటి బ్రిటీష్ అధికారులు గజెట్‌లో ప్రచురించారు.

నేను చావు –బ్రతుకుల గురించి మాట్లాడటంలేదు. ఆయన చేసిన చమత్కారముల గురించి చెబుతున్నాను. ఆయన దగ్గటికి యెవరన్నా వెళ్ళి మా అమ్మాయికి పెళ్ళి చెయ్యటానికి డబ్బులేదు యేదన్నా సహాయము చెయ్యమంటే ఆయన నర్మదా నది ఒడ్డున వున్న యిసుకని తీసి యిచ్చేవాడు. అది బంగారంగా మారేది. అది అమ్ముకుని వాళ్ళు వాళ్ళ అవసరాలకి

www. missionrk.com

వుపయోగించుకునేవారు.

ఒకసారి ఒక దేశపు రాణిగారు యింత గొప్పాయనకి తన స్థాయికి తగ్గట్లు యేదన్నా బహుమానము యివ్వాలనుకుంది. కాస్త జాగ్రత్తగా విషయాన్ని అర్థము చేసికోండి. ఎవరికి బహుమాన మివ్వటానికి వెళ్ళింది? **ఇసుక తీసిస్తే బంగారంగా మార్చే విద్య తెలిసున్న ఆయనకి యేదైనా యివ్వాలనుకుని వెళ్ళింది. మనుషుల మూర్ఖత్వము అలానే వుంటుంది.** మీరు గురువులకి యిచ్చే సమయ, అంశ, ప్రతిభా దానాలు గురువులకి దాన మిస్తున్నామని మాత్రము అనుకోకండి. ఆ అపోహలు పోగొట్టుకోండి. అయితే గురువులకి మీరిచ్చే దానాలే మీకు మిగులుతాయి. మీ స్వార్థము కోసము వుపయోగించుకునేదంతా దొంగతనమే అవుతుంది. మీకోసము, మీ కుటుంబంకోసం దాచింది మీకు వుపయోగపడుతుందనే భ్రమలో వున్నారుతప్ప అవి మీకు వుపయోగపడవనేది మీకు అర్థము కావటము లేదు. గురువుల కిచ్చినవే మీకు మిగులుతాయనేది మీరర్థము చేసికోండి. అలా అర్థము చేసికుంటేనే మీరు దశమహావిద్యలూ నేర్చుకునే అర్హత సంపాదించుకుంటారు. లేకపోతే మీరు వాటిని నేర్చుకోలేరు.

సరే రాణిగారు ఆయనకి శాలువా యివ్వటానికి వచ్చిందికదా! శిల్క్ శాలువా మీద బంగారపు ఎంబ్రాయిడరీ చేసినది తీసికెళ్ళి ఆయనకిచ్చింది. ఆయన దాన్ని తీసికెళ్ళి తన దగ్గరున్న ధునిలో పడేశాడు. ధునిలో పడేసేసరికల్లా అయ్యో! ఇంత ఖరీదైన శాలువా అనవసరంగా ఆయన కిచ్చానే. ఆయనేమో దాన్ని ధునిలో పడేశాడు, నా దగ్గర వుంచుకున్నా బావుండేదనుకుంది. అప్పటికే శాలువా బూడిదైపోయింది. సరే ఆయనకి ఆవిడ బాధ తెలిసింది. వెంటనే ధునిలోంచి ఆ శాలువాని యెలా వున్న దాన్ని అలానే తీసి ఆవిడకిచ్చారు. ఇది వినటానికి బావుంది కానీ, సంభవమేనా అని అనిపిస్తుంది. అయితే యిది యీ కాలంలోనే

జరిగిన సంఘటన.

శిరిడీసాయి తరువాత సత్యసాయి, గణపతి సచ్చిదానంద స్వామికూడా అలాంటివాటిని చేసి చూపిస్తున్నారు. గణపతి సచ్చిదానంద స్వామి యింకా మహాత్ముడని చెప్పుకోకముందు ఒక విద్యుచ్ఛక్తి సరఫరా చేసే పేటలో జరిగిన సంఘటన యిది. ఒక విషయం మీద మనుష్యులకి తనేంటో వాళ్ళకి అర్థము కావటానికి హై టెన్షన్ తీగలని రెండింటిని రెండు చేతులతో పట్టుకున్నాడు. చుట్టూరా కంచె వేసివున్న దాన్ని పట్టుకుని యిప్పుడేమంటా రన్నారు గణపతి సచ్చిదానంద స్వామి. అప్పటినుంచి ఆయన పేరు ఆ పేటలో కరెంట్ బాబా.

ఇంతచేస్తున్నా ఆయన దగ్గఱికి కోరికలు తీర్చుకోవటానికే వెడుతున్నారేతప్ప బాబూ! మీరు యిది యెలా చేస్తున్నారు? కరెంట్ తీగని యెలా పట్టుకోగలిగారని అడగరు. అది మీకొద్దు. అది నేర్చుకోనంతవఱకు గురువులు వస్తూనే వుంటారు. వాళ్ళ దగ్గఱికెళ్ళి మీరు పిచ్చివాళ్ళలాగ చాక్లెట్లు అడుగుతూనే వుంటారు. సర్వసమర్థుడి దగ్గఱికెళ్ళి మీరడిగే వుద్యోగాలూ అవీ యెంత? అది యిక్కడ చెపుతూ జాగ్రత్తగా వుండమని చెపుతున్నాడు.

The forces of destruction have “cornered” the money assets of the world and have turned the tide of prana-which automatically crystal-lizes into money and the financial wealth of the world-

మీ ధనాన్ని గురువుల కిస్తేనే అది ప్రాణాయామమౌతుంది

ప్రపంచంలో వున్న డబ్బు డాలర్స్ అయినా కావచ్చు, రూపాయైనా కావచ్చు...........ఇంకేరకమైన ద్రవ్యమైనా కావచ్చు రకరకాల దేశాలకి

www. missionrk.com

రకరకాల ధనాలున్నాయి. కానీ యీ ధనమంతా కూడా ప్రాణాయామమే. అది మీరు అర్థము చేసికోవాలి. అందుకని మీరు ప్రాణాయామాన్ని నేర్చుకోలేకపోతే కనీసము నీ ధనాన్నైనా సవ్యంగా వినియోగించుకుంటే మంచిది. ఎలా వినియోగించుకుంటారు? ప్రాణాయామము కనుక నువ్వు సమంగా చెయ్యగలిగితే నీ ముందు అప్పటికప్పుడు ధనము ఘనీభవిస్తుంది. అది అలా అవ్వటము లేదు మీకు. ఎందుకంటే అది నేర్పేవారు యెవ్వరూ లేరు. అప్పుడు రెండవ పని మీరు తేలికగా చెయ్యగలరు. ధనాన్ని సద్వినియోగము చేసికోగలరు. ఆ ధనాన్ని సద్వినియోగము చేసికోవటమనేది ఇప్పుడు మీరు నేర్చుకోవాలి.

So many aspirants have not learnt to give with sacrifice.

సాధకులకి కూడా యీ ధనాన్ని నాటుకోవటము తెలియటంలేదు. గురువుగారు ఒక కథ చెపుతూ వుంటారు. ఒక ధనవంతుడైన తండ్రి తన పిల్లలో యెవటికి ఆస్తినివ్వాలో తెలియక పరిక్ష పెట్టి యిద్దామనుకుని తన నలుగురు కొడుకులకి తలొక పావలా యిచ్చాడుట. పావలా యిచ్చి దీన్ని సద్వినియోగము చేసిన వాళ్ళకి నా ఆస్తినిస్తానన్నాడు. పైగా ఆ డబ్బుతో అందటికి వుపయోగపడే పని చెయ్యాలని చెప్పాడు. ఒకడేమో ఆ పావలా తీసుకుని యెప్పుడైనా అవసర మొచ్చినప్పుడు వాడదామని అటకమీద దాచుకున్నాడు. కానీ వాడి జేబులో ముందే చాలా పావలాలున్నాయి. కాబట్టి ఆ పావలా అక్కఱ్లేదనుకున్నాడు. రెండవవాడు అక్కడ బఠానీలు అమ్ముతుంటే కొనుక్కుని తినేశాడు. మూడవవాడు బఠానీలు కొని యితఱులకి పంచిపెట్టాడు. నాలుగవవాడు ఆ పావలా పెట్టి కొన్న పదార్థములను యజ్ఞంలో ఆహుతిగా వేశాడు. అది అందటికి అనాయాసంగా అందించబడింది.

www. missionrk.com

ఆ కథలో గురువుగారు యేమి చెయ్యమన్నారు? మీ డబ్బుని అటకమీద దాచమన్నారా? లేక మీరే యేదైనా కొనుక్కుని తినేయమన్నారా? లేకపోతే యేదన్నా కొని యితరులకి పంచమన్నారా? లేకపోతే యజ్ఞంలో వెయ్యమన్నారా? మఱి మీరు యజ్ఞంలో వేస్తున్నారుగా! ఏమి ఫలితాలు వస్తున్నాయి? ఫలితాలు యెందుకు రావటము లేదంటే– many aspirants have not learnt to give with sacrifice. త్యాగమయబుద్ధితో యివ్వడము లేదు. ఇది యిస్తే నాకీ లాభ మొస్తుందని యిస్తున్నావు. లాభము వస్తుంది. అందులో అనుమానము లేదు. రాదని యెవ్వఱూ అనటంలేదు. కానీ నువ్వది త్యాగమయబుద్ధితో మాత్రము యివ్వడము లేదు. రావణాసురుడిలాగ స్వార్థంతో యిస్తున్నావు. **స్వార్థము కొఱకు నువ్వేది చేసినా అది రాక్షసత్వమే.** నువ్వు పూజలు చేస్తే చెయ్యి. రాక్షసులందఱూ చాలా పూజలు చేశారు. రావణాసురుడికంటే గొప్పవాడైన సాధకుడు మఱి భూమిమీద పుట్టడు. అసంభవమది. గురువులు పృథ్విపై స్వర్గావతరణ అని అంటున్నారు కానీ రావణాసురుడు వుండివుంటే పృథ్వికి స్వర్గానికి మెట్లు వేసేసేవాడు. ఆ శక్తి అతనికి వున్నది. కానీ వెయ్యలేదు. అది వేఱే విషయము.

**మీ యొక్క ధనాన్ని గురువుల కార్యక్రమాలకి యిచ్చినప్పుడు మాత్రమే ప్రాణాయామము చేసినట్లౌతుంది. ప్రాణాయామమంటే గాలి పీల్చుకుని వదలటంకాదు. ప్రాణాయామమంటే శక్తిని వుపయోగపడే రీతిలో వుపయోగించుకొనుట. మీరు పూజలో ప్రాణాయామము చేస్తారు. కర్మకాండ వున్నదికానీ దాని వెనకాతలున్న జ్ఞానము లేకపోతే యేమి లాభము?**

ఒక వైద్యుడున్నాడు. ఆయనకొక పాపవున్నది. వైద్యుడేమి చేస్తాడు? స్టెతస్కోప్ పెట్టుకుని పరీక్షించి మందులిస్తాడు. అది యీ పాప రోజూ

www. missionrk.com

చూస్తుంది. అందుచేత తను ఆడుకుంటున్నప్పుడు స్టెతస్కోప్ పెట్టుకుని చూసి మందులు వ్రాసిస్తుంది. మీరు చేసే ప్రాణాయామము ఆ పాప చేసే దానికంటే ఘోరమైనది అవునా కాదా? ఎందుకంటే ఆ పాప స్టెతస్కోప్‌ని సరిగ్గా పెట్టవల్సిన చోట పెడుతుంది. ఇక్కడ మీరు ప్రాణాయామము చేస్తే యెలా చేస్తున్నారు? జ్ఞాన మున్నది కానీ కర్మకాండ తెలీదు. అదీ వృధాయే. రెండూ వుండాలి. వైద్యుడికుండే జ్ఞానమూ వుండాలి. స్టెతస్కోప్ పెట్టి చూసే కర్మకాండా వుండాలి.

వైద్యుడికుండే జ్ఞానమైతే వున్నది కానీ వాడి స్టెతస్కోప్ పనిచెయ్యటము లేదు. అప్పుడు వాడికి యేమిచెయ్యలేడుగా? కానీ జ్ఞానము వుంటే స్టెతస్కోప్ లేకపోయినా దానికి ప్రత్యామ్నాయంగా యింకో పద్ధతేదో ఆలోచిస్తాడు. జ్ఞానము లేకపోతే? ప్రత్యామ్నాయము వుండదు. అందుకని నేడు ప్రకృతిలో మీరు చాలా జాగ్రత్తగా అర్థము చేసికుని ఆచరించవల్సిన దేమిటంటే – ప్రాణాయామానికి వనరులకి మధ్య వున్న సంబంధము తెల్సికొనుట. **ప్రాణాయామము సరిగ్గా తెలిసున్న వాడికి డబ్బుకి కొఱత వుండదు.** దాన్నిగురించి సాధకులకి కూడా యేమీ తెలియదని చెపుతున్నాడు.

**అందుకని మీరు చెప్పినది చెప్పినట్లే చేసుకుపోతూవుంటే రాబోయే మూడు సంవత్సరాలలో ఋషులు చేసే అనేక చమత్కారాలు మీరుకూడా చెయ్యగలుగుతారు.** ఈ మూడు సంవత్సరాలపాటు మీరు ఆసన, ప్రాణాయామ, జప, ధ్యానములు చేస్తూవుండాలి. ఆహారమైనా మానెయ్యండి కానీ వీటిని రానివ్వకండి. ముఖ్యంగా 15 నిమిషాలపాటు మీరు చేసే ప్రాణాయామములో చాలా లోతుగా గాలి పీల్చుకోవటము. పూర్తిగా గాలి వదలటము చెయ్యండి. అద్భుతమైన ఫలితాలు పొందుతారు.

ఈ పుస్తకం మనము యెందుకు చదువుకుంటున్నాము? మన

www. missionrk.com
లక్ష్య మేమిటి? ఋషుల ఆశ్రమాల బాహ్య ప్రకటీకరణ యెలా జరుగుతుందో చెపుతున్నాడు. అంటే యేమిటి? ఈ పుస్తకంలో చెప్పినట్లే మీరు ఆచరించగలిగితే ఋషులయొక్క ఆశ్రమాలు బాహ్య జగత్తులో మీకళ్ళ ముందే యేర్పడతాయి. నేను చాలాసార్లు ఒక వుదాహరణ చెపుతాను. మా కళాశాలలో ప్రత్యేక తెలుగు విభాగము ఒకటి ప్రారంభించారు. దానికి ఒక అధ్యాపకుడుండేవాడు. కానీ యెవ్వఋూ సరిగ్గా నేర్చుకోలేదు. సంస్కృతంకూడా వుండేది. కానీ దానికి అధ్యాపకుడు లేడు. కానీ రెండు సంవత్సరాల తరువాత తెలుగు వుపాధ్యాయుడికి బదలీ వచ్చింది. క్రొత్తగా సంస్కృత అధ్యాపకుడిని నియమించారు. ఎందుకు? సంస్కృతము నేర్చుకునేవారు వున్నారు కాబట్టి క్రొత్త అధ్యాపకుడుని నియమించారు. తెలుగు యెవ్వఋూ నేర్చుకోలేదు కాబట్టి వున్న వాడిని తీసేశారు.

**అందుకని ఋషుల ఆశ్రమాల యొక్క బాహ్య అభివ్యక్తీకరణ జరగాలంటే మీరేమి చెయ్యాలి?**

వాళ్ళ ఆశ్రమాలలో వాళ్ళేమి నేర్పాలనుకున్నారో దానిని మనము ముందే నేర్చుకుని చూపిస్తే వారికి రుచి చూపిస్తే వాళ్ళు వస్తారు. మా అమ్మాయికి పెళ్ళి కావాలి, మా అబ్బాయికి వుద్యోగము కావాలి అనే అడుగుతూవుంటే యెలా? వాళ్ళు అవి చెయ్యరని నేను అనటము లేదు. ఎందుకంటే మీ వయస్సెంత వున్నా యెన్ని జన్మలెత్తినా పరిణామక్రమంలో యింకా వాటినే అడుగుతున్నారంటే పరిణామక్రమంలో మీరింకా బాల్యదశలోనే వున్నారని అర్థము. అది తప్పు కాదు. కానీ జ్వాలాకూల్ మహర్షి పుస్తకాలు చదివే స్థాయిలో వున్నారంటే – కచ్చితంగా మీరు బాల్యావస్థని దాటిపోయారు.

చదువుకోవటమనేది యెప్పుడూ యెవ్వరికీ నచ్చదు. అయినా

www. missionrk.com
మంచిది కాబట్టి చేస్తాము. మిగతా అధ్యాపకుల సంగతి నాకు తెలీదుకానీ నేను వుద్యోగము చేస్తున్నప్పుడు ప్రతిరోజు కళాశాలకి తప్పదన్నట్లు వెళ్ళేవాడిని. ఇష్టపడి వెళ్ళము. ఉద్యోగము యిష్టపడి యెవ్వఋా చెయ్యరు. ఉద్యోగము యెందుకు చేస్తాడంటే చెయ్యకపోతే గతిలేదు కనుక.

అయితే శాస్త్రవేత్తలు రాత్రీపగలూ కష్టపడి ప్రయోగాలు చేస్తారు. వాళ్ళు చెయ్యటము గతిలేక కాదు. ఎందుకు చేస్తారంటే అది వాళ్ళకిష్టము కనుక. ఋషుల ఆశ్రమాల యొక్క బాహ్య అభివ్యక్తీకరణ జరగాలని మీకు వుంటే ముందసలు వాళ్ళేమి కోరుకుంటున్నారో మీకు తెలియాలి. అది తెలియటానికి –

1. మీనరాశినుండి కుంభరాశికి యుగము మారుతోంది.

2. ఈథరిక్ వెబ్ చిరిగిపోతోంది.

3. గురువులు మనతోపాటు మాట్లాడటానికి తమ మౌనాన్ని విడనాడబోతున్నారు.

4. గత 5000 సంవత్సరాల నుంచి ప్రపంచంలో ఐదు రకాల సమూహాలు పనిచేస్తున్నాయి అనే సత్యమును మనము అనుక్షణము గుర్తుంచుకోవాలి.

ప్రాణాయామము చెయ్యటము మీకు అంత సులభంగా వంటబట్టదు, కానీ ప్రాణశక్తిని నాటుకోవటమనేది సులభంగా చెయ్యవచ్చు. డబ్బు మీ చేతిలో వున్నది. దానినెక్కడ నాటాలన్నది మీ చేతిలో వున్నది. ప్రాణాయామంతో డబ్బు సంపాదించటమనేది కష్టము, కానీ డబ్బు నాటుకుని ప్రాణశక్తిని సంపాదించటమనేది చాలా సులభము. వ్యాపారులు చేసేదదే. కొంతమంది మట్టిని ముట్టుకున్నా బంగారమౌతుంది.

www. missionrk.com

కొంతమంది బంగారాన్ని ముట్టకుంటే మట్టౌతుందంటారు. దీనికి మన బాల్యబుద్ధి యితరుల మీద అబాంధాలు వేస్తుంది. మొగుడు భార్యమీదో, భార్య భర్తమీదో అభాండాలు వేసుకుంటారు. కానీ మీకు అలాంటివాళ్ళే తగినవాళ్ళు కాబట్టే అలాంటివాళ్ళు వచ్చారని మీరెందుకు అర్థము చేసికోలేరు? మీకు అదొక్కటీ అర్థమైతే యిళ్ళల్లో వచ్చే అనేక సమస్యలు పరిష్కా రమైపోతాయి. ఎవరి అదృష్టము వాళ్ళది. నేను చాలాసార్లు చెప్పాను– మీ అదృష్టము మీదే. భర్త అదృష్టము భర్తదే. భార్య అదృష్టము భార్యదే. మీ అదృష్టము పిల్లలకి వర్తించదు. వాళ్ళ అదృష్టము మీకు వర్తించదు.

ప్రతి మనిషికీ స్థూలశరీరము, సూక్ష్మశరీరము, కారణశరీరములు వుంటాయి. మీ ప్రాణమయ శరీర స్థాయిబట్టి మీకు వనరులు యేర్పడతాయి. ఇంక అక్కడ అంతకన్నా యెక్కువ వనరులున్నా మీరు వుపయోగించుకోలేరు. డబ్బున్న వాళ్ళు చాలా డబ్బుని సంపాదించుకుంటారు. కానీ సంపాదించుకున్నాక ఆ వనరులలో యేదీ వుపయోగించుకోలేరు. ఎ.సి. వేసుకుంటే ఆస్మా వస్తుంది. అన్నము తింటే కడుపుమంట వస్తుంది. వాళ్ళ ప్రాణశక్తిని వాళ్ళు ఖర్చు చేసేసుకున్నారు. డబ్బున్నవాళ్ళ యొక్క పిల్లలకి కచ్చితంగా ప్రాణశక్తి చాలా యెక్కువగా వున్నది. వాళ్ళేమీ పని చెయ్యకుండానే అన్ని వనరులు వాళ్ళకి వచ్చేస్తున్నాయి. అందుచేత డబ్బు సంపాదించేవాడు వాళ్ళకి నౌకరు. మీ మోహాలవలన అది మీకు అర్తమవ్వటము లేదు.

అయితే వాళ్ళని యింట్లోంచి గెంటెయ్యమని చెప్పటము లేదు నేను. గురువులకి యెంత ప్రేమ వుంటుందో చెపుతున్నాను. గురువుల యొక్క ప్రేమ అసలు మీకు అర్థము కాదు. మీకున్నది మోహము. అందుకని ప్రాణాయామాన్ని మీరు అభ్యాసము చేసుకొండి. 84,000 రకాల

www. missionrk.com
ప్రాణాయామాలున్నాయి. అందులో ముఖ్యమైనవి 84. అందులో యింకా ముఖ్యమైనవి 64. అందులో యింకా ముఖ్యమైనవి 32. ఆ 32 ప్రాణాయామాలతోనే లలితా సహస్ర నామము వ్రాయబడింది. దాన్నే 32 రకాల దీక్షలంటాము. అవే విక్రమార్క సింహాసనంలోని మెట్లు. వాటిని సాలభంజికలు అంటారు. 32 కథలు చెపుతాయి అవి. కానీ 32లో కూడా 16, 16 నుంచి 8, 8 నుంచి 3, 3 నుంచి 2 చాలా ముఖ్యమైనవి. ఆ రెండూ నేను మీకు చెప్పాను. 1. దీర్ఘ ప్రాణాయామము(డీప్ బ్రీతింగ్), 2. లోమ –విలోమ ప్రాణాయామము. వాటిని మించినవి యింక ప్రపంచంలో లేవు.

మిగతావంతా కూడా ఆ రెండింటిని వుపయోగించుకునే ప్రాణాయామాలు. ఆధారభూతమైనవి యీ రెండే. వీటిని మీరెంత బాగా చేసుకుంటే అంత మంచిది. ప్రాణాయామము చేస్తున్నప్పుడు మీరు రెండు బిందువుల మీద దృష్టి వుంచుకోవాలని చెప్పాన్నేను. 1. బాహ్య కుంభకము. 2. అంతః కుంభకము. ఇవి మీరు మామూలుగా వున్నప్పుడు యెంతసేపైనా చేసుకోవచ్చు, ప్రమాదమేమీ లేదని చెప్పాను.

అంతకంటే ముఖ్యమైనదేంటంటే నాటుకోవటము. దాన్నే మనము అంశదానమంటాము. ఋషులయొక్క యీ బాహ్య అభివ్యక్తీకరణకి మీరెంత ధనాన్ని వుపయోగించుకోస్తే మీకు అంతపెద్ద గురువుతో సంబంధము యేర్పడుతుంది. గురువులతో సంబంధ మేర్పడితే లాభ మేమిటో మీకు తెలుసుకదా!

గురువులకి మనమీద యెంత ప్రేమంటే– కాలుపెట్టి తన్నినా సంబంధ మేర్పడుతుందంటారు. కాలుపెట్టి తన్నినా యోగమే అయిందిగా; స్పర్శ అయ్యిందిగా! వాళ్ళ యొక్క ఆ ప్రేమ మీకర్థమవ్వటము లేదు.

www. missionrk.com
95,000 సంవత్సరముల క్రిందట జరిగిన ఒక సత్య సంఘటన గురించి నేను మీకు చాలాసార్లు చెప్పాను. ఈజిప్టులోని అడవులలో ఒక అతి ముసలి వ్యక్తివున్నాడు. ఇప్పుడాయన హిమాలయాలలో వున్న ఒక పరమగురువు. మహాగురువై పోయాడు. ఆయన దాహంతో అలమటిస్తూ అడవిగుండా వెడుతున్నాడు. అదే అడవిలో ఒక బందిపోటు యువకుడున్నాడు. ఆ ముసలివ్యక్తి అదే దారిలో వస్తున్న యీ యువకుడితో కాసిని మంచినీళ్ళు కావాలన్నాడు. ఈ యువకుడు తిట్టాడు. చావు దగ్గఱ పడుతున్నప్పుడు నీకెందురా మంచి నీళ్ళు అని తిట్టి ఒక తాపు తన్నాడు. అసలే ముసలి ప్రాణము. ఆపైన దాహము. ఆ తన్నుకి శోష వచ్చేసి పడిపోయాడు. యువకుడు పట్టించుకోకుండా వెళ్ళిపోయాడు. 95,000 సంవత్సరాల క్రిందట ఆ సంఘటన జరిగిన తరువాత యీ యువకుడూ, ఆ గురువూ అనేక జన్మలెత్తారు. 19వ శతాబ్దములో అలహాబాదులో 1920లో ఆ యువకుడు 'లీడర్' అనే ఇంగ్లీష్ పత్రికకి ఎడిటర్‌గా పనిచేశాడు. ఈ ముసలి గురువు మహాగురువైపోయాడు. ఇప్పుడు ఆయన తన జ్ఞానాన్ని ప్రపంచానికి అందించదలచియెవటిద్వారా యీ పని జరుగుతుందని తన దివ్యదృష్టి వుపయోగించి ప్రపంచమంతా వెతికాడు. ఆయనకి యీ ఎడిటర్ కనిపించాడు. ముసలాడా! చావు దగ్గఱ పడుతుంటే నీకు నీళ్ళెందుకురా అని తన్నిన యీ యువకుడే అందుకు తగినవాడని అనిపించాడు ఆయనకి. సరే నీకు అవకాశ మిస్తున్నానని అనుకున్నాడు. ఎడిటర్‌కి ఆ విషయము చెప్పలేదు. 5,6 సంవత్సరాలలో ఆ యువకుడు యీ గురువు చెప్పింది వినే స్థితికి వచ్చాడు. ఆ స్థితిని తెచ్చుకున్నాడు ఆ ఎడిటర్. అతని ద్వారా ఆ గురువు 'ఈసోటెరిక్ బుద్ధిజమ్' అనే ఒక పుస్తకాన్ని వ్రాయించాడు. ఎందుకు వ్రాయించాడంటే ఆ యువకుడు తన్నినప్పుడు నీళ్ళ సంచీలోంచి కాసిని నీళ్ళు యీ ముసలివ్యక్తి నోటిలో పడ్డాయి కనుక,

www. missionrk.com

గురువుల ప్రేమ మీకేమి అర్థమౌతుంది? అంతటి ప్రేమ వున్న వాళ్ళనిగూడా మీకు సహాయము చెయ్యలేని స్థితిలో పెడుతున్నారంటే మీరెంత గొప్పవాళ్ళో ఆలోచించుకోండి. అది ఆలోచించుకునేందుకే యీ తరగతులు చెప్పేది. మామూలు వ్యక్తుల గురించి మనము మాట్లాడుకోవటమే లేదు. ప్రేమసాగరులు, దయాసాగరులనే పేర్లకోసము వాళ్ళేమి వెంపర్లాడేవాళ్ళు కాదు. వాళ్ళు సహజంగానే అంత దయామూర్తులు. నీరు ప్రాణశక్తికి సంకేతము. నీళ్ళని తన్నినప్పుడు పడ్డందుకే పుస్తకాన్ని వ్రాయటానికి వుపయోగించుకుంటే యిన్ని పుస్తకాలు చదువుతున్నప్పుడు మిమ్మల్ని వాళ్ళెందుకు వుపయోగించుకోరు? ఉపయోగించుకుంటారు.

కానీ యెప్పుడు? మీరు వుపయోగపడదలచుకుంటేనే. నువ్వు వుపయోగపడాలనుకోకపోతే వాళ్ళేమి చెయ్యలేరు. వాళ్ళ దయయొక్క పరాకాష్ఠ యేంటంటే వాళ్ళు యెవ్వటిని బలవంతము చెయ్యరు. మీరు యిది చెయ్యండని చెప్పరుకూడా. ఆ పరిస్థితులు కల్పించి వదిలేస్తారు తప్ప నువ్విది చెయ్యి అని చెప్పరు. మీనరాశికి –కుంభరాశికి ఉన్న తేడా అది. మీనరాశి యుగంలో గురువు నువ్విది చెయ్యి అని చెప్పేవాడు. శిష్యుడు నోరు మూసుకుని చేసేవాడు. మనకి ఆ అలవాట్లే వచ్చాయి. ఆ అలవాట్లే రెసిడెన్షియల్ కళాశాలలుగా రూపొందాయి. వాళ్ళు చెప్పింది కంఠతా పట్టడము, పరిక్షల్లో వ్రాసేయటడు. ఇది విద్యావిధానము మొత్తము తుడిచిపెట్టుకుపోవడానికే వచ్చింది. ఈ విద్యావిధానము రాబోయే రోజులలో వుండదు. కానీ యిదెప్పుడు తుడిచిపెట్టుకుపోతుంది? మీ మనసులు మారితేనే. మేము మీనరాశిలోనే వుంటామంటే గురువులు మార్చేస్తారనా మీ ఉద్దేశ్యం. మార్చలేరు.

అందుచేత మీనరాశి నుండికుంభరాశికి మారాల్సిన విధానము

www. missionrk.com

మీది. ఎందుకంటే ఒకసారి స్వాతంత్ర్యం వచ్చేశాక -- యథేచ్ఛసి తథాకురు-- అన్నాక గురువు శిష్యుడిని దీన్నే చెయ్యి అన్నాడనుకో. స్వాతంత్ర్యం రానట్లేగా! మానవ జాతికి ఇచ్చిన స్వాతంత్ర్యాన్ని అది దుర్వినియోగం చేసుకుంటోంది. సద్వినియోగం చేసుకోవటానికి మొదట నాటుకోవలసినది ఏంటంటే- **ఋషుల ప్రణాళిక అభివృద్ధి చెందటానికి మీరెంత నాటుకుంటే అంత లాభం. శ్రీరామశర్మ ఆచార్య అది చేసి చూపించాడు.** ఆయనకి రెండు చొక్కాలు, మాతాజీకి రెండు చీరలు ఉండేవి. మొత్తం ఆస్తి, మాతాజీ బంగారు నగలు, జమిందారీ అంతా కూడా గురువుల ప్రణాళికకి ఇచ్చేశారు ఆయన.

1940లో 1200 ఎకరాల పొలం, జమిందారీ బాండ్స్ అన్నీకూడా గాయత్రీ ప్రచారానికి ఇచ్చేశారు గురువుగారు. అలా గురువుల కార్యక్రమాలలో వాళ్ళు నాటుకున్నారు. **ప్రాణాయామం చేసేటప్పుడు దానిద్వారా ఈ వనరులని, ధనాన్ని నాటుకోవటం మీరు నేర్చుకోవాలి.**

బిబీబీరిఖిలిదీశిరీ- ప్రమాదాలు-- ఎక్కడెక్కడైతే బస్సు ప్రమాదాలు, రైలు ప్రమాదాలు ........జరుగుతున్నాయో అలా ప్రమాదాలు జరగటానికి గల కారణాలను ఇక్కడ చెపుతున్నాడు జ్వాలాకూల్. ఈ ప్రమాదాల యొక్క పరాకాష్ఠ వలన వస్తోంది? ప్రపంచ యుద్ధాలలో. మొదటి రెండవ ప్రపంచ యుద్ధాల తరువాత మూడవ ప్రపంచ యుద్ధం వస్తుందేమోనని అనుకుంటుంటే శ్రీరామశర్మ ఆచార్య గురుదేవులు దాన్ని తప్పించేశారు. కానీ చిన్నచిన్న యుద్ధాలు జరుగుతాయి. అవి నా చేతిలో లేవన్నారు ఆయన. ముఖ్యంగా మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలకి కారణం హిట్లర్, నెపోలియన్..... మొదలగువారి యొక్క మహత్వకాంక్ష అని మన అభిప్రాయము. అది తప్పని చెపుతున్నాడు జ్వాలాకూల్. ఇక్కడ ప్రమాదాలకి కారణం ఏం చెపుతున్నాడంటే-

ప్రమాదాలెందుకు జరుగుతాయి?

Accidents to individuals are the result, usually, of an **explosion** of force and that these explosions are caused by the **hatreds** and the **unkind thoughts** and the **critical words** of those involved in the accident. The world situation is not caused by the ambitions of any one person or race, or by materialism, aggression and pride of any one nation. It is not basically the result of wrong economic conditions existing in the world at this time. It is caused entirely by the wide spread hatred in the world- hatred of people and of races, hatred of individuals and of those in power, or of influence, and hatred of ideas and of religious beliefs.

hatreds – అసహ్యము. ద్వేషము.

and the unkind thoughts – దయారహితమైన ఆలోచనలు.

and critical words – నింద. విమర్శ.

ఈ మూడు ప్రమాదాలకి, యుద్ధాలకి కారణమని చెపుతున్నాడు. యుద్ధాలలో అందఱూ యెందుకు పాల్గొంటా రంటే వాళ్ళు వుపయోగించిన యీ మూడు రకాలైన మానసిక స్థితులు ఒక నిశ్చిత పరిమాణంకంటే యెక్కువైపోయాయి కనుక ప్రమాదాలు అవీ జరుగుతున్నాయి.

ఉదా॥ శిశుపాలుడు. శ్రీకృష్ణుడు శిశుపాలుడుని యెప్పుడు చంపాడు? 100 తిట్లు పూర్తయ్యాక. కృష్ణుడు అక్కడొక సంఖ్య చెప్పాడు అంతే. మన శరీరంలో, మన ప్రాణమయ కోశంలో యీ మూడింటి వలన ఒక క్షోభ, ఆవేదన యేర్పడుతుంది. వేటివలన? 1. ద్వేషంవలన. 2. నిందించటంవలన. 3. హింసాత్మక ప్రవృత్తి వలన. మీలో యీ ద్వేషాలు

www. missionrk.com

పోవాలి. ఈనాడు అన్ని ఆధ్యాత్మిక సంస్థలు ద్వేషాలకి ఆలవాలమై వున్నాయి. ఒకడుంటే యింకోడు రాడు. భీష్ముడున్నంతవఅకు నేను యుద్ధానికి రానని కర్ణుడు ప్రతిజ్ఞ చేశాడు. అతనుకూడా భీష్మడితో కలిస్తే మహాభారతము యింకోలాగ వుండేది. కృష్ణుడు కూడా వుండేవాడు కాదు. అద్భుతాలు జరిగేవి. కానీ వాళ్ళు కలవలేరు. అద్భుతాలు సాధించగలిగే వ్యక్తులు కలవకపోతే అద్భుతాలు సాధించకపోవటమేకాదు పరమనీచమైన చావు వస్తుంది వాళ్ళకి.

ప్రపంచంలో ప్రమాదాలు, యుద్ధాలు జరుగుతున్నాయంటే దానికి కారణము మీలో వున్న ద్వేషాలు, మీలో వున్న దయారహితమైన మాటలు, నిందలు వలన. మీరు తక్షణము యీ మూడు చెయ్యటము మానేస్తే మంచిది. ఇంక ఋషిపరంపర బాహ్య అభివ్యక్తీకరణ గురించి ఆలోచిస్తున్న మీరు ఒక సంకల్పాన్ని తీసుకోండి. అదేమిటంటే–

ఇతరులలోని మంచితనాన్నే నేను యెత్తి చూపిస్తాను కానీ వాళ్ళలో వున్న చెడుని యెత్తి చూపించను అని. వాళ్ళలో చెడు వుండొచ్చుకాక. మీరు యెత్తి చూపించటము తప్పు. తమాషా యేంటంటే మన విద్యావిధానంలో కూడా ప్రశ్నాపత్రంలో కూడా క్రిటిసైజ్ – అనేమాట వాడతాడు. మీరసలు ప్రశ్నాపత్రము లేకుండానే అందటిలోని లోపాలను యెత్తిచూపించి విమర్శిస్తున్నారుకదా! మీకు చేతవచ్చిందే విమర్శించటము. దానివల్లనే మీకు ప్రమాదాలు జరుగుతాయి. అందుకని మీ పిల్లలకి ప్రమాదాలు జరగకుండా వుండాలంటే రాత్రి పడుకునేముందు –

**చన్దనస్య మహత్పుణ్యం పవిత్రం పాప నాశనం ।**

**ఆపదాం హరతే నిత్యం లక్ష్మీ తిష్ఠతి సర్వదా ॥**

www. missionrk.com

అనే మంత్రము చెపుతూ చందనాన్ని ధరింపచేయండి. అలాగే నిద్ర లేవగానే పెట్టండి. బయటికి వెడుతున్నప్పుడు కూడా పెట్టుకోండి. ఇది చేస్తే మీ యిళ్ళల్లో ప్రమాదాలు జరగవు. స్నానాలగదిలో జారిపడటము, యెముకలు విరగటము లాంటివి జరగవు. ఈ ప్రమాదాలు యివన్నీ మీ ప్రక్కవాళ్ళ వలన జరిగాయని చెప్పకండి. నీకు యెందుకు అలా జరిగిందని నువ్వు ప్రశ్నించుకో. తమాషా అది. సవ్యమైన ఆలోచన యేమిటంటే కచ్చితంగా నాకీ ఆపద యెందుకు వచ్చిందంటే యీ మూడింటిలో నేను యేదో ఒక తప్పు చేశాను అని అనుకోవటము.

ఏ రకమైన అసహ్యము అక్కడున్నా యీ ప్రమాదాలు జరుగుతున్నాయి తప్ప వేరే కారణము కాదు.

One must have infinite patience and work for years to learn loving thinking. Only then, can the group work. The main work is to impress THE PLAN upon the consciousness of the people.

ఈ మూడు చెయ్యకుండా వుండటము చాలా సులభము అనుకుంటారేమో చాలా కష్ట మని అంటున్నాడు. చాలా సంవత్సరాలు కష్టపడితే తప్ప యిది రాదు. దీనికి మనము ఒక మంత్రము చెపుతాము.

**స్వస్తి ప్రజాభ్యః పరిపాలయన్తాం । న్యాయేన మార్గేణ మహీం మహీశా: ॥**– రాజులు న్యాయంగా పరిపాలించుగాక!

**కాలే వర్షతు పర్జన్య: పృథ్వీ సస్యశాలినీ ।** – సకాలంలో వర్షము కురవాలి. నక్సలైట్స్ వాళ్ళు యెందుకున్నారంటే మన ఆలోచన వల్లనే. వాళ్ళకి యిప్పుడున్న వ్యవస్థ మీద ద్వేషము వాళ్ళని అలా తయారుచేసింది. అది వాళ్ళని అడవిలోకి తరిమేసింది.

www. missionrk.com

**దేశోఽయం క్షోభరహితో** । – ఈ దేశంలో అసలు యేవిధమైన క్షోభా వుండకూడదు.

**అపుత్రా: పుత్రిణ: స్సన్తు పుత్రిణ: సన్తుపౌత్రిణ:** ।– పిల్లలు లేనివాటికి పిల్లలు కలగాలని నువ్వు సరిగ్గా నాటుకుంటే పిల్లలు పుడతారు. ఈ నాటుకోవటమే ప్రాణవిద్యలో వున్నది. మీరు నోటితో అంటారుతప్ప ఆ ఆలోచన మీకులేదు.

**నిర్ధనాః సధనాః సన్తు జీవన్తు శరదాం శతమ్** । – డబ్బులేని వాళ్ళకి డబ్బు రావాలి. డబ్బు వచ్చింది. ఆరోగ్య వున్నది. పిల్లలు మనవలు పుట్టారు. అంతా బానే వుంది. కానీ యింతలోనే చనిపోయాడు. ఏమి లాభము? అందుకని 100 సంవత్సరాలు హాయిగా బ్రతకాలి. ఆ ఆలోచన యెంత మీ మనస్సులో తెచ్చుకోగలిగితే , మీ మనసులో యెంతలా నాటుకుంటారో గురువుల ప్రణాళికలో అంత సవ్యమైన మార్గంలోకి ముందుకు వెళతారు.

వాక్ఛక్తే ప్రాణశక్తి. ఇది యెప్పుడూ మీరు అనుకుంటూ వుంటే చాలని చెప్పాను.

ద్వేషము వుండకూడదు.

నిందాపూరితమైన మాటలు వుండకూడదు.

హింసాత్మకమైన ఆలోచనలుండకూడదు.

నిరంతరము స్వస్తిప్రజాభ్యః..ని చేస్తూవుండాలి.

గాంధీగారిలో యెఎక్కడా ద్వేషము లేదు. జీవితము అందుకు ఆయన జీవితము అంత గొప్పది. ఆయన యెంత ద్వేషరహితస్థితికి వెళ్ళిపోయా డంటే కలకత్తాలో మతకలహాలు జరుగుతూవుంటే

www. missionrk.com

గాంధీగారొక్కరే అక్కడికి వెళ్ళిపోయాడు. విపరీతమైన మారణహోమము జరుగుతూంటే ఆయన ఒక్కరే వెళ్ళాడు. ఆయన్ని యెవరైనా చంపెయ్యవచ్చు కదా! కానీ ఆయన్ని చూడగానే వాళ్ళ చేతుల్లో వున్న కత్తులన్నీ ఆయన కాళ్ళ మీద పడేశారు. ద్వేషము లేకపోతే మన కుటుంబాలలో వున్న అత్తా –కోడళ్ళ మధ్య దెబ్బలాటలూ అవీ .... జరగవు. మతకలహాల ముందు యివన్నీ యెంత? అప్పటికప్పుడు చంపేసుకుంటున్న వ్యక్తుల మధ్య పోట్లాటలు ఆగిపోయాయంటే మీవి యెంత? మఱి ద్వేషము వుందంటే మీ ఆలోచనలు అలా వున్నాయని అర్థము.త

ఇది చాలా చాలా ముఖ్యము. to impress THE PLAN upon the consciousness of the people. ఒక దైవీ ప్రణాళిక వున్నది, దానికి అనుగుణ్యంగానే యి ప్రపంచము నడుస్తోందనే జనాభిప్రాయము యేర్పరచగలగాలి. చెప్పడానికి ముందు మీకిది అర్థమవ్వాలి. మానవజాతి దైవీ ప్రణాళికలో ఒక భాగము. ఖనిజజగత్తు వున్నట్లే, వృక్షజగత్తు వున్నట్లే, జంతుజగత్తు వున్నట్లే మానవజాతికూడా ప్రకృతిలో ఒక భాగము. కానీ వీడు యెలా ప్రవర్తిస్తున్నాడు? ఒక నియంతలాగా, ప్రకృతిలో వున్న వనరులన్నీ వీడివే అన్నట్లు ప్రవర్తిస్తున్నాడు. ఇనుపఖనిజ మున్నదంటే దాన్ని తీసేస్తాడు. తీసి యేమి చేస్తాడు? తను భవంతులు కట్టుకుంటాడు. పెట్రోల్ వున్నది. దాన్ని తయారు చెయ్యటానికి ప్రకృతి కొన్నివేల సంవత్సరాలు కష్టపడితే వస్తుంది. భూకంపము వచ్చి అడవిలోని చెట్లన్నీ భూమిలోకి వెళ్ళిపోతే ఆ ఒత్తిడి వలన అవి పెట్రోల్‌గా మారిపోతాయి.

ఈ పెట్రోల్‌ని భూమి తన అవసరము కోసము తయారుచేసుకుంది. ఇనుము, రత్నాలు......ఇవంతా భూమిలో వున్న సంపదలు. వైభవాలు. అవి భూమి యొక్క వైభవాలు. మనిషి అవంతా నావంటున్నాడు. అందుకనే అపరిగ్రహము అనే వ్రతమును పాటించమని పతంజలి యోగ సూత్రాలలో

www. missionrk.com
చెపుతాడు. భూమి దగ్గఱనుండి నువ్వు ఏమీ తీసుకోకు. మన ఋషులు భూమిని త్రవ్వి తీసుకోలేక పర్ణశాలలు కట్టుకున్నారని అనుకుంటున్నారా! మీరు. మహాఅయితే నువ్వు బ్రతికేది 100 యేళ్ళు. భూమి యొక్క పరిణామక్రమంలో లక్షలాది సంవత్సరాలు వుంటాయి అని శాస్త్రవేత్తలు చెపుతున్నారు. నువ్వుండే 100 సంవత్సరాలలో భూమిని యెంతలాగ పీడిస్తున్నా వంటే పెట్రోల్ తీసేస్తున్నావు. అలా తీసెయ్యటము వలన భూమి యేమి కోల్పోతోందా తెలుసా మీకు! రక్తమును. నీ శరీరంలోంచి నెత్తురు తీసేస్తుంటే నీకెలా వుంటుంది? మఱి నువ్వు యెందుకు పెట్రోల్ తీస్తున్నావు? భూమి పెట్రోల్ యెందుకు తయారు చేసిందో తెలుసుకుని తియ్యి. దాన్ని దేనికి వుపయోగించుకోవాలో దానికి వుపయోగించు. పూర్వకాలంలో ఋషులు అలా వుపయోగించేవారు కనుక భారతదేశంలో వున్న ప్రతి ప్రదేశంకూడా రత్నగర్భగా వుండేది.

ఇప్పుడో? నువ్వు యెందుకు పుట్టావో తెలీదు. నువ్వు పరిణామక్రమంలో యెక్కడికి వెళ్ళాలో నీకు తెలీదు. నువ్వు యెందుకు జీవిస్తున్నావో తెలీదు..... కానీ అన్నీ నీకే కావాలి. తెచ్చుకో. ఇతరుల సొమ్ము తీసుకున్నవాడు యేమౌతాడు? దొంగేగా! దొంగకి యే పరిస్థితి వస్తుందో నీకూ అదే పరిస్థితి వస్తుంది. అది మనుష్యులకి తెలిసేటట్లు అవగాహన అయ్యేటట్లు నువ్వు చెప్పగలగాలి. ఇలా యీ తప్పు జరుగుతోందని చెప్పగలగాలి. ఇలా జరగకూడదని కూడా చెప్పాలి. అందుకూ కొంచెము దూరము ప్రయాణించాలంటే సైకిల్ వున్నవాళ్ళు మోటారు వాహనాలు వాడకూడదని చెపుతాడు జ్వాలాకూల్ మహర్షి. కానీ పరిస్థితిని బట్టి నడుచుకోండి. గురువులకీ వివేక ముంది. మిమ్మల్ని 50 మైళ్ళు నడిచి వెళ్ళమనరు కానీ 10 మైళ్ళు నువ్వు బండిమీద వెళ్ళక్కఱ్లేదు. సైకిల్ మీద వెళ్ళవచ్చు.

www. missionrk.com

Impress THE PLAN– ఏంటా ప్రణాళిక? మానవజాతికి జంతువులకీ మధ్య ఒక విశేషమైన తేడా వున్నది. జంతూనాం నరజన్మ దుర్లభమ్ అంటారు. మనంకూడా జంతువులమే. కానీ నరజన్మ రావటము అనేది కష్ట మంటాడు జ్వాలాకూల్. ప్రకృతిలో మూడు శక్తులున్నాయి. 1. ఇచ్ఛాశక్తి. 2. క్రియాశక్తి. 3. జ్ఞానశక్తి. ఈ జ్ఞానశక్తి లేకుండా మిగతా రెండు శక్తులూ వుంటే ప్రకృతి హాయిగానే వుంటుంది. ప్రకృతి యొక్క ఇచ్ఛాశక్తితో భూమిలోని ఖనిజాలు కొన్ని కోట్ల సంవత్సరాలకి వృక్షాలుగా మారతాయి. మళ్ళీ కొన్ని కోట్ల సంవత్సరాల తరువాత ప్రకృతి యొక్క ఇచ్ఛాశక్తితో వృక్షాలు జంతువులుగా మారతాయి. కొన్ని కోట్ల సంవత్సరాల తరువాత ఆ జంతువులు ఋషులుగానో, మహామానవులుగానో మారతాయి. ప్రకృతిలో యేమున్నాయి? ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి. ఇచ్ఛాశక్తి ప్రకృతిని సింహము సింహము లాగా వుండాలని అంటే సింహము సింహము లాగానే వుంటుంది. కానీ నేడున్న దోమలు యివంతా కూడా ప్రకృతి యొక్క వుత్పాదన కాదు. మీయొక్క మాటలు, మీ యొక్క ద్వేషాలు దోమలుగా మారతాయి. మీ మాటలు యెదుటి వాళ్ళని యెలా పీకుతూ వుంటాయో ఆ దోమలు మిమ్మల్ని అలా పీకుతూ వుంటాయి. సవ్యముగా అహింసను పాటించే వ్యక్తి ధ్యానము చేస్తూ వున్నప్పుడు దోమలు ఆ వ్యక్తిని కుట్టవు.

పరమహంస యోగానంద తన గురువుగారైన యుక్తేశ్వర్‌గిరిగారి వద్దకు ధ్యానము నేర్చుకోవటానికి వెళ్ళాడు. అప్పటికి ఆయన యింకా పరమహంస అవలేదు. డిగ్రీ చదువుతున్నాడు. గురువుగారు తను ధ్యానము చేసుకుంటూ ఈయననికూడా ధ్యానము చేయి అన్నారు. ధ్యానానికి కూర్చుంటే యీయనకి దోమలు కుడుతున్నాయి. కళ్ళు తెరిచి చూస్తే యుక్తేశ్వర్ గిరి కనిపించటంలేదు, ఎందుకంటే దోమలు అంతలా ఆయన చుట్టూ కమ్మేశాయి. కమ్మేశాయి కానీ అవి ఆయనని కుట్టలేదు.

అందుచేత దోమలు వున్నాయంటే అర్థము మీ ద్వేషాలు, మీ యొక్క తప్పుడు ఆలోచనల వలన అవి వున్నాయిని అర్థము. సరియైన ఆలోచనలు వున్నప్పుడు అవి వుండవు.

అందుచేత ప్రకృతిలోని ఇచ్ఛాశక్తి, ఇతర ప్రాణులలో వున్న క్రియాశక్తి కలిసి కోట్లకోట్ల సంవత్సరాల పరిణామక్రమం ద్వారా వాటిని ఒక స్థితి నుండి యింకో స్థితికి లాగేసుకుంటుంది. మానవుడు వచ్చేసరికల్లా మధ్యన జ్ఞానశక్తి ఒకటి వచ్చింది.

THE PLAN ఏంటీ ఆ ప్రణాళిక? మనిషిలో వున్నటువంటి జ్ఞానశక్తి అననిని ఒక విచిత్రమైనటువంటి స్థితికి తీసుకువచ్చింది. ఏంటది? ప్రకృతి యొక్క పరిణామక్రమములో కొన్ని కోట్ల సంవత్సరాలలో జరిగే పరిణామక్రమాన్ని ప్రాణాయామముతో వేగవంతము చేసికోగలడు. శ్వాసతోనే చేసేసుకోగలడు. నెలరోజుల పరిణామక్రమాన్ని ఒక శ్వాసతో దాటేయగలుగుతాడు. మఱి మనము యిన్నాళ్ళబట్టి ప్రాణాయామము చేస్తున్నాము. మఱి మనకి ఆ ఫలితము యేమీ కనిపించటము లేదు. ఎందుకు కనిపించటము లేదంటే మనము దాన్ని యెలా వుపయోగించుకోవాలో అలా వుపయోగించుకోవటము లేదు. మఱి యెలా వుపయోగించుకోవాలి అంటే నీవు దాన్ని గురించి తెలుసుకోవాలి కదా! 'ఉన్మేషనిమిషోత్పన్న విపన్న భువనావళిః' మీరు కళ్ళు మూసి తెరిచే లోపల నీకు ఆ సృష్టించే విధానము తెలిస్తే నువ్వు సృష్టించవచ్చు. అదీ సూత్రము. ఉన్మేష నిమిషోత్పన్న విపన్న భువనావళిః । మఱా విజ్ఞానాన్ని యెలా తెలుసుకుంటావు? కంప్యూటర్‌లో మౌస్ యొక్క ఒక్క క్లిక్‌తో తక్షణము మానిటర్‌లో మార్పువస్తుంది. కానీ అలా జరగటానికి కావల్సిన సాఫ్ట్‌వేర్ ముందు ఇన్‌స్టాల్ చేయాలి. శ్వాసను వుపయోగించుకునే ముందు పరిణామక్రమము పూర్తిగా తెలియాలి. (పరిణామక్రమం తెలియాలంటే

www. missionrk.com
గుప్తవిద్య చదవాలి.) ఖీ

6. రానున్న సంక్షోభవము

గురువుల ప్రణాళిక – శ్రద్ధ

సాధన చేస్తున్నప్పుడు మీకు విపరీతమైన ఓర్పు కావాలి. Love of my fellow men ప్రేమపూర్ణమైన ఆలోచన తెచ్చుకోవటానికి సులభమైన మార్గము యేంమిటంటే– మూడు పూటలా – ‘‘స్వస్తి ప్రజాభ్యః పరిపాలయన్తాం..........”అనేది వుచ్చరించడము. అందులో వున్న కోరికను నాటుకోండి. మీ కోరికలు తీరుతాయి. మనవలు కావాలి, పెళ్ళిళ్ళు కావాలి, ఆరోగ్యంగా 100 సంవత్సరాలు బ్రతకాలి, నేను జీవిస్తూన్న రాజ్యంలో అరాచకత్వం వుండకూడదు... అంతకంటే గొప్ప కోరికను మీరేమి కోరగలరు? మీరది నాటుకుంటే సహజంగానే 1. ద్వేషము వుండదు. 2. నిందాత్మకమైన ప్రవృత్తి వుండదు. 3. హింసాత్మకమైన ఆలోచనలుండవు. నేను చెప్పిన ఆ మూడు చెడు లక్షణాలు పోతాయి.

6. The leveling of all classes and distinctions so that spiritual values may appear and the spiritual Hierarchy may manifest on earth.

ఋషి పరంపరని పృథ్వీపై తీసుకురావటానికి జాతి, లింగ, వయో బేధాలు వుండకూడదు. మీరు ముందు యీ బేధాలనుంచి బయటపడండి. ఇతరులకి ఆ భావాలు వుండకూడదు అనకండి. వాటివల్లే కదా ద్వేషాలు వచ్చేది. అందుకని జాతి లింగ వయో బేధాలు లేని జీవిత విధానాన్ని మనము తెచ్చుకోగలగాలి. మన చేతలలా వుండాలి. దానికి ఒక్కరోజులో మారతారా? మారలేరు. అనేక జన్మల సంస్కారం వున్నది కనుక మనము ప్రయత్నించవచ్చు. ఇది గుర్తుంచుకుని గురువులిచ్చిన ప్రణాళికను

www. missionrk.com

ఆచరించండి.

7. The fact of the Approach of the Hierarchy towards external contact with humanity.

అన్నింటికంటే పెద్ద విశేషమేమిటంటే యింకో 200 సంవత్సరాల తరువాత యీ కాలము వుండదు. ఇంకొక 200 సంవత్సరాలు మాత్రమే మీకు యీ రకమైన మార్పు రావటానికి అవకాశ మున్నది. ఈసారి మీరు శరీరము వదిలితే కనీసము 700 సంవత్సరాల తరువాత కానీ పుట్టరు. మీరు 'స్వస్తి ప్రజాభ్యః'లో యిది నాటుకున్నారు. కానీ మీకు విశ్వాసము లేదు. అందుకని మీరు ప్రతి రోజు రాత్రి పడుకోబోయేటప్పుడు గీత 17వ అధ్యాయంలో శ్రద్ధ గురించి చదవండి.

సత్త్వానురూపా సర్వస్య శ్రద్ధా భవతి భారత।

శ్రద్ధామయో –యం పురుషో యో యచ్ఛ్రద్ధస్స ఏవ సః ॥(గీత17 –3)

అర్థము :– సకల ప్రాణులకు నంతఃకరణానురూపమగు శ్రద్ధ గలుగుచున్నది. జీవుడు శ్రద్ధా స్వరూపుడగుచు, నెవ్వ డేయే గుణోత్కర్షతోనున్నాడో, ఆయా గుణానుగుణ్యమగు శ్రద్ధ గలవాడగుచున్నాడు.

శ్రద్ధామయో –యం పురుషో యో యచ్ఛ్రద్ధస్స ఏవ సః – నీ శ్రద్ధ దేనిమీదుందో అదే నువ్వు. ఆ శ్రద్ధ గురించి మీకు అర్థము కావటము లేదు.

అనన్యాశ్చింతయంతోమాం.........యోగ క్షేమం వహామ్యహమ్– (గీత 9–22) అని ఒకప్రక్కన చెప్తూ నాకీ పరిస్థితులు నచ్చలేదు. నేనిక్కడుండను, నా యింట్లో పరిస్థితులు నచ్చలేదు.......అంటే కుదరదు.

www. missionrk.com
ఈ వెట్టిపోవాలి. ఎందుకంటే మీకా శ్రద్ధ సరిగ్గా వుంటే మీరున్న పరిస్థితులే మీకు మంచివని తెలుస్తుంది. ప్రహ్లాదుడు యెప్పుడూకూడా తండ్రి తనని ఏనుగులతో నన్ను త్రొక్కిస్తున్నాడు, పాములతో కఱిపిస్తున్నాడు అని అనుకోలేదు. ఎక్కడికి పారిపోలేదు. అక్కడే వున్నాడు. తల్లిదండ్రులను కానీ తనని హింసిస్తున్న వాళ్ళని కానీ మీరు నన్ను హింసిస్తున్నారని అనలేదు. ద్వేషము లేదు. నిందాత్మకమైన ప్రవృత్తి లేదు. హింసాత్మకమైన ఆలోచనలేదు. ప్రహ్లాదుడికి యీ మూడూ లేవు. నువ్వేమి తండ్రివయ్యా అని అనలేదు. చావగొట్టి చెవులుమూసి యేడిపిస్తుంటే ద్వేషము రాలేదు.

ఈ కథలన్నీ యెందుకు చెపుతారంటే మీ జీవితము అలా వుండాలి తప్ప మా యింట్లో వాళ్ళు నచ్చటము లేదు. మా యింటికి దూరమైపోతాను ...... అని అనకుండా వుండటానికి. ప్రకృతికి నువ్వు యెవరితో వుండాలో నీకంటే బాగా తెలుసన్న నమ్మకమే శ్రద్ధ. నువ్వు దేన్నీ సరిచెయ్యకు. తమకు కష్టాలు వచ్చాయని భగవంతుడిని చాలామంది తిడతారు. ఉపాధ్యాయుడు హోమ్‌వర్క్ చేసుకురాని పిల్లవాడినెందుకు తిడుతున్నాడని ఒక్కడు అడగడు. పైగా కొట్టకపోతే మేము రెసిడెన్షియల్ కళాశాలలో చేర్పిస్తామని చెపుతారు. మీ పిల్లలని అక్కడెందుకు చేర్పిస్తున్నారు? వాళ్ళక్కడ చావగొట్టి చెవులుమూసి చదివిస్తారు కనుక. మీరు యింట్లో అలా చదివించలేరు. అక్కడ చదివిస్తారు. అంటే మీరేమి కోరుకుంటున్నారు? అలా చదువుకోవాలనేకదా?

మఱి ఆధ్యాత్మిక జగత్తులో యేది చేసినా తూతూ మంత్రాలుగానే చేస్తున్నారు. అది యితరులు చేస్తే సరే. వాళ్ళందఱికి ఆధ్యాత్మికతలో రుచి లేదు. వాళ్ళు మా జీవితాలు మారాలని కోరుకోలేదు. వాళ్ళకి చెప్పటము అనవసరము. కానీ మీరు శ్రద్ధగా నేర్చుకుని, చక్కగా ఆచరించండి. గురువుల అనుగ్రహము మీకు లభిస్తుంది.

www. missionrk.com

7. The fact of the Approach of the Hierarchy towards external contact with humanity.

ఇప్పుడు ఆ పరిస్థితి యేర్పడింది. హిమాలయాలలో వున్న ఆ పరమగురువులు మేము మీతో కలవాలనుకుంటున్నాము. మీరు మా దారికి వచ్చేస్తే మేము మీకు సహాయము చేస్తా మని చెయ్యి అందిస్తున్నారు. ఈ సంధికాలంలో పరమగురువుల సహాయము లభిస్తున్నది. ఆ కాలము దాటిపోయిన తరువాత వాళ్ళు చెయ్యి అందించరు. ఎందుచేత? విశ్వవిద్యాలయాలులో కూడా యే విషయాన్నైనా అదిష్టపడే వాళ్ళే నేర్చుకుంటారు. అలాగే ఋషులు వాళ్ళు నేర్పదలచుకున్నదంతా యీ యుగసంధి కాలంలొ నేర్పేస్తారు. అది నేర్చుకోవాలని యిష్టపడే వాళ్ళంతా యెలాగూ నేర్చుకుంటారు. తరువాత వాళ్ళు యీ విద్య నేర్పించే విశ్వవిద్యాలయాలకి  వెళ్ళి అందులో అధ్యాపకులుగా చేరతారు. ఆ విశ్వవిద్యాలయాలలో మనమే అధ్యాపకులుగా మారాలి. అవ్వాలికూడా. మనమే ఆ కాలంలో అధ్యాపకులుగా వెళతాము. లేకపోతే గురువులకి పని జరగదు.

నాతో ఉన్నవాళ్ళు ఆ విషయంలో కచ్చితంగా అదృష్టవంతులే. ఎందుకంటే నాకు తెలిసి ప్రపంచంలో యే ఆధ్యాత్మిక సంస్థాకూడా యీ విషయాలు చెప్పటంలేదు. చెప్పినా దీనికి నేను శిక్షణనిస్తున్నానని స్పష్టంగా చెప్పటము లేదు.

మూడు సంక్షోభముల కాలములు

THE HIDDEN SOURCE OF THE OUTER TURMOIL

www. missionrk.com

1.The first and the most powerful force is that pouring into the world from Shamballa, the planetay center where the Will of God is known. Only twice in history this energy of Shamballa made its presence felt directly [Head]

మనము యిప్పుడొక సంక్షోభ కాలంలో వున్నాము. దీనికి కారణము శంబళనుండి వచ్చే శక్తిధారలు. పృథ్వి యొక్క చరిత్రలో శంబళనుండి ఒక విశేషమైన శక్తిధార భూమిమీద పడుతోంది. 1750 నుండి 2250 వఱకు శంబళ శక్తిధారలు భూమిమీద పడుతూనే వుంటాయి. అదే యుగసంధి కాలము. ఇవి యిదివఱకు రెండుసార్లు వచ్చాయి. ప్రాచీన రామాయణ కాలంలో  శంబళశక్తిధారలు మొదటిసారి భూమ్మీదకి ప్రసరించబడ్డాయి.

Once in ancient Lemuria, when the crisis occurred at the great human crisis of individualization of man.

జంతువు నుండి నువ్వు మానవుడిగా మారినప్పుడు. మనిషి జంతువులలోనే ఒక వుచ్చస్థాయి జంతువు. అప్పుడు యీ సంక్షోభముఏ యేర్పడింది. ఇప్పుడు కూడా మనము యుగసంధి కాలంలోనే వున్నాము. కానీ యీ సంక్షోభము మొదటిసారే రాలేదు. ఇంతకుముందు రెండుసార్లు వచ్చేసిందని మనకి జ్ఞప్తి చేస్తున్నాడు. ఇది చాల ప్రముఖమైనదని గుర్తుచేసుకోండి. ప్రతిరోజు రాత్రి నిద్రపోయే ముందు యీ సంధికాలమును, సంక్షోభ కాలాన్ని కనుక గుర్తుచేసు కోగలిగితే మీ జీవితాలు యీ జన్మలోనే కొన్ని కోట్ల సంవత్సరాలు ముందుకు వెళ్ళిపోతాయి. ఎందుచేత?

ఒక గదికి బయటికెళ్ళటానికి 12 తలుపులున్నాయి. గది

www. missionrk.com
తిరుగుతోంది. గురువులు అలాంటి గదులలోనే వున్నారు. మనంకూడా యెదురుగా వున్న అలాంటి గదిలోనే వున్నాము. మన వేగము ఒకలాగా వుంటుంది. వాళ్ళ వేగము ఒకలాగా వుంటుంది. ఉదాహరణకి- గంటల ముల్లు, నిమిషాల ముల్లు, సెకన్ల ముల్లు కూడా 12 గంటలకి ఒకే చోటకి వస్తాయి. గంటలని చూపించే ముల్లు మళ్ళీ 12 గంటలకి 12 మీదకి వస్తుంది. నిమిషాల ముల్లు మళ్ళీ 12 మీదకి రావాలంటే యెంత సమయము పడుతుంది? 60 నిమిషాలు. సెకన్ల ముల్లు 1 నిమిషంలో 12 మీదకి వచ్చేస్తుంది. అంటే 12 లోకి ప్రవేశించడానికి మనము సెకన్ల ముల్లు వేగంతో పరిగెడితేనే ప్రతీ నిమిషము 12 లోకి ప్రవేశిస్తాము. నిమిషాల ముల్లు వేగంతో పరిగెడితే ప్రతీ గంటకి 12లోకి ప్రవేశించవచ్చు. గంటల ముల్లు వేగంతో పరిగెడితే 12 గంటలకి, 12లోకి ప్రవేశించవచ్చు. అందుచేత జీవిత వేగము పెంచుకుంటే పరిణామక్రమంలో మీరు యితరులకంటే ముందు వెళ్ళవచ్చు. కానీ దాటడము అనేది 12 మీదకి వచ్చినపుడే జరుగుతుంది.

ఈ మూడు ముల్లులు మన శరీరంలో మూడు చోట్ల వున్నాయి. 1. వాక్కు స్థానంలో వున్నది. 2. శిరస్సులో వున్నది 3. హృదయంలో వున్నది. ఈ మూడింటిని కనుక మీరు కలుపుకోగలిగితే కోట్లాది కోట్ల సంవత్సరముల పరిణామక్రమాన్ని ఒక్క గెంతులోనే దాటెయ్యగలరు. దీనిని యుగసంధి కాలంలోనే మీరు చెయ్యగలరు తప్ప మేము తరువాత చేస్తా మంటే ఆ మూడు ముల్లులూ కలవటానికి మళ్ళీ యుగసంధి రావల్సిందే. మఱి అలాంటి పరిస్థితి యేర్పడిందని తెలిసిన తరువాత కూడా మీరు యింకా యీ భౌతికమైన వెంపర్లాటలోనే వుంటే గురువులూ యేమి చెయ్యలేరు.

గురువులు యేమంటున్నారంటే యిలాంటి పరిస్థితి వుందని దయచేసి మీరు అందఱికి చెప్పండని. వచ్చేవాడు వస్తాడు. గురువులు

www. missionrk.com
మేము మిమ్మల్నేమి అనటంలేదు. మీరిలాగే జీవించండి. మాకేమి అభ్యంతరము లేదు. మీ పరిణామక్రమంలో మీరు పయనిస్తూనే వుంటారు. పరిణామక్రమంలో దూకటానికి సాహసము చూపించ గలిగేవాడు దూకేస్తాడు అని అంటున్నారు. చాలామందికి మేము దూకెయ్య గలమనే ఒక అపోహ ఉంది.

ఈ జ్ఞానం వుండి, సవ్యమైన మానసిక స్థితి వుండి బాహ్య పరిస్థితుల ద్వారా లొంగని వ్యక్తి దూకెయ్యగలడుకానీ, బాహ్య పరిస్థితులకే బాధపడిన వాడు యింక యేమి దూకగలడు? గంటల ముల్లులోనే వాడు సరిగ్గా జీవించటము లేదు. ఇంక సెకండుల యేమి జీవిస్తాడు? అందుకని స్వాధ్యాయ, సత్సంగ, మనన, చింతనలు అవసరము. ముఖ్యంగా మీరు ప్రతిరోజు రాత్రి పడుకునేటప్పుడు అలా దూకగలగుతారు. అందుకని గురువుగారు యేమి చెప్పారంటే మీకు సాహస ముంటే 'ప్రతిరోజు క్రొత్త జన్మే – ప్రతిరాత్రి క్రొత్త మృత్యువే' కాబట్టి దూకెయ్యండి అన్నారు.

రామాయణ కాలంలో మొదటి సంక్షోభము వచ్చింది. అప్పుడు అది ఒక యుగసంధి కాలము. అప్పుడు అనేక జంతువులు మానవులుగా మారిపోయాయి. హనుమంతుడు, జాంబవంతుడు, జటాయువు...... పక్షులు, జంతువులేగా? కానీ వాళ్ళు ఆ స్థాయిలోనే మనిషికి సాయము చేసి రాక్షసులతో యుద్ధము చేయగలిగాయి. పరిణామక్రమంలో దూకెయ్యగలిగాయి. అవంతా మానవ శరీరాలలోకి వచ్చాయి.

దానితరువాతది మహాభారత కాలంలో జరిగింది. అక్కడ వ్యక్తిగత కోరికలకి, దైవీ కోరికలకి మధ్య యుద్ధము జరిగింది. అదే యుద్ధ మిప్పుడు మీకు జరుగుతోంది. లోపలమాత్రము మీకు గురువుల పని చేయాలనే విపరీతమైన ఆకాంక్ష వున్నది. కానీ యిదంతా చెయ్యాలంటే నాకు వనరులు

www. missionrk.com

యెక్కడనుంచి వస్తాయి? నేను వుద్యోగము చెయ్యాలి, పిల్లలని పోషించాలి...... ఇదంతా చేశాక కదా నేను అది చెయ్యగలిగేది అని అంటారు. అంటే మీకు విశ్వాసము రావటము లేదు. మీకా విశ్వాసము రానంతవఱకు మీరు దూకలేరు. ఆ విశ్వాసము హృదయంలోంచి రావాలి. ఏ విశ్వాసము రావాలి? గురువుల యొక్క యీ ఆధ్యాత్మిక ప్రక్రియలకి నేను సహాయపడుతున్నప్పుడు నా యొక్క కూడు, గుడ్డ, నీడవఱకు కచ్చితంగా గురువులు చూసుకుంటారనే విశ్వాసము రావాలి. కానీ అది మీ ప్రారబ్ధాన్నిబట్టి వుంటుంది. దానికి గురువులు కూడా యేమి చెయ్యలేరు.

తెల్లవారితే పట్టాభిషేకము జరిగి రాజాధిరాజు అవ్వాల్సిన రాముడేమి చేశాడు? అడవులకి వెళ్ళాడు. తమ్ముడు నన్ను అడవులకి వెళ్ళవద్దంటున్నాడని తప్పించుకోవచ్చుగా! కానీ పరిణామక్రమంలో అలా వెళ్ళకపోతే రావణ సంహారము జరగదు. తను యెందుకు పుట్టాడో ఆ లక్ష్యము నెరవేరదు. అందుకని యెవ్వరి మాటా వినలేదు. అడవులకి వెళ్ళాడు. మనము యుగసంధి కాలంలో పుట్టాము. కానీ మన ఆలోచనలు యెలా వుంటాయి? నా కుటుంబాన్ని చూసుకోనివ్వండి.... అంటే మీ లక్ష్యము నెరవేరదు. కానీ ఒకసారి రాముడు అడవిలోకి వెళ్ళాక తనకి కావల్సిన మార్పులు యెలా జరగాలో అలా జరుగుతూనే వెళ్ళిపోయాయి. రాముడికి యెన్నో వనరులు యేమి లేవు. ఒక్క వానరసైన్యము వుందక్కడ. రాముడు యుద్ధము చేస్తున్నప్పుడు మాత్రము అగస్త్యుడు వచ్చి ఆదిత్య హృదయము చెప్పాడు. రాముడు దాని శక్తితో రావణుడ్ని సంహరించాడు. నీవు నిజంగా యుద్ధానికి నిలబడినప్పుడు (సవితా) గాయత్రి సహాయము లభిస్తుంది. అంతవఱకు తన శక్తితప్ప వనరులేమి లేని రాముడు సవితాశక్తితో విజయము సాధించాడు. కానీ యెప్పుడైతే నువ్వు ఆ దైవీ ప్రణాళికకి అనుగుణ్యంగా జీవించగలిగావో అన్ని వాటంతటవే

www. missionrk.com

సమకూరుతాయి. యో యచ్ఛ్రద్ధస్స ఏవ సః -- అనేది అర్థము చేసికోండి. మీకా శ్రద్ధ రావాలి. శ్రద్ధ వచ్చాక నువ్వేమి చెయ్యక్కర్లేదు. నువెక్కడున్నావో అక్కడే వుండు. నీ పనులు చేసుకుంటూ వుంటే నీకు రావల్సిన మార్పులు గురువులే చేస్తారు. నువ్వు మాత్రము నిర్ణయించుకోకు యేది తప్పు యేది ఒప్పని. ఇదంతా చెప్పారుకదా అని మీరు వుద్యోగము మానేసి వచ్చారనుకోండి కష్టంమటి. ఆధ్యాత్మిక జగత్తులో మీ యొక్క పోషణభారము గురువులమీద పడేసే వ్యక్తులుగా మీరు మారవద్దు. ఇతరుల మీద ఆధారపడకండి.

మీరు చాలా సమయాన్ని నష్టము చేసుకుంటున్నారు. మనసు వుంటే ప్రతి వ్యక్తీకూడా వుద్యోగాలు చేస్తున్నా, ఏం చేస్తున్నా యీ పనులకి పూర్తిగా 6 గంటల కాలాన్ని వినియోగించవచ్చు. ఆసక్తి లేకపోతే యెవరూ యేమి చెయ్యలేరు. అందుకని మీరు యెక్కడున్నారో అక్కడే వుండండి. ఈ యుద్ధము మీరున్నచోటే చెయ్యండి.

ఇక్కడ రెండవ సంక్షోభము గురించి చెపుతున్నాడు. మొదటి సంక్షోభంలో వచ్చిన మార్పు యేమిటి? జంతువులన్నీ మానవ శరీరంలోకి వచ్చాయి. రెండవ సంక్షోభంలో వచ్చిన మార్పేంటి? మనిషి మనస్సులో మార్పు వచ్చింది. మానవ శరీరంలో అర్జున స్థితిలో వున్న వ్యక్తి నేను యుద్ధము చెయ్యను, నాకు యీ రాజ్యము వద్దు, నాకు యీ నెత్తురు కూడు వద్దని పిటికివాడిలాగా పారిపోయి గురువుకి (కృష్ణుడికి) వేదాంతము చెపుతాడు. తమాషా యేమిటంటే మీరు గురువులకి అలానే చెపుతారు. నేను యెన్నిసార్లు చెబుతానో గురువులకి మీరు చెప్పవద్దని.

పని జరగాలి తప్ప బాధపడకూడదు. నువ్వేదన్నా చెయ్యగలవా? లేదా? అన్నది ముఖ్యము. యుద్ధము చేసే సమయము వచ్చేటప్పటికి

www. missionrk.com

అర్జునుడిలాంటి మహావీరుడే ధనస్సు బాణాలు వదిలేస్తాడు. అందుచేత మీరూ భయపడండి. కానీ అందులో ఆ స్థిరత్వం తెచ్చుకోవటానికే యీ తరగతులు చెప్పేది. అందుకని మీరెక్కడున్నారో దయచేసి అక్కడే వుండి యీ పనులు చెయ్యటానికి ప్రయత్నించండి. మీరెక్కడికైనా వెళ్ళారనుకోండి మీరు తప్పు దారిలో పడ్డారన్నమాటే. నేనీ యుద్ధము చెయ్యను యింటికి వెళ్ళిపోతానంటే కాదయ్యా అర్జునా నువ్వు యుద్ధము చెయ్యాలని చెప్పాడు జగద్గురువు. ఎందుకూ పనికిరాని భౌతికమైన కోరికల యొక్క వెంపర్లాట పోవాలి. అవి మిమ్మల్ని ఎంత బాధపెడుతున్నాయి అనేది మీకు యెందుకు అర్ధము కావటము లేదు?

మీవాడిని యేమి చదివిస్తున్నారంటే డాక్టర్ కోర్స్ చదివిస్తున్నామని అంటారు. మీకు అదే గొప్ప. ఆత్మవిద్య మీకు అక్కర్లేదు కాబట్టి దాన్ని మీ పిల్లలకి నేర్పించరు. అంటే ప్రపంచము యేది మంచిదనుకుంటోందో అదే చదివిస్తారు తప్ప యిదంతా మంచిది కాదని అనుకోలేకపోతున్నారు. ఆధ్యాత్మిక మార్గంలో పడితే రాబోయే రోజులలో మనము చాలా ఆనందంగా జీవించగలుగుతాము, మన పిల్లలు ఆనందంగా వుంటారు అని అనుకోవటము లేదు. కుటుంబంలో వాళ్ళేమనుకుంటారో, సమాజము యేమనుకుంటుదో అనుకుంటారు. మొగుడు కొట్టినందుకు కాదు తోడికోడలు నవ్వినందుకు యేడుస్తారు. మీకు పరిస్థితులు మారటము ముఖ్యంకాదు. ప్రక్కవాడు యేమనుకుంటున్నాడో అన్నది ముఖ్యంము. ప్రక్కవాడు మీరు చాల ఆనందంగా వున్నారని అనుకుంటున్నంతవఱకు యెంత కష్టంగా వున్నా మీకు సుఖంగానే వుంటుంది. మీకు కష్టాలు పోవక్కర్లేదు. ప్రక్కవాళ్లు మీరు చాలా సుఖంగా వున్నారని అనుకుంటే చాలు మీకు. మీరలా అనుకోవటము మానేయాలి. అది రెండవ సంక్షోభము. అదే అర్జునవిషాదయోగము. అర్జునుడికంతా విషాదమే

www. missionrk.com
పాపము. తాతమీద బాణము వెయ్యలేనంటాడు, మామ మీద బాణము వెయ్యలేనంటాడు ....... అందరూ బంధువులేకదా! మాస్టరుగారు మీరు చెప్పే వుపన్యాసానికి రావాలనుకున్నాను కానీ అప్పుడే యెవరో వచ్చారు అందుకే రాలేకపోయానని అంటారే. అలాగ! అందుకని అర్జున విషాద యోగము రెండవ సంక్షోభ కాలము. మీరు ఆ రెంటిని దాటారు.

మూడవ సంక్షోభము మీరు దాటలేకపోతున్నారా! అని వ్యంగ్యంగా అంటున్నాడు జ్వాలాకూల్ మహర్షి. రామాయణ కాలంలో కూడా యిలాంటి సంక్షోభమే వస్తే నేను మానవుడిగా మారను జంతువుగానే వుంటాననకుండా మానవుడిగా మారావు. మహాభారత కాలంలోనూ అర్జునుడు కూడా మంచి చెడులు నిర్ణయించుకున్నాడు. మీరు అలా నిర్ణయించుకున్నారు కనుకే యీ సంధికాలంలో యీ మాటలు వింటున్నారు. ఈ మాటలు వినమని మీకు యెవరైనా చెపుతున్నారా? లేదు. మఱి వింటున్నారంటే మీకు దానికి తగిన యోగ్యత వుందనేగా అర్థము. **యోగ్యత వున్నవాళ్ళు పని చెయ్యటము లేదనే బాధ తప్ప, యోగ్యత లేక పని చెయ్యనివాళ్ళ గురించి బాధ లేదు.** తెలివైన వాడికి మార్కులు రాకపోతే బాధ. మీ యొక్క ఆత్మ స్థాయిని ప్రతిరోజు రాత్రి పడుకోబోయేటప్పుడు గమనించుకోండి. అప్పుడు రెండవరోజే మీ జీవితము మారిపోతుంది.

తీర్థ స్థలాలకి వెళ్ళినప్పుడు మూడురాత్రులు నిద్ర చెయ్యమనేదందుకు. అసలలా యెందుకు పడుకోమంటారో కూడా తెలీదు మీకు. ముందసలు విషయం తెలిస్తే తరువాత ఆచరిస్తారు. తీర్థస్థలాలకి వెళ్ళినప్పుడు రాత్రిపూట నిద్రపోయి అక్కడేమి నేర్చుకోవాలో తెలుసుకోండి. ప్రతీ తీర్థంలోనూ ఒక విశేషమైన శక్తి వుంటుంది. ఆ శక్తి మీ అంతట మీరు తెచ్చుకోలేని మార్పులను తీర్థస్థలాలలో తెస్తుంది. అనేక పాపాలు, అనేక తప్పుడు పనులు చేసినవాళ్ళు కూడా తీర్థస్థలాలకి వెళ్ళి మూడు

www. missionrk.com
రాత్రులు నిద్రిస్తే పాపాలుపోయి, సత్ఫలితాలొస్తాయనే దానికి అనేక వుదాహరణ లున్నాయి కదా! ఈ తీర్థస్థలాలకి వెళ్ళినప్పుడు వాటి ప్రాముఖ్యతేమిటో మీకు తెలియాలి. నాకు గుండె జబ్బుందండి. మా యింటి ప్రక్కనే కంటి వైద్యుడున్నాడండీ. ఆయన దగ్గఱికి వెళ్ళి చూపించుకున్నాను, అంటే మీరేమి అంటారు. వాడ్ని తెలివైనవాడంటారా? లేక మూర్ఖుడంటారా?

మఱి అలాగే ఆ తీర్థస్థలాలకి యెవఱు వెళ్ళాలి? ఏ పరిస్థితులలో వెళ్ళాలి? ఎవఱు యే తీర్థస్థలాలకి వెళ్ళాలి? అనేది తెలియకుండా యాత్రా బస్సులలో 30 రోజులలో అన్ని తీర్థక్షేత్రాలు చూపించేశాడండీ అని తిరిగి వస్తారు. వైద్యాలయానికి వెళ్ళామండి వైద్యము చెయ్యలేదు కానీ అది యెంత బావుందండీ అని అంటే యెలా వుంటుందో, యీ తీర్థయాత్రల పరిస్థితీ అలానే తయారయ్యింది. యాత్రా స్పెషల్ బస్సులో వాడు భోజనము యెంత బాగా పెట్టాడండీ. మూడు పూటలా భోజనము యేర్పాటు చేశాడండీ అంటారు. తీర్థయాత్రలకి వెళ్ళింది తిండికోసము కాదుగా! సుఖాల కోసము కాదుగా! కొంచెము డబ్బుతో తీర్థయాత్ర పూర్తై మంచిదే కానీ ఫలితాలు మాత్రము రావు. అందుచేత ముందు మీరు ఒక విశేషమైన మానసిక స్థితి తెచ్చుకుని తీర్థస్థలాల్లో యేమి పొందాలో దానికి సిద్ధమై మీరక్కడికి వెడితే యిక్కడ జరగని మార్పులు అక్కడ జరుగుతాయి. ఆ మార్పులన్నీ మీకు యెక్కడ వస్తాయి? హృదయస్థానంలో వస్తాయి. అందుచేత–

1. రామాయణకాలములో జంతుస్థాయి నుంచి మానవ స్థాయికి వచ్చిన మార్పు మస్తిష్కానికి సంబంధించినది. జంతువులాగ ఆలోచించకుండా మనిషిలాగ ఆలోచించటము నేర్చుకున్నాడు.

2. మహాభారత కాలంలో హృదయగతమైన మార్పు అంటే మీ

www. missionrk.com

శ్రద్ధలో మార్పు వచ్చింది.

3. ఇప్పుడు వాక్కుకి సంబంధించిన మార్పు రావాలి.

వాక్కుకి సంబంధించిన మార్పు రావటానికే యీ ప్రయత్నమంతా జరుగుతోంది. శబ్దబ్రహ్మ –వాక్ శక్తిలో సృష్టిని మార్చగలిగే శక్తి వున్నది. " ఏకోహం బహుశ్యామా" నేను ఒక్కడినే వున్నాను. నేను అనేకంము అయిపోవాలని భగవంతుడు అనుకున్నాడని –వేదము చెపుతుంది. వాక్కు యొక్క శక్తి వేదకాలములో అంత గొప్పగా వుండేది. ఇప్పుడు వాక్కు దేనికి వుపయోగపడుతోందంటే యితరులని నిందించటానికి. పైగా ఆ పనిని నువ్వేమి చేస్తావులే అనే అంటున్నారు తప్ప, నువ్వా పని చెయ్యగలవు అని అనటము లేదు. అది తప్పు. చాలామంది తల్లిదండ్రుల దగ్గఱ వుండే లక్షణ మేమిటంటే మీ వాడు చాలా తెలివైనవాడౌతాడండీ అని యెవరైనా అంటే ' ఆ వాడి మొహం' అనంటారు. వాళ్ళ పిల్లలమీద వాళ్ళకే నమ్మకము లేదు. తల్లిదండ్రుల యొక్క ఆశీర్వాదమే లేకపోతే వాడేమి గొప్పవాడౌతాడు?

సత్త్వానురూపా సర్వస్య శ్రద్ధా భవతి భారత।

శ్రద్ధామయో–యం పురుషో యో యచ్ఛ్రద్ధస్స ఏవ సః ॥(గీత –17–3)

నేనీ పని చెయ్యగలననే విశ్వాసము కలగచెయ్యడానికే యీ కోర్స్‌లన్నీ. 5 సంవత్సరాలు వైద్యవిద్యని అభ్యసించిన తరువాత మందులివ్వటము నేర్చుకుని కొంతకాలము అలా మందులిస్తూ వుంటే అప్పుడు వాడికి నేను మందివ్వగలననే నమ్మకమొస్తుంది. అప్పుడు వాడు పెద్ద వైద్యుడౌతాడు.

ప్రస్తుత సంక్షోభ పరిస్థితులలో వాక్‌శక్తిని వుపయోగించుకోవటము నేర్చుకోవాలి. ఆ వాక్‌శక్తి పెరగటానికే గాయత్రీమంత్రజపము చేసుకోమనేది. దానికి యే మంత్రమైనా పనిచేస్తుందా? అన్ని మంత్రాలు

www. missionrk.com

ఒకటేనాండీ? ఇలాంటి ప్రశ్నలు అడగవద్దు. గాయత్రీ మంత్రము తప్ప యింక యే మంత్రమూ కూడా మీకు యిప్పుడు వుపయోగపడదు. అందుకనే దయానంద సరస్వతి దగ్గఱ్నుండి మేడమ్ బ్లావెట్స్కీ..... వఱకు అందఱూ కూడా గాయత్రీమంత్రమే చేశారు. మీరు అది తప్ప అన్నీ చేస్తామండీ అంటారు. రామమంత్రము చాలా గొప్పదండీ అంటారు. ఆ కాలంలో అంటే రామాయణ కాలంలో జంతుస్థాయి నుంచి మానవస్థాయికి రావడానికి అనగా ఆలోచనలలో మార్పు రావటానికి అది వుపయోగపడు తుంది. కృష్ణనామము యెప్పుడు గొప్పది? హృదయంలో విశ్వాసము పెంచుకున్నప్పుడు. అలానే యిప్పుడు గాయత్రీమంత్రము వాక్‌శక్తిని పెంచుకునేందుకు వుపయోగపడుతుంది. రామ–కృష్ణ అనే అద్భుతమైన నామాలలో అంటే రామకృష్ణపరమహంస అనే నామంలో శ్రద్ధ– సబూరి పొందుపరచబడి వున్నాయి. ఆ నామముయొక్క రూపాంతరణమే శ్రీరామశర్మ ఆచార్య. ఆయన చెప్పిందేంటి? గాయత్రీ మంత్రము. వాక్ శక్తి యొక్క మంత్రము.

తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ – నాకు సన్మార్గంలో వెళ్ళే ఆ శక్తి యివ్వు అని దాని అర్థము. నీకు తెలిసినా సన్మార్గంలో వెళ్ళే శక్తి లేదు. అందుకని మీకు యీ మూడు తెలిసినా – మొదటిది రామాయణ కాలంలో జరిగిన సంక్షోభము, రెండవది మహాభారత కాలంలో జరిగిన సంక్షోభము, ఇప్పటిది మూడవ సంక్షోభము దీనిని దాటటము కష్టమే.

3. Humanity itself is third major planetary center through which the Divine Intelligence is expressing itself.

www. missionrk.com

IF IT IS SO HARD, MY BROTHERS, TO AROUSE ASPIRANTS, SUCH AS YOURSELVES, TO URGENT SERVICE AND A FULL SENSE OF RESPONSIBILITY; IF MEN AND WOMEN WITH ALL THIS INFORMATION CANNOT BE AROUSED TO SACRIFICING EFFORT, YOU CAN GAIN SOME IDEA OF THE MAGNITUDE OF THE TASK WITH WHICH THE HIERARCHY IS CONFRONTED AT THIS TIME.

IF IT IS SO HARD, MY BROTHERS –సాధకులను నిద్ర లేపటము యెంత కష్టమో! TO AROUSE ASPIRANTS –ఇలాంటి సాధకులని నిద్ర లేపటానికి యెంత కష్టమౌతోంది! ఎలాంటి వాళ్ళని? TO URGENT SERVICE –మానవజన్మ యెత్తి యీ పనేచేస్తాము అన్నవాళ్ళకి మీ బాధ్యత యిది అన్నా మీరు నిద్ర లేవటము లేదు. ఈ ప్రణాళిక తప్ప మీరు యింక యేమి చేసినాకూడా అది తప్పే అన్నది మీకు అర్థముకాకుండా వుంటే! IF MEN AND WOMEN WITH ALL THIS INFORMATION CANNOT BE AROUSED –ఇంత పరిజ్ఞానమున్న స్త్రీ పురుషులే నిద్ర లేవకపోతే! TO SACRIFICING EFFORT – వాళ్ళిది సుఖమనేమి అనటము లేదు. కానీ మీరు కొన్ని వదులుకోవాలి. మాకిన్ని కోట్ల రూపాయలు కావాలి...... అనే కోర్కెలు వదులుకోవాలి. మజ్జిగా అన్నము తిన్నా చాలు మేము యీ పని చేస్తామనే తపన రావటము లేదు.

YOU CAN GAIN SOME IDEA OF THE MAGNITUDE OF THE TASK WITH WHICH THE HIERARCHY IS CONFRONTED AT THIS TIME. Ð

మఱి గురు ప్రణాళిక యేమి చెపుతోంది? వాళ్ళు నిన్ను మాత్రమే నిద్రలేపాలని అనుకోవటము లేదు. వాళ్ళు వాళ్ళ స్థాయిలో ప్రపంచాన్నంతా నిద్ర లేపాలని అనుకుంటున్నారు. మఱి అది యెంత కష్టమో

అర్థమౌతోందా? మీకే అర్థమై కదలకపోతే మిగిలిన వాళ్ళు యిది తెలియని వాళ్ళు యేమి కదులుతారు? 700 కోట్లమందికి యిది తెలియాలనుకుంటున్నారు వాళ్ళు. అది యెంత కష్టమో మీరు వూహించగలరుకదా!

YOU CAN REALIZE, PERHAPS THE SENSE OF ALMOST FRUSTATION WHICH COULD SWEEP OVER ME

నేను మీతో మాట్లాడుతున్నప్పుడు యెంత నిరుత్సాహపడతానో మీరు వూహించగలరు.

1934లో జ్వాలాకూల్ మహర్షి పూర్ణిమా ధ్యానాలకి 12 మంది చొప్పున 12 సమూహాలను తయారుచేశాడు. రెండవ ప్రపంచ యుద్ధము ఆపాలని ఆయన ఆ సమూహాలను తయారుచేశాడు. కానీ ఆపలేకపోయాడు. అయినా నిరాశ చెందటము లేదు.

YOU CAN REALIZE, PERHAPS THE SENSE OF ALMOST FRUSTATION WHICH COULD SWEEP OVER ME Ð

నేనే కనుక గురుస్థాయిలో వుండి, కాలాతీత స్థితిలో వుండివుండకపోతే నేను యెంత నిరుత్సాహపడి వుండేవాడినో! అన్నారు. ఆయన నిరుత్సాహపడలేదు. కానీ మీరు 'కాలం'లోనే వున్నారుకదా! మీకు సమయము చాల ముఖ్యము. మీరు గంటల ముల్లులో వున్నారా? నిమిషాల ముల్లులో వున్నారా? సెకన్లముల్లులో వున్నారా? సెకన్ల ముల్లులో వుంటే నిమిషానికే మీ పరిణామక్రమము మారిపోతుంది........ కానీ జ్వాలాకూల్‌కి కాలము మారదు. అందుకని గడియారంలో ముల్లు యెన్నిసార్లు తిరిగినా మార్పు మీకే కానీ ఆయనకేమి మార్పు వుండదు. నేను నిరుత్సాహపడటము

www. missionrk.com

లేదుకానీ నువ్వు నీ కోణంలో చూసుకో, నా దృష్టితో చూడకు అన్నాడు.

FRUSTATION WHICH COULD SWEEP OVER ME –నిరుత్సాహము నన్నెంత ఆవహిస్తోందో అన్నాడు.

THOSE TO WHOM I LOOK FOR COOPEATION, ARE PRE-OCCUPIED WITH THEIR OWN AFFAIRS

ఎవరి సహాయము నేను కోరుకున్నానో వాళ్ళు ARE PRE-OCCUPIED WITH THEIR OWN AFFAIRS – వారి స్వంత స్వార్థంలో కూరుకుపోయి వున్నారు. నాకు యీ బాధ వున్నది, ఆ బాధ వున్నది అని అనటముతప్ప నాకు వుపయోగపడలేకపోతున్నారు. గురువుల ప్రణాళికకి వుపయోగపడాలనుకుంటే ఉడతకూడా రాముడికి వుపయోగపడగలదు. ఆలోచించకపోతే రావణాసురుడు కూడా వుపయోగపడలేడు. అందుచేత మీరేమి చేయగలరు అనేది ముఖ్యము కాదు. నేనెలా వుపయోగపడగలను అనేది ముఖ్యము. కాబట్టి అది ఆలోచించుకోండి. మీరు కచ్చితంగా వుపయోగపడగలరు. గురువుల కార్యక్రమాలకి మీరు వుపయోగపడాలంటే అనేక పనులు మీరు చెయ్యవచ్చు. ఉదా॥ స్వస్తి ప్రజాభ్యః.......... అనే మహాకామమనను నాల్గుపూటలా చేసే సమూహాముసు తయారుచెయ్యటము. ఇలాంటివి ఎన్నో పనులు చెయ్యవచ్చు.

FOR INSTANCE, THOSE TO WHOM I LOOK FOR COOPERATION, ARE PRE-OCCUPIED WITH THEIR OWN AFFAIRS. <u>HAVE NO SENSE OF IMMEDIANCY</u> AND PREFER TO CONCENTRATE UPON THEIR OWN FAMILIES, THEIR OWN PROBLEMS, RATHER THAN ACHIEVE THE LARGER WORLD VIEW WHICH WILL LEAD TO FULL COOPERATION.

www. missionrk.com

నేనేమి చెయ్యగలను? అనేదానికి కొంపలంటుకుపోయే యుగసంధి కాలమని చెపుతున్నా ఏవిధమైన తొణుకూ బెణుకూ లేకుండా మీరున్న స్థితిలోనుంచి మీరు బయటపడండని చెపుతున్నాడు.

THE AVERTING OF A WORLD DEBACLE IS THE AIM OF OUR EFFORT AND TOWRDS THIS AIM I HAVE ASKED YOUR HELP.

చాలా స్పష్టంగా ప్రపంచము సర్వనాశనము కాబోతున్నది. మీరు దాన్ని తప్పించటానికి యేదన్నా సహాయము చెయ్యగలరా? అని అడుగుతున్నాడు.

7. ప్రారబ్ధ కర్మలు– ఋణానుబంధము

మనిషి వలె జీవించటమంటే యేమిటి?

THE SPIRITUAL TREND OF HUMAN DESTINY:

మనము జ్వాలాకూల్ మహర్షి యొక్క మూడు పుస్తకాలను విశేషముగా అధ్యయనము చేయటానికి యెన్నుకున్నాము. అందులో మొదటి పుస్తకము "సోల్ అండ్ ఇట్స్ మెకానిజమ్" – జీవాత్మ–దాని పరికరాలు మీకు అందచేయటము జరిగింది. దాన్ని విశదంగా పరిపూర్ణ అవగాహనతో చదువుకోవాలి మీరు. దానిలో మీరు అర్థము చేసికోవలసినది యేమిటి?

భౌతిక శరీరములో వున్నటువంటి యేడు గ్రంథులు, సూక్ష్మ శరీరములో వున్నటువంటి యేడు చక్రాల ప్రతిబింబాలు మాత్రమే. అందుచేత గ్రంథులు కాదు మారవలసినది, చక్రాలు మారాలి, చక్రాలు మారితే గ్రంథులు మారతాయి. దాన్నే ఎండోక్రైన్ వ్యవస్థ అనే పేరుతో వైద్యులు యీమధ్య అధ్యయనము చేస్తున్నారు. వాటి స్రావాలు వాళ్ళకి

www. missionrk.com

తెలిశాయి కానీ ఆ స్రావాలని యెలా నియంత్రణ చేయాలో వాళ్ళకి తెలియటము లేదు. ముఖ్యంగా పీనియల్, పిట్యూటరీ అనగా సహస్రారము, ఆజ్ఞాచక్రముల గురించి మీకు పరిపూర్ణమైన అవగాహన రావాలి. మూలాధారము, స్వాధిష్ఠానము, మణిపూరకము యీ మూడు చక్రాలు సక్రియముగా వున్నటువంటివాడు జంతుస్థాయిలో జీవిస్తూ వుంటాడు. మానవ శరీరము వున్నా కూడా వాడు జంతువులానే జీవిస్తూ వుంటాడు.

అనాహత, విశుద్ధి చక్రాలు సక్రియమైనప్పుడు మనిషి వలె జీవిస్తాడు. మనిషి వలె జీవించటము అంటే యేమిటి?

మనిషి యేది సరైనదో అదే చేస్తాడు తప్ప శరీరమునకు, మనస్సుకు లొంగడు. కానీ యిప్పుడేమవుతోంది. శరీరము, మనస్సుకు లొంగిపోతోంది. మనస్సుకి యిష్టమైనది అయినప్పుడు మాత్రమే శరీరము లొంగుతున్నది. నేను చాలాసార్లు మీకు దీనికి వుదాహరణ యిచ్చాను. మా తమ్ముడికి అర్ధరాత్రి నిద్ర మేలుకోవటము అలవాటు లేదు. కానీ భారతదేశము, ఆస్ట్రేలియా క్రికెట్ మ్యాచ్ సీరీస్ జరగటము మొదలెట్టాయి. అదీ రాత్రి 2.30కి రిలే వస్తుంది. అప్పుడు టి.వి పెడితే మా నాన్నగారు ఒప్పుకోరు. అందుచేత నన్ను లేపి కూర్చోపెట్టేవాడు. మా నాన్నగారు యేమన్నా అడిగితే అన్న చూస్తున్నాడు గదా! నేనూ చూస్తాను అంటాడు. ఒంటిగంటకే లేచి ఆట చూడటానికి క్రికెట్ డ్రస్ వేసుకుని సిద్ధమయ్యేవాడు. మ్యాచ్ చూడటానికి డ్రస్ యెందుకో నాకూ తెలియదు.

ఇష్టముంటే అంతే యేమైనా చేస్తారు. లేకపోతే గురువుగారు పసుపు బట్టలు కట్టుకోమంటే తెల్ల బట్టలు కట్టుకుంటే చాలదా అంటారు. అందుకు చెప్తున్నాను యిది. శ్రద్ధ వుంటే మీరు యిష్టపడి కష్టపడి యే పని అయినా చేస్తారు. మీకు గురువుల పని చేయటము యిష్టంలేదు కనుక

www. missionrk.com

చేయటము లేదు అంతే తప్ప వంకలు చెప్పవద్దు.

అందుచేత యీ పుస్తకాలు చదువుతున్నటువంటి మీరు ఒక అవగాహనకి రండి. గురువుల పని మేము చేయలేకపోయాము అనే మాట మాత్రము అనవద్దు. మీరు చెయ్యండి అని నేనూ అనటము లేదు. విషయము అవగాహన చేసుకోండి. అది కూడా చాలా అవసరమే. ఎందుకంటే వినగా వినగా బుఱ్ఱకెక్కుతుంది. అందుకే సత్సంగము, స్వాధ్యాయము, భజనలు చేయమనేది. ఎందుచేతంటే యీ మార్పులు ఒక రోజులో వచ్చేవి కావు. కానీ మీరు రామాయణ కాలము నుంచీ మారుతూ వున్నారు అన్నది గుర్తుంచుకోండి. మీరు కొన్ని కోట్ల సంవత్సరాలబట్టి మారుతున్నారు. లేకపోతే ఇక్కడ కూర్చోరు. ఒక్కటీ మాత్రము గుర్తుంచుకోండి. చేయదలచుకుంటే అనేక రకాలుగా చేయవచ్చు. పని ఎగ్గొట్టటానికి కారణాలు చెప్పకండి.

ఇందిరాగాంధీ చిన్నపిల్లగా వున్నప్పుడు తను తయారుచేసిన వానరమూకకి నేతృత్వము వహించింది. చిన్న పిల్లలు ఆడుతూ పాడుతూ వుంటారు. కాంగ్రెస్ వాళ్ళకి ఒక వూరినుండి యింకొక వూరికి సందేశము యివ్వాలి. వీళ్ళకిచ్చి పంపేవారు. చిన్న పిల్లల్ని యెవరు పట్టుకుంటారు. వాళ్ళకేమి తెలుసు వీళ్ళ సందేశము అందిస్తున్నారని. అలా చాలా సందేశాలు వెళ్ళిపోయేవి.

అందుచేత పని చేయదలుచుకుంటే బుఱ్ఱ వుంటే చాలు. బుఱ్ఱ వుంటే రకరకాలుగా వుపయోగపడవచ్చు. అన్నింటికంటే ముఖ్యమైనది యేంటంటే – స్వస్తి ప్రజాభ్యః పరిపాలయన్తాం........" నిత్యము దీన్ని మనస్ఫూర్తిగా చేసే సమూహ ముంటే మంచిది. నేను ఒక్కత్తినే అనుకుంటానండీ. ప్రక్కింటి వాళ్ళతో యిది చేయమని చెప్పాలంటే సిగ్గండీ

www. missionrk.com

అంటారు చాలామంది. కానీ ప్రక్కింటి వాళ్ళతో రకరకాల పిచ్చి మాటలు మాట్లాడటానికి యేమీ అనిపించదు. కానీ యిది మంచి పని చేసుకుందాము రండి అనటానికి మాత్రము సిగ్గు. ఇది చెయ్యటానికి యెంత సమయము పడుతుంది. 2 నిమిషాలు పడుతుంది.

## మనిషికున్న మూడు ప్రారబ్దాలు– కర్మఫలము

అందుచేత మీకు యిష్టముంటే యింకోళ్ళను బలవంతము చేసైనా పనిచేయించగలరు. మీరు యేదైనా క్రొత్త వస్తువు కొంటే అవతలవాళ్ళకి యిష్టమున్నా లేకపోయినా కూర్చోపెట్టి బలవంతముగా ఆ వస్తువును చూపించి దానిగురించి చెపుతారుకదా! మఱి యిదేదో క్రొత్త విద్య నేర్చుకున్నాను. అందఱమూ కలిసి నేర్చుకుందాము రండి అని యెందుకు చెప్పరు. చెప్పకపోతే అందఱికి యెలా తెలుస్తుంది? ఇష్టముంటే అనేక రకాలుగా యీ ప్రణాళికను కార్యరంగములోకి తీసుకురాగలుగుతారు.

మనిషికి మూడు రకాలైన ప్రారబ్ధాలుంటాయి. ఒకటి భౌతికమైనటువంటి ప్రారబ్ధము. భౌతిక శరీరముతో చేసిన పనులకి వచ్చేటటువంటి ప్రతిక్రియ. రాముడు భౌతిక శరీరముతో వాలిని తాటిచెట్ల వెనకాల నుండి బాణంతో కొట్టేశాడు. అంటే భౌతిక శరీరముతో వాలిని చంపేశాడు. అందుచేత కృష్ణావతారములో యేమి జరిగింది. బోయవాడి చేతి బాణపు దెబ్బతిని చనిపోవాల్సివచ్చింది. నేను అవతార పురుషుడిని. నేను యుగాన్ని మార్చటానికి వచ్చాను. “యదా యదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత...” అని చెప్పాను నేను. అందుచేత నాకు ఆ కర్మఫలము నుండి విడుదల యివ్వండి అనలేదు. స్థూలప్రారబ్ధము అంటాము దాన్ని. స్థూలప్రారబ్ధము అందఱికీ ఒకటే. త్రేతాయుగంలో సుగ్రీవుడు సూర్యపుత్రుడు. వాలి ఇంద్రుని పుత్రుడు. ఈ యుగంలో భగవంతుడు

www. missionrk.com
సుగ్రీవుని రక్షించి, వాలిని సంహరించాడు. ద్వాపరయుగంలో అది తిరగబడి సూర్యపుత్రుడు కర్ణుడు వధింపబడగా, ఇంద్రపుత్రుడు అర్జునుడు రక్షింపబడ్డాడు. స్థూలప్రారబ్ధము తిరగబడింది.

రెండవది జ్ఞానానికి సంబంధించిన ప్రారబ్ధము. సూక్ష్మశరీరానికి సంబంధించిన ప్రారబ్ధము. ఈ ప్రపంచ యుద్ధాలు అవీ స్థూలప్రారబ్ధ కర్మలు కావు. కేవలము మానసిక, సూక్ష్మ శరీరములలో ద్వేషాలు, హింసాత్మకమైన మాటలు, యితరులను నిందించటము, వ్యంగ్యాత్మకముగా మాట్లాడటము వల్ల లభించే ప్రారబ్ధకర్మ వల్ల యీ ప్రమాదాలు అవీ జరుగుతూ వుంటాయి. దోమలు, రోగాలు యివంతా కూడా కేవలము మీ సూక్ష్మశరీరముతో నాటుకున్న కర్మలు. మీరు నోరు విప్పితే యింకొకళ్ళని తిట్టడము లేదా నిందించటము యివేగా వుండేవి. ఇతరులు చేసిన మంచి పనుల గురించి యెప్పుడైనా మాట్లాడారా?

మీరు కృష్ణుడిలోనూ లోపాలు వెతకగలరు, రాముడిలోనూ లోపాలు వెతకగలరు. కానీ మీలో వున్న లోపాలను గమనించుకోరు. అంటే మీ సూక్ష్మదృష్టి లోపాలు వెతకటములో మాత్రమే బాగా పనిచేస్తుంది. మంచి గురించి మాట్లాడలేరు. అదే వార్తాపత్రికలలోనూ ప్రతిబింబిస్తోంది. అదే చదువుతున్నారు. అందుకే ప్రమాదాలు జరుగుతూ వుంటాయి. మీకు ప్రారబ్ధకర్మ యెలా వస్తోందో తెలిస్తే యీ విషయాలన్నీ ఆపేస్తారు. ఇంక యీ విషవలయాన్ని మీరు భంగము చేయగలగాలి. మేము చెయ్యము అంటే అనుభవించండి. కృష్ణుడికీ తప్పలేదు. రాముడికీ తప్పదు అన్నపుడు యింక నేనెంత, నువ్వెంత? అందుచేత యిది సూక్ష్మశరీరముతో నాటుకున్న ప్రారబ్ధము. ఆ రెండిటి గురించి యిక్కడ మాట్లాడటము లేదు. దేనిగురించి మాట్లాడుతున్నాడు.

మానవజాతి యొక్క కారణ శరీర ప్రారబ్ధాలను గురించి మాట్లాడుతున్నాడు. అందులో మీరు మొదటిది– Remember:

1. The hierarchy stands behind all that is going on today.

మొట్టమొదటగా మీరు పరిపూర్ణముగా విశ్వసించవలసిన విషయము యేమిటంటే యీనాడు ప్రకృతిలో యేమి జరుగుతోన్నా ఆఖరికి కంప్యూటర్ రంగములో క్రొత్త ఆవిష్కరణ యేది జరిగినా, వైజ్ఞానిక రంగములో యేదైనా క్రొత్త ఆవిష్కరణ జరిగినా క్రొత్తది యిదివఱకు యెన్నడూ లేనిది యేదైనా వస్తే యెందువల్ల వస్తోంది అంటే మానవజాతి యొక్క కారణ శరీర ప్రారబ్ధము వల్ల. ఇది చాల జాగ్రత్తగా గుర్తుంచుకోండి. అతి వుచ్ఛ వైజ్ఞానిక ఆధ్యాత్మిక ప్రగతిని సాధించిన వ్యక్తులు మహాభారత కాలంలో శరీరాలు వదిలారు. మళ్ళీ ఆ స్థాయి వాతావరణం భూమ్మీద వుంటేకదా! వారి ప్రారబ్ధం సవరించుకోగలరు. దివ్యదృష్టి–టి.వి., దివ్య శ్రవణం–సెల్ఫోన్, సర్వవ్యాపకత్వం–వెబ్సైట్స్ మొదలైనవి అందుకొచ్చాయి. దీన్ని చాల జాగ్రత్తగ గుర్తుంచుకోవాలి. అలాంటి వాతావరణము యెప్పుడైతే వచ్చిందో అప్పుడు విశ్వామిత్రుడు, వశిష్టుడు, గౌతముడు, అత్రి, జమదగ్ని వీళ్ళ ఆశ్రమాలు మనముందు వుంటాయి. కానీ వాటిలో మీరు చేరతారా? చేరరా? అన్నది చెప్పలేము.

ఎందుకంటే ఒకడు కళాశాలకి భూమి దానమిచ్చాడు. భూమిని దానమిచ్చిన వాడు ఆ కాలేజీలో చదవాలని నియమమేమీ లేదు. చదవవచ్చు చదవకపోవచ్చు. అలాగే మీరు యీ ఋషిపరంపర బాహ్య ప్రకటీకరణకి సహాయపడవచ్చు. కానీ ఆ ఋషిపరంపర తరగతులలో చేరతారా, చేరరా అన్నది కచ్చితంగా చెప్పలేము. అయినా మీరు యిప్పటికే ఆ ఋషి

www. missionrk.com

పరపంపరలో  చేరి వున్నారు కనుక నిరాశపడవద్దు.

1. The hierarchy stands behind all that is going on today.

ఏది జరిగినా, తెలిసి జరిగినా తెలియక జరిగినా ఆఖరికి పెప్సీ మొదలగు  శీతల పానీయాలలో  అనవసరమైన పదార్థాలు కలిసున్నాయని మనకు తెలిసినా, శాస్త్రవేత్తలు దాన్ని బయటపెట్టినా వాటి అమ్మకము తగ్గలేదంటే మీరు యెంత వీరాధివీరులో అర్థము చేసికోండి. ఎంత నిక్కృష్ఠమైన జాఢ్యానికి లొంగిపోయారో అర్థము చేసికోండి. విష ముందని తెలిసినా మీరు మీ పిల్లలచేత వాటిని త్రాగిస్తున్నారు. మీ బుద్ధి యెంత భయంకరమైన మాంద్యానికి లోనైందంటే అది విషమని మీకు అనిపించటము లేదు. ప్రారబ్ధకర్మ అంటే యిదే. 'అవశం ప్రకృతేర్వశాత్ ...' ప్రకృతికి వశమై చేస్తారు. దానికి యే గురువూ యేమి చెయ్యలేడు, మీ అంతట మీరు బయటపడాల్సిందే. మీకు డయాబెటిస్ వున్నది. తీపి పదార్థము తింటే చనిపోతావు అని తెల్సినా తీపితింటామంటే!

గురువులు "ఇది యుగసంధి కాలము". మీరు మీ సర్వస్వాన్ని యిచ్చేయగలిగితే జీవితము యెంతో అందముగా మారిపోతుందని చెప్తున్నా మీరు  యివ్వలేకపోతున్నారు.  ఎందుకు చెపుతున్నానంటే యిది ప్రారబ్ధమని తెలిసినప్పుడు నువ్వు ధైర్యము చేసి కొంచెము సాహసము చెయ్యగలిగితే దాన్ని దాటగలుగుతావు అని.

CONFLICT BETWEEN FORCES OF ANCIENT ORIGIN

ఎందుకింత గందరగోళమౌతోందంటే మనము రెండు యుగ సంధుల ప్రారబ్ధాన్ని మనతో పాటు తీసుకొస్తున్నాము. రామావతారంలో వున్న ప్రారబ్ధాన్ని కృష్ణుడు యెలా మోసుకుంటూ వచ్చాడో అలాగే యిదీను.

www. missionrk.com

అలాగే గత 200 సంవత్సరాల నుంచి మహాభారత కాలంలో పుట్టిన జీవాత్మలు యిప్పుడు పుడుతున్నాయి. అంటే సుమారు 1750 ఆ ప్రాంతము నుంచి మొదలైంది వియిది. అంటే కృష్ణుడి యొక్క సమకాలీకులైన ఆత్మలు మళ్ళీ యిప్పుడు పుడుతున్నాయి. ఇప్పుడు అంటే 1750 నుంచి 2250 వఱకు ఆ ఆత్మలు పుడుతూనే వుంటాయి. ఎందుకు? మహాభారత కాలంలో అప్పుడున్న సంపద, అప్పుడున్న సౌఖ్యాలు విద్యుచ్ఛక్తి కనిపెట్టాక కానీ రాలేదు. విద్యుచ్ఛక్తిని కనిపెట్టకపోతే ఆ కాలంలో పుట్టిన వాళ్ళ ప్రారబ్ధం పరిపక్వము చెందదు. మీ ప్రారబ్ధము పరిపక్వము చెందాలంటే అటువంటి కాలము మళ్ళీ రావాలి. కృష్ణుడు చనిపోయాక మళ్ళీ ఫారడే విద్యుచ్ఛక్తి కనిపెట్టాకే అస్త్రశస్త్రముల లాంటివి యిప్పుడు వుపయోగంలోకి వస్తున్నాయి. అందుచేత ఆ ఆత్మలు యీ కాలములో పుట్టవల్సిందే.

CONFLICT BETWEEN FORCES OF ANCIENT ORIGIN

పురాతన కాలంలో మీరు నాటుకున్న కర్మలు యీ కాలంలో బయటికి వస్తున్నాయి. మహాభారతయుద్ధములో ఆంధ్రప్రదేశ్ వాళ్ళు కౌరవులతో కల్సి యుద్ధము చేశారని భారతంలో స్పష్టంగా చెప్పబడి వున్నది. ఆనాడు ఆ తప్పు చేశారు. ఒకసారి తప్పు చేశాక మళ్ళీ తప్పు చెయ్యటము చాల సులభము. మీరు మంచి మార్గంలోకి వెళ్ళలేరు. అందుకని మళ్ళీ యిప్పుడు అదే తప్పు చెయ్యటానికి సంభావన వున్నది కానీ ఒప్పు చెయ్యటానికి సంభావన లేదు. అది గుర్తుంచుకుంటే తప్పు చెయ్యరు. అందుకని మీరు యే నిర్ణయము తీసికున్నా అది తప్పో అని గ్రహించుకోవాలి. ఎందుకంటే మీరు సవ్యమైన నిర్ణయము తీసుకోలేరు కనుక. ఎందుకంటే తప్పు నిర్ణయము తీసేసుకున్నారు. ప్రకృతి మళ్ళా ఆంధ్రప్రదేశ్‌కి 'ఈ కాలంలో మీరు యేమి నిర్ణయించుకుంటారు?' అనే

www. missionrk.com

అవకాశమిచ్చింది. మీ నిర్ణయము మీద ఫలితాలుండవని గుర్తుంచుకోండి. ఫలితం మాత్రము పృథ్విపై స్వర్గావతరణే. కానీ అది నీవల్ల వస్తుందా? ఇతరుల వలన వస్తుందా? అనేది మనకి ప్రకృతి యిచ్చిన చివరి అవకాశము. ఎందుకు చివరి అవకాశమని చెప్తున్నాను?

ఈ శరీరాన్ని మీరు వదిలేశాక మళ్ళీ 700 సంవత్సరాలు లేక 1200 సంవత్సరాల తరువాతే మీరు పుడతారు. అప్పటికి యుగసంధి కాలము అయిపోతుంది. అందుకని మీరు యేమి చెయ్యదలచుకున్నా యిప్పుడే చెయ్యాలి. అందుకనే యిప్పుడే పుట్టిన పాప దగ్గఱ్నుండి చనిపోవటానికి సిద్ధమై వున్నవాళ్ళు కూడా యేమి నాటుకున్నా యీ జన్మలోనే నాటుకోవాలితప్ప, ఇంకో జన్మలో మేము నాటుకుంటామండీ! అంటే అప్పుడు యివి గుర్తుండవు. మీరు మళ్ళీ యెంతవఱకు ఆగాలి? మళ్ళీ యుగసంధి వచ్చేంతవఱకు.

యుగసంధి భూమిమీద మళ్ళీ వస్తుందని నేను అనుకోవటము లేదు. కచ్చితంగా రాదు. ఎందుకంటే భూమి అప్పుడు స్వర్గంగా మారుతుంది. పృథ్విలాంటి గ్రహము యింకోటి వుత్పత్తి అవ్వాలి. దానికి యెన్ని కోట్ల సంవత్సరాలు పడుతుందో! ఉత్పత్తి అయ్యాక మళ్ళీ అక్కడ కూడా యిలాంటి పరిస్థితే రావాలి. మీకు మళ్ళీ యేదైనా అవకాశము అంటూ వస్తే అది యీ పృథ్వీగ్రహము మీద మాత్రము రాదు. ఎందుకంటే పృథ్వి స్వర్గంగా మారిపోయి వుంటుంది కనుక. మీరు స్వర్గంలో వుండగలిగే మానసిక స్థితి తెచ్చుకుంటే వుంటారు. తెచ్చుకోకపోతే వుండరు. అప్పుడు ప్రకృతి యేమి చెయ్యాలి? దానికి మీరు పెద్ద సమస్య. మళ్ళీ యింకో పృథ్వీగ్రహాన్ని సృష్టించాలి. మానవజాతి రావాలంటే భూమి వుండాలి. **కానీ భగవంతుడు నేను భూమిని సృష్టించి తప్పు చేశానేమో అని అనుకుంటున్నాడు.**

www. missionrk.com
మీకసలు యేమీ తెలియదు కనుక మహదానందంగా జీవించేస్తున్నారు. తెలిస్తే మీకు వణుకు పుట్టుకొస్తుంది. కానీ మీరు వణుకు వచ్చినట్లు నటిస్తారు. ఇవన్నీ మనము కేవలము మాట్లాడుకుంటున్నాము అంతే. వాక్కు ద్వారా వ్యభిచరిస్తున్నారు. వ్యభిచరించడమంటే చెయ్యకూడని పనులు చెయ్యటమేగా! వాక్కు ద్వారా మీరు యెలా జీవించకూడదో అలా జీవిస్తున్నారు. మాటలేమి చెప్తున్నారు? అబ్బో భూగ్రహము నాశనమైపోతే మన మెక్కడుంటాము? అయినా మాకివన్నీ యెందుకండీ? మా అమ్మాయికి పెళ్ళి కాలేదు....... భూగ్రహము మీదకి యివన్నీ తీర్చుకునేందుకు వస్తారు తప్ప ఆధ్యాత్మికతను నేర్చుకునేందుకు రారు.

కానీ యిదంతా తప్పు. ఎందుకంటే మీరున్న పరిస్థితులు మీ ప్రారబ్ధము వలన వస్తాయంతే. గురువు దగ్గఱికి వెళ్ళినంత మాత్రాన యేమి జరిగిపోదు. జరిగినట్లు మీరు భ్రమపడతారంతే. అది గురువుల అదృష్టము. అందుకని రాబోయే రోజులలో పృథ్వీగ్రహము పవిత్రంగానూ స్వర్గంగానూ మారిపోతుంది. కానీ యింతకుముందే మానవుణ్ణి నేను భరించలేకుండా వున్నానని పృథ్వీగ్రహము విష్ణుమూర్తితో మొరపెట్టు కుంది. నేను ఒకసారి మానవుణ్ణి సృష్టించి తప్పు చేశాను. ఇంక నేను మానవుణ్ణి సృష్టించను అని అనుకుంటున్నాడు భగవంతుడు.

**తానహం ద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్।**

**క్షిపామ్యజస్రమశుభానాసురీష్వేవ యోనిషు॥ (భ॥గీ॥ 16-19)**

అర్థముః- సమస్త ప్రాణులలో అంతరాత్మ స్వరూపుడనై యున్న సర్వేశ్వరుడనగు నన్ను ద్వేషించుచున్న క్రూరులను, అనాచారపరులును అగు యానరాధములను నేనెల్లప్పుడును జనన మరణ ప్రవాహ రూపమగు సంసారమునందు (అనగా ఆసురీ యోనుల యందు) పడద్రోయుచున్నాను.

www. missionrk.com

నేను వాళ్ళని రాక్షసుల యోనులెక్కడున్నాయో అక్కడికి విసిరేస్తానని చెప్పాడు కృష్ణుడు. అది చేస్తున్నాడనే దానికి పెద్ద నిదర్శన మేంటంటే శిరిడీసాయి జీవిత చరిత్రలో చెప్పిన పాము- కప్ప వుదాహరణే తీసుకోవచ్చు. శిరిడీ సాయితోపాటు ఆయన గురువు దగ్గఱున్న శిష్యులే కప్పలు, మేకలు, పాములుగా పుట్టారు. అందుకని వృత్తినే యేమి చెప్పలేదు. కృష్ణుడు చెప్పినది చేసేస్తున్నాడు. చేసేస్తున్నానని చెపుతూావున్నా వుడితే వుడతాము మాస్టరుగారు మాకెందుకీ గొడవ మమ్మల్ని నిద్రపోనివ్వండి అంటారు. యథేచ్ఛసి తథాకురు. మీరు చాలా పెద్ద అపోహలో వున్నారు. ఏంటది? గురువు మీకు శక్తి నిచ్చి మీచేత పనిచేయించుకుంటాడు అని. ఆయనకి మీరు వున్నా లేకపోయినా, పనిచేసినా చేయకపోయినా ఒకటే. వాళ్ళకి తగినట్టు మీ ఆచరణ వుంటే అనుగ్రహము లాంటిది యేదైనా మంజూరు అవుతుందితప్ప, మీ కోరికలు తీర్చుకోవటానికి గురువుల దగ్గఱికి వెళితే యేమీ యివ్వరు. కానీ మీకు యిచ్చినట్టు అనిపిస్తుంది అంతే. ఎందుకంటే గురువు దగ్గఱ వెలుతురుంది కాబట్టి. ఆ వెలుతురు వల్ల మీ కష్టాలు పోతాయి. కానీ అతను మాత్రము యెట్టి పరిస్థితులలోనూ మీ కష్టాలు పోవాలని మాత్రము కొరుకోడు. ఎందుచేతంటే మీ ప్రారబ్ధము వల్ల వచ్చిన కష్టాలు అతను తీర్చినట్లయితే యీ ప్రారబ్ధకర్మ, పునర్జన్మ సిద్ధాంతముల వల్ల కష్టములు పడట మెందుకు? గురువుల దగ్గఱకు వెళ్ళటము, ఆయన చెయ్యి యిలా త్రిప్పటంవల్ల కష్టాలు తీర్చేసుకోవటము చెయ్యవచ్చుగా. అప్పుడు అందఱు హాయిగా బ్రతకచ్చు. అది జరగని పని అని అర్థము చేసికోండి.

అందుకని యిది చివరి అవకాశమని తెల్సుకోండి. మానవులుగా జీవించదలుచుకుంటే యిది చివరి అవకాశము. ఇప్పుడు మీరు మీ పిచ్చి పిచ్చి ఆలోచనలతో అవకాశాన్ని కోల్పోయారనుకోండి మళ్ళీ జంతువులుగా

www. missionrk.com

పుడతారు. దీనికి ఒక నియమము చెప్పాడు. ఇది చాల జాగ్రత్తగా అర్థము చేసికోండి. **ఆ నియమాన్నెవరు వుపయోగించుకోగలిగితే, రాబోయే కాలాలలో వాడు కావాలి అనుకున్నది సాధించగలడు.** వాడి యిష్టము, వాడు యేది కావాలనుకుంటే అది సాధిస్తాడు. రావణాసురుడు వాళ్ళలాగా స్వార్థపరమైన కోరికలు తీర్చుకోవాలనుకుంటే అదీ జరుగుతుంది. లేదు సప్త ఋషులు వాళ్ళలాగా మా జీవితాలనే త్యాగమయ ప్రవృత్తితో జీవిస్తాము అనుకుంటే అదీ జరుగుతుంది. ఆ నియమము అనేది చాలా సరళమైనది. అది యేమిటంటే ;

The Law: By holding, man loses; by relinquishing, he gains; by seeking to grasp that which he has, it must and will inevitably disappear. Reflect on this law.

తన దగ్గఱ యేమి వున్నదో అది పోకుండా వుండాలని యెప్పుడు కాపాడుకోవాలని ప్రయత్నిస్తాడో అప్పుడు అది మాయమైపోతుంది.

by seeking to grasp that which he has

అతనికి యేమి వున్నదో అది పట్టుకోవాలని ప్రయత్నిస్తాడో అదీ పోతుంది.

it must and will inevitably disappear.

కనుక యేవిధమైన అనుమానము పెట్టుకోకండి మీరు, అది కచ్చితంగా మాయమైపోతుంది.

By holding, man loses;

పట్టుకోవటమువలన మనిషి కోల్పోతాడు.

by relinquishing, he gains;

వదిలేస్తే పొందుతాడు. అదీ నియమము. అక్కడ యేమి చెప్పబడి వున్నది అంటే పిండాండ బ్రహ్మాండ సమన్వయము చెప్పబడి వున్నది.

Nations also have seven centers as have all forms. For example Chicago is the solar plexus; New York is the throat center and Washington the head center of U.S.A.

The will energy is focused in Sanat kumara....the Ancient of Days...the Lord of Shamballa...is the embodiment of the Personality of the planetary Logos. The love force is focused through Buddha and Christ...embodiments of heart center of planetary Logos. Buddha represents the 12 petalled lotus in the head of which Christ represents the counterpart, the 12 petalled lotus of the heart center. Certain world leaders whose activity is responsible for the rapid creation of the new world represent the petals of the throat center. The *JEWS* constitute the solar-plexus of the planetary Logos. The Dark or the Materialistic Forces correspond to the energies of the sacral center of the plane.

చక్రాల సమన్వయము

ప్రకృతిలో ప్రతి రూపానికి 7 చక్రాలుంటాయి. ప్రతి దేశానికి 7 కేంద్రాలు వుంటాయి. చక్రాలపరంగా భారతదేశానికి మధుర –సహస్రారము. తిరుపతి – మూలాధారము. ప్రతి రాష్ట్రానికి 7 కేంద్రాలుంటాయి. ప్రతి శరీరానికి 7 కేంద్రాలుంటాయి. అలాగే పృథ్వీగ్రహానికి 7 కేంద్రాలుంటాయి. గ్రహాలకి 7 కేంద్రాలుంటాయి. సూర్యుడికి కూడా 7 కేంద్రాలుంటాయి. మీరు యిది కాస్త జాగ్రత్తగా అర్థము చేసికుంటే మీరు చేసే జప ధ్యాన ప్రాణాయామాలు

www. missionrk.com

అద్భుతమైనటువంటి ఫలితాల నిస్తాయి.

వ్యాయామము చేస్తే మీకు బలమొస్తుంది అని నేను మీకు చెప్పినంత మాత్రాన నేను యివాళ చేసేశాను నాకు యెంత బలమొచ్చింది అంటే? ఒక్కరోజుకే బలము రాదు. మొదటిరోజు అతిగా వ్యాయామము చేస్తే రెండో రోజు కాళ్ళు కూడా కదపలేరు. బిగుసుకుపోతాయి. అందుచేత అతిగా చెయ్యకండి. కానీ యీ నియమాన్ని మీరు అర్థము చేసికోగలిగితే యేమి జరుగుతుందని చెప్తున్నాడు. ఒక పరమాణువు వుందనుకోండి. అది చిన్న కణము. దానికీ 7 కేంద్రాలున్నాయి. దానికి పీనియల్ సెంటర్, పిట్యూటరీ సెంటర్, త్రోట్ సెంటర్, హార్ట్ సెంటర్ మొదలగు కేంద్రాలున్నాయి. మనకి మూలాధారము, స్వాధిష్ఠానము, మణిపూరకము, అనాహతము, విశుద్ధి, ఆజ్ఞా చక్రాలున్నట్లే ప్రతి యింటికి వుంటాయి. జంతువులకి వుంటాయి, చెట్లకు వుంటాయి. ప్రతి దానికి 7 కేంద్రాలున్నాయి.

ఇదంతా యిప్పుడు యెందుకు చెప్పుకొస్తున్నాడు అంటే యీ దేశానికి వున్నటువంటి 7 చక్రాలు యెక్కడున్నాయో మీకు తెలిసి, మీ చక్రాలకి ఆ దేశము యొక్క చక్రాలకి మధ్య సమన్వయము వుంటే ఆ వూళ్ళో మీరు బాగా రాణిస్తారు. అంతవఱకే నేనిప్పుడు చెప్పగలను కానీ ఆ విజ్ఞానమును నేనిప్పుడు చెప్పలేను. ఆ విజ్ఞానమునే మనము జ్యోతిషము అంటాము. కానీ జ్యోతిషములో మనము వాటిని చక్రాలు అనము. సహస్రారచక్రము అనటానికి బదులు కుజగ్రహము అంటాము. జ్యోతిషములో ఆజ్ఞాచక్రము అనము. గురుగ్రహము అంటాము. జ్యోతిషములో విశుద్ధిచక్రము అనము, శుక్రగ్రహము అంటాము. అనాహత చక్రము అనము. సూర్యుడు అంటాము. మణిపూరకచక్రమును బుధుడు అంటాము. స్వాధిష్ఠానచక్రము అనము. చంద్రగ్రహము అంటాము.

మూలాధారచక్రము అనము. శనిగ్రహము అంటాము. మూలాధారము క్రిందన రాహువు, సహస్రారము పైన కేతువు వుంటారు.

జ్యోతిష్యములో కాలసర్పయోగము అని వున్నది. కాలసర్పయోగము అంటే కాలమును గూర్చి చెప్పే విద్య. ఆ జ్యోతిష విద్య నేర్చుకోమంటే పెళ్ళయిన ముహూర్తము బాగా లేదు కనుక వీళ్ళకు పిల్లలు పుట్టటము లేదు అని యెవడో చెప్పేస్తాడు. వాడి మాట విని మీరు యింత పెద్ద తాయెత్తు కట్టేసుకుంటామంటారు. మీ అదృష్టము బావుండి ఆ తాయెత్తులోని 7 చక్రాలకి మీ శరీరంలోని 7 చక్రాలకి సంబంధము కుదిరిందనుకోండి. అప్పుడు పిల్లలు పుడతారు. కుదరకపోతే పుట్టరు. ఆ చెప్పిన వాడికి అది తెలీదు. కుదిరి పిల్లవాడు పుట్టేస్తే నా తాయెత్తు మహిమే అంటే? ఏ చక్రానికి కావలసిన పదార్థాలు యెలా వుంటాయో మీకు తెలిస్తే వాటిని వుపయోగించుకోండి. అందుకని జ్యోతిష్యశాస్త్రము నేర్చుకోమన్నాను.

హోమియో యెందుకు నేర్చుకోమన్నాను? స్థూలశరీరములో వున్నటువంటి గ్రంథులలాగే సూక్ష్మశరీరములో వున్నటువంటి చక్రాలు హోమియోపతి మందుల ద్వారా ప్రభావితమౌతాయి. అవి యెలా ప్రభావితము అవుతాయి అన్నది తెలుసుకోండి.

ఈ సమన్వయాన్ని మీరు మెల్లిమెల్లిగా అవగాహన చేసికోవడానికి ప్రయత్నము చేయండి. ఏమి సమన్వయము చేసుకోమని చెప్తున్నాను? పరమాణువులో 7 చక్రాలున్నాయి. ఖనిజాలలో 7 చక్రాలున్నాయి. వృక్షాలలో 7 చక్రాలున్నాయి. మీ శరీరంలో 7 చక్రాలున్నాయి. మీ వూరికి 7 చక్రాలుంటాయి. మీ ఊళ్ళో 7 చక్రాలు యెక్కడెక్కడుంటాయో మీరు గుర్తించవచ్చు. హోటల్స్ అవీ యెక్కడ వుంటాయో అక్కడ మణిపూరక

www. missionrk.com
చక్రముంటుంది. ఎక్కడ ఈ పాకీదొడ్లు, చెత్తాచెదారము వుంటుందో అక్కడ మూలాధారము వుంటుంది. ఎక్కడ కలెక్టరు వాళ్ళు వుంటారో అక్కడ ఆజ్ఞాచక్రము వుంటుంది. దేవాలయాలెక్కడుంటే అక్కడ సహస్రారమున్నట్లు. కళాశాలలు, అధ్యాపకులు యెక్కడ వుంటారో అది విశుద్ధి. అలా ప్రతి వూరికి చక్రాలస్థానము వుంటుంది. పల్లెటూళ్ళల్లో వుంటే అక్కడ కూడా మీరు యీ విభజనలు చేసుకోవచ్చు. అలాగే దేశానికీ వుంటాయి.

ఇలాగ యీ సమన్వయము మీకు అవగాహనకు వస్తే మీరు జీవించే విధానము మారిపోతుంది. మీరు యెక్కడ వుండాలి? ఏ ప్రాంతంలో వుండాలి? ఏ ప్రాంతంలో వుంటే కలిసి వస్తుంది? అనే ఆ జ్ఞానమునంతా యీ ఋషిపరంపర బాహ్య అభివ్యక్తీకరణ మీకు తెలియచేస్తుంది. దాన్ని సూచనప్రాయముగానే నేను చెప్పగలను. తీర్థక్షేత్రాలలో వున్న కేంద్రాల గురించి మీకు నేను యిప్పుడు చెప్పలేను. కానీ యిందులో వున్నవి మీరు కాస్త గమనించుకుంటే మీ అంతట మీరే చెప్పగలరు.

### తృప్తి – ఋణానుబంధము

ఇది నిజంగా యింత అద్భుతమైన విద్య అని మీకు తెలిస్తే మీరు కాలాన్ని వృథా చేసుకోలేరు. ఆ విద్య నేర్చుకుని, చెయ్యవల్సింది చేస్తారు. ఒక దొంగకి ఒకచోట బంగారముందని తెలిసిందనుకోండి. ఆ రాత్రి వాడు పడుకుంటాడా! పడుకుంటే వాడు దొంగ కాదన్నమాట. ఏమి చేస్తాడు వాడు. ఎలాగో అలాగా దాన్ని కాజేయాలని ప్రయత్నిస్తాడు. ఇక్కడ మేము డబ్బు వచ్చే విధానాన్ని చెపుతాము బాబూ అంటే మాకొద్దు. మాకు సులభంగా డబ్బు సంపాదించుకునే మార్గమేదైనా వున్నదా అని అడుగుతారు. గాయత్రీ మంత్రము పరశువేదిట. దానిని యిలా ముట్టుకుంటాను నేను, నా యింటి తలుపులు బంగార మైపోవాలి అన్నారనుకోండి. బంగారమైతే

www. missionrk.com

కొంపలంటుకుంటాయి. రాత్రల్లా కాపలా కాయలేక చావాలి. తలుపులు బంగారమయితే బాగానే వుంటుంది కానీ రాత్రిళ్ళు నిద్ర వుండదు. అంతేకదా! మళ్ళా ఆ ప్రమాదము మీకు బుఱ్ఱకెక్కదు. మీకు దాన్ని రక్షించుకునే ధైర్యముంటేనే ధనము మీ దగ్గఱకొస్తుంది. అది మీకు అర్థమవ్వటంలేదు.

మీ దగ్గఱ రెండు కోట్ల రూపాయిలు వున్నాయని యీ వీథిలో అందఱికి తెలిసిపోయింది అనుకోండి. పోలీసులు లేరు, కాపలాలు లేవు. మీరు పిఱికివాళ్ళని తెలుసు. రెండోరోజు ఆ రెండు కోట్లు అక్కడ వుండవు. ముందు దాన్ని కాపాడుకునే శక్తి నీకుండాలి. నాకు డబ్బు కావాలి అని యేడిస్తే వస్తుందా! రాదు. అది అన్ని విషయాలకీ వర్తిస్తుంది. పిల్లలకీ వర్తిస్తుంది, వుద్యోగానికీ వర్తిస్తుంది. ఆ విద్యను, ఆ ధనాన్ని నువ్వు రక్షించుకోలేకపోతే అది నీ దగ్గ ఱుండదు. అందుచేత యేమి చేయాలి?

BE CONTENT WITH YOUR DUTY AND IMMEDIATE SERVICE WHICH WILL LEAD YOU A STEP FURTHER UPON THE WAY TO WHICH YOU ARE ORDAINED, AND THIS WAY YOU CAN TRAVEL RAPIDLY WITH EAGER FEET OR SLOWLY AND WITH LAGGING STEPS.

నువ్వు తృప్తిగా జీవించు. మాస్టరుగారు యేదో చెప్పేస్తున్నారు. నేను యేదో చేసేయాలి అని ఉద్యోగాన్ని వదిలేసి హరిద్వార్ వెళ్ళిపోతాను లేదా యేదో ఒక గురువు ఆశ్రమానికి వెళ్ళిపోతాను లేదా అసలదంతా యెందుకు మాస్టారూ నేను మీ దగ్గఱికి వచ్చి వుండిపోతాను అని అంటారు. నువ్వు వుండిపోయి యేమి చేస్తావు, నేను యేమి చెప్తున్నానో నీకు తెలిస్తేగా? నేను చెప్పింది నువ్వు చెయ్యగలగాలిగా? నేను గురువుగారు పాటించమని చెప్పిన అతి చిన్న విషయాలు చెప్పాను మీకు. మన పరివార్ వాళ్ళు

www. missionrk.com
యెక్కడ వున్నారో వాళ్ళు అన్నిచోట్లా వంటలు పెట్టుకోకండి. ఏదో ఒకచోట అందఱు కలిసి వండుకుని తినండి అని చెప్పాను నేను. అది యెప్పటినుండి చెప్తున్నాను నేను. అది చేయలేని వాళ్ళు నా దగ్గ ఉండి యేమి చేస్తారు. మీరు నేను చెప్పింది ఆచరణ చేస్తే నా దగ్గ ఉంటే లాభంకానీ లేకపోతే యేమవుతారు? నా పనికి అడ్డు తగులుతారు.

మాస్టారూ మిమ్మల్ని మేము ప్రపంచానికి పరిచయము చేస్తాము అని కొంతమంది నా దగ్గఱికి వచ్చారు. వాళ్ళకి తెలీదు నా మనస్సేంటో! నువ్వు నన్ను యేమి పరిచయం చేస్తావు లేవయ్యా అనుకుంటాను మనసులో. నా పరిచయాన్ని నేను దాచుకోవలసి వస్తోంది కానీ నేను యెవఱ్నో చెప్పే పరిస్థితి అసలు రావటము లేదని చెప్తే వాళ్ళకి బొత్తిగా అర్థము కాదు.

నేను చెప్పింది నువ్వు చేయలేనపుడు BE CONTENT WITH YOUR DUTY నువ్వు యెక్క డున్నావో అక్కడే తృప్తిగా వుండు. గాభరాపడిపోకు, తొందరపడిపోకు. ఆధ్యాత్మికత అంత తొందరగా యేమీ అర్థమైపోదు. ఇదంతా నేను చెప్పేస్తే మీకు ఆందోళన వచ్చేసి గాభరాపడిపోతే యెలా? మీరు గాభరాపడాలనే చెప్తున్నాను కానీ వృత్తి గాభరావుంటే సఱిపోదు. దానికితగ్గ వాతావరణము కూడా వుండాలి. పరీక్ష దగ్గఱపడింది గాభరాపడిపోతున్నాను మాస్టారూ అంటే లాభంలేదు. పరీక్ష దగ్గఱపడితే యేమి చేయాలి? చదువుకోవాలి.

అందుకు నేను యిది చెప్తున్నాను తప్ప నేను మిమ్మల్ని గాభరాపడి పొమ్మని యేమీ చెప్పటము లేదు. ఏమి చదువుకోవాలో, ఎలా చదువుకోవాలో అది నేనే చెప్తా మీకు. నేను కోరుకునేది యేంటంటే యీ విషయాన్ని మీరు పదిమందికి చెప్పండి. ఇలాంటి పరిస్థితులు వచ్చేశాయి

www. missionrk.com

అని అందఱికీ చెప్తూ వుండండి తప్ప మీరు గాభరాపడిపోకండి. నేనున్నాగా మిమ్మల్ని ముందుకు తీసుకుపోవటానికి. మీరు యెక్కడికీ పరిగెట్టక్కర్లేదు. కానీ నేను చెప్పినప్పుడు మీరు చేయగలగాలి. ప్రస్తుతము యేమి చేయాలి? మీరు రోజుకి రెండు గంటలపాటు నేను చెప్పిన యుగసంధ్యారాధన చెయ్యండి. అదికూడా సామూహికంగా చేయండి తప్ప యింటి దగ్గఱ చేస్తూ దీనిగురించి మీరు మాట్లాడాల్సిన అవసరము లేదు. అది మీరు చేస్తూ వుంటే నాతోపాటు మీరు చాల సులభంగా ముందుకెళ్ళగలుగుతారు. అది అర్థమయింది కదా.

BE CONTENT WITH YOUR DUTY AND IMMEDIATE SERVICE WHICH WILL LEAD YOU A STEP FURTHER UPON THE WAY TO WHICH YOU ARE ORDAINED, AND THIS WAY YOU CAN TRAVEL RAPIDLY WITH EAGER FEET OR SLOWLY AND WITH LAGGING STEPS.

తమాషా యేమిటంటే బయట యెవడైనా శత్రువు వుంటే నువ్వు వాడ్ని కొట్టేయ్ అనవచ్చు. నీ లోపలే శత్రువులు వున్నప్పుడు నిన్ను నువ్వు చంపుకోలేవు. నిన్ను చంపుకుంటే యేమి లాభము? అందుచేత నువ్వు చేయవలసిన యుద్ధ మేదంటే అంతర్యుద్ధవము. అందుకే లలితా సహస్రనామంలో యేమి చెప్తాడంటే అంతర్ముఖ సమారాధ్యా, బహిర్ముఖ సుదుర్లభా. బయట యేమి చేయక్కర్లేదు నువ్వు. అందుచేత గాభరాపడిపోయి నన్నేమి చేయమంటారు మాస్టారూ? అనకండి. కంగారుపడిపోకుండా యీ చిన్న విషయాన్ని అర్థము చేసికోండి. యుగసంధికాలంలో పుట్టిన మీరు మీ యిష్టానుసారము పుట్టలేదు. ఇది మీరు విశ్వసించాలి. అందుకు మీకు ముందు విశ్వాసము కావాలి. సహనము కావాలి అన్నాడు శిర్డీసాయి. మొట్టమొదట మీరు గుర్తుంచుకోవలసింది మీరు యే వయసులో వున్నా

www. missionrk.com

యెలాంటి పరిస్థితులలో వున్నా వాటిని మీ ఆత్మే ఎన్నుకున్నది. ఆత్మ అని యెందుకు అంటున్నాను. జీవాత్మకి సర్వజ్ఞత్వ మున్నది, సర్వవ్యాపకత్వ మున్నది, సర్వసమర్థత వున్నది. అది యెన్నుకుంది ఫలానా పేరు గల నువ్వు ఫలానా వూళ్ళో ఫలానా వాడికి ఫలానా ఫలానా బంధుత్వము కలిగిన వాళ్ళకి పుట్టాలి అని. దానికి యెప్పుడో మహాభారతకాలము నాడే తెలుసు. ఏమని తెలుసు?

2000 నాటికి యిలాంటి పరిస్థితులు వస్తాయి. ఆ పరిస్థితులలో నాకున్నటువంటి స్థూల, సూక్ష్మ, కారణ శరీరాల ప్రారబ్ధాల వల్ల నేనక్కడ పుట్టాలి అని. అందుచేత నువ్వు ఆ స్థలాన్ని వదిలావనుకో ఆత్మద్రోహము చేసుకున్నట్టే. ఇది మొదటి విషయము. BE CONTENT తృప్తి. బాబా దాన్నే సబూరీ అన్నాడు. సబూరీ అన్నా తృప్తి అన్నా ఒకటే. ఓర్పు అన్నా తృప్తి అన్నా ఒకటే కదా! ఓర్పు అనేది నెగెటివ్‌గా చెప్పాము తృప్తి అన్నది పాజిటివ్‌గా చెప్పాము. నువ్వు ఉన్న చోట తృప్తిగా ఉండు.

AND IMMEDIATE SERVICE నువ్వు వున్నచోటే వుండి గురువులిచ్చిన ప్రణాళికకి అనుగుణ్యంగా యేదో ఒక సేవ చేయగలవు. ఇది కూడా చాల జాగ్రత్తగా అర్థము చేసికోండి మీ మనస్సులో. మీకు ఆచరణకి సంబంధించిన విషయాలు యిప్పుడు నేను చెప్పాను. నేను చెప్పినవంతా విని యేమిటో మాస్టరుగారు శరీరానికి యేడు చక్రాలుంటాయంటారు. అదంటారు, యిదంటారు అని ఖంగారుపడకండి. ఇది నేర్చుకోవాల్సిందే. అందుకే జీవాత్మ–దాని పరికరాలు పుస్తకము ముందు అందచేసింది. దాన్ని బాగా చదవండి. ఎందుచేతంటే ఆ జ్ఞానము లేకుండా మీకివంతా రావు. కానీ మీరు తక్షణమే చేయవలసింది యేమిటి అంటే మీరు యెక్కడ వున్నారో అక్కడే వుండి గురువులకి సహాయము చేయగలిగే పని యేదో ఒకటి చేయటము. లేకపోతే మీరు అక్కడ వుండరు.

www. missionrk.com

మీ పిల్లవాడికో, మీ ఆయనకో, మీ అత్తకో యేదో ఋణాను బంధము వున్నది తీర్చుకోవటానికి, ఆ ఋణానుబంధము తీర్చుకోకపోతే గురువుల ప్రణాళికకి వుపయోగపడరు. ఆ ఋణానుబంధము మీరు యెప్పుడు తొందరగా తీర్చుకోగలరు అంటే భౌతిక జగత్తులో క్రొత్త కోరికలు పెంచుకోకుండా వుంటే. ఇక అక్కడితో తృప్తి పడండి, చాలు అనుకోండి. జిల్లా కలెక్టర్ స్థాయిలో వున్నటువంటి కొంతమంది వ్యక్తులు పదవీ విరమణ చేసినవాళ్ళు నా దగ్గఱికి వస్తారు. మాకు యింకా ప్రభుత్వంతో సంబంధా లున్నాయండి. మీరు ఆశ్రమాలు అవీ పెడుతూ వుంటారు కదా, మీకు కావలసినంత డబ్బు యిప్పిస్తాము, వృద్ధాశ్రమము పెట్టండి. కానీ ఓ షరతు, మీరు మా అమ్మని మీ ఆశ్రమములో చేర్పించుకోండి అంటారు. అప్పుడు నేను చెప్పాను. నేను చెప్పింది మీకు యేమీ అర్థము కాలేదు. నీకు ఆ ఋణానుబంధము తీరితే తప్ప నువ్వు యే ఆధ్యాత్మికసంస్థలో పనిచేస్తున్నావో ఆ ఆధ్యాత్మిక సంస్థలో నువ్వు ఎదగలేవు. నువ్వు మీ వారిని వృద్ధాశ్రమములో చేర్పించి యేమి చేస్తున్నావు అంటే నీ ఋణానుబంధాన్ని దాటివేస్తున్నావు. దాన్ని తీర్చుకోలేదు నువ్వు. మీకు అననుకూలమైన పరిస్థితులు యెందుకున్నాయంటే ఋణానుబంధము పోగొట్టుకోవటానికి. ఉద్యోగాలు దొరకటము లేదు, పిల్లలకి పెళ్ళిళ్ళు కావటము లేదు. ఇదంతా యెప్పుడు బాధలనిపిస్తాయి? అవి నీవు బంధాలు అని అనుకున్నప్పుడు. యుగసంధి కాలములో భగవంతుని కార్యక్రమాలకి నేను పుట్టి యిక్కడ యేదో ఋణాన్ని తీర్చేసుకుంటున్నాను అన్నది తెలుసుకోండి. ఆ పరిస్థితులలోనే తృప్తిగా జీవించండి. పారిపోదాము, వదిలేద్దాము అని అనుకోకండి.

సేవతో గురువులని మెప్పించు

AND IMMEDIATE SERVICE – దాని తరువాత మీరు యెక్కడ వున్నారో అక్కడ తల్లిగా, తండ్రిగా, భర్తగా యిలా రకరకాల సంబంధాలకి తగినట్లుగా

www. missionrk.com

నువ్వు సేవ చెయ్యి. ఎలా చేయాలో అలా చెయ్యి. దానికి రామాయణము, మహాభారతము అవీ చదవాలి మీరు. రాముడు యెలా జీవించాడు, సీత యెలా జీవించింది, అన్నదమ్ములు యెలా వుండాలి, యెలా వుండకూడదు, రావణాసురుడు, విభీషణుడు లాంటివారు వున్నప్పుడు మీరు యెలా వుండాలి. వాళ్ళంతా వున్నచోటే వున్నారుగా! విభీషణుడు రాముడు వచ్చేంతవఅకు లంకనొదిలి రాలేదుగా. పైగా తనున్న చోట యెలా వున్నాడు? ఎక్కడా యెదురు తిరగలేదు. తనకి నచ్చిన మంచి సలహా చెప్పేవాడు, లేకపోతే తన పని తను చేసుకునేవాడు. మీరూ అలానే జీవించండి. వాలి-సుగ్రీవులు. వాళ్ళలో సుగ్రీవుడు రాముడి పార్టీలోకి వచ్చేశాడు. అత్యంత శక్తివంతుడైన వాలి రాముడిని యేమీ చేయలేకపోయాడు. అది అర్థము చేసుకోవాలి మీరు. ఏ సేవ చేయాలి అని ఆలోచిస్తారు? మీ దృష్టిలో గురువులకి సేవ చేస్తేనే సేవ అని. **ఎవటికి సేవ చేసినా వాడి లోపల గురువున్నాడు అనే భావంతో మీరు సేవ చేస్తే మీ సేవ అద్భుతంగా వుంటుంది.** ఆ దృష్టికోణం గురించి నేర్చుకోవటానికే యీ కుటుంబా వ్యవస్థలవీ పెట్టారు.

WHICH WILL LEAD YOU A STEP FURTHER UPON THE WAY TO WHICH YOU ARE ORDAINED.

నువ్వు నీ బాధ్యతలు సరిగా చేసుకోగలగాలి. ఆధ్యాత్మిక జగత్తులో చాలా తీవ్రంగా కృషి చేస్తున్నటువంటి వ్యక్తి ఒకరు నాకు తెలుసు. ఆయన కాశీలో వుండేవాడు. ఆయన గురువుగారి పనులను చాలా తీవ్రంగా చేసేవాడు. అసలు శ్రీరామశర్మ ఆచార్యానే ఆయనలో దూరిపోయాడా అనిపించేది. ఒకసారి వాళ్ళ వదిన గర్భవతి అని తెలిసింది. అంతే యీ గురువుగారి కార్యక్రమాలు, యజ్ఞాలు చేయించటము, ప్రచారకార్యక్రమాలు అన్నీ ఆపేశాడు. అంటే దాదాపు కాశీ గాయత్రీపరివార్ వాళ్ళకి చేయి

www. missionrk.com

విరిగినట్లయింది. ఎందుకు ఆపేశావని అడిగితే అతను యేమన్నాడు? మా వదినకి బిడ్డ పుట్టేంతవఱకూ నేను ఆమె సేవే చేసుకుంటాను అన్నాడు. ఎందుచేతంటే వాళ్ళింట్లో అన్న, తమ్ముడు, వదిన తప్ప యెవఱూ లేరు. అన్న బయటికి వెళ్ళిపోతాడు క్యాంపుల వుద్యోగంకాబట్టి. అందుచేత నేను వదిన దగ్గఱే వుండాలి అన్నాడు. సరే పిల్లాడు పుట్టాడు. మఱి పిల్లవాడు పుట్టాడు కదా వస్తావా అని నేను, ఇంకొంతమంది స్నేహితులము వెళ్ళి అడిగాము. అప్పుడే యెక్కడ యీ పిల్లవాడ్ని పోషించాలి కదా! ఆవిడ ఒక్కత్తీ చేసుకోలేదు అన్నాడు. అందుచేత పిల్లవాడికి మాటలు వచ్చేంత వఱకూ కూడా అతను బయటికి రాలేదు. వదినకి సేవ చేస్తూనే వున్నాడు.

తరువాత నేనూ, అతనూ, యింకొంతమంది స్నేహితులము హరిద్వార్ వెళ్ళాము. అక్కడ గురువుగారు అతనిని లేపి నించోబెట్టి 'ఇతను నాకు నిజమైన శిష్యుడు' అన్నారు. భావము అర్థమైందా? అందుచేత నువ్వు చేయవలసిన సేవ చెయ్యి. ఇంతా చేసిన తరువాత వాళ్ళ వదిన అతడిని యింట్లోంచి గెంటేసింది. అప్పుడు మళ్ళీ పరివార్ పన్లు చెయ్యటము మొదలెట్టాడు. ఇన్నాళ్ళూ ఆవిడకి అతని అవసర మున్నది. ఇంక యిప్పుడు ఆవిడకి అతని అవసరము లేదు. పరిస్థితులు మారాయి. అప్పుడు నేను అంత సేవ చేస్తే మా వదినకి కృతజ్ఞతలేదు అని అతను అనలేదు. అప్పుడు గురువుల పని చేయటానికి స్వేచ్ఛ లభించింది. ఆ పనులనే చేయటము మొదలెట్టాడు.

ఏంటంటే తక్షణం నువ్వు చేయవలసిన పని గురువుల పని కాదు. నీ కుటుంబావసరాలు అవీ చూసుకోవటం. ఆఫీసు పనిచేసుకో, పిల్లవాడి పనిచేసుకో. అవి లేనప్పుడు గురువుల పని చేసుకో. మీకు యిష్టముంటే వంటింట్లో పని చేసుకుంటూ కూడా స్వాతి సీరియల్స్ అవీ చదవటము లేదా! వాటి బదులు గురువుగారి పుస్తకాలు అవీ చదువుకోగలిగితే దీని

www. missionrk.com

మీద శ్రద్ధ వున్నట్లు. అలా మెల్లిగా ఒకదాని తరువాత ఒకటిగా మీరు ముందుకు వెళతారు.

AND THIS WAY YOU CAN TRAVEL RAPIDLY WITH EAGER FEET OR SLOWLY AND WITH LAGGING STEPS.

మీరు మెల్లిగా యెదగాలన్నా, తొందరగా యెదగాలన్నా మీకు యిది తప్ప యింకో మార్గము లేదు. కుటుంబములో బాధ్యతలు చూసుకుంటూనే గురువుల పని చేయాలి. పని చేయనంటే కుదరదు. బాధ్యత అంటే మీ యిష్టాఇష్టాలు కాదు అక్కడ చూడాల్సింది. ఉచితమేమిటి, అనుచితమేమిటి అని. అది నిర్ణయించుకోలేకపోతే గురువులని అడగాలి. గురువుల యొక్క పుస్తకాలలో ముఖ్యముగా రామాయణ, మహాభారతాలలో, భగవద్గీతలో మీకు వచ్చే ప్రతి అనుమానానికి లేక సమస్యకి జవాబు వున్నది.

ప్రపంచంలో నాలుగు రకాలైన సమూహాలున్నాయి. మీరు వాటిగురించి విని గందరగోళపడకుండా జ్వాలాకూల్ వివరంగా చెప్పాడు. ఈనాడు యుగసంధికాలంలో జరుగుతోన్న పని నాలుగు రకాలుగా జరుగుతోంది.

గాయత్రి జపాన్ని గురువుల ప్రణాళిక కోసము చెయ్యండి!

1. The intellectual center, Humanity, receptive, ready and expectant.

ప్రజ్ఞాకేంద్రము అంటే యీ విషయమ్మీద అవగాహన వున్నటువంటి కేంద్రము. మనలో చాలామందికి యుగము మారబోతోంది అనే అవగాహనుంది. ఏమి చేయాలో తెలియకపోయినా పృథ్విపై స్వర్గావతరణ, మానవునిలో దేవత్వ అవతరణ అనే మాటలు తరచూ వినిపిస్తూ వున్నాయి. అది విని నమ్మేవాళ్ళు ఒక సమూహముత.

www. missionrk.com

2. The Spiritual center, the Hierarchy, positive, deliberate and munificent-ready and waiting to bestow that which is desired, reached and claimed.

ఆధ్యాత్మిక కేంద్రము. ఆ ఆధ్యాత్మిక కేంద్రము గురించే మనము మాట్లాడుకుంటున్నాము. అది గురుసత్తా, ఋషికూటమి(హైరార్కీ)వున్న ప్రదేశము. గురుసత్తా యిప్పుడు చాలా సక్రియంగా వున్నది. ఇది మనకు అవగాహనలో వున్నది.

3. The New Group of World Servers. They are the more advanced members of the human family, sensitive to hierarchical inspiration and to human need and to spiritual unfoldment as a determining factor in world affairs.

ఆ ఆధ్యాత్మిక కేంద్రములో చెప్పబడిన పనులను చేయటానికే గురువుగారు యుగనిర్మాణయోజన అనే సంస్థను పెట్టారు. రెడ్‌క్రాస్, జె.ఆర్.సి.... ఇలా రకరకాలైన సంస్థలు సేవాభావంతో పనిచేస్తున్నాయి. వాళ్ళుకూడా ఋషుల ప్రణాళికనే చేస్తున్నారు. మంచి పనే చేస్తున్నారు. అయితే వాళ్ళకి విశ్వప్రణాళిక తెలియదు.

4. Small Groups which correspond to the illumined minds of the individuals-intuitional and acting as a cohesive element and a fusing factor between humanity and the Hierarchy. They are gathered out of NGWS.

ఇదంతా కాకుండా యిటు ఆధ్యాత్మిక కేంద్రమైన గురువులకు, యీ మంచి పని చేస్తోన్న వాళ్ళకి మధ్యన వారధిగా పనిచేస్తోన్న ఒక

www. missionrk.com
సమూహము వున్నది. ఇప్పుడు మనలాంటి వాళ్ళము దానికి తయారవుతున్నాము. మనకి యిటు గురువులున్నారని తెలుసు కానీ గురువులతో పరిచయము లేదు. అటు మంచి పనులు చేస్తోన్న వాళ్ళు తెలుసు కానీ వాళ్ళతో కలవటము లేదు. రోటరీ క్లబ్‌లో లేము, లయన్స్ క్లబ్‌లో లేము. అంటే మనము యెక్కడున్నాము? ఈ రెండింటికి మధ్యన వున్నాము. మంచి పనులు చేస్తోన్న వాళ్ళకి గురువుల గురించి తెలియదు. ఈ మంచి పనులు చేస్తున్న వాళ్ళకి గురువుల అవసరము లేదు.

అందుచేత మనము యీ రెండింటికి మధ్యన వారధిగా పని చేయగలమా! మంచి పని చేస్తోన్నవాళ్ళకి మీరు మంచి పని చేస్తున్నారు సరే. ఇంతకంటే యింకా గొప్ప మంచిపని వున్నది, కంటి శస్త్రచికిత్స చేయించటము, మంచినీళ్ళు పదిమందికి యివ్వటము....... ఇవేకాక యీ కాలములో యింకా మంచి పనులు చేయవచ్చు. అది యేమిటి అంటే మనిషిలో పేరుకుపోయిన స్వార్థము వలన. నేను నా వాళ్ళు తప్ప మిగతావాళ్ళు గంగలో దిగినా పట్వాలేదు అనే వాళ్ళున్నారు. వాళ్ళకి గురువుల గురించి వాళ్ళ ప్రణాళిక గురించి చెప్పాలి. నా నెత్తి మీదికి సమస్య వస్తే తప్ప పృథ్వీగ్రహానికి వస్తే నాకేమిటిట? అని అంటున్నారు వాళ్ళు. కానీ మనకి అలా లేదు. లేకపోతే యిక్కడ కూర్చుని యిన్ని రకాలుగా యీ విషయాలను చర్చించుకోము. మనము యీ నాలుగో సమూహానికి చెందుతాము. అంటే గురువులకి, మంచి పనిచేసే మనుష్యులకి మధ్య వారధిగా పనిచేస్తాము.

THE NEW ORDER WILL BE BROUGHT INTO EXPRESSION BY THE PLAY OF SPIRITUAL ENERGY UPON THE FORCES IN THE THREE WORLDS, AND THIS WILL BE THE TASK OF THE GROUPS WHEN ORGANISED AND FUNCTIONING CORRECTLY.

www. missionrk.com

రాబోయే క్రొత్త ప్రపంచములో 10 సమూహాలు వుంటాయి. ఈ పది యేమి చెయ్యాలి? ఆధ్యాత్మిక శక్తి మూడు లోకాలలో యెలా పనిచేస్తున్నదో అర్థము చేసికుని దానికి తగిన స్థాయికి యీ సమూహాలు యెదగాలి. దానికి వుపయోగపడే శక్తిని గాయిత్రీమంత్రము అంటాము. అందుకని మీరు 45 నిమిషాలపాటు చేసే ప్రత్యేక గాయత్రీమంత్రము యీ వుద్దేశ్యముతో చేస్తున్నారు. ఓం భూర్భువఃస్వఃలో – భూర్– స్థూల జగత్తు, భువః– సూక్ష్మ జగత్తు, స్వః–కారణ జగత్తు, యీ మూడు జగత్తులలో కూడా ఆ సూర్యుని యొక్క శక్తిని ధారణ చేసుకుని దానికి అనుగుణ్యముగా నేను జీవిస్తున్నాను అనే భావనతో మీరు గాయత్రీ చేసుకుంటే ఆ 45 నిమిషాలపాటు మీరు గురువుల యొక్క పని చేస్తున్నట్లే.

అందుచేత మీరు నేనేమి చేయలేకపోతున్నాను అని బాధపడక్కర్లేదు. అందుకనే ఆ రెండు గంటల సాధన యెవరు చేస్తున్నారో వారు చాలా పని చేస్తున్నట్లే. ఆ రెండు గంటలు మీరు రాలేకపోతే, మీ యింటి దగ్గఱ యెవరికైనా రావాలనుండి పనివల్ల రాలేకపోతే వారి పనిని మీరు చేసి వాళ్ళని యిక్కడ సామూహికంగా జపము చేయటానికి పంపించారనుకోండి, ఈ జపము చేసేవాళ్ళ కంటే మీరు గొప్పవాళ్ళు. ఆ వాతావరణము కల్పించగలగాలి.

ఇప్పుడు మీ యింటి చుట్టుప్రక్కలున్న కొంతమంది తల్లులకి రావాలనుంది. మీరు వాళ్ళ పిల్లల్ని రెండు గంటల పాటు నేను చూసుకుంటాను మీరు వెళ్ళిరండి అన్నారనుకోండి. అది యింకా పెద్ద సేవ. వాళ్ళకి సాధన చేయటానికి అనుకూల పరిస్థితిని కల్పించారన్నమాట. అలా మీరు యేమిత చెయ్యాలి? అని ఆలోచించుకోవాలి. మీరైనా చెయ్యండి. లేదా చేసేవాళ్ళకి సాయపడండి. జటాయువు కంటే సంపాతికి యెక్కువ పేరు. సంపాతి యేమి చేసింది? సీత జాడ చెప్పింది. సీత జాడ సంపాతి

www. missionrk.com

చెప్పివుండకపోతే హనుమంతుడూ యేమీ చెయ్యలేడు. రాముడూ యేమీచెయ్యలేడు. అలా మీకు చేతనైన సహాయము యితరులకి చెయ్యండి. అదే సమయములో మీరు మనస్సులో గాయత్రీమంత్రము చేసుకోవాలి. గాయత్రీ మంత్రము తప్ప మీరు యింక యే మంత్రము చేసినా వ్యర్థమే. ఈ ఒక్క నామమే మీకు వుపయోగపడుతుంది. అదే గురుమంత్రము. ఈ గాయత్రీ మంత్రము చేసుకోమని అందరికి చెప్పినవాళ్ళు గురువులకి కచ్చితంగా వుపయోగపడతారు.

అందుచేత శ్రీరామకృష్ణపరమహంసకి రాబోయే రోజులలో చాలా విచిత్రమైన గొప్పతనము వస్తుంది. ఎందుచేత? ఆయనే యీ మాట చెప్పారు. ఏమని? ఈ జన్మలో నేను గాయత్రీమంత్రము గురించి చెప్పలేకపోయాను. నేను యీ గాయత్రీమంత్రము ప్రచారము చెయ్యటానికే మఱుజన్మలో పనిచేస్తానని స్పష్టంగా చెప్పాడు. శ్రీరామశర్మ ఆచార్య గురుదేవులుగా ఆ పనిమీదే వచ్చారు. అదే చేశారు.

THE NEW ORDER WILL BE BROUGHT INTO EXPRESSION BY THE PLAY OF SPIRITUAL ENERGY UPON THE FORCES IN THE THREE WORLDS, AND THIS WILL BE THE TASK OF THE GROUPS WHEN ORGANISED AND FUNCTIONING CORRECTLY.

అందుచేత యీ గాయత్రీ మంత్ర జపము మీరు ఆపకుండా చేస్తూ వుంటే మూడు లోకాలలో వున్న మీ అందరి స్థూల, సూక్ష్మ, కారణ శరీరాలు వ్యవస్థీకృతమౌతాయి. అందుకని మీరేమి చేసినా చెయ్యకపోయినా యీ రెండు గంటల సాధనలో అనగా 15 నిమిషాలు ఆసనాలు, 15 నిమిషాలు ప్రాణాయామము, 45 నిమిషాలు గాయత్రీ జపము, 15 నిమిషాలు ఓంకార ధ్యానము, 30 నిమిషాలు స్వాధ్యాయము చేయాలి. మీరు యిది గురువుల

కోసము చెయ్యాలిగాలిగానీ  నేను యిది చేశాను నాకేమైంది అని అడగకూడదు. ఆ మానసిక స్థితి మీకు వుంటే చాలు. తరువాత యింట్లో మీరేమి చేసినా అభ్యంతరము లేదు. గాయత్రీ మంత్రము జపము చేసిన తరువాత 15 నిమిషాలు ధ్యానంలో మీరేమి చేసుకోవాలంటే నేను చేసిన యీ మంత్రజపము గురువులకి వుపయోగపడుగాక! అని అనుకోండి. అదే వెళ్ళిపోతుంది. నీరుపోసి పల్లంవైపు వెళ్ళాలని అనుకోనక్కర్లేదు. నీరు యెటు వెళితే అదే పల్లము. అందుచేత మీరు కళ్ళు మూసుకుని ఓంకారము చేశారంటే గురువులందరికి గురువైన ఓంకారమును వుచ్చరిస్తున్నారు. అప్పుడు నేను చెయ్యగలిగింది చేశాను. నువ్వు నన్ను వుపయోగించుకో అని చెప్పటమే. ఆయన యెలా వుపయోగించుకుంటాడన్నది మీకనవసరము. తరువాత స్వాధ్యాయము చేసుకుంటారు. మీరు చేస్తున్న వాటిమీద మీకు అవగాహన కావాలి. అందుకు స్వాధ్యాయము అవసరము. లేకపోతే ఇంత పెద్ద కోరిక కూడా మీకు పనికిరాకుండా పోతుంది. కానీ గురువులకి పనికొస్తుంది. అది వేటే విషయము. తరువాత స్వస్తి చెప్పుకోండి.

# 8. హిమాలయాలలోని శక్తిధారలు

మన మస్తిష్కంలో రకరకాలైన సర్క్యూట్స్ వున్నాయి. కంటికి సంబంధించిన కేంద్రము, ముక్కుకి సంబంధించిన కేంద్రము అంటే యిటు కర్మేంద్రియాలకి అటు జ్ఞానేంద్రియాలకి సంబంధించిన కేంద్రాలు రెండూ వున్నాయి. ఇవి రెండూ మస్తిష్కము ద్వారానే క్రియాన్వితమౌతాయి. ఇంతవఱకు శాస్త్రవేత్తలకి సరిగ్గానే అర్థమైంది.  శరీరంలో సర్క్యూట్స్ వుంటాయి.  ఒకొక్కటీ ఒకొక్కలాగ పనిచేస్తూంటాయి. ఆ విద్యుత్ ప్రవహించే సర్క్యూట్ మారితే చూసే విధానము మారిపోతుంది.  ముక్కు ద్వారా వాసన చూస్తాము.  కానీ ముక్కు ద్వారా

www. missionrk.com

వెళ్ళే ఆ కేంద్రము యొక్క వోల్టేజ్ మారిపోయిందనుకోండి ముక్కు ద్వారా చదవవచ్చు. చూడవచ్చు. అంటే వాళ్ళ కాంతి ముక్కు ద్వారా ప్రతిస్పందిస్తుంది. అలా జరిగిన సంఘటనలున్నాయి.

చాలామంది మనుష్యులలో ఆ సర్క్యూట్ భంగమౌతోంది. దాన్నే గురువులు (AICS) అంటే –యాంటీ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ సింగ్రోమ్ అన్నారు. ఈ క్రొత్త రోగాలన్నీ యెందుకొస్తున్నాయంటే హిమాలయాలలో నందనవనమని ఒక స్థల మున్నది. అలాగే 'ది వాలీ ఆఫ్ ఫ్లవర్స్' అని యింకోటికూడా వున్నది. ఇవి రెండూ ప్రక్కప్రక్క స్థలాలే కానీ యివి రెండూ శక్తిధారలకి విభిన్నమైన స్థలాలు. ప్రక్కపక్కనే వుంటాయి. అక్కడనుంచి కేవలం రెండుసార్లే శక్తిధారలు భూమిమీద పడ్డాయి. రామాయణ కాలంలో రావణ సంహారము జరుగుతున్నప్పుడు ఒకసారి పడ్డాయి. శ్రీకృష్ణుడి కాలంలో రాజసూయ యజ్ఞము జరుగుతున్నప్పుడు యింకోసారి పడ్డాయి. దుర్యోధనుడు ఆ శక్తిధారలకి తట్టుకోలేకపోయాడు. అందుకే మహాభారత యుద్ధవము జరిగింది.

ఇప్పుడు 1934లో ఆ విశేషమైన శక్తి నియంత్రితంగా పంపబడుతోంది. దానికి స్పందించగలిగేవాళ్ళు తిన్నగా స్పందిస్తే వాళ్ళ ఫ్యూజులు యెగిరిపోతాయి. అందుకని యీ గురుపరంపర వుందే – ఆపరంపరకి చెందిన అరవిందో, సత్యసాయి...... వాళ్ళు స్టెప్‌డౌన్ ట్రాన్స్‌ఫార్మర్స్ లాగ మానవ జాతికి విడుదలౌతున్న ఆ విశేషమైన శక్తిధారలని నియంత్రించి అందిస్తున్నారు. అవధూతలు కూడా దానికి చెందినవారే. వాళ్ళు మానవజాతికి ఒక విశేషమైన ప్రయోగాన్ని అందించారు. ఆ ప్రయోగాన్ని ఆచరించబోతున్నాను. అది క్రొత్తదేమి కాదు.

ఆ విశేషమైన శక్తిధారకి మీరు సరిగ్గా స్పందించాలి. ఆ స్పందనలో

www. missionrk.com
స్పష్టత లేనప్పుడు కొందటికి వున్న దివ్యమైన దైవీ తరంగాలు పెరగవచ్చు. కొందటికి వున్న తరంగాలు తగ్గిపోవచ్చు. రెండూ జరగవచ్చు. ఆ వుదాహరణ మనకి కనిపిస్తూనే వున్నది. ఈ శక్తిధారలని కనుక మనము సవ్యంగా ప్రపంచానికి అందచేయగలిగితే అంతకంటే మహోపకారము వుండదు. విద్యుచ్ఛక్తిని అందిస్తే ప్రపంచానికి యెంత లాభమైంది? అలాగే యీ శక్తిధారలని కనుక మనము సవ్యంగా ప్రపంచానికి అందచేయగలిగితే అదే చాలా గొప్ప సేవ. హిమాలయాల నుండి ప్రవహిస్తున్న ఆ శక్తిధారకి థియోసఫీవాళ్ళు 'శంబళ' అనే పేరు పెట్టారు. సాయి దానికి అసలు పేరు పెట్టకుండా– అల్లామాలిక్ అని అన్నాడు. వెంకయ్యస్వామి దానికి పేరు పెట్టకుండా సులభంగా–పైవాడు ఒప్పుకోడయ్యా– అని అన్నాడు. ఆ క్రొత్త శక్తికి ఒక పేరు యివ్వలేదు. మనము దానిని సంకల్పశక్తి అంటున్నాము.

### వైద్యాలయము – విద్యాలయము – దేవాలయము

ప్రకృతిలో జీవితాన్ని అధ్యయనము చేసే మూడు కేంద్రాలున్నాయి.

**1. వైద్యాలయము :–** భౌతిక శరీరంపై పరిపూర్ణమైన అవగాహన నిస్తుంది. ఉదా॥ గుండెని తీసి యింకో గుండె పెట్టటము, మూత్రపిండాలు మార్చడము యివన్నీ స్థూలశరీరానికి సంబంధించివే. అందుకని వైద్యాలయ మెక్కడ వఱకు వచ్చిందంటే మానవజాతి యొక్క స్థూలశరీరమ్మీద దానికి పరిపూర్ణమైన అవగాహన వచ్చింది. స్థూలశరీరంలో నేటి వైజ్ఞానికులకి తెలియని విషయము యేమీ లేదు. అయినా వారికి తెలియని ఒక వ్యవస్థ వున్నది. దాన్నే ఎండోక్రైన్ వ్యవస్థ అంటారు. దానిపై వారికి కొంత అవగాహన వున్నది. దానిలో స్రావాలుంటాయని తెలుసుకానీ, అసలు ఆ స్రావాలు యెందుకుంటాయి? వాటిని మనము మార్చగలమా? లేమా? అనే విషయాలు తెలీవు. అయితే వైద్యాలయాలకి స్థూల శరీరం మీద ఒక

www. missionrk.com
స్పష్టమైన అవగాహన వున్నది.

**2. విద్యాలయాలుః–** ఈనాడు మానవజాతి దృష్టి యీ విద్యాలయాల మీద కేంద్రీకృతమై వున్నది. తల్లిదండ్రులైన మీరు దాన్ని యెంత బాగా అవగాహన చేసుకున్నారంటే, ఆ చదువు లేకపోతే యింక భవిష్యత్తే లేదు అని పిల్లలకి చెపుతున్నారు. దానితో వాళ్ళు ఆ పరీక్షల్లో వుత్తీర్ణులు కాకపోతే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. తప్పు మీది. మీరలా స్పందిస్తున్నారు. ఏంటిరా యీ బోడి చదువులు అని అనలేకపోతున్నారు. అది మీరు అర్థము చేసికోండి. వాళ్ళ మానసిక స్థితిని నాశనము చేస్తున్నారు. నా దృష్టిలో మీరు రాక్షసులే. ప్రహ్లాదుడిని అతని తండ్రి యెలా హింసించాడో మీరు మీ పిల్లలని అలా హింసిస్తున్నారు. మీరు హిరణ్యాక్ష హిరణ్యకశిపులే!!

ఆ శక్తిధారలకి మీరు స్పందించటంవలన అలా జరుగుతోంది. 'అవశం ప్రకృతేర్వశాత్' – ప్రకృతికి వశమై చేస్తున్నారు. ఈ చదువు యెందుకంటే డబ్బు కోసము. బాగా డబ్బు వస్తుందని. అంటే విద్యాలయాలు పేరుకి విద్యాలయాలే కానీ వాటిని మీరు వుపయోగించుకునేది యెందుకంటే డబ్బు సంపాదనకి. ఏ వృత్తిలో మీరు యెక్కువ ధనము సంపాదించుకోగలరో ఆ చదువు మాత్రమే చదువుతున్నారు. మీరు జ్ఞానంకోసంమాత్రం చదవటము లేదు. కానీ మీకు యీ విద్యాలయాలున్నది జ్ఞాన మివ్వడము కోసమే అనేది అర్థమవ్వటంలేదు. ఆ జ్ఞానమును మీరు యెలా వుపయోగించుకుంటారనేది వేఱే విషయము.

విద్యాలయాలన్నీ సూక్ష్మశరీరానికి సంబంధించినవి. ఆ విద్యను బోధించాలి. సూక్ష్మశరీరం గురించి యీనాటి విద్య మాట్లాడటము లేదు. అది విద్యలో వున్న చాలా పెద్ద లోటు. మనస్సును యెలా వుపయోగించుకోవాలనే విషయము మాట్లాడటంలేదు. ప్రజ్ఞని యెలా

www. missionrk.com
వుపయోగించుకోవాలో, యెలా అభివృద్ధి చేసుకోవాలో చెప్పటము లేదు. సమాధిస్థితి అంటే యేమిటో చెప్పటము లేదు. తప్పుదోవలో పడిపోయాయి విద్యాలయాలన్నీ కూడా. అందువల్లనే నేను శంబళనుండి వచ్చే శక్తిధారలను గ్రహించే స్పష్టత మీకు సరిగ్గా లేదన్నాను. మీ సూక్ష్మశరీరము, మనస్సు దానికి స్పందిస్తున్నాయి. కానీ వాటి ద్వారా మనస్సుని యెలా అభివృద్ధి చేసుకోవాలి అనే విషయాలు నేర్చుకోవటము లేదు. వాటిని వుపయోగించి ధన మెలా సంపాదించాలా అని ఆలోచిస్తున్నారు.

ఆ తప్పు జరుగుతోందని అరవిందో మొత్తుకుంటాడు. దానిమీద అనేక పుస్తకాలు కూడా వ్రాశాడు. ఆర్యా అనే పత్రికను నడిపేవారు ఆయన. అందులో యీ విషయమును వ్రాశారు. మహాకాళి, మహాసరస్వతి, మహాలక్ష్మి, మహాదుర్గ అని నాలుగుశక్తుల గురించి తెలియజేశారు. వాటిని పట్టుకునేందుకు మీరు విద్యని వుపయోగించుకోవటము లేదు. విద్యని దేనికి వుపయోగించుకుంటున్నారు? తినటానికి పనికివచ్చే దానికోసము వుపయోగిస్తున్నారు. విద్యాలయాలలో మనస్సు శక్తిని పెంపొందించుకుని యెలాంటి పరిస్థితి వచ్చినా మేము జీవించగలము అనే దృఢత్వాన్ని నేర్చుకోవాలి. మనస్సుతో చమత్కారాలు చెయ్యటము అనేది నేర్చుకోవాలి. మనస్సుని వుపయోగించుకుంటే మీరెన్ని చమత్కారాలు చెయ్యవచ్చో.

నేను చాలాసార్లు ధునీవాలా బాబా గురించి మీకు చెపుతూంటాను. ఆయన యేమీ చదువుకోలేదు. నర్మదా నది ఒడ్డున వుండేవాడు. ఆయనో అవధూత. ఆయన దగ్గరికి యెవరైనా వెళ్ళి మా అమ్మాయికి పెళ్ళి చెయ్యటానికి డబ్బు లేదంటే యింత ఇసుక తీసి వాళ్ళ చేతిలో పెట్టేవాడు. అది బంగారంగా మారేది. దానితో తమ పనిని పూర్తి చేసుకునేవారు.

ఒకసారి ఒక అర్ధరాత్రి ఒక ఆశ్రమ అధికారి తన శిష్యుడిని

www. missionrk.com

యీాయన దగ్గఱికి పంపించాడు. ఎందుకంటే ఆ ఆశ్రమానికి అర్ధరాత్రి 200 మంది అతిథులు వచ్చారు. వాళ్ళకి భోజనము పెట్టాలి కనుక సహాయం కోసము బాబా దగ్గఱికి పంపించాడు. ఆయన వారికి యిసుక యిచ్చాడు. ఆయన శక్తి తెలుసు కనుక ఇసుక యిస్తే తీసికెళ్ళి దాన్ని వంట చేశారు. అన్నము వండారు. మిగతా వంట అంటే కూరలవీకూడా ఆ ఇసుకతోనే చేశారు. అందఱూ భోజనము చేసినా యింకా అన్నము మిగిలింది. మఱి ఆ విద్య యెవఱు నేర్చుకుంటున్నారు? ఇంత తెలిసినా సాయిగుడికి వెళ్ళి నేను అడుక్కుంటాను అంటారు. డబ్బు సంపాదించుకునే విధానాన్నే అడుగుతారు తప్ప బాబా మాకు కూడా ఆ ఇసుకను బంగారంగా మార్చే విద్య బోధించమని అడగకపోవట మనేది యెంత శోచనీయమో ఆలోచించండి!

భౌతికవిద్య కావాలని అడుగుతారు. గురువులకి అదెంత అవమానమో ఆలోచించండి. మట్టిని బంగారంగా, ఇసుకని అన్నంగా మార్చగలిగే గురువుల దగ్గఱికి వెళ్ళి ఆ విద్యని నేర్చుకోరు. ఒకవేళ యీ కంప్యూటర్స్ అవసరము లేకపోతే యీ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్‌ందఱూ పోతారు. మెకానికల్ ఇంజనీరింగ్ అవీ యెందుకు చదవటంలేదు? ఆ జ్ఞానానికి యీనాడు వుపయోగము లేదు కనుక. కాని ఇసుకని బంగారంగా మార్చే విద్యకి యెప్పుడైనా అంత ముంటుందా! మన మానసిక స్థితి యెంత మూర్ఖంగా వున్నదో ఆలోచించుకోండి. ఇంత అద్భుతమైన విద్య నేర్పే విద్యాలయా లున్నాయి.

కానీ అక్కడ చెప్పవల్సిన విద్య చెప్పబడటము లేదు. కనుక మనము కొంచెము సాహసము చెయ్యగలిగితే విద్యాలయాలలో వున్న యీ దుష్ప్రవృత్తులని మార్చి సరైన విద్యావిధానాన్ని ప్రవేశపెట్టవచ్చు. తెలిసున్నవాడే మార్చకపోతే తెలియనివాడేమి మార్చగలడు? అందుకని

www. missionrk.com
శరీరానికి సంబంధించిన వైద్యాలయాలు, మనస్సుకి సంబంధించిన విద్యాలయాలలో కచ్చితమైన మార్పు రావాలి.

**3. దేవాలయాలు:-** దేవాలయాలలో కూడా మనము విద్యాలయాలలో చేసే తప్పే చేస్తున్నాము. మీకేవో నాల్గు కోరికలుంటాయి. అంతకంటే యెక్కువ కోరికలుండవు. ఉద్యోగము కావాలి, ఆరోగ్యము కావాలి, పెళ్ళికావాలి, పిల్లలు కావాలి. నేను తప్పుపనే చేశాను కానీ నేనే గెలవాలి. ఇవేగా మీరు దేవాలయాలకి వెళ్ళి కోరుకుంటున్నారు. దేవాలయాలలో గురువులు తయారవ్వాలి. అఖండ మండాలాకారం వ్యాప్తం యేన చరాచరమ్......అనే వ్యక్తులు తయారవ్వవల్సిన దేవాలయాలలో యేమి చేస్తున్నారు?

**గురుబ్రహ్మా ర్గురుర్విష్ణు ర్గురుర్దేవో మహేశ్వరః ।**

**గురుసాక్షాత్ పరబ్రహ్మా తస్మై శ్రీగురువే నమః ॥**

అనే గొప్ప గురు చేతనత్వము గురించి నేర్చుకోవాల్సిన దేవాలయాలకెళ్ళి డబ్బు కావాలి. పిల్లలు కావాలి అని కోరుకుంటారు మీరు. విద్యాలయాలలో మనస్సుని లొంగదీసుకునే విద్య నేర్చుకోవటము మానేసి, ఎలాగ మనము విద్యాలయాలలో వుద్యోగ మిచ్చే విద్య నేర్పమంటున్నామో, అలాగే దేవాలయాలను కోర్కెలు తీర్చు ఆలయాలుగా మార్చేస్తున్నాము. హిమాలయాలలో ఆవిర్భవిస్తున్న ఆ శంబళశక్తి యొక్క కోరికేమిటంటే వైద్యాలయాలను, దేవాలయాలను మఱియు విద్యాలయాలని సరిచేయాలి అని. అది సరిచేయటానికి గురువుల ద్వారా ఒక ప్రణాళిక అందివ్వబడుతూనే వున్నది. అయితే యివి తప్పు దోవలో పడతాయి అని సర్వజ్ఞులైన వాళ్ళకీ తెలుసు.

www. missionrk.com

దేవాలయాలు కారణశరీరాన్ని గురించి చెపుతాయి. వ్యాసుడు వేదాలను నాలుగు భాగాలుగా విభజించాడు. వాటిని వ్రాసిన తరువాత మనుష్యులకి జీవించే విధానము యేమి అర్థము కావటము లేదంటే 18 పురాణాలు వ్రాశాడు. సరే యిలాంటి పరిస్థితి వస్తుందని వాల్మీకి ముందే వూహించి వేదాలను అర్థము చేసికోవటానికి రామాణయాన్ని వ్రాశాడు. రామాయణము చదివితేనే వేదాలు అర్తమౌతాయని ఆయన అది వ్రాస్తే, అదీ మనుష్యులకి అర్థము కాలేదు. అప్పుడు వేదాలన్నీ క్రోడీకరించి వ్యాసుడు గీతలు, ఉపనిషత్తులు, పురాణాలు అవన్నీ వ్రాశాడు. అన్నీ వ్రాసిన తరువాత కూడా నేనేమీ చెయ్యలేకపోయానని బాధపడ్తుంటే నారదుడు వస్తాడు. ఎప్పుడు మానవజాతికి ఆపదలు వచ్చినా నారదుడు వస్తాడు. వ్యాసుడు దగ్గఱికి వచ్చి నువ్వు గురువులను గురించి యేమీ చెప్పలేదు. గురువు యేమిచేశాడో నువ్వు వ్రాశావుకానీ ఆయన యెలా జీవించాడో నువ్వు వ్రాయలేదు. ఆయన యెలా జీవించాడో చెప్పటానికి భాగవతము వ్రాయమన్నాడు. నారదుని ఆదేశము ప్రకారము వ్యాసుడు భాగవతాన్ని అంటే జగద్గురుచరిత్రను రచించాడు. వ్యాసుడు వ్రాసిన భాగవతములో శ్రీకృష్ణుడు తన చేతనత్వాన్ని ప్రవేశపెట్టాడు. అందుకని **దేవాలయాలు ఆ గురుచరిత్ర చెప్పే నిలయాలుగా మారాలి. భాగవతము చెప్పే విద్యాలయాలుగా మారాలి.** ఇప్పుడు అవి యెలా వున్నాయో నేను మీకు చెప్పానుకదా! శ్రీమద్భాగవతంలో శ్రీకృష్ణుడు తన చేతనత్వాన్ని ప్రవేశపెట్టాడు.

అందులో గురు చేతనత్వ మెలా జీవించాలో అలా జీవించి చూపించాడు. రాముడు రామాయణంలో రాముడు యెలా వుండాలో వాల్మీకి రూపకల్పన చేసి యెలా వ్రాశాడో అలా రాముడు జీవించాడు. రామాయణాన్ని రాముడు రాకముందే వాల్మీకి రాశాడు. మఱి కృష్ణుడు

www. missionrk.com

ఏం చెయ్యాలి? వ్యాసుడు చెప్పినట్లు జీవించాలి. జీవించి చూపించాడు. చూపించిన తరువాత ఆయన చనిపోతున్నప్పుడు ఉద్ధవుడు "నువ్వు శరీరము వదిలేసి వెళ్ళిపోతే యిప్పటికే – యదువంశం నాశనమైపోయింది. ఇంక గురువుల గురించి యెవటికి యేమీ అర్థము కాదు. నువ్వు వెళ్ళిపోతే యెలాగ" అన్నాడు. అప్పుడు కృష్ణుడు యేమన్నాడు? నేను భాగవతంలోకి దూరిపోతాను. భాగవతము చదవటమంటే నా చేతనత్వాన్ని స్పృశించడమే అని ఒక ఓదార్పునిచ్చాడు.

అందుకని దేవాలయాలలో చెప్పబడే విద్యని మీరెప్పుడైతే నేర్చుకోగలరో అప్పుడు మీరు ఆ శక్తిని పొందగలరు. అనుకోవటానికి బాగానే వున్నది. 5000 సంవత్సరాల క్రిందట అది జరిగింది. కాలచక్రము వెనక్కి తిరిగి మళ్ళీ ఆ సంఘటనలు జరగటానికి సమయము ఆసన్నమైంది కనుక మళ్ళా మనమిప్పుడు కూర్చుని మాట్లాడుకుంటున్నాము. వింటున్నాము. కృష్ణ నిర్యాణ సమయానికే కలియుగము ఆరంభమైనది. 1760 వఱకు అది కొనసాగింది. అంతవఱకు యీ భాగవతవిద్య నాశనమవ్వకుండా పోషించాలికదా! ఆ పని గురుపరంపర చేసింది. ఆ గురుపరంపర గురించే మనము చెప్పుకుంటున్నాము.

అందులో నా పాత్ర యేమిటంటే నేను హిమాలయ యాత్రకి వెళ్ళినప్పుడు యీ విశేష చేతనత్వ మెలాగ మానవ శరీరమ్మీద పనిచేస్తోంది? ఆ పని చెయ్యటానికి ముందు కావల్సిన అవసరాలు యెలా తీసుకోవచ్చు? అనే దాన్ని ఒక సినిమా రీల్‌లాగా చూపించారు. ఆ సినిమా రీల్‌లో మనలో చాలామంది చాలాబాగా సహాయము చేసినవారున్నారు. మధ్యలో దారి తప్పిన వాళ్ళు వున్నారు. చాలామంది క్రొత్త మొహాలు వున్నాయి. వాళ్ళు నా దగ్గటికి వస్తే నేను వాళ్ళని గుర్తుపట్టగలుగుతాను.

www. missionrk.com

ఇదంతా యెందుకు చెపుతున్నానంటే ఒక దివ్యమైన ప్రణాళిక ఆరంభించబడింది. అదీ రహస్యంగా యేమీ లేదు. అందఱికి తెలుస్తూనే వున్నది. అది కొంతమంది ద్వారా జరుగుతోంది. ఎలా?ఇంతవఱకు తెర చాటున వున్న వ్యక్తులు మేము యిప్పుడు బయటకి వచ్చేస్తున్నాము అంటున్నారు. కానీ వాళ్ళ యొక్క శక్తిని తట్టుకోవాలన్నా కూడా మీకు యిప్పుడు నేను చెపుతున్న భూమిక వుండాలి.

ఒకసారి హిమాలయాలలో నందనవనంలో మేడమ్ బ్లావెట్స్కీ నారదుడిని చూడాలని మాస్టర్ మౌర్యని అడిగింది. ఆయన్ని నువ్వు చూడలేవమ్మా అన్నాడు. అయినా ఆవిడ ఆయనను నాకు నారదుడిని చూపించమని వెంబడించింది. మీరు ఒకటి గుర్తుంచుకోండి. మీకు పాత్రత వుండి, గురువులు చెప్పిన పని మీరు చెయ్యగలరనిపిస్తే గురువులే మీవెంట పడతారు. మీరు చూడాలనుకుంటే కచ్చితంగా వాళ్ళంతా మీకు కనిపించరు. కనిపించారంటే అది మీ వూహ మాత్రమే. గురువు మీకు కనిపించి మీకు యే పనీ చెప్పలేదంటే మీకు గురుదర్శనము కాలేదు. దయచేసి గురువు దగ్గఱికి వెళ్ళకండి. గురువులని మీరు భరించలేరు. సరే మాస్టర్ మౌర్య బ్లావెట్స్కీతో నేను నారదుడ్ని చూపిస్తాను కానీ నువ్వు మూడు రోజులు వుపవాసము వుండాలన్నాడు. ఆధ్యాత్మిక జగత్తులో మూడురోజులు దేనికైనా పడుతుంది. మూడు దాటి నాలుగవ రోజుకి వచ్చారంటే మీరు తప్పు దారిలో పడ్డారన్నమాటే. ఏ పనైనా మూడు రోజులలో అయిపోవాలి.

శ్రీరామకృష్ణ పరమహంస జీవితము అది చెపుతుంది. ఏ దేవతా సాక్షాత్కారం కావాలన్నా మూడు రోజులలో అయిపోయింది. కఠోపనిషత్తులో యముడి కోసము నచికేతుడు మూడు రాత్రుళ్ళు యెదురు చూస్తాడు. దాని తరువాత యింక యెదురు చూడనవసరము లేదు. అందుకని గురువుల దగ్గఱికి వెళ్ళి యేమి చెయ్యాలో మీకు అర్థము

www. missionrk.com
కాలేదంటే రెండే రెండు జరిగుంటాయి. మీరు యెవటిని గురువనుకుంటున్నారో ఆయన గురువు అయ్యుండకపోవచ్చు లేదా మీకు గురుదర్శనము అయ్యుండకపోవచ్చు. మీరెవటి దగ్గటికి వెళ్ళారో అతను నకిలీ గురువై వుంటాడు.

బ్లావెట్స్కీ మూడు రోజులు వుపవాసము చేసింది. మౌర్య 'అదిగో నారదుడు చూడు' అన్నాడు. అంగుష్ఠమాత్రంగా రెండు కిలోమీటర్ల దూరము నుండి కనిపించాడంతే. బంగారపు రంగులో మెటిసిపోతున్నాడు. నారదుడిని దగ్గఱ నుండి చూడలేము. అంత జాజ్వల్యమానంగా వుంటాడు. కాబట్టి పాత్రతను పెంచుకోవాలి. దానికి కొన్ని ప్రణాళికలు పాటించాలి.

మొదటి ప్రణాళిక యేంటంటే- జీవాత్మ- దాని పరికాలు- అనేదానిమీద పరిపూర్ణమైన అవగాహన వచ్చేటట్లు చేసుకోండి. ఈ శరీరము వున్నది. ఈ శరీరంలో ఆత్మ వుందని అందఱూ చెపుతూంటారు. కానీ యీ శరీరంలో వున్న అనేక చమత్కారపూరితమైన సామర్థ్యాలు బయటికి రావు. గురువులు మనలాంటి భౌతిక శరీరాన్నే వుపయోగించుకుని అనేక చమత్కారాలు చేస్తున్నారు. మనము బయటి వాటిని అనగా యీ టెలిఫోన్స్ మొదలైన యంత్రాల నుపయోగించుకుని మన అవసరాలను గడుపుకుంటున్నాము. పూర్వకాలంలో ఋషులు వాటిని యంత్రాలలో చెయ్యలేదు. శరీరంతోనే చేశారు. కానీ మీరు ఒకటి గుర్తుంచుకోండి. మీరు వుపయోగించుకునే ప్రతీ యంత్రము కూడా మీ శరీరంలోనే వున్నది. ఉదా॥ టెలీఫోన్- చెవి. కెమేరా - కళ్ళు.

మనము యీనాడు వుపయోగించుకునే కొన్ని యంత్రాలు శరీరంలో వున్న కొన్ని వుపకరణాలు మాత్రమే. అందుచేత రాబోయే రోజులలో కనిపెట్టబోయేవన్నీ కూడా యెక్కడున్నాయి? మీ శరీరంలోనే

www. missionrk.com

వున్నాయి. మీ శరీరంలో లేనివాటిని విజ్ఞానశాస్త్రము కనిపెట్టలేదు. అది అసంభవము. పిండాండ– బ్రహ్మాండ సమన్వయంలో యిది బాగా అర్థము చేసికోండి. దానికోసము జ్వాలాకూల్ రచనలని బాగా చదువుకోండి. నాకు గురువులు చెప్పింది చాల వున్నది. దాన్ని మెల్లిమెల్లిగా రూపకల్పన చేసుకుంటూ వస్తున్నాను. దీనిలో మొదటిది మీరు మీ శరీరంలోని ప్రతి యంత్రమును గుర్తించగలగాలి.

ఐదు ముఖ్యమైన యంత్రాలున్నాయి. అవి 1. దివ్యగంథము– మూలాధారానికి సంబంధించినది. 2.దివ్యమైన రుచులు– స్వాధిష్ఠానానికి సంబంధించినది. 3. దివ్యదృష్టి –మణిపూరకచక్రానికి సంబంధించినది. 4. దివ్యస్పర్శ – అనాహత చక్రానికి సంబంధించినది. 5. దివ్యశ్రవణము – విశుద్ధిచక్రానికి సంబంధించినది. ఇదంతా కాకుండా వీటన్నింటిని కలిపేసే సర్వవ్యాపకత్వం, సర్వసమర్థత, సర్వజ్ఞత్వము – ఆజ్ఞాచక్రానికి సంబంధించినది.

మీరు పుస్తకాలు చదవరు. ఈ విద్యంతా పుస్తకాలు చదివితేనే తెలుస్తుంది. పి.పి. క్వింబ్యే అనే విదేశీయుడు టి.బి. రోగగ్రస్తుడు. అదీ వుధృతంగా వచ్చింది. దానితో సన్నబడ్డాడు. ప్రతిరోజు నెత్తురుకక్కుకోవటముతో గుడ్డలు తడిసిపోయేవి. అప్పుడు ఒకాయన నువ్వు గుఱ్ఱపు స్వారీ చేస్తే నీకున్న రోగము తగ్గిపోతుందని చెప్పాడు. అతనికి నుంచోటానికే ఓపిక లేదు. ఇంక గుఱ్ఱపు స్వారీ యేమి చేయగలడు? అయినాసరే చెప్పాడని గుఱ్ఱబ్బండీ యెక్కితే అది నడవటము మానేసింది. ఎందుకంటే ఆయన దానికి క్రొత్త. చీకటి పడుతోంది. అందుకని బండి దిగి తోసుకుంటూ వెళుతుంటే యీ గుఱ్ఱం ఒక్కసారి మామూలుగా అయిపోయి బాగా వూపువచ్చి పరిగెత్తడము మొదలెట్టింది. ఈయనకి నీర్సము. దాన్ని యేమి నియంత్రించగలడు? అయినా తన ప్రయత్నము

www. missionrk.com

తను చేశాడు. చివరికి యీ గుట్టం, ఆయన యిద్దఱూ క్షేమంగా యింటికి చేరుకున్నారు. కానీ ఆయనేమి చెపుతాడంటే యిది జరగటము వల్లనో యెందుకనో నాకు తెలీదు కానీ ఆ రోజు రాత్రి నేను చాల హాయిగా నిద్రిపోయాను అని.

సమయ, ధన, ప్రతిభలను దురుపయోగము చేస్తే?

ఇంక అక్కడ నుండి రోగనివారణ మొదలైంది. దీని తరువాత ఆయన ఒక విశేషమైన రోగ నివారణ శక్తిని కనిపెట్టాడు. దాన్ని క్వింబ్వే రోగ నివారణా విధానమని అంటారు. అది నేర్చుకున్న తరువాత రోగులు వూతకఱ్ఱల మీద ఆనుకుని వచ్చిన వాళ్ళు వూతము లేకుండా యింటికి వెళ్ళేవారు. ఆయన అలా యెన్ని రోగాలు నయము చేశాడో! ఆయన యేమి చెప్పాడంటే నీకు రోగము యెందుకొచ్చిందో తెలిస్తే నీకు రోగము వుండదన్నాడు. ఆయన సూత్రము అంతే. మందిచ్చేవాడు కాదు. ఏ రోగమైనాసరే వెంటనే తగ్గిపోయేది. 5 సంవత్సరాలలో 12,000 మంది రోగాలు నయము చేశాడు. 1850 లో యిది జరిగింది.

రోగము రావడానికి మూడు కారణాలు చెప్పాడు ఆయన.

1. నువ్వు సమయాన్ని సమానంగా వుపయోగించుకోకపోటము వలన వచ్చే రోగాలు. దాన్నే మనమీనాడు అలసట మఱియు వత్తిడి అని అంటాము. పరీక్ష ముందు రోజు చదవటము మొదలెడతాము. తరగతిలో చేరిన రోజు దగ్గఱ్నుండి నువ్వు రోజూ చెప్పిన పాఠాలను చదువుతుంటే నీకు అలసటా వుండదు. వత్తిడీ వుండదు. వాటివలన వచ్చే రోగాలు వుండవు. ఆయన వాళ్ళ దగ్గఱ కూర్చుని నువ్వు ఫలానాచోట నీ కాలాన్ని యిలా దురుపయోగము చేసికున్నావు, అలా యెందుకు దురుపయోగము చేసుకున్నావు? అనేది నీకు అర్థమైపోతే దాన్నిప్పుడు నువ్వు సదుపయోగము

చేసుకుంటే నీ రోగము పోతుంది అని చెప్పేవాడు. అదే విధానము శిరిడీ సాయి, సత్యసాయి వుపయోగిస్తున్నారు. వాళ్ళని విభూతి యివ్వమని అడగటంతప్ప నువ్వు రోగ నివారణ యెలా చేశావయ్యా! అని అడగరు.

**రోగము రావడానికి మొదటి కారణము సమయము యొక్క దురుపయోగము.** చాలామంది జీవితాలలో చదువుకునే సమయంలో చదువుకోకపోవటం వల్ల వాళ్ళ జీవితాల్లో సరైన సవ్యమైన మార్పులు రావటము లేదు!

2. ధనాన్ని దురపయోగము చేసికోవటమువల్ల వచ్చే రోగాలు. ముందు మీకు డబ్బంటే యేమిటో తెలియాలిగా! డబ్బంటే యేమిటి? డబ్బు సంపాదిస్తున్నారుగా! డబ్బు అనగా ఋషులు చెప్పేదేమిటంటే మీ ప్రాణశక్తే ఘనీభవించి డబ్బవుతుంది. ఘనీభవించిన ప్రాణశక్తి డబ్బు. దాన్ని సినిమాలు చూడటానికి, పిచ్చి కబుర్లు చెప్పుకోవటానికి వుపయోగిస్తున్నారు. దాన్ని దేనికి వుపయోగించాలి? గురువుల కార్యక్రమానికి లేక మంచి పనులకి వుపయోగించాలి. కనుక వాటికే మీ ధనమును వుపయోగించండి.

3. ప్రతిభ అంటే వాక్కుని దురుపయోగము చెయ్యటము వలన వచ్చే రోగాలు: జంతువులకి, మనకి తేడా యెక్కడంటే యీ వాక్కు లోనే. మీకున్న ప్రతిభని సవ్యంగా వుపయోగించుకోకపోవటము వలన రోగగ్రస్తులౌతున్నారు. మీకున్న ప్రతిభను దేనికి వుపయోగిస్తున్నారంటే – పెద్ద భవంతులు కట్టుకోవటానికనో, పెద్ద చదువులు చదవడానికనో వుపయోగిస్తున్నారుతప్ప ప్రతిభను మంచి పనులు చెయ్యటానికి వుపయోగించటము లేదు. గురువుల పని చెయ్యటానికి వుపయోగించ టము లేదు. హిమాలయాలలో వున్న ఆ ఋషులు యీ మూడింటిని మీరు సవ్యంగా వుపయోగించుకుంటే మీరు మారిపోవటమే కాదు నూతన

www. missionrk.com
యుగ ఆవిష్కరణ జరుగుతుందని చెప్తున్నారు.

దాన్నే మనము సమయదానము, అంశదానము, ప్రతిభాదానమని అంటాము. దీని వెనకాతలున్న విజ్ఞానము మీకు తెలియాలంటే క్వింబ్వే వ్రాసిన పుస్తకాలు చదవండి. మీరు సమయాన్ని, ధనాన్ని, ప్రతిభను యింక మీ కోసము వినియోగించుకోకండి. మీకు దమ్ముంటే పరిపూర్ణముగా మీ తనువు, మనస్సు, ధనాన్ని గురువుల ప్రణాళికకి అర్పించండి. మీకసలు యే రోగాలూ వుండవు.

కాబట్టి మీ సమయాన్ని, ధనాన్ని, ప్రతిభలను మీరు వుపయోగించుకోవటము నేర్చుకోండి. ఎలా వుపయోగించుకుంటారు? అనేదానికి జ్వాలాకూల్ వ్రాసిన పుస్తకాలలో వున్నంత స్పష్టత మఱే పుస్తకాలలోనూ నేను చదవలేదు. ఇది ఋషిపరంపర బాహ్య ప్రకటీకరణ The Externalisation of Hierarchy అనే పుస్తకంలో వున్నది. అయితే యీ ఋషి పరంపర 10 రకాలైన దేవాలయాలు స్థాపించాలని కోరుకుంటోంది.

THE NEW ORDER WILL BE BROUGHT INTO EXPRESSION BY THE PLAY OF SPIRITUAL ENERGY UPON THE FORCES IN THE THREE WORLDS, AND THIS WILL BE THE TASK OF THE GROUPS WHEN ORGANISED AND FUNCTIONING CORRECTLY.

అక్కడ సమూహాలంటే యే సమూహాల గురించి మాట్లాడుతున్నాడు? 10 సమూహాల గురించి మాట్లాడుతున్నాడు. వాటిని మనము పెట్టాలి.

THE NEW ORDER –అవి పనిచేయాలంటే క్రొత్త విద్యాలయాల బాహ్య అభివ్యక్తి జరగాలి. అది యెప్పుడు జరుగుతుందంటే

www. missionrk.com

BY THE PLAY OF SPIRITUAL ENERGY – ఆధ్యాత్మికఊర్జా యొక్క ప్రభావ మున్నప్పుడు. దేనిమీద?

UPON THE FORCES IN THE THREE WORLDS, మూడు లోకాలలో వున్న శక్తుల మీద.

మఱి యీ మూడు లోకాలలో ఆధ్యాత్మిక శక్తిని మీరు యెలా వుయోగించుకోగలరు?

ఓం భూర్– భువః– స్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి – ఆ శ్రేష్టమైన ఆధ్యాత్మిక శక్తి, సూర్యశక్తి మూడు లోకాలలోనూ పడాలి. అది మా అంధకారమును పోగొట్టుగాక! దాన్ని వేము వుపయోగించుకుంటున్నాము. ఎందుకు? ధియో యోనః ప్రచోదయాత్ – మమ్ములను సన్మార్గంలో నడిపించటానికి అని. అందుకని గాయత్రీ మంత్రమును యెవరైనా యింట్లో వొంటరిగా కూర్చుని చేస్తున్నాడంటే వాడికంటే పరమ మూర్ఖుడు యెవఱూ వుండరు.

మంత్రములోనే–నః– మేము అని వున్నది. అది సామూహికంగా కల్సి చేసుకోవాల్సిన మంత్రమే గానీ వొంటరిగా చేసేది కాదు. అది ఒంటరిగా చేసుకోవటము వలన యింతమంది గాయత్రీ చేస్తున్నా యెవ్వఱికి ఫలితము రావటము లేదు. ఋషులెప్పుడు సామూహికంగానే చేశారు. ఆకాశంలో సప్తఋషులు యిప్పటికీ కల్సేవుంటారు. వాళ్ళు కల్సే సాధనలు చేస్తారు. వాళ్ళ యొక్క శిష్యులూ కల్సే చేస్తారు. మఱి యే దౌర్భాగ్యపూర్ణమైన క్షణాలలో యెవఱిళ్ళల్లో వాళ్ళు కూర్చుని సాధన చేసుకునే రోగము యేర్పడిందో నాకు తెలీదు. దానినుంచి బయటపడేయటానికి నేను గత 10 సంవత్సరాలుగా ప్రయత్నిస్తూన్నానే వున్నాను.

www. missionrk.com

మీ యొక్క మానసిక మాంద్యము పోవాలి. అందుకని గాయత్రీ చేసుకునే వాళ్ళు దయచేసి ఒంటరిగా చేసుకోకండి. సామూహికంగా చేసికోండి. రామానుజాచార్యులకి ఆయన గురువు దీక్ష ఇచ్చాడు. దీక్ష యిస్తూ యీ మంత్రము నువ్వు నీ లోపలే చేసుకోవాలి కాబట్టి యెవటికీ చెప్పకన్నాడు. ఎవరికన్నా చెపితే యేమౌతుందని ప్రశ్నించాడు రామానుజాచార్యులు. వాళ్ళు తరించిపోతారు, కానీ నువ్వు నాశనము అవుతావన్నాడు. గురువు చెప్పిన వెంటనే యింక యేమీ వినకుండా దేవాలయము గోపురము మీద నుంచుని అందటికీ వినిపించేటట్లు మంత్రము చెప్పటము మొదలెట్టాడు. అప్పుడు గురువుగారు వచ్చి నేను యిలాంటి శిష్యుడికోసమే చూస్తున్నాను నాయనా అన్నాడు.

అలాగే శాస్త్రవేత్తలు వాళ్ళ జీవితాలు యెలా అయిపోయినా వాళ్ళు యెప్పుడూ భుక్తహక్కు తీసుకోలేదు. మటి యిప్పుడో? ప్రతీ దానికీ హక్కు కావాలి. డబ్బుమీద ఆ యావ వున్నంతవఱకు ఆధ్యాత్మికజగత్తులోకి వెళ్ళలేరు. మటి వాడు అంత తీసుకుంటున్నాడండీ. మొన్న యెవటో శంకరాచార్యుల వారి గురించి విమర్శించాడు. ఏమని? పాదపూజకి 50,000 తీసుకుంటారండీ! వాడికి యెప్పుడో ప్రమాదము జరుగుతుంది. ఇచ్చేవాడికి లేనిబాధ వీడికెందుకు? అది తీసుకోవటము తప్పాలేక ఒప్పా గురించి నేను మాట్లాడటము లేదు. వాడికివ్వాలనుంది యిచ్చాడు. నీవు విమర్శించకు. జ్వాలాకూల్ చెప్పాడుగా ప్రమాదాలకు విమర్శే కారణము అని.

నువ్వు శీతలపానీయము త్రాగితే చనిపోతావురా అంటే నువ్వు త్రాగటమే కాకుండా నీ పిల్లాడికి కూడా పట్టిస్తున్నావు. అంటే అది యెంత మానసిక జాఢ్యమో మీకు అర్థమవ్వటము లేదు. కానీ పాదపూజకు డబ్బివ్వకూడదు. ఇలాంటి ఆలోచనలు పోయి, సద్బుద్ధిదాయకమైన

www. missionrk.com

ఆలోచనలు రావటానికి గాయత్రీ మంత్రము తప్ప యింకో మంత్రము పనిచెయ్యదు. అందుకే దయానంద సరస్వతి, ఇ.కె.గారు వీళ్ళందఱూ గాయత్రీ మంత్రము మీదే బాగా వత్తిడినిచ్చారు. ఎందుకంటే మీకు సద్బుద్ధి లేనప్పుడు మీకు యెంత మంచి విషయము చెప్పినా కూడా బుఱ్ఱకెక్కదు. నేను చెప్పే కథలు విని అర్థము చేసికోండి. ఆ కథలలో చేసే తప్పులే మీరు చేస్తున్నారు కాబట్టి వాటిని చెయ్యకుండా వుండటానికే అవి చెపుతున్నాను తప్ప బావున్నాయని విని ఆనందించటానికి కాదు.

ఇద్దఱు స్నేహితులు తపస్సు చెయ్యటానికి వెళ్ళారు. కొన్నాళ్ళయ్యాక ఒక స్నేహితుడికి విష్ణుమూర్తి ప్రత్యక్షమై వరము కోరుకోమన్నాడు. దానికి వీడేమన్నాడు? నా స్నేహితుడుకూడా తపస్సు చేస్తున్నాడండీ వాడు వరము కోరుకున్నాక నాకు వాడికిచ్చిన దానికంటే రెట్టింపు యిస్తే చాలన్నాడు. ఇది తెలిసి మొదటివాడు నాకు ఒక కన్ను పోగొట్టండని కోరుకున్నాడు. అప్పుడు రెండవ వాడికి రెండు కళ్ళుపోయాయి. ఈ కథలు మనము యెందుకు చదువుకుంటామంటే ఆచరణలో లోపాలు పోగొట్టుకోవటానికి. ఇవన్నీ మీ ఆచరణలోని లోపాలే.

గాయత్రీ సద్బుద్ధిదాయకమైనది. దాన్ని చేసుకుంటూ వుంటే మూడు లోకాలలో

THE NEW ORDER WILL BE BROUGHT INTO EXPRESSION BY THE PLAY OF SPIRITUAL ENERGY UPON THE FORCES IN THE THREE WORLDS, AND THIS WILL BE THE TASK OF THE GROUPS WHEN ORGANISED AND FUNCTIONING CORRECTLY

అంటే మీ యొక్క స్థూల, సూక్ష్మ, కారణ శరీరాలలో సవ్యవమైన మార్పులు రావాలి. కానీ మీలో ఆ మార్పులు రావటము లేదు. ఆసనాలు,

www. missionrk.com
ప్రాణాయామాలు చేసుకుంటూ వుంటే పరిపూర్ణమైన ఆరోగ్యము వస్తుందని మీలో యెంతమందికి తెలుసు? ఎంతమంది వాటిని నమ్ముతున్నారు. నమ్మినప్పటికి వాటిని మీరు సవ్యంగా ప్రతిరోజు వెయ్యరు. ఆహారంలో మార్పు అస్సలు తెచ్చుకోలేరు. అన్నింటికంటే ఆశ్చర్యము యేమిటంటే యెవరైనా బలవంతంగా మార్పు తెచ్చుకుంటే చుట్టుప్రక్కలవాళ్ళంతా వాడిమీద విపరీతమైన జాలి చూపించేసి అయ్యుయ్యో! ఇవాళ్టికి మామూలుగా తినెయ్యండి, రేపటినుండి మార్పు చేసుకోండి అని అంటారు. మీ మానసిక స్థితి యేమిటో మీకు అర్థమౌతోందా! అసలు మీరు వాడికి యెందుకు అడ్డుతగులుతారు? వాడికి మీరు యెందుకు అడ్డుతగులుతారో తెలుసా!

మీరు చెయ్యలేని పని యింకోడు చేస్తున్నాడనే ద్వేషము. పైకి చెప్పరు కానీ దానికి కారణ మిదే. నువ్వు యెలాగూ ఆరోగ్యంగా వుండలేవు. కానీ వాడు ఆరోగ్యంగా వుంటే నువ్వు అడ్డుతగులుతున్నా వని నీకు అర్థమవ్వటము లేదు. ధియో యోనః ప్రచోదయాత్ - మా యొక్క బుద్ధి సన్మార్గంలో వెళ్ళాలనే ప్రార్థనను ముందు 700 కోట్లమందికి అందివ్వాలి. అది ఒక దృష్టికోణమే. దాని తరువాత యింకా చాలా వున్నాయి. అందుకని గాయత్రీ మంత్రాన్ని రోజుకి 45 నిమిషాల పాటు జీవితమంతా ఆపకుండా చేస్తామనే దీక్ష తీసుకోవాల్సి వుంటుంది. తరువాత యింకో దీక్ష. సమయ, అంశ, ప్రతిభా దానాలను తక్కువగా కాకుండా భారీఎత్తున్న చేస్తామనే దీక్ష తీసుకోండి. సమయదానము-గంటలలో, అంశదానము- వేలల్లో, ప్రతిభాదానాన్ని సంపూర్ణంగా అందిస్తాను అని దీక్ష తీసుకోండి.

మంచి పనికి కావల్సిన తీవ్రత చూపించాలి తప్ప వుండండి మాస్టరుగారు మా అమ్మాయికి పెళ్ళి అవ్వనివ్వండి అంటారు. అయ్యాక యెన్ని సమస్యలొస్తాయో మీకు తెలుసుకదా! ఇంక గురువుల పని అయిపోయే.

www. missionrk.com

ఎందుకంటే మీ యొక్క అన్ని కోరికలు తీరేవఱకు నువ్వు గురువుల పని చేయవాయె! ఇప్పుడు చేస్తున్న ఆ కొంచెము కూడా చెయ్యటం మానేస్తారు. మీకిది చాలా ముఖ్యమని యెప్పుడు అర్థమౌతుంది? మీ కుటుంబంలో యెప్పుడూ సమస్యలు వుంటాయని మీకిప్పటికీ అర్థము కాలేదా? ఏదో ఒక సమస్య యెప్పుడూ కచ్చితంగా వుంటుంది. ఏవీ సమస్యలు లేకపోతే ప్రక్కవాడి సమస్యలు మీ సమస్యలై కూర్చుంటాయి.

అందుకని మీరు తీసుకోబోయే అంశ, సమయ, ప్రతిభా దానాలలో మీరుయే వంక పెట్టి తప్పించుకోవాలని చూసినా నేను వినను. దీక్ష సమయములో మీరు గురువులకిస్తామని రాసిన అంశ, సమయ, ప్రతిభా దానాల లెక్క గురువుల దృష్టిలో ఆ క్షణమునుంచే మొదలౌతుంది. మీకు ఆ వూపు వుండాలి. గురువులు నాకు కచ్చితంగా 3 సంవత్సరాలే సమయాన్నిచ్చారు. ఈ గురుపూర్ణిమనుండి నేను ఆ దీక్షా ప్రణాళికను మొదలెట్టాను. త్వరలో మిమ్మల్నీ మార్చుకుంటూ వెళ్ళిపోతాను. 2004 గురుపూర్ణిమ, 2005 గురుపూర్ణిమ వఱకు నాకు సమయమివ్వబడింది. ఎందుకిచ్చారు? ఎలా యిచ్చారు? దీని వివరాలేంటి? అంటే –ఈ మూడు సంవత్సరాలలో మారిన వాళ్ళు మారితే చాలు. పెద్ద సమూహాలు అక్కర్లేదు. గురువుల కెలాగో భూతభవిష్యవర్తమానాలు తెలుసు కనుక, వారు నాకు దానిని చూపించారు కనుక నేను చాలా స్పష్టంగా చెపుతున్నాను– యెవఱు యీ పని చేస్తారో, యెవఱు చెయ్యరో, యెవఱు మధ్యలో వదిలేస్తారో, నేను స్పష్టంగా చూశాను. చివరి వఱకు వుండేవారు, మధ్యలో వదిలేసేవారు అందఱూ ముఖ్యమే అని కూడా గుర్తుంచుకోండి. ప్రకృతిలో పని చేసేవాడు యెంత ముఖ్యమో, పనిచెయ్యనివాడు కూడా అంత ముఖ్యమే.

బుద్ధుడు బుద్ధత్వము పొందాక నమస్కారము పెట్టాడు. ఎవఱికి నమస్కారము పెట్టారని అడిగితే దేవతలకి పెట్టానన్నాడు. మళ్ళీ

www. missionrk.com

నమస్కారము పెట్టాడు. ఇప్పుడు యెవటికి పెట్టావన్నారు? నాకంటే ముందు బుద్ధత్వము పొందినవాళ్ళున్నారు కదా! వాళ్ళ పరంపరని నేను అనుసరించాను కనుక వాళ్ళకి నమస్కారము పెట్టానన్నాడు. తరువాత మళ్ళీ నమస్కారము పెట్టాడు. ఈసారి యెవటికి నమస్కారము పెట్టావంటే రాబోయే బుద్ధులకి పెట్టానన్నాడు. రాబోయే వాళ్ళకి యెందుకు పెట్టావయ్యా అంటే అది ఒక పరంపర కనుక. నా తరువాత రాబోయే వాళ్ళకి బుద్ధత్వము వచ్చే యోగ్యత లేకపోతే నాకు బుద్ధత్వము రాదన్నాడు.

అది ఒక పరంపర. ఆ పరంపరలో మన ఆత్మలు పరిణామక్రమంలో ముందుకెళ్ళే విధానం చూస్తే యెంత అద్భుతంగా కనిపిస్తుందో! అందుకని అంతా సమంగానే వుంటుంది. ఎవ్వఋూ తప్పు చేస్తున్నారని మాత్రము అనిపించదు. ఆ దృశ్యాన్ని చూస్తే నాకు అలా అనిపించింది. చాలామందికి ఒక పెద్ద అపోహ యేంటంటే- ఆ గురువుల వలన నేను చాలా గొప్పవాడినైపోయాను, లేదా ఫలానా దానివలన నేను గొప్పవాడినైపోయాను అని కాదు. నిన్ను నువ్వు వుద్ధరించుకోవాల్సిందే తప్ప భగవంతుడూ ఏమీ చేయలేడు. కానీ శక్తి పనిచేస్తుందా, పని చెయ్యదా అనేది గురువుకీ తెలీదు.

గోశాలకుడు మహావీరుడికి శిష్యుడు. ఒకసారి గోశాలకుడికి మహావీరుడిని పరీక్షించాలనిపించి దారిలో ఒకచోట వున్న ఒక మొలకని చూపించి యిది బ్రతుకుతుందా లేదా అని మహావీరుడిని ప్రశ్నించాడు. మహావీరుడు ఆ చెట్టువంక ఒక క్షణం చూసి యిది బ్రతుకుతుందని చెప్పాడు. ఎందుకంటే మహావీరుడికి తను మొలక బ్రతుకుతుందని చెపితే గోశాలకుడు దాన్ని యెలాగో పీకుతాడని తెలుసు. ఆయన చూసింది యేమిటంటే- అసలు మొక్కకి బ్రతకాలనుందా లేదా అని. మొక్కకి బ్రతకాలనుంటే దాన్ని యెవ్వఋూ చంపలేరు. చనిపోవాలనుంటే దాన్ని యెవ్వడూ బ్రతికించలేడు.

www. missionrk.com
అలాగే మనిషిక్కూడా బ్రతకాలనుంటే బ్రతుకుతాడు. చనిపోవాలనుకుంటే చనిపోతాడు. చావుకి వయస్సు, రోగాలు కారణము కాదు. వయస్సు కారణము కాదని జ్వాలాకూల్ అంటాడు.

సర్వవ్యాపకమైన ఆ మానసిక స్థితికి రావటానికి ఐదు రకాలైన ఆలోచనలు మీ మనసులో వుండాలి. అవి– 1. అసతోమా సద్గమయ, 2. తమసోమా జ్యోతిర్గమయ, 3. మృత్యోర్మా అమృతజ్గమయ. అనాదిగా వస్తున్న యీ 3 సంకల్పాలకు మనము మఱో 2 ఆలోచనలు కలిపాము. అవి– 4. స్వార్థమునుండి పరమార్థము వైపుకి వెడుతున్నాము. 5. అవ్యస్థ నుండి సువ్యస్థ వైపు వెడుతున్నాము. ఈ మృత్యోర్మా అమృతజ్గమయ– దాటినవాళ్ళకే మిగతావి రెండు వస్తాయి. ఎందుకంటే చావులేని వాడికి స్వార్థము వున్నదనుకోండి, మొత్తము ప్రపంచము సర్వనాశనమై పోతుంది. పరమార్థ మున్నవాడికి వ్యవస్థ లేకపోతే అది సరిగ్గా వుపయోగపడదు. అందుచేత ఆ 5 బాగా అర్థము చేసికోండి. 1. అసతోమా సద్గమయ, 2. తమసోమా జ్యోతిర్గమయ, 3. మృత్యోర్మా అమృతజ్గమయ. 4. స్వార్థం మ్మా పరమార్థజ్గమయ. 5. అవ్యస్థ మ్మా సువ్యస్థాజ్గమయ.

THE CAUSE OF PRESENT CRISIS

The Law of rebirth or the Law of Evolution

ఈ మార్గములో మీరు పయనించాలంటే మీకు పరిణామక్రమము అర్థమవ్వాలి. మీరు యెందుకు పుట్టారో, ప్రకృతిలో వున్న విషయాలేంటో తెలియాలి. ఇక్కడ నుండి మీరు పరిణామక్రమంలో యెక్కడికి వెళ్ళాలో తెలిస్తే తప్ప మీకు ఆధ్యాత్మిక జీవితము ఒంటపట్టదు. అది తప్ప మీరు అన్నీ తెల్సుకుంటారు. ఉదా॥ టెండూల్కర్ భార్య పేరు తెల్సు. అమెరికా ప్రధాని యేమితింటాడో తెల్సు..... అంటే మీకు అనవసరమైన

www. missionrk.com
విషయాలెన్నో తెలుసు. కానీ మనము బ్రతుకుతున్నాము, చనిపోబోతున్నాము. చనిపోయేలోపు మీరు పరిణామక్రమంలో యెక్కడికి వెళ్ళబోతున్నారో తెలుసుకోకపోతే యీ జీవితము వ్యర్థ మని తెలియటములేదు. మీరెంత గొప్ప పదవులలో వున్నా అనగా అమెరికా అధ్యక్షుడివైపోయినా, ప్రధానమంత్రివైనా..... అవన్నీ వృథాయే. ఆ నియమాలు తెలుసుకో మంటున్నాడు. The Law of rebirth or the Law of Evolution: ఆ నియమాలు తెలియటానికి బ్లావెట్స్కీ వ్రాసిన గుప్తవిద్య అనే పుస్తకము చదవండి. అది చదివితే అమరత్వము వైపు వేసే మొదటి అడుగు మీకు తెలుస్తుంది. ఖీ

## 9. 'స్వస్తి ప్రజాభ్యః' పృథ్వి కోరిక

వారధిగా వుంటూ మనము చెయ్యవల్సినపని

పరిణామక్రమంలో వున్న నియమాలు స్పష్టంగా తెలియాలి. అవి తెలియటానికి కొన్ని పరీక్షలను ఎదుర్కొనాలి. THE CAUSE OF PRESENT CRISIS, points of crisis [days of examinations] పరీక్షా సమయాలు. అంటే the cycles of tension [attending classes] తరగతిలో కూర్చోని పాఠాలు వినటము అయిపోయిందన్నమాట. Of these opportunities you either profited or –by neglecting them- you temporarily failed. వీటిని మీరు సరిగ్గా వుపయోగించుకోకపోతే ఒత్తిడి సమయాలలో తప్పుతారు. The same critical factor acts also in the world of men and in groups and masses; today the point of tension for humanity is in such a situation.

www. missionrk.com

ఇది మానవజాతికి అటువంటి పరీక్షా సమయము points of tension వచ్చిందంటాడు జ్వాలాకూల్. the cycles of tension [attending classes అంటే తరగతులకు హాజరై విద్య నేర్చుకునే సమయము వచ్చింది. తరగతులకి హాజరవ్వాలి. ఆధ్యాత్మికజగత్తులో తరగతులు అంటే జ్ఞానయజ్ఞములో పాలుపంచుకోవడము. అందలో పాలుపంచుకోకుండా మేము ఆ మంత్రజపము చేస్తాము, యిది చేస్తాము మేము చేసేవే గొప్పవి అని అనుకుని యాంత్రికంగా చేసే పనుల వలన కొంపమునుగుతోంది.

The Hierarchy also stands at point of extreme and scientific tension- Scientific because induced and directed; you, can If you choose, picture these two great groups facing each other

ఇంకోటేంటి? వ్యక్తిగత జీవితంలో నీకు The cycles of tension [attending classes] తరగతులకి వెళ్ళి వినటము, points of crisis [days of examinations] ఆ తరువాత పరీక్షలు రాయటము జరుగుతుంది. ఋషిపరంపరకి మానవజాతికి మధ్యన అలాంటి శాస్త్రీయమైన ఒత్తిడి వచ్చింది. ఎందుకంటే అది –

induced కావాలని ప్రవేశపెట్టబడినది మఱియు

and directed; విశేష దిశ యివ్వబడినది. వైజ్ఞానికమైనది యెందుకంటే ప్రకృతిలో అలా జరగటంలేదు. విద్యార్థి పరీక్షనాళిక తీసుకుని దానిలో ఒక రసాయనాన్ని పోసి తరువాత పరీక్షించటానికి కావల్సిన యింకో రసాయనాన్ని కలుపుకుంటాడు. దాన్ని induced అంటాము. అలాగే ఆధ్యాత్మిక జగత్తులో కూడా జరుగుతోంది. ఇంకోటి directed; క్యాన్సర్‌కి మందు కావాలంటే ఆ దిశలో పనిచేస్తాడు. బి.పి.కి మందు కావాలంటే ఆ దిశలో పనిచేస్తాడు. induced and directed రెండూ చేస్తాడు. ఆ పని

www. missionrk.com
యిప్పుడు ఋషిపరంపర చేస్తోంది. ఎందుకు చేస్తోందంటే తనను తాను అభివ్యక్తి చేసుకునేందుకు. ఆ రెండు సమూహాలు ఒకదానికొకటి యెదుర్కొంటున్నట్లు కూడా నువ్వు వూహించుకోవచ్చు అంటాడు జ్వాలాకూల్ మహర్షి.

[Rama-Ravana yuddha- the sparking of mind; Kuruskhetra- developing soul contact, the Observer state-Krishna-Sakshi.]

రామ–రావణ యుద్ధము –బొడ్డువద్ద అమృతము అనగా సాధకుడు క్రింది మూడు కేంద్రాలలో జీవిస్తున్నాడు. జంతువువలె కాక మనస్సు వున్న మనిషిగా జీవించడానికి జరిగిన యుద్ధము కురుక్షేత్రయుద్ధము. క్రిందనున్న ఐదు కేంద్రాలు దాటి ఆజ్ఞాచక్రము వద్ద గురు స్పర్శతో జీవించడము. అనగా ద్రష్టగా జీవించడము. నేటి యుగసంధి కాలములో ద్రష్టనుంచి పరిణామక్రమానికి అనుసంధాన కర్తగావుండే స్థితిలో మానవజాతి జీవించాలి.

1.Those who are aware of the plan. Sensitive to Hierarchical impression and dedicated at any cost to the task [*Nasto mohah, Smrutirlabdwa, Karishye vachanam tava*] పరిణామక్రమం తెల్సున్నవాళ్ళు –నష్టోమోహః, స్మృతిర్లబ్ధ్వా .....– అనే స్థితిలో జీవిస్తారు. శ్రీరామశర్మ ఆచార్య, అరవిందో మొదలగువాటికి ఆ ప్రణాళిక తెల్సు. అయితే మన "గురు పరంపర", ఋషిపరంపర కాదు. ఋషులు యింకా బయటికి రాలేదు. వాళ్ళు వద్దామనుకుంటున్నారు. అలా వారు వద్దామనుకుంటున్నారన్న విషయము తెలిసిన వ్యక్తులు గురువులు. వీళ్ళు ఋషిపరంపర కాదు. క్రీస్తు, అరవిందో వీళ్ళందఱూ గురువులుకాదు. గురువుల ద్వారా మానవజాతిని పరిణామక్రమానికి అనుసంధానకర్తగా

www. missionrk.com

వుండేట్లు తయారుచెయ్యటానికి పంపించబడిన వ్యక్తులు. గురువులు ఆ స్థితికి  సిద్ధమైపోయి యేమి చెప్పారు?

**‘ నష్టోమోహః, స్మృతిర్లబ్ధ్వా, కరిష్యే వచనం తవ ’**

అనే స్థాయిలో జీవించాలి అని చెప్పారు.

“మా గురువు యేమి చెప్పారో అదే నేను చేస్తున్నానని” శ్రీరామశర్మ ఆచార్య అంటారు. శిరిడీసాయి –అల్లా మాలిక్ అంటాడు. అందుకని వీళ్ళంతా యెవరన్నమాట? ఋషులు కాదు. ఋషిపరంపరని బాగా అర్థము చేసికున్న వ్యక్తులు.

Those who are aware of the plan. Sensitive to Hierarchical impression and dedicated at any cost to the task.  ఋషుల ప్రణాళికను అవగాహన చేసుకొని వారు  యేది చెప్పినా ఆ పనికి ప్రాణము యిచ్చెయ్యటానికి కూడా సిద్ధమైన వ్యక్తులు. అలాంటి వ్యక్తుల సమూహము గురువులకు కావాలంటున్నాను.

గురువులకీ కుటుంబాలున్నాయి. వాళ్ళూ కుటుంబాలు పోషించుకున్నారు. వాళ్ళకీ ఋణానుబంధాలున్నాయి. ఆ ఋణానుబంధాలకి తగినట్లే వాళ్ళతోనే జీవించారు. అందుకని అలాంటి వ్యక్తుల సమూహము తయారుకావాలి. శ్రీరామశర్మఆచార్యగారు యేమంటారు? మీరు ఒక సంస్థగా మారి మీ పనులు చేసుకుంటూ యెక్కడున్న వాళ్ళు అక్కడే వుంటూ ఈ ప్రణాళికను ప్రజలకి అందించండి అని. ఈ ప్రణాళికను అందించటానికి గురువుగారు, అరవిందో మొదలగువారు కొంత సాహిత్యాన్ని అందజేశారు. ఋషుల ప్రణాళిక తెలిసినవాళ్ళు అంత సాహిత్యాన్ని యెందుకు తయారుచేసుంటారు? వాటిని

www. missionrk.com

చదువుకుని మనముకూడా వాళ్ళలా తయారవ్వాలనికదా? మఱి మనము వాటిని చదవకపోతే ఎలా? నేను శ్రీరామశర్మ ఆచార్య శిష్యుడినంటారు. కానీ ఆయన గురించి ఏమీ తెలీదు. అరవిందో సంస్థవాళ్ళేమంటారో దేవుడికి తెలియాలి.

శిరిడీసాయి 60 సంవత్సరాలపాటు శిరిడీలోనే కదలకుండా స్థిరంగా వున్నాడు. పని లేకుండా కూర్చున్నాడనా? ఆయన యేమి చేశాడు? **దేహోదేవాలయ ప్రోక్తః అన్న సూత్రానికి** కావాల్సిన బీజాలు అక్కడ వేసేశాడు. 60 సంవత్సరాలు అక్కడ కూర్చుని ఆయన చేసిన పని ఇది. చావడి, ద్వారకామాయి దగ్గఱే వుండేవాడు. అక్కడికి, యిక్కడికి తిరగడానికి 15 నిమిషాలు పడుతుందంతే. అంటే శిరిడీని విడవకుండా అక్కడే వుండి బీజారోపణ చేశాడన్నమాట. వఱందుకే యిన్ని లక్షలమంది ఆకర్షితులవుతున్నారు.

2. A small minority who can function in group formation if they choose.

గురువుల ప్రణాళిక తెల్సినవాళ్ళందఱూ కల్సి ఒక సమూహంగా యేర్పడి పని చెయ్యగలరు. వాళ్ళు ఋషుల ప్రణాళికకి ప్రాణాలిచ్చే శక్తి లేకపోయినా సమూహంగా తయారై ఒక్కొక్క గురువు చేసినదానికంటే యెక్కువ చెయ్యవచ్చు. శిరిడీసాయి శిరిడీలో 60 యేళ్ళున్నాకూడా యెవఱికీ ఆయన గురించి పెద్దగా తెలియలేదు. కానీ సాయి సమాధి వచ్చాక అది అంతర్జాతీయంగా ప్రసిద్ధిగాంచింది. శ్రీరామశర్మగారు వున్నప్పుడు శాంతికుంజ్ అంతర్జాతీయ సంస్థ కాదు. కానీ గాయత్రీపరివార్ వచ్చేటప్పటికి అంతర్జాతీయ సంస్థ అయ్యింది. కానీ వాళ్ళెవఱూ ఋషి పరంపరను గురించి చెప్పటము లేదు. నేడున్న యే ఆధ్యాత్మిక సంస్థ అయినా సరే. బ్లావెట్స్కీ గుప్తవిద్యలో అదే రాసింది. శ్రీరామశర్మ గురుదేవులు మాట్లాడితే

www. missionrk.com

అదే చెపుతారు. వెంకయ్యస్వామి 101 మంది ఋషుల జ్ఞానము వినటమే కాకుండా వాళ్ళ పనిని యెవ్వఋూ చెయ్యకపోతే తాను ఒక్కడే ఆ పనిని చెయ్యదలచి, ఆ పనిలో భాగంగానే నెల్లూరు దగ్గఋన్న కాకివాయి స్థలాన్ని మూరలతో కొలిచారు.

A small minority who can function in group formation if they choose. అతి చిన్న సమూహములు కలిసి పనిచేస్తామని నిర్ణయించుకుంటే? పని జరుగుతుంది. A small minority who can function in group formation if they choose. గురువులు మీరు చెప్పినట్లు వినాలి తప్ప మీరు గురువుల మాట వినరు. they didnot choose అని యిప్పుడు మీకు అర్థమైనదికదా! అవగాహనతో చేసే చిన్న సమూహాలు చాలు.

The two great necessities to create heaven on earth are, vision-the vision of group work, of group relationships, group objectives and the group fusion to the larger Whole, plus living organization. The 'group aroma' is based on non-criticism, sensitivity and love. Group thinking, group visualization and group meditation must form the core of work. All should have the clear understanding of basic science of occultism, which is that of ENERGY and the result of its impact upon FORCES.( National Forces)

ఇక్కడ రెండు ముఖ్యమైన చెయ్యవల్సిన విషయాలని చెపుతున్నాడు.

1. The vision of group చూడటము. ఏమి జరగబోతోందో అన్న దృశ్యమును సామూహిక అవగాహనతో చూడటము.

2. The 'group aroma' is based on non-criticism, sensitivity and love. – విమర్శ వుండకూడదు; ఒకరితో ఒకరు ప్రేమగా, సున్నితంగా వుండాలి

www. missionrk.com
అనే దివ్యతత్త్వము యీ సమూహానికి వుండాలి.

వాళ్ళ మధ్య వాళ్ళకి ప్రేమ వుండాలి. ప్రేమ వుంటే యేమి చేస్తాడంటే తనకంటే ముందు తనకి నచ్చిన వాళ్ళని ముందుకు తోస్తాడు. ఉదా॥ అమ్మా నాన్నా కొడుకు సత్యసాయి దర్శనానికి వెళ్ళారు. ఆయన ఒక్కళ్ళకే దర్శనమిస్తానంటే యెవరిని పంపిస్తారు. కచ్చితంగా పిల్లవాడినే. అందుచేత మీకు ప్రేమ వున్నదా లేదా అనేది యెప్పుడు తెలుస్తుందంటే మీకంటే ప్రాముఖ్యత మీ ప్రక్కనున్న వాళ్ళకి యిస్తున్నారా లేదా అనే దాన్నిబట్టి. నేనే అంతా చెయ్యాలి, మంచంతా నాకే జరగాలి అని అనుకోవు. నీకు ప్రేమ వుంటే ఎదుటివాడు చేతకానివాడైనా, తక్కువ స్థాయివాడైనా వాడిని ముందుకు తోస్తావు. అందుచేత యీ మూడు లక్షణాలు ఉండాలి. 1. non-criticism, విమర్శించకుండా వుండటము. 2. sensitivity సున్నితత్వము. 3. love ప్రేమ. ఇదీ the core of work.

కానీ Group thinking, group visualization and group meditation 1. సామూహికంగా ఆలోచించటము, 2. సామూహికంగా దృశ్యాన్ని దర్శించటము, 3. సామూహికంగా ధ్యానము చెయ్యటము రావాలి. ఈ సామూహిక ఆలోచనలు శాస్త్రవేత్తలు చేస్తారు. వాళ్ళు అమెరికాలో ఒక సమూహంగా వుండవచ్చు, కెనడాలో ఒక సమూహంగా వుండివుండవచ్చు..... కానీ వాళ్ళంతా క్యాన్సర్‌కి మందు కనిపెట్టాలంటే దాన్ని గురించే అందఱూ ఆలోచిస్తారు, పనిచేస్తారు.

1. Group thinking సామూహిక ఆలోచన.

2. group visualization సామూహిక దర్శనము. ఆ దర్శించటంలో యింతకు ముందు చెప్పినట్లు శాస్త్రవేత్తలు క్యాన్సర్‌కే మందు గురించి ఆలోచిస్తారు కానీ అమెరికావాడు అతనున్న దేశ కాల వాతావరణ పరిస్థితుల మీద

www. missionrk.com
ఆధారపడి దర్శిస్తే, కెనడావాడు తన దేశ కాల వాతావరణ పరిస్థితుల మీద ఆధారపడి దర్శిస్తాడు.

3. group meditation. సామూహిక ధ్యానము అంటే లక్ష్యమును సాధించటానికి, గురువుల అనుగ్రహాన్ని పొందటానికి సామూహిక ధ్యానము చెయ్యడము.

All should have the clear understanding of basic science of occultism, which is that of ENERGY and the result of its impact upon FORCES.

ENERGY అంటే ఊర్జ. FORCE అంటే శక్తి. ఊర్జా యొక్క ప్రభావము శక్తిమీద యెలా వుంటుంది? మన శరీరంలో అనేక రకాలైన శక్తులున్నాయి. డైజెష్టివ్ ఫోర్స్, మెంటల్ ఫోర్స్.... కానీ యివన్నీ ప్రాణికి శక్తి (ENERGY) లేకపోతే పనిచెయ్యవు. అంటే మనము విద్యుచ్ఛక్తిని ENERGY అని అంటే విభిన్న పరికరాలలో అది శక్తిగా పనిచేస్తుందని అనవచ్చు. విద్యుత్ ఊర్జ టి.వి.లో కాంతి మఱియు శబ్దముగా, ఫ్రిజ్‌లో చల్లదనముగా, హీటర్‌లో హీట్ ఫోర్స్‌గా పనిచేయటము మొదలగునవి.

THE NEW ORDER WILL BE BROUGHT INTO EXPRESSION BY THE PLAY OF SPIRITUAL ENERGY UPON THE FORCES IN THE THREE WORLDS, AND THIS WILL BE THE TASK OF THE GROUPS WHEN ORGANISED AND FUNCTIONING CORRECTLY. మనలో అఖండ మండలాకారంగా వున్న ఆధ్యాత్మిక ఊర్జ.

THE FORCES IN THE THREE WORLDS –ఖనిజజగత్తుకి సంబంధించి దానిలో వుండే శక్తి. ఉదా॥ ఇనుము నీ శరీరములో కొంత

www. missionrk.com
శాతంలో లేకపోతే నువ్వు బలహీనపడిపోతావు. తరువాత వృక్షజగత్తు యొక్క శక్తి. ఏదో కారణాల వలన మీకు ఒక సంవత్సరంపాటు కాయగూరలు లేకుండా చేస్తే మీ శరీరంలో విటమినులు వుండవు, కాల్షియమ్ అవీ కూడా వుండవు. అందుకని అది యే శక్తి? వృక్షజగత్తు యొక్క శక్తి. తరువాతది జంతుజగత్తు యొక్క శక్తి. పాలు, పెరుగు, వెన్న... ఇక్కడ నేను చాలా చిన్న వుదాహరణలు మాత్రమే చెపుతున్నాను. కానీ భూమిలోంచి వచ్చే యింకా చాల శక్తివంతమైన శక్తులున్నాయి. భూర్ –లోకమునుండి వచ్చే శక్తి, భువః –లోకమునుండి వచ్చే శక్తి, సువః –లోకమునుండి వచ్చే శక్తి మూడూ ఉన్నాయి. వాటి మీద సవితా ఊర్జాని పనిచేయించగలగాలి.

ఇప్పుడు మనకి 10 యింద్రియాలున్నాయి కనుక 10 శక్తులున్నాయని అనుకోవచ్చు. THE PLAY OF SPIRITUAL ENERGY. గాయత్రీ మంత్రము మొత్తము ఆధ్యాత్మికఊర్జ ఒక్కొక్క యింద్రియంతో యెలా పనిచేస్తుంది? వాటిని యెలా నియంత్రిస్తుందని తెలుపుతుంది. ఆ విద్యని దశభుజి గాయత్రీ మహావిద్య అంటారు. గాయత్రీ మహావిజ్ఞాన్‌లో 10 యింద్రియాల గురించి గురువుగారు చెప్పింది అది.

Some small understanding of the significance of the above words, can be gained if you will watch the effect that you produce in your environment during those times when you do succeed in living as souls, and are therefore expressing SOUL ENERGY, and thus counteracting THE PERSONALITY FORCES in yourselves and in those around you. [The lives of all great people show this effect.]

ఇప్పుడు మనమూ జీవిస్తున్నాము. శ్రీరామశర్మ ఆచార్యా జీవించారు. మనము శక్తికి లొంగిపోయి అనగా యింద్రియాలకి

www. missionrk.com

లొంగిపోయి వాటికి దాసుడిగా బ్రతుకుతున్నాము. గురువుగారిలో ఉన్న ఆధ్యాత్మిక ఊర్జకి ఆ శక్తులు లొంగిపోయాయి. అలాగే ప్రతి మహానుభావుడి జీవితము కూడా.

ఒక చిన్న పిల్లవాడు అయిన భగత్‌సింగ్ బ్రిటీష్ వాళ్ళ స్థావరము ప్రక్కనున్న ఖాళీస్థలములో బాంబు వేశాడు. ఆ బాంబే బ్రిటీష్ వాళ్ళమీద వేసుంటే వాళ్ళందఱూ చనిపోయేవారు. కానీ అలా చెయ్యలేదు. కేవలము మేము యిది యిలాగే చేస్తాము; అప్పుడు ప్రపంచం గుర్తించాలని చెప్పి ఖాళీ ప్రదేశంలో బాంబు వేస్తాడు భగత్‌సింగ్. అదీ శక్తే. ఇంకోడైతే చేతిలో శక్తి వున్నది కనుక వాళ్ళమీదే వేసేసి వుండేవాడు. కానీ భగత్‌సింగ్ అలా వెయ్యలేదు. పట్టుబడితే వురిశిక్ష పడుతుందని తెలుసు. మేము గాంధీగారిని ఒప్పిస్తాము, నీకు వురిశిక్ష పడకుండా చేస్తామంటే అదే మీరు చేస్తున్న తప్పు. ఒక్క భగత్‌సింగ్ వురికంబమెక్కితే అనేకమంది భగత్‌సింగ్‌లు వస్తారని అన్నాడు. అతను అలా అపోహపడ్డాడు. కానీ రాలేదు. ఎందుకంటే అతనిలో ఉన్న ఆత్మఊర్జ. అతని వ్యక్తిత్వపు శక్తిని గెలవగలిగింది కానీ మిగతా వాళ్ళెవ్వఱిని గెలవలేకపోయింది. లేకపోతే భగత్‌సింగ్‌ని వురికంబమెక్కించటానికి బ్రిటీష్ ప్రభుత్వము యెంత గడగడలాడిపోయింది!! ఒకరోజు ముందే అతనికి వురిశిక్ష వేశారు. ఎందుకంటే అతని తల్లిదండ్రులూ వాళ్ళూ వస్తే భగత్‌సింగ్‌కి వురిశిక్ష వెయ్యకుండా వాళ్ళంతా యెదురుతిరుగుతారని తెల్సు వాళ్ళకి. బ్రిటీష్ రాజ్యము పని అయిపోయిందని వాళ్ళకి అర్థమైపోయింది. అదీ ఆత్మ యొక్క ఊర్జ అంటే అదీ. అది ఆధ్యాత్మికఊర్జ.

THE WORLD CRISIS:

The stimulation which was setup and the light which was permit-

www. missionrk.com

ted in the 1925 hierarchical conclave led to three results.

ప్రతి 100 ఏళ్ళకొకసారి యీ ఋషిపరంపర సమావేశమౌతూ వుంటుంది. 1825లో సమావేశమైంది. 1925లో సమావేశమైంది. మళ్ళీ యెప్పుడు కలుస్తుంది? 2025లో మళ్ళీ సమావేశమౌతుంది. 1925 సమావేశమునకు మనము చాల దగ్గఅపడ్డాము. 1825 సమావేశములో వాళ్ళు మూడు నిర్ణయాలు తీసుకున్నారు.

1.The in flow of Christ principle of spiritual or true love, free from emotionalism and selfish intent-resulted . in movements of peace, world-understanding, good will, philanthropic effort and the awakening of masses to the issues of brotherhood.

2. Stimulation of principle of relationship. Resulted in all communication and transport developments.

3. It is the most dominant spiritual energy now. For the first time making its impact upon humanity directly and is not stepped down, as has been hitherto the case, through the transmission via the Hierarchy of Masters. It is this force, in conjunction with the energy of love, which will open the Mysteries of Initiation. It was The will or power from Shamballa. Only twice it was used before This is the third time.dangerous but permitted because it was realized that masses would remain unresponsive to it, until properly trained. Therefore do not worry if many cannot stick. But we will go on developing groups responsive to this direct Shamballa Energy. It might greatly stimulate and intensify the mental and more potent type of man. Its effect on ambitious and powerful personalities is to be care-

www. missionrk.com

fully monitored, but can be offset by the growth of sense of brotherhood brotherhood and love.

1. క్రీస్తు ఊర్జా యొక్క శక్తి ధారలలో తీవ్రత పెంచుట. దీనివల్ల నిజమైన ప్రేమ, భౌతిక స్పందనలకు లొంగకుండా స్వార్థపూరిత లక్ష్యములు లేకుండా ప్రపంచములో శాంతి కొఱకు ప్రయత్నాలు, ప్రపంచ అవగాహన కొఱకు ప్రయత్నాలు, అందఱికీ మేలు చేసే కార్యక్రమాలు, యితరులకు సహాయపడే కార్యక్రమాలు మఱియు నిద్రాణమైయున్న మానవజాతిని వారియొక్క సామూహిక భ్రాతృత్వము వైపు వెళ్ళేటట్లు చేయుట.

2. Stimulation of principle of relationship సంబంధబాంధవ్యాల మధ్య వున్న సిద్ధాంతమును తెలిసుకొనుట. ఋషులు యేర్పరిచిన కుటుంబ వ్యవస్థ భారతదేశంలో చాలా భాగము మూలపడింది. తల్లి, తండ్రి, భార్య, అన్న, అక్క, చెల్లెలు, తమ్ముడు వీళ్ళు యెలా జీవించాలి? వీఱిమధ్య యేవిధమైన యిచ్చిపుచ్చుకోవటాలు వుండాలి? అనే భౌతిక, మానసిక, భావనాత్మకమైన నియమాలు అందఱికీ తెలిసేవి. కానీ యీనాడు కుటుంబ వ్యవస్తలు పోయి సంస్థాగత వ్యవస్థలు వస్తున్నాయి. ఆ సంస్థలో కుటుంబ వ్యవస్థే communism లోని brotherhood. ఇప్పుడు ప్రకృతిలో వ్యక్తిగత ఋణానుబంధాలు లేవు. కేవలము ఋణాలు మాత్రమే వున్నాయి. అనుబంధాలు లేవు. ప్రకృతిలో యీ అనుబంధాలు యెక్కడెక్కడో వుండవచ్చు. ఋణాలు వుండవు. ఈ అనుబంధాల ప్రకటీకరణ కొఱకే యీ ప్రచార రవాణా సౌకర్యాలు యేర్పడ్డాయి. ఈ అనుబంధాలున్న ప్రదేశము యెంత దూఱమైనా వెళ్ళి ఋణము తీర్చుకుని రాత్రికి సొంత యింటికి తిరిగి వచ్చేయండి. వెళ్ళలేనప్పుడు communications ద్వారా అనుబంధాలు పెంచుకోండి. ఋణ, అనుబంధ సంబంధాలను పెంచుకోవటానికి నేడు విపరీతంగా అభివృద్ధి చెందుతున్న ప్రచార, రవాణా

www. missionrk.com

సౌకర్యాలు భవిష్యత్తులో చాల బాగ ఉపయోగపడతాయి. అనుబంధాలు పెంచుకోవాలితప్ప ఋణాలు పెంచుకోకూడదు. స్విచ్ వేస్తే తీగలో విద్యుత్ ప్రవహిస్తుంది. ఆపి వేస్తే తక్షణమే ఆగిపోతుంది. ఇది అనుబంధము. స్విచ్ ఆపినా మోహంతో విద్యుచ్ఛక్తి వుండాలి అని అనుకుంటే అది జరగని పని. కనుక మీరు బాధపడతారు. ఇది ఋణము.

3. చాలా శక్తివంతమైనది ఆధ్యాత్మిక ఊర్జా spiritual energy. ఋషిపరంపర యొక్క భాగస్వామ్యము లేకుండా యీ ఆధ్యాత్మిక శంబళశక్తి మానవజాతికి తిన్నగా అందుతోంది. ఈ ఆధ్యాత్మిక ఊర్జా యేమిటంటే క్రీస్తు సిద్ధాంతము లేక energy of love, ప్రేమయొక్క శక్తితో కల్సి దీక్షా విజ్ఞానము యొక్క మూసివున్న తలుపులు తెరుస్తుంది. ఈ మూడింటిని జాగ్రత్తగా అర్థము చేసికోండి.

1. ఆధ్యాత్మికశక్తి అనగా మిమ్మల్ని జీవింప చేస్తున్న ప్రాణశక్తి లేక సంకల్పశక్తి. ఈ సంకల్పశక్తి యిప్పుడు మనము పైపైపుగా భౌతిక సుఖాలను ప్రోది చేసుకోవడానికి మాత్రమే వుపయోగపడుతున్నది. ఈ ప్రాణశక్తిని గురుసత్తా కార్యక్రమాలకు వుపయోగించుకోవటానికి తగిన స్థాయికి అభివృద్ధి చేసుకోవాలి. దీనికొఱకు ముందు గాయత్రీ సాధన తర్వాత సావిత్రీ సాధన తర్వాత గురువుకు పరిపూర్ణ సమర్పణగా గురు నామస్మరణ చేసుకుంటారు. ఈ మూడు సాధనలు యీ పుస్తకము చదువుతున్న వ్యక్తి లేక సమూహము కొన్ని వేలసంవత్సరాలబట్టీ చేస్తూనే వున్నాయి. అంటే శంబళనుండి వచ్చే యీ మూడు శక్తులను కలిపి ఒక త్రిపుటిగా వుపయోగించుకునే వ్యక్తులు మీరు. ఆ మూడు శక్తులు గాయత్రీ, సావిత్రీ, గురుశక్తి.

దత్త అవతారాలుః– రమణమహర్షి, జిల్లెళ్ళమూడి అమ్మ యీ శంబళశక్తికి స్పందించే విధానాన్ని తెలిపారు. పూజ్య గురుదేవులు శ్రీరామశర్మ ఆచార్య

www. missionrk.com

యీ మూడు శక్తులని యెలా వుపయోగించుకోవాలో తెలిపారు. అంతేకాక వేఱువేఱుగా ప్రతి ఒక్క శక్తి యొక్క సాధనలని వైజ్ఞానికంగా, స్పష్టంగా వివరిస్తూ, పరిపూర్ణముగా గురుసమర్పణ యెలా చేసుకోవాలో తెలిపారు.

ఒకటి మాత్రము గుర్తుంచుకోవాలి. గురు సమర్పణ అనగా యెక్కడున్నవాళ్ళు అక్కడేవుండి కుటుంబాల్లోనే వుంటూ, ఋణాలను తీర్చుకుంటూ గురువుతో అనుబంధాలను పెంచుకుంటూ, ఆ అనుబంధాలకి మాత్రమే ప్రాముఖ్యతనిస్తూ, క్రీస్తు–బుద్ధుడి యొక్క ప్రేమ–ప్రజ్ఞ శక్తులతో సంబంధము పెట్టుకుంటూ దీక్షా–విజ్ఞానమును మళ్ళీ మానవజాతికి అందించటానికి లక్ష్యసాధనా మార్గాన్ని తెల్సికొని అందించాలి.

ఈ విధానమును తెల్సుకొనుటకు హిరణ్యకశ్యప–హిరణ్యాక్ష, రావణ–కుంభకర్ణ మఱియు శిశుపాల–దంతవక్త్రులుగా చెప్పబడ్డ వ్యక్తులలో వున్న దుష్టత్వము మన చేతనత్వంలో సంహరింపబడాలి. దానికే ప్రహ్లాద చరిత్ర, శ్రీరామచరిత్ర, శ్రీకృష్ణ చరిత్రలను చదువుకుంటాము. ఈ మూడు జీవిత విధానాల పూర్ణాహుతే దీక్షా విజ్ఞానముగా మారుతుంది.

ప్రహ్లాద చరిత్రలో నామజపము,

రామ చరిత్రలో గాయత్రీవిద్య,

శ్రీకృష్ణ చరిత్రలో సావిత్రీవిద్యల గురించిన అవగాహన వస్తుంది.

సంకల్పశక్తిని నియంత్రణలో వుంచటానికి యీనాడు ఋషిపరంపర మానవజాతికి, శంబలశక్తికి మధ్య వారధిగా లేదు. అందువల్ల యీ శంబళ శక్తికి స్పందించిన మానవజాతిలోని కొంతమంది చాలా తీవ్ర గందరగోళములో పడవచ్చు. అవే యీనాడు రకరకాలైన కాలుష్యాలుగా

కనిపిస్తున్నాయి. అందులో ముఖ్యముగా రాజనీతిజ్ఞులలో, వైజ్ఞానికులలో, వ్యాపారస్తులలో, కళాకారులలో, సాహితీవేత్తలలో యిది యింకా స్పష్టముగా కనిపిస్తుంది. భౌతిక సుఖసంపదల కొఱకు పడే వెంపర్లాట యెక్కువయింది. కానీ యిది యెక్కువ కాలము వుండదు. అలాంటివారు మారనైనా మారతారు లేదా నాశనమైపోతారు. అంతేకానీ మానవజాతికి యే ప్రమాదమూ రాదు. అందువల్ల యెక్కువమంది యీ మార్గములోకి వచ్చి నిలబడలేకపోతే బాధపడవద్దు.

శంబళశక్తికి సూటిగా స్పందించగలిగే సమూహాలను పెంచుకుంటూ పోదాము. దీనివలన యెక్కువ బాధ్యతలను స్వీకరించగలిగే మానసిక, భావనాత్మక స్థాయి కలిగిన వ్యక్తులు అభివృద్ధిచెందుతారు. వారు ప్రేమతో కూడిన ఆధ్యాత్మిక ఊర్జాను రాబోయే యుగానికి కావలసిన రీతిలో అందజేయగలుగుతారు. ప్రేమ, భ్రాతృత్వ భావనలు వికసించటము వలన స్వార్థపూరిత వ్యక్తుల యొక్క ఋణాత్మక క్రియాకలాపాలు శాంతిస్తాయి.

శంబళశక్తిని రామాయణ కాలంలో మొదటిసారి, మహాభారత కాలంలో రెండవసారి వాడారు. ఆ ఋషిపరంపర మానవజాతికి దాన్ని అందించటానికి దాని శక్తిని తగ్గించింది. కానీ ఈసారి ఋషిపరంపర అలా చేయలేదు. 1925లో దిగిన ఆ శక్తిధారని వున్నదున్నట్లుగా మానవ జాతిని పట్టుకోనిచ్చింది. దానివలన చాలామందికి యిప్పుడు గందరగోళంగా వుందన్నమాట. అసలేమీ అర్థము కావటంలేదు. కానీ It is this force, in conjunction with the energy of love, which will open the Mysteries of Initiation. Mysteries of Initiation. ఈ దీక్షా ప్రకరణలో రెండు శక్తులు కదులుతున్నాయి. 1. ఋషిపరంపర. 2. శంబళశక్తి. వీటినుంచి వచ్చే శక్తులని కలుపుకోగలినప్పుడు దీక్షా విజ్ఞానము ఫలిస్తుంది. అందుకని నేను యెప్పుడూ యేమంటాను? ప్రతీదీక్షకి హాజరయ్యి దీక్ష తీసుకోండి

www. missionrk.com

అని. ఎందుకంటే ఒక దీక్షలో ప్రసరించే శక్తిధార వేఱు, ఇంకో దీక్షలో ప్రసరించే శక్తిధార వేఱు. రెండూ వేఱువేఱు. ఈ శక్తిధారలు తర్వాత దీక్షలో యింకా తీవ్రంగా దిగుతాయేమో తెలీదు.

ఆ శక్తి ప్రమాదకరమైనదే; కానీ గురువుల ధైర్యము యేమిటంటే చాలామంది దానికి స్పందించరని. చాలామంది స్పందించకపోయినా కొంతమంది స్పందించగలరు. అంటే అర్ధమేమిటి? దానికి తట్టుకున్నారనేగా! తట్టుకున్నారు కనుక అనేకసార్లు బోర్లాపడినా లేచి నిలబడగలరన్న ధైర్యం వాళ్ళకుంది.

But we will go on developing groups responsive to this direct Shamballa Energy.

కానీ వాళ్ళందఱి కోరికా యేంటంటే యెక్కువమంది వ్యక్తులున్న రకరకాల లక్ష్యాలు గల సమూహాలతో శంబళశక్తికి స్పందించాలని. అలా స్పందించిన వాళ్ళు పెట్టినవే యీ సంస్థలన్నీ కూడా. ఉదా॥ సత్యసాయి సంస్థ, థియోసాఫికల్ సంస్థ. సామూహికంగా పనిచేసే యితర సంస్థలన్నీకూడా శంబళకి స్పందిస్తున్నాయి.

## ప్రస్తుత విపత్కర పరిస్థితులకి కారణము :

The Law of rebirth or the Law of Evolution:

ఈ రెండు నియమాలు మనకి బాగా అర్థమవ్వాలి.

The Law of rebirth – పునర్జన్మ అంటే పై లోకాల నుండి క్రిందికి దిగిరావటము.

the Law of Evolution: –పరిణామక్రమములో యీ లోకంలో సరిగ్గా

www. missionrk.com

జీవించటము.

Today we are watching the death of a civilization or cycle of incarnation of humanity. All old must go or renovated to new needs. It is beneficent and should not be obstructed by clinging to old values and traditions.

అందుచేత మానవ శరీరంలో వున్న మనిషి యెలా జన్మించి, చనిపోయి, మళ్ళీ పుడుతున్నాడో అలాగే మానవజాతి మొత్తము చనిపోతోంది, పుడుతోంది. అలా మానవజాతి పుట్టి, చనిపోవటాన్నే యుగసంధి కాలమని అంటారు.

The Stages of death and birth can be easily grasped- 1914 to 1918 first world war- pain and death of old forms. 1939 to 1945- second world war- of birth pangs of new order and of new civilization through which humanity's sense of life can express itself. *It is the death of the personality of humanity and the coming of the soul.*

అందుచేత మానవజాతి పాతకాలపు రూపాలకు సర్వనాశనము జరిగిందెప్పుడంటే 1914 –1918 సంవత్సరాల మధ్యలో అంటే మొదటి ప్రపంచ యుద్ధమప్పుడు. 1939 నుండి 1945 వఱకు నూతన జన్మ అంటే పురిటి నొప్పుల సమయమది. పురిటి నొప్పులు మొదలయ్యాక శిశువు అప్పుడే జన్మ తీసుకోవచ్చు లేక కొంతకాలం తరువాతైనా పుట్టవచ్చు. ఇప్పటి పరిస్థితి చూస్తూ వుంటే యింకా పురిటి నొప్పులు పడుతున్నట్లుగానే ఉంది. కానీ క్రొత్త మానవజాతి వచ్చినట్లు కనిపించటము లేదు.

www. missionrk.com

The Adepts gave as gifts to children many great scientific inventions not yet dreamed by us. They used but did not understand them. The control of matter, air and water was not the result of human understanding, knowledge or effort.

ఇక్కడ మీరేమి గుర్తుంచుకోవాలి. రామాయణ కాలంలో యీనాటి శాస్త్రీయ జ్ఞానమునకు అందని పరికరాలు ఆనాడున్న రాజపురోహితులు అనబడే ఋషిపరంపర ద్వారా అందివ్వబడ్డాయి. ఆ కాలమునాటివారు వాటిని వుపయోగించుకున్నారు తప్ప వాటి మీద శాస్త్రీయ అవగాహనను పొందలేదు. పృథ్వి, నీరు, నిప్పు, గాలి, ఆకాశములను వారు గురువుల ఆదేశాల మేఱకు వాడేవారు. ఇప్పుడింక ఆ గొప్ప పరికరాలను మనిషి పట్టుకోవాలి. కానీ పట్టుకోలేక పోతున్నాడు. చక్రాలు (CYCLES) అంటే యీ క్రొత్త పరికరాలు రావటము పాతవి పోవటము అనేది క్రొత్తనీరు వచ్చి పాత నీరు కొట్టుకుపోవటము లాంటిది.

THESE CYCLES ARE SIMILAR TO THE INBREATHING AND OUT BREATHING OF THE PHYSICAL ORGANISM OF MAN. KÇ¢Hê•<Íq =°x+² †³òH›ø LKŒó•Þ‹¬ xKŒó•Þ‹¬• …ìO\÷q. THE RHYTHM OF CONCENTRATION IN CITIES IS BEING SUBSTITUTED TO THE RHYTHM OF DISPERSION TO COUNTRYSIDE. THIS WILL HELP HUMANITY TO GIVE NEW VALUES TO LIVING. ప్రాణాయామాలను బాగా అర్థము చేసికుని ఆ మార్పులను మీలో తెచ్చుకోవాలి. ఆ మార్పుల వల్ల పెద్ద పట్టణాలకి పోవటమనే అలవాటుపోయి పల్లెటూరు వాతావరణానికి వెళ్ళిపోయే రోజు వస్తుంది.

అది మానవజాతికి క్రొత్త వెలుగునిస్తుంది. అందువలన పట్టణాలలో మన

www. missionrk.com

సంస్థకు భవనాలు పెడతామంటే నేను ఒప్పుకోవటంలేదు. పల్లెల్లో పెడితేనే నూతన కుంభయుగ జీవితము అర్థమౌతుంది తప్ప పట్టణాలలో అర్థము కాదు. కాబట్టే మన సంస్థలని హైదరాబాద్‌లో పెడతాము, మద్రాసులో పెడతామంటే ఒప్పుకోలేదు.

The cleavage between these two groups caused the abrupt close of Atlantean civilization. Then for the good of humanity the Hierarchy withdrew leaving man to find his own way. [*the reason for individuals to determine strength his goal and the large number of possibilities now available can be easily grasped.*]

ఇప్పుడు రెండు సమూహాలు వచ్చాయి. 1. ఋషిపరంపరతో సంబంధము పెట్టుకుని వాళ్ళిచ్చిన ఆ దైవీ వరదానాలను మానవుల సుఖము కొఱకు వినియోగించే పూర్వకాలపు శాస్త్రవేత్తలు అనగా విశ్వామిత్రుడు, వశిష్ఠుడు....మొదలగువారు. వాళ్ళు రాజుల దగ్గఱ పురోహితులుగా, రాజ గురువులుగా వుండేవారు. ఆ రాజుకి కానీ రాజ్యానికి కానీ యుద్ధాలు, కష్టములు యేవైనా వస్తే తమ యొక్క శక్తితో వాళ్ళు చమత్కారాలు చేస్తూండేవాళ్ళు. దానితో మానవజాతి సుఖాలను బాగానే అనుభవించింది.

2. మానవజాతి

The cleavage between these two groups caused the abrupt close of Atlantean civilization.

మధ్యలో స్వార్తపరుడెవడో వచ్చాడు. వాడివల్ల వీళ్ళిద్దఱి మధ్యా భేదాభిప్రాయాలు వచ్చినాయి. వీళ్ళిద్దఱి మధ్యనా యెప్పుడైతే అవగాహనా లోపమొచ్చిందో అప్పుడు వ్యవస్థ అంతా సర్వనాశనమైపోయింది.

www. missionrk.com

The abrupt close of Atlantean civilization. Then for the good of humanity the Hierarchy withdrew leaving man to find his own way. దానితో గురువులు ప్రక్కకి తప్పుకున్నారు.

Atlantean civilization మాయమైపోయింది. కానీ ఈ శంబళశక్తి రావాలని ఋషుల కోరిక కదా! అందుచేత వాళ్ళు మనిషికి యీ విషయంలో యే విధమైన సహాయము చెయ్యలేదు. దానితో మనిషి యిప్పుడు తన కాళ్ళమీద తనే నుంచుని ఆ శక్తిని పట్టుకోవటానికి అవస్థ పడుతున్నాడు.

THIS SELFISHNESS MAY SHOW IT SELF THROUGH ACTIVE AGGRESSION OR AN ACTIVE NEUTRALITY. THOSE NATIONS WHO PARTICIPATE IN NO WAY IN THIS STRUGGLE WILL LOSE MUCH AND-ENHANCING THEIR OWN SELFISH STRUGGLE AND CLOUDING THE REAL ISSUE IN BEAUTIFUL WORDS- WILL HELP TO PROLONG THE STRUGGLE AND HOLD BACK THEIR OWN PEOPLE FROM USEFUL OPPORTUNITY.

మానవజాతి చెయ్యవల్సిన పనులు

1. SHOW ITSELF THROUGH ACTIVE AGGRESSION

మానవజాతి రెండు నిర్ణయములు తీసుకోవాల్సివస్తుంది. నా స్వార్థమే, నా రాజ్యమే, నా వాళ్ళే బాగుపడాలి అని అనుకుంటూ; దానిని పొందటము కోసము ఇతరుల మీద దాడిచేస్తుంది.

2. AN ACTIVE NEUTRALITY. – తటస్థంగా వుండటము.

ఎవరైతే యీ యుద్ధంలో పాలుపంచుకోకుండా మేము తటస్థంగా

www. missionrk.com
వున్నామంటారో వాళ్ళు చాలా కోల్పోతారు. అంతేకాక అందమైన మాటలు మాట్లాడి మేము చాలా మంచివాళ్ళము, యుద్ధము చెయ్యము అంటారో వాళ్ళ జాతి మొత్తము వెనకబడిపోతుంది. చాలా అద్భుతమైన అవకాశము కోల్పోతుంది.

Blame not the personalities involved, they are the agents of destiny, they are the embodiments of the personality of humanity.

వాళ్ళవలన యిలా జరిగింది వీళ్ళవలన యిలా జరిగిందని యితరులను నిందించకండి. ఎందుకంటే దేశానికి రాజు అయిన వ్యక్తి మనందఱి లక్షణాలను పుణికిపుచ్చుకునే రాజయ్యాడు కనుక.

Therefore blame yourself for what is transpiring today and DO NOT EVADE RESPONSIBILITY, humanity must take action and will do so. Therefore blame yourself for what is transpiring today –ఏది జరుగుతున్నా దానికి కారణము నీవే. నిన్ను నీవే నిందించుకో. అన్ని పరిస్థితులకి కారణము నీవే. ఇదే విషయాన్ని శ్రీరామశర్మ ఆచార్య కూడా చెప్పారు కదా! జ్వాలాకూల్ మహర్షి కూడా బాధ్యతల నుండి తప్పించుకోకండి అని చెపుతున్నారు.

humanity must take action and will do so. The battle is therefore between the form side of life and the soul. It is the conflict between the personality of humanity (expressing the material values as the dominant factor in life experience) and the soul of humanity (expressing the spiritual values as the dominating factor in human affairs) is identical with the same conflict in the individual.

వ్యక్తిగతంగా యెలాగైతే యుద్ధము జరుగుతోందో అలాగే మానవ

www. missionrk.com

జాతి యొక్క ఆత్మకు, మానవజాతి యొక్క శరీరానికి మధ్య యుద్ధము జరుగుతోంది. మహాభారత యుద్ధము అక్కడ జరుగుతోంది కనుక శ్రీరామశర్మ ఆచార్య చెప్పిందేంటంటే నాయనా! నీకేం అర్థము కావడము లేదు కనుక నేను చెప్పింది చెయ్యి, యీ జ్ఞానయజ్ఞమును అందరికి అందించు అన్నారు.

It should be possible to have soon, worldwide recognition of a DAY OF FORGETFULNESS, OF FORGIVENESS AND OF FULFILMENT. "Forget the things which lie behind and to press forward" into the new age.

అందుచేత మూడురోజుల సాధనా శిబిరాలు పెట్టుకుని భవిష్యత్తులో మనము యిలా చేసుకోగలగాలి.

1. మొదటిరోజుః– DAY OF FORGETFULNESS,

ఇదివఱకు మనము చేసిన తప్పులన్నీ మరచిపోవాలి.

2. రెండవరోజుః– DAY OF FORGIVENESS

ఒకళ్ళనొకళ్ళము క్షమించుకోవాలి.

3. మూడవరోజుః– ఈజుఖ ంఓ ఓఏఉఓ।ఉఖజూశ్రీఊ.

అన్నీ మరిచిపోయి క్షమించేసుకోని పూర్ణత్వ వైపు పయనించాలి.

అందుకని మూడురోజుల సాధనలో భవిష్యత్తులో యివి రావచ్చు. అది మనము యెంత తొందరగా మన కార్యక్రమాలలో చేస్తామో చూద్దాము! దీనికి మీరు మొదట యేమి చేయాలి?

Do the following;

క్రింది వాటిని ఆచరించండి.

1. A close watch over every word said or written. No bias or hate. మీరు మాట్లాడే మాటలనుకానీ లేక వ్రాతనుగానీ బాగా పరిశీలించుకోవాలి. మాటలలో (bias) నింద వుండకూడదు. (hate.) అసహ్యము కూడా వుండకూడదు.

2. Study and apprehend clearly the issues which lie behind this conflict. రామాయణ భారతాలు జరగటానికిగల కారణాలను చదివి, అర్థము చేసికుని ఒక స్పష్టమైన నిర్ణయానికి రావాలి. అంతేకాక భౌతికజగత్తు నుండి ఆత్మవైపుకు యెలా ప్రయాణించాలో తెల్సికోండి.

3. Use the following mantra of Atlantean times.“The sons of men are one and I am one with them. I seek to love not hate: I seek to serve and not exact due service. I seek to heal, not hurt”..“Let pain bring due reward of light and love. Let the soul control the outer form and life and all events, and bring to light the love, which underlies the happenings of the time. Let vision come and insight; let the future stand revealed. Let inner union demonstrate and outer cleavage be gone. Let love prevail. Let all men love”.

మహాభారతకాలంలోని యీ దిగువ మంత్రాన్ని వుపయోగించుకోండి.

“మానవపుత్రులందఱూ ఒక్కటే. నేను వారిలో ఒకణ్ణి. నేను ప్రేమను ఆశిస్తున్నానుకాని ద్వేషాన్ని కాదు. నేను సేవ చేయాలి అని అనుకుంటున్నానే తప్ప, చేయించుకోవాలనుకోవడము లేదు. నేను యితరుల బాధను నివారించాలనుకుంటున్నానే కాని బాధపెట్టాలనుకోవటము లేదు.

www. missionrk.com

కాలగమనంలో నాకొచ్చే బాధ, అందజేసే ప్రేమ, వెలుగుల బహుమతిని అర్థము చేసికుంటాను. విశ్వప్రణాళికా దృశ్యము, భవిష్యత్తు నాకర్థము కావాలి. నాలో అంతర్గత ఏకత్వము, బాహ్య జగత్తులోని స్పర్థలు పోవునట్లు కన్పించాలి. ప్రేమ విస్తరించుగాక! అందఱూ ప్రేమించుకోగాక!"

4. Spread the Great Invocation [*using the science of evocation and invocation chant "swasti prajabhah………ÑÑ and "asato ma..ÑÑ try the five given by Djwhal Khul*]. Great Invocation – ప్రార్థనా ప్రతిస్పందనను విశ్వవ్యాప్తము చెయ్యి. మనం దీనికి "స్వస్తి ప్రజాభ్యః పరిపాలయన్తాం……" తరువాత "అసతోమా సద్గమయ, తమసోమా జ్యోతిర్గమయ, మృత్యోర్మా అమృతజ్గమయ, స్వార్థం మ్మా పరమార్థజ్గమయ, అవ్యవస్థా మ్మా సువ్యవస్థాజ్గమయ…. ఓం శాన్తి" చెప్పాము. ఈ ఐదు నియమాలని అనుసరిద్దాము.

Prepare a group from your contacts. మీకు సంబంధమున్న వాళ్ళతో కల్సి యిది చేయడంకోసము ఒక సమూహంగా తయారవ్వండి. అన్ని ప్రదేశాల నుండీ వచ్చిన వాళ్ళంతా కల్సి ఒక చోట యీ మంత్రజపము చెయ్యండి.

5. Plan something constructive and interesting. Prepare a mailing list and keep contact regularly. Group chanting with intent is very powerful weapon. Try to prepare as big a group as possible which will chant at the same time though at different places.

Plan something constructive and interesting – ఏదో ఒక సృజనాత్మకమైన మరియు వుత్సాహాన్ని కలగచేసే కార్యక్రమమునకు ప్రణాళిక వేసుకోవాలి.

Prepare a mailing list and keep contact regularly. – ఉత్తరాలు, వాటి ద్వారా నిత్యసంబంధము పెట్టుకో.

Group chanting with intent is very powerful weapon. – అందఱూ కల్సి స్వస్తి ప్రజాభ్యః ....అని భావనాత్మకంగా అనుకోవటము చాలా పెద్ద అస్త్రము.

Try to prepare as big a group as possible which will chant at the same time though at different places –ఒకవేళ, ఒకేచోట కలిసే పెద్ద సమూహాన్ని తయారు చెయ్యలేకపోయినా అందఱూ ఒకే సమయానికి విభిన్న ప్రదేశాలలో యీ ప్రార్థన చేయాలి.

Man has succeeded in learning to create a thought form, but fails to make its presence felt upon the physical plane and to achieve the desired results because his brain [the lower receiving and distributing center within the head] is incapable of the needed dual activity-retaining awareness of intent, meaning and purpose of the formula being used and, at the same time, carrying on the task of sending forth the potency, hidden yet conveyed by the Words or sounds [*tad japah tad artha bhavanam……Let us think over this sentence deeply.* (వెనుక పేజీకి మేటరు)

ఈనాడు మానవుడు సవ్యంగా ఆలోచించడము నేర్చుకున్నాడు. తన భావాలకి స్పష్టమైన అక్షరరూపము యివ్వగల్గుతున్నాడు. కానీ తాను పొందదలచిన ఫలితాలను భౌతికజగత్తులోకి దింపుకోలేకపోతున్నాడు. ఎందుకంటే మనిషి మెదడు (శిరస్సులోనున్న గ్రహించి, వితరణ చేసే కేంద్రము) రెండు రకాలుగా స్పందించటానికి అలవాటుపడలేదు కాబట్టి.

శివశక్త్యా యుక్త్యో యది భవతి శక్తః ప్రభవితుం ।

నచే దేవం దేవో నఖలు కుశలః స్పన్దితుమపి ।

www. missionrk.com

అతస్త్వా మారాధ్యాం హరిహర విరించాదిభి రపి ।

ప్రణంతుం స్తోతుం వా కథ మకృత పుణ్యః ప్రభవతి॥

1) మనము యే మంత్రము నుపయోగిస్తున్నామో దాని భావము, అర్థము, లక్ష్యమును నిరంతరము చేతనత్వంలో వుంచుకోవాలి.

2) అదే కాలంలో ఆ శబ్దములు లేక పదములలో దాగివున్న, సామర్థ్యమును బాహ్యాజగత్తులోకి పంపించగల్గాలి. దీనినే పతంజలి మహర్షి " తజ్జపః తదర్థ భావనమ్" అని చెప్పారు. (తజ్జపః తతర్థ–భావనమ్ । అర్థము ః– ఓంకారమును జపించుట. దాని అర్థమును మననము చేయుచు అందే లీనమగుట. ప॥యో॥సూ॥ సమాధిపాదము –28శ్లో॥)

I am seeking today all over the world for a group of aspirants who can use the Great Invocation in the right way, i.e., through the medium of controlled mind, with a recognition and deep belief that it embodies the will of the planetary Logos. It should be remembered that Invocation is a process of producing contact and subsequent control of the forces of earth, water, fire and air.

స్వస్తి ప్రజాభ్యః... అనే మంత్రాన్ని లేక Great Invocation ని పైన చెప్పిన విధంగా వుపయోగించుకొనే సాధకుల సమూహాము త్వరలో ప్రపంచమంతా యేర్పడతాయని ఆశిస్తున్నాను. దీన్ని వుపయోగించు కోవటమంటే దీనిని పరిపూర్ణంగా నిగ్రహించబడిన మనస్సుతో యిది పృథ్వీతత్త్వ ఆత్మయొక్క సంకల్పాన్ని ఘనీభవింపజేసిన పదములు అనే పరిపూర్ణ నమ్మకము, విశ్వాసము వుండాలి. అగ్ని, వాయువు, జలము, పృథ్వి – ఆ నాలుగు శక్తుల యొక్క శక్తిని సమీకరించి దాన్ని అవసరమైన

www. missionrk.com
యే దిశకైనా ప్రయోగించగలిగే శక్తి శబ్దానికున్నది. ఎందుకంటే శబ్దము మిగతా నాలుగింటిని తయారు చేస్తుంది. కాబట్టి "స్వస్తి ప్రజాభ్యః........"అనే శబ్దమయ తరంగాలు భావనా పూర్వకంగా చేస్తే అలాంటి పృథ్విని తయారు చేసేస్తుంది. Only those can use the formulas effectively who live, work, think and feel as souls. ఆత్మ వలె జీవిస్తూ, పనిచేస్తూ, ఆలోచిస్తూ, అనుభూతి చెందగలిగేవారే మంత్రాలను వుపయోగించుగల్గుతారు. అందుకనే గురువుగారు 'సాధన వలన సిద్ధి' అనే పుస్తకంలో ఒకే ఒక వాక్యము వ్రాస్తారు. ఇదంతా చదవటము వృధా. నువ్వు ఆత్మవలె జీవించటము నేర్చుకుంటే చాలంటారు.

When this is so, Words of Power can be imparted and mantrams to bring Hierarchy and humanity into direct cooperation. అలాంటప్పుడు ఋషిపరంపరను –మానవజాతిని కలిపే మంత్రములు యివ్వటానికి సంభవమౌతుంది. దాన్ని గాయత్రీ మంత్రము ద్వారా ఇవ్వటానికి ప్రయత్నము చేస్తున్నారు. ఇప్పుడు నేను సూక్ష్మగాయత్రీని (అనుగ్రహ మాలా మంత్రము) కూడా అందులో కలిపాను. దాన్ని యెవ్వఋా సరైన భావనతో చెయ్యలేకపోతున్నారు. జపము చేస్తున్నప్పుడు భావము, లక్ష్యము యేది లేదు. ఏదన్నా మొదలెట్టే ముందు "జపే వినియోగః" అనంటారు. కానీ ముందు మీకు జపము చేయటము రావాలికదా! గాయత్రిని 'నాకు సద్బుద్ధి కావాలని యెక్కడ అడుగుతున్నావు'? చెయ్యని వాడికంటే మేలేననుకోండి. కానీ అర్థవంతంగా చేస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయి.

The right use of Invocation brings in extra planetary energies which can be called in by the Ruler of Shamballa. These forces exist in two categories- 1.Solar forces, which are interplanetary and 2. Cosmic

forces, which enter into our solar system via Jupiter as the transmitter of divine energies[*deva guru*] from Virgo and Aquarius which Jupiter esoterically governs.

స్వస్తి ప్రజాభ్యః లేక Great Invocation యొక్క సవ్యమైన వుపయోగము ద్వారా వచ్చే ఫలాలను శంబళ చక్రవర్తి గ్రహాతీత శక్తులలోకూడా దాన్ని వుపయోగించుకోగల్గుతాడు. ఈ శక్తులు రెండు రకాలుగా భూమికి చేరుకుంటాయి.

1) సవితా శక్తిధారలు: Solar forces: అనగా గాయత్రీ మంత్రము. ఇవి అంతర్గ్రహీయ శక్తిధారలు.

2) సూక్ష్మ గాయత్రి: ప్లిళిరీళీరిబీ తీళిజీబీలిరీ;: ఇవి బ్రహ్మాండీయ శక్తిధారలు. ఈ శక్తి ధారలు భూమికి ఎలా ఉపయోగపడతాయో తెలిపేదే భండాసుర వధ. లలితా సహస్రనామంలో ఈ బ్రహ్మాండీయ కిరణాలను మన సౌరమండలంలోకి దైవీ శక్తులను సంప్రేషణ చేసే గురుగ్రహము, కన్యారాశి మరియు కుంభరాశి ద్వారా మనకి అందజేస్తుంది. ఈ జ్ఞానము రావాలంటే జ్యోతిషం నేర్చుకోవాలి. అందుకని "స్వస్తి ప్రజాభ్యః.........."ను సరిగ్గా చేసినా, గాయత్రీ చేసినా రెండు శక్తులు కదులుతాయి.

ఒకటి సూర్యశక్తి కదులుతుంది. అంటే యీ నవగ్రహాలకి మనకి మధ్య యేమి సంబంధ మున్నదో తెలుస్తుంది. రెండవది విశ్వశక్తి. ఇది గురుగ్రహము ద్వారా కన్యారాశి, కుంభరాశి నుండి వస్తుంది. ఈ రెండూ కూడా శంబళనుండి– సనక, సనంద, సనత్కుమార సనత్సుజాతులు పంపిస్తారు. వాళ్ళు నారదుడికి చెప్పిన భాగవతము చదివినా యీ శక్తిధారలు పట్టుకోగలుగుతారు.

ఏశక్తి ధారలు? కన్యారాశి మఱియు కుంభరాశి నుండి వచ్చే శక్తిధారలు.

Integration, Conscious activity and Right Expression of the work to be done upon physical plane covers the entire theme of Invocation.

మంత్రము ద్వారా మనము పొందేది మూడు పదాలలో తెలుసుకోవచ్చు. అవి 1) సమీకరించుట 2)సక్రియ చేతనత్వము 3) సరైన అభివ్యక్తి.

Conscious Activity corresponds to the use of interlude between Inhalation and Exhalation.

సక్రియ చేతనత్వము అనగా ఉచ్ఛ్వాస, నిచ్ఛ్వాసల మధ్య వున్న కుంభక సమయమును వుపయోగించుకొనుట. సజీవ సమాధిలోకి వెళ్ళినవారందఱూ యీ స్థాయికి వెళ్ళినవాఱే. వీరబ్రహ్మేంద్రస్వామి, రాఘవేంద్రస్వామి మొదలైనవారందఱూ దీనిని వుపయోగించుకున్నారు. గాయత్రీమంత్రముతో కూడిన శ్వాస లోపలికి వెళ్ళిన తరువాత లోపలికి వెళ్ళి అంతఃకుంభకం జరిగి, "తత్సవితుర్వరేణ్యం" అంటే యీ చేతనత్వమును సక్రియంగా, "వరేణ్యం" అనగా శ్రేష్ఠమైన స్థాయికి వస్తుంది. అంటే మన శరీరము ఆ స్థితికి ఎదగాలనే Conscious Activity –చేతనత్వ ప్రక్రియ. It involves recognition of forces contacted and their purpose. ఆ సౌరశక్తి యేమి చేయాలి? భర్గోదేవస్య ధీమహి– మన శరీరంలో వున్న కుసంస్కారాలను తీసేసి సవితాశక్తిని ధారణ చేయాలి. అప్పుడేమి జరగాలి? ధియో యోనః ప్రచోదయాత్ –ఆ శక్తి మిమ్మల్ని సన్మార్గంవైపు ప్రేరేపించాలి. గాయత్రీ మంత్రము చేయలేనివాళ్ళు– "స్వస్తి ప్రజాభ్యః.........."–లోని ప్రతీ శ్లోకాన్నీ కూడా లోపలికి పీల్చుకుంటూ వుండటము, వదలటము.... చేయాలి. Right Expression of the work to be done upon physical plane – "బాహ్య జగత్తులో అది యెలా పనిచేయాలో" ఆ భావనతో గాలి పీలుస్తూ,

www. missionrk.com

వదులుతూ చేయాలి. అప్పుడు ఆ ప్రాణాయామము మీకు కావల్సిన పరిస్థితులను కల్పిస్తుంది. by an act of will –సంకల్పంతో వదలాలి. in order that they may produce the desired results –ఏ కోరికతో అది చేస్తే ఆ ఫలితాలు వస్తాయి. ఆ కోరిక తీరుతుంది. డబ్బు లేనివాళ్ళకి డబ్బులు వస్తున్నాయి, పిల్లలు లేనివాళ్ళకి పిల్లలు పుడుతున్నారు .... అని అనుకుంటూ చేయాలి. మీకు చేతనైతే మీ ఉచ్ఛ్వాస నిచ్ఛ్వాసాలతో విశ్వాన్ని నియంత్రించవచ్చు.

(This is the sending forth forces contacted by an act of will in order that they may produce the desired results.)

CALL TO UNITED ACT OF SERVICE:

ప్రాణాయామము అందఱూ కల్సి చేయండి తప్ప యింట్లో కూర్చుని ప్రాణాయామము చేస్తానంటే ఫలితాలు రావు.

I challenge all workers and member of NGWS to leave their personal problems behind.This is a time of crisis and such problems must be solved by complete self-forgetfulness. I ask you to work anew with fresh ardor in joyful service, forgetting past weaknesses and failures in the urgency of that which I ask all to do for the world. “ Rise up and fight, Arjuna” All men have hated; all men have been separative in both thought and action; all have been and many still are materialistic, full of pride and the desire to gain that which is not their own by right. Unity of directed thought and purpose is the guarantee of inevitable success. The power of massed thought is omnipotent. If you accept this premise and his statement, then act upon it.

www. missionrk.com

అందుకని I challenge –సవాలు చేస్తున్నాను నాయనా! మీరిది నిజమని నమ్మితే to leave their personal problems behind – మీ వ్యక్తిగతమైన సమస్యలని ప్రక్కన పెట్టండి అని అంటున్నాడు జ్వాలాకూల్ మహర్షి.

I ask you to work a new with fresh ordor in joyful service, forgetting past weaknesses and failures in the urgency of that which I ask all to do for the world.

ఇదివరకు జరిగిన తప్పులు, బలహీనతలను ప్రక్కన పెట్టి; మీరు మళ్ళీ క్రొత్తగా స్వచ్ఛంగా, ఆనందంగా, అత్యవసర పరిస్థితులను గుర్తించి ప్రపంచంకోసము నేను చెయ్యమని చెపుతున్న పని యిది అని చెపుతున్నాడు.

This is a time of crisis and such problems must be solved by complete self-forgetfulness. మీకు యిదివఱకున్న బలహీనతలు, మీకు యిదివఱకు జరిగిన అపజయాలు మర్చిపోండి. క్రొత్తగా ఉత్సాహంతో– పనిచేయండి.

" Rise up and fight, Arjuna" – 'ఓ అర్జునా! లేచి నిలబడి యుద్ధము చేయి' అని అన్నాడు కృష్ణుడు. గురువుగారూ మిమ్మల్ని అదే అన్నారు. All men have hated మనుష్యులందఱూ అసహ్యించుకునేవాళ్ళే.

All men have been separative in both thought and action; –అందఱూ వ్యక్తిగతంగా ఆలోచించుకుని వాళ్ళ స్వార్థముకోసము పనిచేసినవాళ్ళే.

All have been and many still are materialistic, full of pride and the desire to gain that which is not their by right.

చాలామంది భౌతికవాదులే, అహంకారులే, వాళ్ళ స్వార్థమైన కోరికలలోనే ఉన్నారు. ఏదైనా పొందడానికి తగిన అర్హతలేకపోయినా వాళ్ళకదే కావాలి అనుకొనేవారు వున్నారు.

Unity of directed thought and purpose is the guarantee of inevitable success.

కానీ మీరు కనుక కొద్దిమందైనా కలసి ఒకే ఆలోచన చెయ్యగలిగితే కచ్చితంగా ఆ స్వార్థపరులేమి చేయలేరు. కానీ భావన ముఖ్యము. ఒక్క ప్రహ్లాదుడు సరిపోయాడు హిరణ్యకశ్యపుడిని అంతమొందించటానికి.

The power of massed thought is omnipotenet -

సామూహిక ఆలోచన సర్వసమర్థత కలిగినది.

If you accept promise and his statement their act upon it. ఈ నిర్ధారణను, వాక్యమును మీరు నమ్మితే ఆచరణలో పెట్టండి.

THE WORLD TODAY:

నేటి ప్రపంచం

Today there are three trends:

ఈనాడు మూడు ముఖ్యమైన దిశలలో మానవజాతి విభజించబడినది.

1. towards spiritual and free way of life;

కొంతమంది ఆధ్యాత్మికంగా మరియు స్వేచ్ఛగా జీవించాలని చూస్తున్నారు.

2. towards intellectual unfoldment;

కొంతమంది మానసిక పెరుగుదలకోసము జీవిస్తున్నారు. అనగా వ్యాపారులు, రాజకీయ నాయకులు వీళ్ళకి ఆధ్యాత్మికతతో సంబంధము లేదు.

3. towards material living and aggression.

మూడవ తరగతివాళ్ళు పూర్తిగా యాంత్రికతలో జీవిస్తున్నారు.

THE NEW WORLD ORDER:

ఇంతకీ ఆ క్రొత్త ప్రపంచము యెలా వుంటుందంటే –

It will be a product of understanding, kindness, productive of beauty and fuller expression of divine potentialities.

It will be a product of understanding, –పరిపూర్ణమైన అవగాహన,

kindness – పరిపూర్ణమైన కరుణ,

productive of beauty – అంతా అందమైన పరిస్థితులు,

fuller expression of divine potentialities.– మానసికంగా మానవ శరీరంలో వున్న దైవీ శక్తులన్నీకూడా ఆవిర్భావము చెందుతాయి.

Three clear and practical truths must be taught మూడు స్పష్టమైన, ఆచరణ యోగ్యమైన సత్యాలను అందటికీ నేర్పించాలి.

1. The principle of sharing –కల్సి యిచ్చిపుచ్చుకునే సిద్ధాంతము

2. The principle of cooperation –కలిసి పనిచేయగలగటము అనే సిద్ధాంతము.

3. The principle of responsibility – బాధ్యత తీసుకోవటము అనే సిద్ధాంతము. అందుకని కల్సి పనిచేసినప్పుడు బాధ్యత యెవటిరిదో ఒకళ్ళది వుండకూడదు. ప్రతివాడికి బాధ్యత వుండాలి.

This is no idealistic dream, but an immediate possibility, given the spirit of forgiveness and goodwill. Patience is required.

కానీ యిది యేదో వూహాజనిత ఆదర్శము కాదు. అంటే 1. పరస్పరము యిచ్చిపుచ్చుకోవటము, 2. పరస్పరము కల్సి పనిచేయటము, 3. బాధ్యతాయుతంగా పనిచేయటమనేది ఒక కల కాదు. అది తక్షణమే జరగవచ్చు. కానీ యెప్పుడు జరుగుతుంది? ఓర్పుతో వున్నప్పుడు.

the spirit of forgiveness– క్షమించగలగటము, goodwill. –మంచి సంకల్పము, Patience –సహన ముంటే జరిగిపోతుంది.

There is, however, a gap in mental plane, for the minds of men are not functioning correctly.

మానవుల యొక్క మనసులు సమానంగా పనిచేయటము లేదు కనుక మానవతలంలో, మానసికతలంలో, ఆలోచనలతలంలో ఒక ఖాళీ యేర్పడింది. అక్కడ ఒక అవరోము యేర్పడింది.

THE DISCIPLES AND WORLD ASPIRANTS ARE NOT THINKING WITH CLARITY,

THE DISCIPLES –శిష్యులు. గురువుగారి యొక్క శిష్యులు అంటే గురువుగారు యెవటినైతే శిష్యులుగా స్వీకరించారో వాళ్ళు యెవ్వఱన్నది గురువుగారికి మాత్రమే తెలుస్తుంది. మిగతావాళ్ళకి వాళ్ళు తెలీదు. WORLD ASPIRANTS –ఔత్సాహికులు. మనమందఱము ఆ దారిలో వెళుతున్నవాళ్ళము. అందుకే ఆయన చెప్పింది చెయ్యటానికి ప్రయత్నిస్తున్నాము. ARE NOT THINKING WITH CLARITY –ఎందుకు చేస్తున్నామో యెలా చేస్తున్నామో అన్నదానికి వీళ్ళకి ఒక స్పష్టమైన

www. missionrk.com

అవగాహన లేదు.

NOR ARE THEY WORKING IN UNITY

–వాళ్ళందఋూకల్సి పనిచేయటము లేదు.

They fail to love all men without exception in their longing –మానవజాతిని సమూహంగా అందఱిని ప్రేమించమని గురువులు చెపితే అది చెయ్యలేకపోతున్నారు.

**విద్యా వినయ సంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని ।**

**శుని చైవ శ్వపాకే చ పణ్డితా స్సమదర్శినః ॥ (గీత 5 – 18)**

అర్థము :– విద్యా వినయ సంపద కల్గిన బ్రాహ్మణునియందును, గోవునందును, కుక్కయందును, ఛండాలునియందును, పండితులు సమదర్శనము చేయుదురు.

విద్యా వినయ సంపన్నే బ్రాహ్మణే –విద్య, వినయము, సంపద వున్న బ్రాహ్మణుని; గవి హస్తిని –ఆవు, ఏనుగులో, శుని చైవ శ్వపాకే చ పణ్డితా స్సమదర్శినః –కుక్కల్లో లేక వాటి మాంసము తినే కాటికాపరిలో కూడా ఒకే భగవంతుడిని చూడగలిగితే అతను నిజమైన, సమదర్శినః – పండితుడు అంటాడు కృష్ణుడు. అది జరగటము లేదు. They fail to love all men without exception

వాళ్ళు అందఱినీ వంకపెట్టకుండా ప్రేమించలేకపోతున్నారు యెందుచేత?

In their longing to see their own loyalties emerge triumphant –

www. missionrk.com

వాళ్ళేదో ఒక సంస్థలో నిజాయితీగా వున్నారు. అందుకని ఆ సంస్థలో వున్నవాళ్ళే గొప్పవాళ్ళు. మిగతావాళ్ళేవఋూ గొప్పవాళ్ళుకాదు. శ్రీరామశర్మ ఆచార్య శిష్యులే సత్యయుగాన్ని తీసుకురాగలరు. సత్యసాయి శిష్యులు సత్యయుగాన్ని తీసుకురాలేరు. పనికిరాని దాన్ని నమ్ముతూ, గొప్పదాన్ని ఆశిస్తాడు. hoping for the best but believing in the worst –యుగనిర్మాణయోజన జరిగిపోతుందని ఆశిస్తూ; ఆ కార్యక్రమాలలో తిరుగుతూ; ప్రక్కింటివాడు తన కూతురు పెళ్ళికి వచ్చి సహాయము చేస్తాడో చెయ్యడో; యెందుకొచ్చిన గొడవ బాబో అని లోపల భయపడుతూ; అనుమానపడుతూ వుంటాడు. ఆదర్శములు మాట్లాడుతూ వాటిమీద నమ్మకంలేక అంతా బాగా జరగదేమోనని భయపడతారు.

They use the method of prayer and of invocation because they are told that “faith can move mountains” –

నమ్మక ముంటే పర్వతాలనూ కదిలించవచ్చు అని విన్నారు కనుక గాయత్రీ చెయ్యమంటే గాయత్రీ చేసుకుంటారు, భజన చెయ్యమంటే భజన చేసుకుంటారు.

But they feel inwardly quite hopeless and uninspired and are not at all sure what faith intrinsically is;

నిజానికసలు విశ్వాసము అంటే తెలీదు. లోపలలోపల అవిశ్వాసమే. ఏమో దణ్ణము పెడుతున్నాము, క్యాన్సర్ వచ్చింది తగ్గుతుందా తగ్గదా! విశ్వాసము వుంటే పని జరుగుతుందంటాడు క్వింబే అనే ఆయన. ఏదైనా ఒక్క రోజులోనే అవుతుంది. కానీ విశ్వాసము వుండాలి.

They realize that a united front and a sprit of joyous certainty are psycho-

logical assets of well-nigh invincible potency, but they feel unable to arouse within themselves the slightest enthusiasm. –అజేయమైన శక్తి రావాలంటే అందఱము కల్సి పనిచేయాలి. a sprit of joyous certainty –ఒక ఆనందదాయకమైన కచ్చితత్వము లేదు వాళ్ళకి. అంటే యిది చేస్తే యీ పని జరుగుతుందనే నమ్మకం లేదు.

but they feel unable to arouse within themselves the slightest enthusiasm. కానీ కొంచెము వుత్సాహము తెచ్చుకుని పని చేద్దామంటే చేతకాదు.

The time of June Full Moon Christ in cooperation with Buddha links the Hierarchy with humanity. [*Remember that Buddha had to wait till the advent of Christ and together THEY took the third initiation.*]

ఇదంతా జరగటానికి కచ్చితమైన కాలము యేదంటే జూన్‌నెలలో వచ్చు పూర్ణిమ. క్రీస్తు, బుద్ధుడూ యిద్దఱూ కల్సి మానవజాతిని ఋషి పరంపరతో కలుపుతారు. అంటే జూన్ పూర్ణిమనాడు మీరు ధ్యానంలో కూర్చుంటే క్రీస్తుతో పాటు మూడవ దీక్ష తీసుకుంటారు.

## 10. పూర్ణిమలే రాబోయే పండుగరోజులు

### పూర్ణిమా ధ్యానాల ఆవశ్యకత

For the two days prior to the Full Moon, on the day of Full Moon itself, and for the two succeeding days (five days) endeavor at sunrise, at noon, at five 0’clock P.M., at sunset, plus the exact time of the Full Moon in your own land, to say the Great Invocation [*Swasti prajabyah….Aasto*

www. missionrk.com

*ma sadgamaya……..Lalita Sahasranama….Durga sapta Shat…*] with intent to invoke, precipitate and anchor in outer manifestation the waiting Potencies. Do this aloud when possible, and in group formation whenever feasible. It is the focused power of your unemotional thought which will bridge the present existing gap and link more closely the two worlds of spiritual activity and of human demonstration.

పూర్ణిమకు ఒకరోజు ముందు, పూర్ణిమ రోజు, పూర్ణిమకు ఒకరోజు తరువాత రోజు కచ్చితంగా సూర్యోదయ, సూర్యాస్తమయ కాలాలలో, మధ్యాహ్నము 12 గంటలకి, రాత్రి పూర్ణిమ ఘడియలలో ధ్యానవము చేసుకోవటము, మంత్రజపాలు చెయ్యుటము, స్వస్తి ప్రజాభ్యః చెప్పటవవవముయిఇలా రకరకాలైన (Great Invocation) ప్రాకృతిక శక్తులను నిద్రలేపే స్తోత్రాలను వుచ్ఛస్వరంతో ఒక (group formation whenever feasible) సమూహంగా కలిసి చెయ్యండి. సామూహికంగా చేస్తున్నప్పుడు కూడా త్రిభుజాకారముగా కూర్చుని చేయాలి.

తీవ్రతతో, స్పష్టతతో, పెద్దగా కోరిక లేకుండా యి పనిచేయాలి. ఆలోచన స్పష్టంగా వుండాలి కానీ కోరిక వుండకూడదు. అప్పుడు ఆధ్యాత్మిక శక్తి యొక్క సక్రియత దానికితోడు మానవుని డిమానిస్ట్రేషన్ అనగా మానవుడు తన జీవితంలో దాన్ని చేసి చూపించుట జరుగుతుంది.

4. Repeat this activity for three days each and every month- the day prior to the Full Moon, the day of the Full Moon, and the succeeding day. As a preliminary exercise to these three days, you could take an earlier three days of preparation, thus increase the effectiveness of your effort.

www. missionrk.com

ఈ ప్రక్రియను పూర్ణిమకు ఒక రోజు ముందు, పూర్ణిమ రోజు, పూర్ణిమకు ఒక రోజు తరువాత అవసరమనుకుంటే వీటికి మూడు రోజులు ముందు సిద్ధము కావడానికి వుపయోగించుకోండి. అనగా మొత్తము ఆఋరోజులు ఏప్రియల్, మే, జూన్ పూర్ణిమలకి చెయ్యండి. మిగతా నెలలలో పూర్ణిమ, పూర్ణిమ ముందు రోజు, పూర్ణిమ తరువాత రోజు అనగా మూడు రోజుల సాధన చేసుకోండి. అప్పుడు ఒక విశేషమైన శక్తిధార లభిస్తుంది. ఏమి చేస్తుందది?

I) It links major Eastern religion [Buddha] with the major Western faith[Christ]

ఇది విశిష్టమైన ప్రాశ్చ్య(బుద్ధత్వము)మతము, పాశ్చ్యాత్య(క్రీస్తు) నమ్మకముతో ముడిపడివున్నది. అలా సంబంధము యేర్పరుచుకొని యేర్పడిన సంస్థే థియోసాఫికల్ సొసైటీ.

II) Opens the door between Shamballa and the Hierarchy, between the purpose of God and method of God, శంబళాకి – గురు చేతనత్వానికి మే పూర్ణిమ సంబంధము పెడుతుంది. శంబళ– purpose of God దేవుని యొక్క ఇచ్ఛాశక్తి. method of God –ఋషి పరంపర జ్ఞానశక్తి. ఇది యెలా చేస్తారు?

Between humanity focused in Christ and Hierarchy focused in Buddha. Helps to evoke extra planetary response

మానవజాతి క్రీస్తులో కేంద్రీకృతమైంది. ఋషిపరంపర బుద్ధుడిలో కేంద్రీకృతమైంది. మన సౌరమండలంలో వున్న అంతర్గ్రహీయ చేతనత్వాలే కాక బహిర్గ్రహీయ చేతనత్వాల శక్తిని కూడా లాక్కుంది.

I)It is also linked with the future faith of humanity.

అంతేకాక భవిష్యత్తులో మానవజాతి యొక్క ధర్మంతో సంబంధము కల్గి వుంటుంది.

[Put in practice the formula given by Gurudev Sri Ram Sharma Acharya]

దీనికే గురుదేవులు చెప్పిన మూడు సిద్ధాంతాలను పాటించాలి.

i) live in the present, అనగా యీ క్షణంలో జీవించు.

ii) live naturally, సహజంగా జీవించు.

iii) live alone. ఒంటరిగా జీవించు.

Know that your prayers and your wishes are unavailing when divorced from **right and potent action.** The forces of Light will strengthen your arms and turn the tide in your favour if you stand up and fight for that, which you desire.

నువ్వేమి కోరుకుంటున్నావో దానికి లేచి నుంచుని యుద్ధము చేస్తే కాంతి యొక్క శక్తి అనగా గురువుల శక్తి నీ చేతికి శక్తినిచ్చి పరిస్థితులను నీకు అనుకూలంగా మారుస్తుంది. ఎప్పుడు?

The forces of Light will strengthen your arms and turn the tide in your favour if you stand up and fight for that, which you desire.

నువ్వు లేచి నిలబడి, నువ్వు కోరుకున్న దానికోసము పోరాడితే; కాంతి యొక్క శక్తులు నీ చేతులను బలపరుస్తాయి.

Divine intervention can be through embodiment “of the desire of all

nations"[*Sadhus prayed and I have come*]

భగవంతుని యొక్క సహాయం మెప్పుడు లభించవచ్చంటే– సాధువులందఱు, కల్సి ఆర్తితో పిలిస్తే. సాధువులను రక్షించటానికి నేను అవతరిస్తూంటాను అంటాడు భగవంతుడు. కానీ ఒక్కొక్కసారి యీ భగవంతుని యొక్క ప్రోద్బలము లేక భగవంతుడు మన పనులలో పాల్గొనటము యెప్పుడు జరగవచ్చంటే – It could also take the form of cataclysmic happening. ప్రకృతి యొక్క వైపరీత్యాల ద్వారా భగవంతుని యొక్క సహాయము, ఆయన నిర్ణయము మనకి లభించవచ్చు.

It is hoped that such a drastic step may not be needed, though the possibility of 'destruction by fire' has been suggested as Atlantis was by water.

రామాయణకాలములో జలము ద్వారా సర్వనాశనము సంభవించినట్లే, ఈసారి అగ్ని ప్రకోపాల ద్వారా మానవజాతి సర్వనాశన మయ్యే అవకాశ ముందని దైవజ్ఞులు చెపుతున్నారు. అది జరగవచ్చు, జరగకపోవచ్చు.

ఈ విషయాన్ని 1934లో జ్వాలాకూల్ మహర్షి చెప్పాడు. కానీ శ్రీరామశర్మ ఆచార్య గురుదేవులు 1975లో అలా జరగదని చెప్పారు. ఎందుకంటే ఆయన ఆ అగ్ని ప్రకోపాన్ని యజ్ఞవిద్య ద్వారా నియంత్రించారు. నీకు యేది ప్రమాదమో అదే నీకు వుపయోగపడుతుందని భాగవతము చెపుతుంది. హోమియోపతికూడా అదే చెపుతుంది. ఏది నీకు రోగము తెచ్చి విషంలాగా వుంటుందో దాన్నే మందులాగా చేసి వుపయోగిస్తే నీకు వచ్చిన రోగము పోతుంది. అలాగే యే అగ్ని ప్రమాదము వల్లనైతే మానవజాతి సర్వనాశనమైపోతుందని చెప్తున్నారో అదే అగ్నిని యజ్ఞవిద్య

www. missionrk.com

ద్వారా వుపయోగించుకుని మానవజాతి తనని తాను రక్షించుకోవచ్చు అనేది శ్రీరామశర్మ ఆచార్య చేసిన ప్రయోగము. దీన్ని గురుదేవులు 1975లో చెప్పారు.

అంటే యేమిటి? ప్రకృతి వైపరిత్యాల ద్వారా కూడా భగవచ్ఛక్తి మానవ జాతిని మార్చవచ్చు.

Which of the two methods- divine embodiment and natural cataclysm- will be employed will be really decided by humanity through its use or non-use of free-will and understanding.

మానవజాతి తనకున్న స్వేచ్ఛాశక్తిని అర్థము చేసికుని, తన యొక్క స్వేచ్ఛా సంకల్పశక్తితో ప్రకృతికి అనుగుణ్యంగా ప్రవర్తించకపోతే ప్రకృతి వైపరిత్యాల ద్వారా మానవజాతి సవరింపబడుతుంది. స్వేచ్ఛ వున్నది కనుక ప్రణాళికాబద్ధంగా చేసుకుంటే భగవంతుడే మానవజాతి మధ్య అవతరించి దానిని మంచి మార్గంలోకి తీసికెళ్ళగలడు.

Natural law, free will, and karma are becoming increasingly related and are all aspects of One Great Law embodying divine purpose, which must work out through the medium of humanity.

సహజమైన ప్రకృతి నియమాలు, మానవులకున్న స్వేచ్ఛా సంకల్పశక్తి, మానవజాతి చేసుకున్న కర్మలు త్వరలో దేవుని యొక్క ఒకే శక్తి యొక్క భాగాలుగా గుర్తించబడతాయి. అవి మానవజాతి ద్వారా ఆయన ప్రణాళిక బహిర్గతము కావచ్చు.

Divine intervention can also be by, evocation of slumbering entities and also by emergence,of inspried leadership.

They can be reached by intentionally directed, selfless thought. [*the vision of Sri Rama Krishna Paramahamse .... coming from higher planes and asking the old sage..... Vivekananda to follow him*]. What is required is voice demands and affirmed beliefs.

ఇప్పుడు గురువుగారు చెయ్యాలనుకున్న పని యేమిటంటే –మనుష్యులను నిద్రలేపి భగవదవతారాన్ని ఆకర్షించాలి అని. అలాగే యిలాంటి విషయాలన్నీ చదువుకుని అరే గురువులు యిది కావాలనుకుంటున్నారు కదా! ఈ జన్మ వృథా అయిపోతే అయిపోయింది, రంగంలోకి దూకేద్దామనుకునే inspried leadership ప్రతిభగల నాయకత్వమువలన కూడా మానవజాతి భవితవ్యత ప్రమాదము లేకుండా రక్షించబడవచ్చు.

అవతార ప్రకటీకరణ

All of these canbe seen now operating all over the world.

ప్రపంచంలో యివన్నీ జరగటము మనము చూస్తున్నాము. They still remains one more mode the emgerence of response, or appearing of great Sons of God. యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత .. అన్నట్లు ఆ great Sons of God రావచ్చు. They can be reached by intentionally directed, selfless thought. ఆ ఉచ్ఛ ఆత్మలు భూమి మీదకి దిగాలనే స్వార్థరహితమైన కోరికతో చెయ్యగలిగితే ఆ అవతారమూర్తి కూడా రావచ్చు. What is required is voice demands and affirmed beliefs. కావల్సింది యేమిటంటే– నోటితో చెప్పటము, దానికొఅకు నమ్మకంగా పనిచేయటము.

www. missionrk.com

Thought, desire, activity- such is the history of human vision and dream. అలాగే ఆలోచన, దానికి తగిన కోరిక, దానికి తగిన క్రియ వుంటే మనిషి యొక్క ప్రతి కోరికా, కలా ఫలిస్తుంది.

If the call of humanity manifests such a divine revelation then just as Buddha expressed the Wisdom of God, Christ revealed the Love of God, is it not possible that HE Who may come will unfold to us the nature of Will or purpose of God?

రాబోయే అవతారముయొక్క లక్షణాలుకూడా స్పష్టంగా చెపుతున్నాడు. మానవజాతియొక్క అప్పటి కోరికనుబట్టి బుద్ధుడు భగవంతుని ప్రజ్ఞను తెలిపితే, క్రీస్తు భగవంతుని యొక్క ప్రేమను గురించి తెలిపితే, ఇప్పుడు రాబోయే అవతారము భగవంతుని యొక్క సంకల్పశక్తిని గురించి చెప్తుంది. భగవంతుని యొక్క సంకల్పశక్తి అన్నా గాయత్రీ మంత్రమన్నా ఒక్కటే.

FORCES BEHIND THE EVOLUTIONARY PROGRESS OF THE RACE:

THE DOCTRINE OF AVATARAS-

The spiritual potency of 1. Lord of the World, the Ancient of Days, Sanat kumara, the planetary Logos, 2. the Buddha, the Illumined One, 3. The Christ, the World Saviour, has to be stepped down if the mankind has to bear the impact of the energy. They wield and seek to transmit.

ఆధ్యాత్మిక శక్తి మూడు కేంద్రాల నుంచి వస్తున్నది. 1. 1. Lord of the World, the Ancient of Days, Sanat kumara, the planetary Logos, మన సౌరగ్రహ కేంద్రమునుండి సనత్కుమారుని శక్తి. 2. the Buddha, the Illu-

www. missionrk.com
mined One, రెండవది బుద్ధుని నుండి వచ్చే బుద్ధత్వము. బుద్ధ–అనగా బుద్ధుడు అనికాదు. బుద్ధత్వము పొందిన ప్రతి స్థితి అని. కొంతమంది బహిర్గతంగా వుండవచ్చు. కొంతమంది బయటికి కనిపించకపోవచ్చు. 3. The Christ, ఆ శక్తిని ప్రపంచానికి ప్రేమ ద్వారా అందచేసే శక్తి. ఈ మూడు శక్తిలని క్రిందికి దింపాలి. It is the stepping down process which takes place at the time of the May Full Moon, అది హైవోల్టేజ్ కనుక, మానవజాతి దానికి స్పందించటానికి యెంత భరించగలదో అంత స్థాయికి దాన్ని క్రిందకి దింపాలి. అందుకని మే పూర్ణిమనాడు యీ శక్తి అవతరణ జరుగుతుంది. అంటే హైవోల్టేజ్‌ని క్రిందికి దింపే ప్రక్రియ జరుగుతుంది. అందుచేత ఏప్రియల్ పూర్ణిమకి సిద్ధమౌతాము, మే పూర్ణిమకి తెలిసుకుంటాము, జూన్ పూర్ణిమకి పంచుతాము.

and is brought to a 'focus of transmission' by the massed intent of the Hierarchy and the massed demand of the world aspirants and disciples-itself drawn forth by the massed need of the people of all lands.

కేంద్రీకరించిన సంప్రేషణ– ఋషిపరంపర సామూహిక భావనతో, మఱియు ప్రపంచమందున్న ఔత్సాహికులు, శిష్యుల సామూహిక బలవంతమైన కోరికతో అది భూమిమీదున్న ప్రజలందఱి సామూహిక భావనతో దానంతదే లాగబడుతుంది.

దానికి శిష్యులు, దీక్షితులు మధ్యవర్తులుగా పనిచేస్తారు. అందుకని ఏప్రియల్ నెలలో మానవజాతి, మే నెలలో శిష్యులు, దీక్షితులు, జూన్ నెలలో గురువులు పనిచేస్తారు.

The Basic Truths, which reveal the soul of God are: భగవదాత్మను తెలిపే ఆధారభూత సత్యాలు ఏవంటే –

www. missionrk.com

1. The Law of Compassion – కరుణ.

2. The Fact of God. – భగవంతుని యొక్క వునికి.

3. The continuity of Revelation. ఈ వునికి గురించి యే స్థాయిలో చెప్పబడాలో ఆ స్థాయిలో చెప్పబడుట.

4. The Inevitable Response of humanity. [Instinctive spiritual re-action to the above three]. మానవజాతియొక్క ప్రతిస్పందన

5. Progress. అభివృద్ధి

6. Transcendence. [earth, water, fire, air already transcended. what next?] తత్త్వములను అధిగమించుట.

మానవజాతి భూమిని అధిగమించింది. జలమును, గాలిని అధిగమించింది. తరువాత స్థితి యేమిటి. అంతరిక్షము. తరువాత మనసు. తరువాత బుద్ధి. బుద్ధిని అధిగమించాలి కనుక అంతరిక్షంలోకి వెళ్ళటానికి కావల్సిన బుద్ధికి చెందిన ప్రచోదనను గురువులు అందజేస్తున్నారు. అంటే అది గాయత్రి మంత్రమే. ఇది మెల్లిగా ఎన్ని కోట్ల సంవత్సరాల తరువాతో అందటికి అందుతుంది.

DIVINE INTERVENTION

యుగసంధికాలంలో వీడ్కోలు తీసుకుంటున్న యుగము యొక్క బాహ్య స్వరూపము పూర్తిగా మారిపోతుంది. నూతన యుగ లక్షణాలకు సరిపడే మానసిక ప్రవృత్తులు మాత్రము మిగిలివుంటాయి. పరిపూర్ణత చెందిన యీ మానసిక ప్రవృత్తులతోపాటు నూతనయుగ ప్రవృత్తులు ఆవిర్భవించడానికి ప్రకృతిలోని దేవతాశక్తుల మధ్యవర్తిత్వము గురించి

www. missionrk.com

యిప్పుడు చెపుతున్నాడు. అంటే యిఱు ప్రవృత్తులు దెబ్బలాడుకుంటుంటే మధ్యలో భగవంతుడు మధ్యవర్తిత్వము చేస్తాడు. ఇక్కడ యేమి చెపుతున్నాడు. సాధారణంగా మానవజాతి యెప్పుడూ ద్వంద్వంలో జీవిస్తూ వుంటుంది. రాత్రి–పగలు, మెలుకువ–నిద్ర, మంచి చెడు మొదలగువాటి మధ్య. అందుచేత భగవంతుని అవతరణ లేక మధ్యవర్తిత్వం కూడా అలాగే జరుగుతుంది.

1. Those Avatars who are the embodiment of the Angel of the Presence, indicates divine possibilities. Reveals the next step towards liberation. The future possibility

2. Those Avatars who are embodiments of the Dweller on the Threshold. Challenges the freedom of the soul. Summarizes in itself the evil tendencies, accumulated limitations and the sum total of selfish habits and desires. It indicates the past.

1.Angel of the Presence, అంటే లోపలున్న అంతర్యామిని గుర్తించిన వ్యక్తి.

2. Dweller on the Threshold. అంటే మనలో వున్న వ్యతిరేక శక్తులన్నీ మూర్తీభవించిన వ్యక్తి. అంటే మంచి అంతా రాముడిలో మూర్తీభవిస్తే Angel of the Presence, చెడంతా రావణాసురుడిలో మూర్తీభవిస్తుంది, Dweller on the Threshold. అంటే ద్వంద్వము వుండాల్సిందే. కృష్ణుడు వుంటే కంసుడు వుండాల్సిందే. కనుక శిశుపాలుడు, కంసుడు మొదలగువారిని యేమని చెపుతాము? 2. Dweller on the Threshold. గడప వద్ద నివసించువారు అని.

www. missionrk.com

అవతరణ యెప్పుడు జరిగినా యీ రెండు రకాలుగానూ జరుగుతుంది. మంచంతా ఒకచోట చేరుతుంది. ఇంకోచోట చెడు చేరుతుంది. దాని తరువాత వీళ్ళిద్దఱు యుద్ధము చేసికుని యెవరు గెలిస్తే వాళ్ళు నాయకులౌతారు. సాధారణంగా భగవంతుడు అంటే మంచి గెలిచేటంత వఱకూ కూడా చెడు అనగా రావణాసురుడే గెలుస్తాడు. అందుకని యీ మంచివాళ్ళందఱూ రావణాసురుడిలాంటి వారి చేతుల్లో యిరుక్కుపోయి యేడుస్తూ వుంటారు. కానీ యిరుక్కుని యేడుస్తూ, అతనికి అనుగుణ్యంగా మారిపోతే అతని శక్తి ప్రబలిపోయిందన్న మాట. వీళ్ళందఱు యిలా యేడుస్తూ వుంటే రాముడు, కృష్ణుడు అవతరించరు. పరిస్థితులను గమనించి కాల ప్రభావాన్ని గుర్తించి యింక మంచి అంతా ఒక్కచోట చేరవలసిన సమయము ఆసన్నమైనది. చెడు అతి త్వరలోనే అంతరించనున్నది– అనే ఉషోదయాన్ని గురించి మానవజాతికి కొందఱు మహావ్యక్తులు చెబుతారు. అలా చెప్పగలిగేటటువంటి మహావ్యక్తిత్వము నారదునిది. దేవర్షి నారదుని స్పందనలకు స్పందించిన మహనీయులలో కొంతమంది – జ్వాలాకూల్ మహర్షి, ఎడ్గర్‌కేసి, బ్లావెట్స్కీ, దత్తావతారాలు, శ్రీరామశర్మ ఆచార్య మొదలగువారు. అవతరణ జరగటానికి మానవజాతే కారణముతప్ప భగవంతుడు కారణము కాదు. అందువల్ల చెడుచూసి యేడవకుండా, అతి కొద్దిమందైనా చెడును యెదిరించే సమయ మొచ్చినప్పుడు సాహసవంతముగా దెబ్బలాడగలిగితే మంచి సమూహము గెలుస్తుంది.

జర్మన్‌కి, స్పెయిన్‌కి మధ్య యుద్ధము జరుగుతోంది. జర్మనీకి విపరీతమైన సంపద వున్నది, మానవశక్తి వున్నది. సైనికులున్నారు. స్పెయిన్‌కి అవి లేవు. స్పెయిన్ యొక్క జనరల్ దెబ్బతిని చనిపోబోతు న్నప్పుడు ఒకమాట అంటాడు. ఏమని? నా చర్మంతో డోలు కట్టి యిది మా జనరల్ చర్మము, ఇది మిమ్మల్నందఱిని యుద్ధానికి పిలుస్తోందని

www. missionrk.com

డోలు వాయించుకుంటూ వెళ్ళండి అని చెప్పాడు. జనరల్ చెప్పాడు కనుక వాళ్ళలానే చేశారు. యుద్ధములో గెలిచారు.

అంటే మనిషి యొక్క సంకల్పశక్తి మృత్యువు తరువాత కూడా పనిచేస్తుంది. సాధకులకు కూడా ఆ నియమము వర్తిస్తుంది. సంకల్పశక్తి అంటే యేమిటి? సాధన చేసేందుకు వీలులేదని మానేసేవాళ్ళు సంకల్పహీనులు కనుక ఆధ్యాత్మిక జగత్తుకి పనికిరారు. అది అర్థమవ్వాలి. అదే యిక్కడ చెప్తున్నాడు. DIVINE INTERVENTION: ఆధ్యాత్మిక శక్తి యెప్పుడు వస్తుంది? వ్యక్తిగతంగా నీ సాధనలో తీవ్రత పెరిగితే వస్తుంది. అలాంటి సమూహము వస్తే ప్రపంచవము మారుతుంది. అందుకని గురువులు యేమి చెపుతున్నారు? సాధనలు వ్యక్తిగతంగా చెయ్యవద్దు, సామూహికంగా చెయ్యమని.

Since the year 1400, there have been constant appearances of lesser avatars, called forth in response to minor crises, to national dilemmas and religious necessity. They have taken the form of those men and women who have championed successfully some truth or right cause. Only history at a later date laid emphasis upon their achievements. These mainly fall into four relatively minor groups.

సుమారు 1400వ సంవత్సరమునుండి క్రమముతప్పకుండా తక్కువస్థాకి అవతారములు, చిన్న సమస్యలకు, దేశము మఱియు మతము జాతీయస్థాయి సందిగ్ధపరిస్థితులలో వున్నప్పుడు పిలువబడుతున్నాయి. వారందఱూకూడా యెవరైతే విజయవంతముగా సత్యము మఱియు సరైన కారణములను గురించి చెప్పే శిబిరాలను యేర్పాటు చేశారో స్త్రీ మఱియు పురుష రూపములను ధరించారు.

www. missionrk.com
1400 సంవత్సరంమునుండి చిన్న చిన్న సమస్యలకు ప్రతిస్పందనగా వాటికి తగిన అవతారాలు, ఆవేశావతారాలుగా వచ్చాయి – ఈ ప్రతిస్పందనలు అనేక దేశకాల పరిస్థితులలో, అనేక దేశాలలో వచ్చిన వాటిని ముఖ్యంగా ఐదు రకాలుగా విభజించవచ్చు.

1. Racial Avatars.

The typical man, in quality and consciousness, not necessarily physically. Abraham Lincoln. Similarly corresponding cosmic evil. Bismark. They emerge along the lines of government, of the first ray, in the department of Manu. At the founding of the nation. Gandhi.

విశిష్టమైన వ్యక్తి విశిష్టత గుణములోను మఱియు చేతనత్వములోను వుండాలితప్ప; కచ్చితంగా భౌతికంగ వుండనక్కర్లేదు.

ఒక జాతికి సంబంధించిన లక్ష్యమును సిద్ధింపచేయటముకోసము వచ్చే అవతారాలు. ఉదాహరణకు అబ్రహం లింకన్, గాంధీ.... మొదలగువారు. అలాగే చెడుకు స్పందించే అవతారము బిస్మార్క్. సాధారణంగా యివి రాజనీతికి సంబంధించిన అవతారాలు. ఇవి ఆ మన్వంతర మనువుకు సంబంధించిన అవతారాలు. వీరు మొదటి కిరణము అనగా సంకల్పశక్తికి సంబంధించినవారు. సాధారణంగా క్రొత్త దేశ స్థాపనకు లేక రాజ్యాంగంలో క్రాంతికారి మార్పులకు యిది కారణమౌతుంది.

2. Teaching Avatars.

A new note in the realm of thought and consciousness.Plato,Patanjali, Shankaracharya. Expressions of Hierarchical force, second ray. Christ and Buddha are Avataras of infinitely greater potency.

www. missionrk.com

రెండవరకము – ప్రబోధాత్మక అవతారాలు. వీరు ఒక క్రొత్త రకమైన ఆలోచనావిధానాన్ని అందించేవారు. ప్లాటో, పతంజలి శంకరాచార్య. ఋషిపరంపర యొక్క వ్యక్తీకరణశక్తి రెండవ కిరణము. క్రీస్తు మఱియు బుద్ధుడు అనే అవతారములు అనంతమైన గొప్ప సామర్థ్యము గలవి.

క్రీస్తు గానీ, బుద్ధుడుగానీ శంకరాచార్యుల వారిలాగా ఒక దేశానికి సంబంధించిన వారుకాదు. వాళ్ళు కాస్మిక్ అవతారాలు. అందుచేత బుద్ధుడికి, క్రీస్తుకి అంతర్జాతీయంగా అనుచరులున్నారు. కానీ శంకరాచార్యులవారికి అంతమంది అనుచరులు లేరు. ఎందుకంటే ఆయన ఒక దేశానికి మాత్రమే సంబంధించిన అవతారము. ఆ తేడా తెలియక యెవరు గొప్ప అని ప్రశ్నిస్తారు. అసలా ప్రశ్న అడగకూడదు.

3. Ray Avatars.

Come at relatively long intervals when a ray is coming into manifestation. Seventh ray avatar will manifest [written May 1941]. Demonstrates the law, order and rhythm of creative processes. Produces the conditions which will permit the reappearance on earth the Mysteries of Initiation, of which Hierarchy is the custodian. He is necessarily connected to the Great White Lodge on Sirius.

వేలాది సంవత్సరాల తరువాత మాత్రమే యీ 'కిరణానికి' సంబంధించిన అవతారాలు వస్తాయి. ఇవి తొందరగా రావు. ఈసారి వచ్చే అవతారము ఏడవ కిరణానికి సంబంధించినది. అదేమి చేస్తుంది? సృజనాత్మక శక్తుల యొక్క నియమాలు, వాటి వ్యవస్థ, వాటి లయము యీ మూడు తెలుపుతుంది. అది ఋషిపరంపర ద్వారా క్రమబద్ధీకరించబడిన దీక్షల యొక్క రహస్యములను భూమిమీదకి తిరిగి తెచ్చే పరిస్థితులను

www. missionrk.com

కల్పించటానికి అనుమతినిస్తుంది.

**4. Transmitting avatars.**

Buddha and Christ. Extra Planetary response. The influx of aspirants into the ranks of disciples, disciples to Masters and Masters to still greater work has numerically increased to a great extant since the time of Buddha.

బుద్ధుడు–క్రీస్తు వీళ్ళు యింకొక గ్రహమునుండి మన మానవజాతి యొక్క కోరికలకు, ఆలోచనలకు స్పందించి వచ్చారు. బుద్ధుడు వచ్చిన దగ్గఱనుండి ఆయనలాగా మారాలనే కోరికున్నవాళ్ళు శిష్యులుగా మారటము, శిష్యులు గురువులుగా మారటము, గురువులు అంతకంటే పెద్ద స్థాయికి చేరుకోవటము యీ అవతారాల విశిష్టత. వీళ్ళు మన సౌరమండలంలో వున్న శక్తిధారలను మాత్రమే కాక మన సౌరమండలంలో లేని రాబోయే నూతన యుగమునకు నూతన ప్రవృత్తులకు అనుగుణ్యమైన యితర నక్షత్ర, గ్రహగోళాలనుండి మానవజాతికి కావలసిన శక్తిని సంప్రేషణ (Transmit) చేస్తారు. ఆ శక్తి సౌరమండలంలో స్థిరపడినపుడు, మానవజాతిలో కొందఱైనా స్పందించగలిగితే ఒక నూతన గ్రహము ఆవిర్భవిస్తుంది.

**5. Divine embodiments.**

Rare. They never descend lower than mental plane. Their work is directed towards Hierarchy, which is their transmitting agency. They never descend lower than mental plane. their work is directed towards Hierarchy, which is their transmitting agency.

a) They will destroy the forces of evil, using agency of forces of light.

www. missionrk.com

b) Reveal divine purpose as much as humanity grasps.

ఐదవరకము భగవదవతరణ. వీళ్ళు మానవులు కారు. అలౌకికమైన దేవత్వమే మానవ శరీరాన్ని ధరిస్తుంది. ఇలాంటివి చాల అరుదుగా జరుగుతాయి. మానసికస్థితికంటే అవి క్రిందికి దిగవు. కృష్ణుడు అటువంటి అవతరణ. ప్రేరణ యివ్వగలడుగాని, క్రియ వుండదు. సాక్షిగానే వుంటాడు. అందుచేత వాళ్ళ పనులు మనకర్థముకావు. కానీ గురువులకి, ఋషిపరంపరకి అర్థమౌతాయి. అవి వాళ్ళ ద్వారా మనవఌకు వస్తాయి. అది యేమి చేస్తుంది?

అంధకారాన్ని పోగొట్టే జగద్గురువు యొక్క వెలుగు చెడుని నాశనము చేస్తుంది.

భగవంతుని యొక్క ఇచ్ఛాశక్తిని గురించి మానవజాతి యెంత అర్థము చేసికోగలదో అంత మాత్రమే చెపుతూ వుంటుంది.

అరుదైన యీ అవతారాలను సాధారణంగా జగద్గురువనే పేరుతో పిలుస్తాము. గత ఐదువేల సంవత్సరాలుగా కృష్ణ నిర్యాణము నుండి ఋషి పరంపర యొక్క సహకారము లేకుండా పృథ్వీగ్రహము యొక్క శంబళశక్తి లేక సంకల్పశక్తి సనత్కుమారుల ద్వారా కొంతమంది అంటే దానిని తట్టుకోగలిగే మానవ శరీరధారులకి నేరుగా అందజేయబడుతోంది. దత్తావతారాలు, శ్రీరామకృష్ణ పరమహంస, రమణ మహర్షి మొదలగువారు యీ కోవకు చెందినవారు. ఋషిపరంపర చూస్తూ వూరుకోలేక ఒక విన్నూత్న మార్గాన్ని అవలంబించింది. అది శంబళాశక్తికి స్పందించగలిగే శరీరాలను తయారుచేయుట. భారతదేశంలో గాయత్రీ మంత్ర సాధనగా, విదేశాలలో Theosophical society గా యీ కార్యక్రమములు చేపట్టబడినవి. ఋషిపరంపరలో యిది చాలామందికి యిష్టము లేదు. కానీ మౌర్య, దేవాపి

www. missionrk.com

అనే యిద్దఱు ఋషుల యీ ప్రణాళికకు మిగిలినవారందఱు పూర్తిగా సహకరిస్తున్నారు. శంబళాశక్తి యొక్క "స్వాతంత్ర్యము" అనే గుణమువల్లనే 'జగద్గురు' అవతరణకు తగిన శిక్షణ పొందిన 'జిడ్డు కృష్ణమూర్తి' – 'గురువు లేడు యెవరికివారే వ్యక్తిగతంగా యెదగండి' అని అనటము జరిగింది. కానీ అరవిందో, శ్రీరామశర్మఆచార్య C.V.V, H.P.B, సాయి, సత్యసాయి, లాహిరీమహాశయ, పరమహంస యోగానంద– దత్తావతారాలు, మెహర్‌బాబా మొదలగు అనేకమంది యీ శంబళశక్తికి స్పందించటానికి అనువైన శారీరక, మానసిక స్థితులను కలుగచేస్తున్నారు. ఒక వైజ్ఞానిక నియమాన్ని మనము యెల్లప్పుడు కచ్చితంగా గుర్తుంచుకోవాలి. 'నీవు స్పందించలేని పదార్థముకాని, జ్ఞానముకాని–అక్కడ వున్నా; అది నీకు లేనట్టే'. ఉదా॥ నీవు ఫ్రెంచ్ భాషకు స్పందించలేకపోతే ఆ భాషద్వారా అందజేయబడే జ్ఞానము నీకు అందదు. ఇంతవఱకు వచ్చిన అవతారాలు జ్ఞానశక్తికి, ప్రేమశక్తికి నిలయాలు. రాబోయే అవతారము సంకల్పశక్తికి సంబంధించిన అవతారము. శంబళాకి సంబంధించిన అవతారము. కనుక మంత్రాలు యివ్వడము – సాధనలు చేయడము – జపాలు చేయటము – యజ్ఞాలు చేయడము ముఖ్యము కాదు.

'కరిష్యేవచనం తవ' అనే సంకల్పము నీవు తీసుకుంటే చాలు. ఈ యుగ ధర్మము పూర్తయినట్టే.

When the Avatar comes he will give 'THE PRINCIPLE OF DIRECTED PURPOSE' which involves:

1. Understanding. (Upasana)

2. Focussed intention. (Sadhana.)

www. missionrk.com
3. Capacity to direct energy. (Aradhana)

ఇవి మూడు లక్ష్యంవైపు నడిపించే సిద్ధాంతాలు.

ఈ లక్ష్యమును సాధించటానికే నేను మిమ్మల్ని నాతో పిలుచుకుని వచ్చాను. కానీ మీరు నిద్రపోతున్నారు. మిమ్ములను కుదిపి లేపటానికే నేను తపస్సు చేయటానికి హిమాలయాలకి వెళుతున్నానని పూజ్యగురు దేవులు శ్రీరామశర్మ ఆచార్యగారు స్పష్టంగా చెప్పారు. సుస్పష్టమైన రీతిలో అతి కచ్చితమైన లక్ష్యాన్ని సాధించే ఇచ్ఛాశక్తి. శక్తితో రాబోయే అవతార ప్రణాళికకు అనుగుణ్యంగా మనల్ని మనము మలచుకొనుటకు మూడు చరణాలున్నాయి. అవి

1. Understanding. Upasana.: అవగాహనే ఉపాసన

గాయత్రీ మంత్రమును జపము చేస్తూ వుంటే దానిమీద అవగాహన వస్తుంది. దాన్నే గురువుగారు ఉపాసన అన్నారు

2. Focussed intention. Sadhana. : కేంద్రీకృతమైన కోరిక.

దాన్ని యెటువైపు తీసికెళ్ళాలి? జ్ఞానయజ్ఞము వైపు తీసికెళ్ళాలి. మిగతా పనులన్నీ మీరు చెయ్యవద్దు. కేంద్రీకృతమైన కోరికను సాధన అంటారు.

3. Capacity to direct energy. Aradhana.: శక్తిని యే దిశలో పంపించాలి – ఆరాధన.

ఇప్పుడు ఆ శక్తి ద్వారా మానవజాతిని యెటు పంపించాలి? దీన్ని నువ్వు యెంతమటుకు చెయ్యగలిగితే అంత ఆరాధన జరిగిందన్నమాట. అందుచేత ఉపాసనతో అవగాహన. సాధన ద్వారా యే దిశలో పంపించాలో తెలుసుకొనుట. సామర్థ్యము యెంత వుంటే దాన్నిబట్టి అంత ఆరాధన

జరుగుతుంది.

Next hundred years will reveal the significance of this statement if the massed intent of people evokes this *Avatar of Synthesis.*

రాబోయే 100 సంవత్సరములలో అనగా 2050 వఱకు యిలాంటి వాతావరణము యేర్పరచగలిగితే ఆ అవతారాన్ని దింపుకోగలము. శ్రీరామశర్మ ఆచార్య రూపంలో ఆ అవతారము దిగిపోయింది. యుగనిర్మాణ యోజన అనే పేరుతో *Avatar of Synthesis* సమన్వయ అవతార కార్యక్రమమే ఆయన చేశారు. ఒకే విశ్వము, ఒకే ధర్మము, ఒకే భాష తేవటానికి ప్రయత్నించారు. ఈ ఒకే అనే పదము లాహిరీ మహాశయుల సంస్థవాళ్ళందరూ వాడుతున్నా యింత కచ్చితంగా యిదీ లక్ష్యము అని చెప్పటము లేదు. ఇప్పుడు బ్రహ్మకుమారీ వాళ్ళల్లో కూడా యిది కొంచెము కనిపిస్తోంది. ఎస్.ఎస్.వై. లో కూడా వుందనే అనిపిస్తోంది. అందుకని ఆ సంస్థలుకూడా మెల్లిమెల్లిగా మారుతున్నాయి.

దైవత్వ అవతరణ యెప్పుడూ మానసిక తలంనుంచి క్రిందకి దిగదు. అది చాలా తక్కువ సందర్భాలలో వస్తుంది. అందకే కల్కి అవతారము యెప్పుడూ కత్తి పట్టుకుని గుఱ్ఱం మీద స్వారీ చేస్తూంటుంది. గుఱ్ఱం అంటే మనస్సేకదా! అటువంటి అవతారంతో కలసి పనిచేసే అవకాశం వచ్చినా పనిచేయకుండా తప్పించుకుని, అలా తప్పించుకున్నందకు మీరు యేవో కుంటిసాకులు చెపుతున్నారు.

అందుచేత ప్రణాళిక అర్థమైనప్పుడు నిజంగా దాన్ని అమలు చెయ్యగలిగేవాళ్ళు దూకెయ్యాలి. కానీ నీ మాట వినేవాళ్ళు యెవరూ లేకపోతే యేమి చేస్తావు? ముందు నీమాట వినేవాళ్ళని తయారుచేసుకుని అంటే సమూహమును యేర్పరచుకుని అప్పుడు రంగములోకి దూకెయ్యి.

www. missionrk.com

Thus the energies of Shamballa, Hierarchy, will be focused through the chosen Coming One

శంబళాశక్తి, ఋషిపరంపరశక్తి యీ రెండు శక్తులు రాబోతున్న యీ అవతార ప్రాకట్యము కొఱకు కేంద్రీకృతమై వున్నాయి.

*1. A great cosmic Avatar can come if the Hierarchy and humanity can stand together (Pragyavatar) with mass intent.*

ఈ కాస్మిక్ అవతారము, విశ్వగురుచేతనత్వము రావచ్చు, కానీ యెప్పుడు వస్తుంది? గురుపరంపర, మానవజాతి కల్సి ఆ ప్రజ్ఞావతారము రావడానికి సామూహికంగా తమ కోరికలను ఆ దిశలో పెంచుకున్నప్పుడు. అటు గురుపరంపరా, యిటు మానవజాతీ కలిసి ప్రార్థన చేయాలి. గురువులు యెలాగూ చేస్తారు. వాళ్ళని మనము అనుమానించక్కర్లేదు. మానవులే ఆ అవతారము కావాలని అనటము లేదు. మాకు వుద్యోగము కావాలి, మాకు రోగాలు లేకుండా వుండాలి అంటున్నారు తప్ప అసలీ ప్రపంచాన్ని వుద్ధరించే ఆ కల్కిఅవతారము రావాలని యెవ్వరు అడగటము లేదు.

## *11.* కల్కి అవతారము

కల్కి అవతారము – సంతులన, సమైక్యత.

కానీ యిది జరగటానికి మీరు గుర్తుంచుకోవల్సిన విషయాలు మూడున్నాయి.

a) He will descend no nearer than the mental plane.

www. missionrk.com

ఆయన మానసికతలము కంటే క్రిందికి దిగిరాడు. ఎందుకంటే మనస్సే ద్వంద్వాలకి కారణము. అరూపామనస్సు, సరూపామనస్సు రెండు వుంటాయికదా? అరూపామనసు స్థాయిలోనే వుంటుంది ఆ అవతారము.

*Avatar of Synthesis* కల్కి అవతారము మానసికధరాతలంనుండి క్రిందికి దిగదు కనుక అరూపామానసికస్థితికి తీసికెళ్ళగలిగే ధ్యానము దీనిలో చాలా ముఖ్యమైన పాత్ర వహిస్తుంది.

*b) He will transmit a cosmic energy whose quality is Synthesis. This will express through harmony and unity. (This will express through harmony and unity.)*

ఆయన సమన్వయము అనే గుణమున్న విశ్వశక్తిని సంప్రేషణ చేస్తాడు. ఇది ఏకత్వము మఱియు సంతులన అనేవాటి వల్ల వ్యక్తీకరించబడుతుంది.

ఏడవ కిరణాన్ని విశ్వాంతరాళాల ద్వారా మన పృథ్వి మీదకి దింపుతాడు. కాస్మిక్‌శక్తి అనగా విశ్వంలో వుండే శక్తి. అదేంటంటే ఏడవ కిరణము. మానవజాతిలో అది సంతులన, సమైక్యత అనే లక్షణాలుగా కనిపిస్తుంది.

అందుచేత యెక్కడైతే సంతులన వున్నదో, యెక్కడైతే సమైక్యత వున్నదో అక్కడ ఆ కిరణము పనిచేస్తుంది. మీరు వీళ్ళు రాకుండా వుంటే బావుండును, నేనే యీ పనిచేయాలని యెవరు అంటారో అప్పుడు అక్కడ ఆ అవతారము పనిచేయదు. కల్కిఅవతారము పనిచేయాలంటే యెదుటివారికోసము మీరు పనిచేయాలి తప్ప మీకోసము మీరు పనిచేయకూడదు. కానీ కల్సి పనిచేయాలనటములో నా వుద్దేశ్యము యేమిటంటే మీ పనికి అడ్డుతగులుతున్న వాళ్ళతో కల్సి పనిచేయకండి. మేము పనిచేస్తామని వచ్చిన వాళ్ళతో పని చేయించుకోండి.

www. missionrk.com

ఎందుకంటే మన దగ్గఱికి వచ్చేవాళ్ళు కచ్చితంగా పనిచేయటానికే వస్తారు. అందులో అనుమానము లేదు. కానీ మనుషుల మధ్య సమైక్యత లేదు. అన్ని సంస్థలలోను అలాగే వున్నది. లేకపోతే సత్యసాయి 'నేను శిరిడీసాయిని' అని చెప్పినాకూడా సమైక్యతా భావము లేక యేమౌతోంది? శిరిడిసాయి సంస్థవేరు. సత్యసాయి సంస్థ వేఱుగా వున్నాయి. గురువులు పునర్జన్మల గురించి యెందుకు చెపుతున్నారంటే యీ సమైక్యత కోసమే. 'కబీర్‌దాస్‌ను నేనే, సమర్ధగురు రామదాసుని నేనే, రామకృష్ణ పరమహంసని నేనే' అని గురుదేవులు శ్రీరామశర్మ చెప్పాకకూడా ఆ సంస్థలన్నీ కల్సినప్పుడే సమ్యైకత వున్నట్లు తప్ప లేకపోతే మీరూ రావణాసురుడి పరంపరే. మీరు భగవంతుని వైపు లేరు. *Synthesis* అవతారము అంటేనే కలయిక కదా! అదెలా వస్తుందంటే మనము గురువుల స్థాయికి యెదిగినప్పుడు. వాళ్ళ స్థాయి ముందు మన స్థాయెంత? గురువుగారి చేత మనము సింహపుకిశోరులమని అనిపించుకుంటున్నాము. కానీ అలా అవ్వకుండానే పిలిపించుకుంటున్నాము.

మనని వాళ్ళు అలా అన్నప్పుడు మీరూ మీ చుట్టుప్రక్కల వాళ్ళని అలా అనవచ్చుకదా! వాళ్ళకంటే మీరేమి గొప్పవాళ్ళుకాదు. ఎందుకు అనలేకపోతున్నారంటే మీలోకి ఏడవ కిరణము రాలేదు. రాకపోతే కష్టపడటమే. ధ్యానము అందుకు వుపయోగపడుతుంది. మేము ధ్యానము చేస్తున్నామండి అది రాలేదంటే నటిస్తున్నారేతప్ప ధ్యానము చేయడము లేదు.

c) His note will be sensed by Members of Hierarchy, Disciples, Aspirants of the world and a few men of good will.

అతని యొక్క యీ సమైక్యత మఱియు సంతులన యొక్క పిలుపు మొదట

www. missionrk.com

యెవరు గుర్తిస్తారంటే Members of Hierarchy, ఋషిపరంపర. తరువాత వాళ్ళ Disciples, శిష్యులు. Aspirants of the world ఆ తరువాత ఫలానా గురువు శిష్యులమనే ఔత్సాహికులు.

ఇప్పుడు మీరు ఋషిపరంపరలో చేరటానికి Aspirants ఔత్సాహికులుగా మారాలి. ఔత్సాహికులు తరువాత మెల్లిగా దీక్ష తీసుకుంటారు. ఔత్సాహికులు యేమి చేస్తారు? అన్ని సంస్థలకి వెడుతూ వుంటారు. మెల్లిగా యేదో ఒక గురువు వైపుకి కేంద్రీకృతమౌతారు. అది వాళ్ళ పూర్వజన్మల సంస్కారములను బట్టి వుంటుంది. ఉదా॥ రజనీష్ వైపుకి వెళ్ళారంటే వాళ్ళు పూర్వజన్మలలో ఆయన శిష్యులన్నమాట. శ్రీరామశర్మఆచార్యగారి వైపు వచ్చారంటే గురువుగారి శిష్యులన్నమాట. కాని పరిస్థితి యెలా వున్నదంటే కబీర్‌దాస్ శిష్యులు పరమహంస శిష్యులతో కలవలేరు. సమర్థ గురురామదాస్ శిష్యులు వీళ్ళతో కలవలేరు. పోనీ వీళ్ళు కలవవచ్చుగా! కలవరు!!

అలా కలవలేనంతవరకు కూడా అవతారముయొక్క ధనాత్మక ప్రభావము వుండకుండా ఋణాత్మకమైన ప్రభావమే వుంటుంది. అందుచేత విష్ణువు రావణాసురుడిని చంపమంటే యింకా సమయము రాలేదంటాడు. ఎందుకంటే వాడి విజృంభణ కొనసాగుతూనే వుంటుంది. ఎంతవఱకు కొనసాగుతుంది? ఈ భావన వున్నవాళ్ళు, యీ లక్ష్యశుద్ధి కల్గిన వాళ్ళని మంచి వైపు లాక్కోగలిగేంతవఱకు. నువ్వు పిలవకుండా ఆవ్యక్తి యిటెందుకు వస్తాడు. రాడు. అయినా నువ్వు పిలవాలి. పిలవకపోతే! ఱేపు ప్రమాదము జరగవచ్చు. ఏమి జరగవచ్చంటే నువ్వు చెడు వైపు వెళ్ళిపోవచ్చు. నీకు తెలీదుకదా ఏది మంచిదో!

c) His note will be sensed by Members of Hierarchy,

www. missionrk.com

కల్కి అవతార పిలుపును మొదట ఋషిపరంపర గ్రహిస్తుంది. వారు దాటి తప్పరు. శిష్యులూ దాటి తప్పరు. ఔత్సాహికులు దాటి తప్పవచ్చు.

కొందఱికి మంచి చేయాలనే సంకల్ప మయితే వుంటుందికానీ వీరు గురువులని నమ్మరు. ఉదా॥ రోటరీ క్లబ్, లైన్స్ క్లబ్. మంచి చేయాలనుంది చేస్తూంటారు. వీళ్ళుకూడా తెలియకుండా మంచి కోసము, సమైక్యత కోసము పాటుపడుతూంటారు.

2. A messenger or Avatar of equal rank to the Christ in the Hierarchy may come forth as the Representative of the Avatar of Synthesis and His transmitting agent

కల్కి అవతారము మానసికతలమునుండి క్రిందికి దిగదు. కానీ క్రీస్తు స్థాయిలో వున్న వ్యక్తి, గురుపరంపరకి ప్రతీకగా వున్నవాడు అవతారము యొక్క పనికి నేను దేవదూతగా వచ్చానని చెప్పవచ్చు. క్రీస్తు నేను అగ్రదూతగా వచ్చానని నోఱు విప్పి చెప్పినా మనము నమ్మము. క్రీస్తుతప్ప నేను అగ్రదూతగా వచ్చానని యింతవఱకూ యెవ్వరూ అనలేదు. మన గురుసత్తా కూడా అనలేదు. సహజంగా యీ గురువులు మనమధ్య సంతులన, సమైక్యత తయారుచేస్తున్నారు. అందువలన మనము యేమి చేస్తున్నామంటే యీ గురుసత్తాని ప్రచారము చేస్తున్నాము. అంటే మనము యెంత గొప్ప పనిచేస్తున్నామో మీకు తెలియాలి.

గోపబాలకులకి కృష్ణుడి గురించి యేమి తెలుసు? అయినా పనిచేశారుకదా! అలాగే మీరు చేయాలి. ఈ అవతారము యేమి చెప్పబోతోందో, యేమి చెయ్యబోతోందో ప్రపంచానికి చెప్పటమేగా మన పని. అంతేకాక మానవ శరీరంలో వున్న ఏడు చక్రాలకి గురుసత్తాకి మధ్యనున్న సంబంధము చెపుతున్నాము. ఇంతకంటే గొప్పపని మీరేమి

www. missionrk.com

చేయగలరు? ఇది సక్రమంగా చేయగలిగితే గురుసత్తా లక్ష్యము నెరవేరుతుంది, కానీ మీకు వీలుదొరికినప్పుడు చేస్తానంటే కుదరదు. ఒకరోజు గడిచిపోతే యీ రోజు నేనేమి చేశాను? అనే తపన లేకపోతే యేమి జరగదు.

సాయి–వేంకటేశ– శ్రీరామ్‌ల దగ్గఱికి జాతి, మత, కుల, లింగ భేదము లేకుండా అందఱూ వస్తున్నారుకదా! అంటే కొంతవఱకు సమైక్యత, సంతులన వచ్చినట్లేకదా! అందుకని యీ మూడు సంస్థలని కలిపేసి ‘ ఓం సాయి వేంకటేశ శ్రీరాం ఓం’ మంత్రం చేసుకోమని చెప్పాను. ఈ భావనతో చేసుకోండి. కానీ అది చేస్తే మా అమ్మాయి పెళ్ళవుతుందా, మా అబ్బాయికి వుద్యోగ మొస్తుందా అంటే అది యింకోవైపు వెళ్ళిపోయిందన్నమాట. లక్ష్యశుద్ధి వుండాలి.

Since antiquity He is referred to as ‘ The Rider on the White Horse. To bring this about is ENTIRELY THE DECISION OF THE WORLD DISCIPLES AND ASPIRANTS; AND IS NOT THE DECISION OF POOR BEWILDERED, DELUDED HUMANITY.

*Avatar of Synthesis* ఈ కల్కిఅవతారాన్ని భూమిమీదకి దింపటంలో మానవజాతికి యేమీ సంబంధము లేదు అని స్పష్టంగా చెప్తున్నాడు. మానవజాతిని గురించి జ్వాలాకూల్ వాడిన మాటేమిటంటే? AND IS NOT THE DECISION OF POOR BEWILDERED, DELUDED HUMANITY.

BEWILDERED –కిం కర్తవ్య విమూఢులు. DELUDED –దారితప్పినవాళ్ళూ అయిన యీ మానవజాతి యేమి చేయలేదు. వాళ్ళ దగ్గఱికి వెళ్ళి వాళ్ళని యీ పనిచెయ్యమని అడగటము అనవసరము.

ప్రాచీనకాలమునుంచి ఆయన తెల్లని గుఱ్ఱము మీద స్వారీ చేస్తున్న వ్యక్తిగా

www. missionrk.com

చెప్పబడ్డాడు. ఆయన్ని భూమిమీదకి దింపట మనేది పూర్తిగా ప్రపంచములోని ఔత్సాహికుల మఱియు శిష్యుల నిర్ణయమే. అంతేకానీ కింకర్తవ్యవిమూఢులు, దారితప్పిన మానవజాతి యొక్క నిర్ణయము కాదు.

మఱి యెవరిని అడగాలి? యుగసైనికులని. మిలటరీలో పనిచేయాలంటే క్రమశిక్షణ వున్నవాళ్ళు కావాలి. అలాంటివాళ్ళే యిక్కడా కావాలి. శ్రీరామశర్మ గురుదేవులు వీఱికి యుగసైనికులనే పేరు వాడారు. సైనిక క్రమశిక్షణ కావాలి. ఎందుకంటే సైన్యములో పై అధికారిని ప్రశ్నించరు. ఏది చెపితే అది చేస్తారు. కానీ లక్ష్యము మాత్రము స్పష్టంగా వుంటుంది. ఫలానాచోటుకి వెళ్ళి యుద్ధం చేయాలంటే మధ్యలో నదిని దాటాలంటే దాటవచ్చు, వంతెనలు కట్టాలి అంటే కట్టవచ్చు. కానీయేమిచేసినా లక్ష్యము మర్చిపోరు.

ఎవఱు వాళ్ళు?

THE WORLD DISCIPLES AND ASPIRANTS అంటే శిష్యులు మఱియు ఔత్సాహికులు. మితగావాళ్ళు చెయ్యరు. అందుకని మానవజాతి జోలికి మనము వెళ్ళటంలేదు. దీక్షలిచ్చుకుంటూ పోవటము యెవఱు దొరుకుతారో చూడటము, వాళ్ళందఱిని సమన్వయము చేసికోవడము, పోరాటానికి సిద్ధమవటము. ఇది చేస్తున్నామన్న భావన లేకపోతే చివరికి గమ్యము చేరుకోము. అందుకని యీ భావన అర్థము చేసికున్న వాళ్ళని కలిపి వుంచుకోగలగాలి.

The methods whereby Avatars reach and influence Their agents or those who respond to Their note, vibration and message are three in number:

www. missionrk.com

అవతారము తన కార్యక్రమాలకి, తరంగాలకి, సందేశాలకి స్పందించగలిగే తన దూతల దగ్గఱిక మఱియు అలా స్పందించగలిగే వారి దగ్గఱికి చేరే మార్గములు మూడున్నవి.

మఱి మానసికతలము దిగని అవతారానికి సంబంధించినవారు పనిచేసే వాళ్ళ దగ్గఱకి వెళ్ళడానికి మూడు మార్గాలున్నాయని చెపుతున్నాడు.

1. *Overshadowing* : ఆవహించుట. గురువుగారు మీమీద ఆవహిస్తారు. అందులో నేను చాలా పెద్ద నిపుణుడిని అని చెప్పారు శ్రీరామశర్మ ఆచార్య గురుదేవులు.

Happens when there is kinship in quality, in objective and nature.

ఇదెప్పుడు జరుగుతుందంటే అవతారానికి మీకూ మధ్య గుణ, కర్మ, స్వభావాలలో సామ్య ముంటే.

This is done through meditation, through directed stream of energy, the presentation of a thought form and the evocation of the focused will of the one who is overshadowed. (Tapas). Full Moons of May and June are suitable for this.

ఇది ధ్యానము ద్వారా సాధించబడుతుంది. ధ్యానము చేసిన తరువాత ఆ శక్తిని ఒకే దిశలో పంపించగలగాలి. ఒక "ఆలోచనా రూపము" (శినీళితివీనీశి తీళిజీళీ) ని నిర్మించగలగాలి. దానికి నిర్దిష్ట సంకల్పశక్తిని ఇవ్వగలగాలి. మనము "స్వస్తి ప్రజ్యాభ్యః" అని చెపుతున్నాము.

ఈ సాధనకు మే, జూన్ పూర్ణిమలు చాలా మంచివి.

2. *Inspiration.* At times direct expression of His Mind, His Energy

www. missionrk.com

and His plans. When it is a group inspiration, the energy can be safely handled. Therefore the stress on group work. In this way there is a direct linked chain from humanity, via the Hierarchy, to Shamballa. The demand for cooperation is on increase.

ఇంకొకసారి అవతారము యేమి చేయవచ్చు? వ్యక్తులను ప్రభావితము చేయవచ్చు. అంటే వారిలో ఒక ఉత్సాహాన్ని నింపితే అప్పుడు ఆ వ్యక్తి అది అనుకున్నట్లే చెయ్యక్కర్లేదు. ఆవ్యక్తి ఆ దిశవైపు వెడితే చాలు. కానీ ఒక వ్యక్తే ఆ వుత్సాహాన్ని పట్టుకుంటే ఆ వుత్సాహం యెక్కువ కాలము వుండదు. అదే ఒక సమూహము పట్టుకుంటే యెక్కువ కాలము వుంటుంది. అందుకే కల్సి పనిచేయండి అని చెపుతున్నారు గురువులు. ఈవిధంగా మానవజాతి గురుపరంపర ద్వారా శంబళకి వెళ్ళగలుగుతుంది. ప్రభావితమవ్వటానికి సామూహికత అవసరము. ఎక్కువమంది కలిసి పనిచేస్తే ఎక్కువమంది ప్రభావితమవుతారు.

3. *Appearance or manifestation.* *ƒ*•ºuH›OQê<Í ky‡é=KÇ°ó. This dual event, coming of the Avatar of Synthesis to the Hierarchy and of the lesser Avatar, His Representative, to Humanity is a certainty if the world disciples and aspirants measure up to the opportunity.

దానికి తగినవాళ్ళుంటే జరగవచ్చేమో అని అప్పుడు అంటున్నాడు. ఇప్పుడు మనము జరుగుతుందేమో అని అనక్కర్లేదు. ఏమి జరిగిపోయింది? మానసికతలంలో ప్రజ్ఞావతారంగా కల్కిఅవతరణ జరిగిపోయినది. ఆ ప్రజ్ఞావతారముయొక్క దూతలుగా భౌతికతలములో అనేక దేశాలలో వారి దూతలు వచ్చారు. భౌతిక శరీరధారులందఱు "ఆ సమన్వయ అవతారము" యొక్క దూతలే. మళ్ళీమళ్ళీ చెప్పింది అర్థము చేసికోండి. సమన్వయ

www. missionrk.com

అవతారము మానసికతలంనుండి దిగిరాదు. దానికి భౌతిక స్వరూపము వుండదు. అది కేవలము ఒక ఆదర్శంగానే మానవజాతికి పరిచయ మౌతుంది. ఆ ఆదర్శాన్నే మనము "ఒకే విశ్వము, ఒకే ధర్మము, ఒకే భాష, ఒకేశక్తి, ఒకే వినిమయ విధానంగా చెప్తున్నాము.

శిష్యులు, ఔత్సాహికులు యివి చెయ్యగలరా?

THE IMMEDIATE TASK

This is an activity which is preceded by clear factual thinking and decision. Can the world disciples aspirants evidence this full life on levels? Are they capable of lying aside their own pet theories? Humanity has progressed to a level, where, now there are enough people in the world to turn the tide *if* they can be aroused from their apathy.

తక్షణ కర్తవ్యము యేమిటంటే ముందు పరిస్థితులను సవ్యముగా ఆలోచించుకుని నిర్ణయించుకోవాలి. ప్రపంచంలో వున్న శిష్యులు, ఔత్సాహికులు దీన్ని చెయ్యగలరా? వాళ్ళ యొక్క సొంత సిద్ధాంతాలను, కోరికలను ప్రక్కన పెట్టగలరా? ఘోరమైన నిద్రనుండి కనుక వాళ్ళని లేపగలిగితే మానవజాతి ఆ స్థాయికి వచ్చేసున్నది.

*if* అన్నాడు. 1971లో ఈ ప్రశ్న వేసి శ్రీరామశర్మ ఆచార్య వెళ్ళిపోయాడు. 50 లక్షలమందిని నేను ఒకచోటుకి చేర్చాను. బాబూ! మీరు జాగృత ఆత్మలు. మీరు యిదే పనిచేయాలని చెప్పాను. ఏమీ జరగలేదని వెళ్ళిపోయారు. మీరేమీ జాగృతాత్మలు కాదు. ఇంకా నా కుటుంబము, పిల్లలు....అంటున్నారు. ఆ నిర్లక్ష్య ముంటే దానికి యేమి చేయగలము?

The following steps have to be undertaken immediately:

www. missionrk.com

తక్షణమే యి క్రింది చర్యలను చేపట్టాలి.

మిగతా శిష్యులు మఱియు ఔత్సాహికులతో కల్సి అవతారమును పిలిచేందుకు, ఆయన్ను చేరేందుకు సామూహిక భావనాత్మక ఆలోచనతో మఱియు ఆయన స్పందనకు లేచి నుంచునే ప్రయత్నము చేయాలి.

1. The effort to stand with all OTHER disciples and aspirants to call forth the Avatar, to reach Him by focused intensive thought and to evoke His response.

దానికి యి క్రింది నియమాలు వెంటనే మీరు అమలు చేయాలి.

ఇతఱ శిష్యులు, ఔత్సాహికులు, అంటే యితఱ గురువుల శిష్యులని, ఔత్సాహికులని పట్టుకోవాలి. ఎందుకు పట్టుకోవాలి? ఇలా అవతారము రాబోతోంది. మనమందరము కల్సి పిలిస్తే ఆయన దిగుతాడు, ఆయన దిగితే మనము సుఖపడతామని చెప్పటానికి.

2. Providing a nucleus to offer group service,

సామూహిక సేవకి ఒక కేంద్రమును యేర్పరచుకొనుట.

establish right human relationship upon the planet,

భూమిమీదున్న మానవులకి– మానవులకి మధ్య సమ్యక్ సంబంధాలను యేర్పరచుకొనుట.

to develop a spirit of good will...

అందఱికి మేలు కోరే ఆలోచనా స్థితి కలుగజేయుట.

and to withstand evil through planned group.

www. missionrk.com

చెడు జరుగుతూ వుంటే ఆ చెడుని యెదుర్కొనటానికి కావాల్సిన ఒక సంస్థాగతమైన ప్రణాళిక వేసుకొనుట.

3. To construct a network of light and service.

కాంతికి – సేవకి సంబంధించిన ఒక వ్యవస్థని తయారుచేసుకొనుట.

4. Prepare the public for the Coming One.

ప్రజానీకానికి ఆ రాబోయే "అవతారము" గురించి చెప్పి సన్నద్ధము చేయుట. ఎవరు ఆ అవతారమూర్తిగా వస్తారు? దానికి మళ్ళీ దెబ్బలాటలొస్తాయి. కాబట్టి భౌతిక శరీరధారి యెవఋూ ఆయన కాదు అని స్పష్టంగా చెప్పాలి. ఆయన మానసికతలంనుంచి క్రిందికి దిగిరాడు. భౌతిక శరీరధారులంతా ఆయన దూతలే. దూతలెంతమందైనా వుండవచ్చు.

One of the difficulties which comes to the server is preserving contact with the vision.

అన్నింటింకంటే ముఖ్యమైన కష్టము సాధకుడికి యెక్కడ వస్తుందంటే ఆ లక్ష్యశుద్ధి నిరంతరము వుంచుకోలేడు. ఊపు వచ్చినప్పుడు చేస్తానంటాడు. ఈలోపు యేవైనా అవాంతరాలొస్తే ఆపేస్తాడు.

It is easy if the contact is a *vertical one*, but the moment the consciousness of the disciple becomes *inclusive horizontally,* then the difficulty becomes great and then understands the significance of the words, 'the Cross of the Saviour".

అవతారంతో మనిషి పెట్టుకునే సంబంధం *vertical* అంటే యింక లక్ష్యము వైపే ఆలోచిస్తాడు తప్ప వేరేదీ ఆలోచించడు. ఏవరేమి తిడుతున్నా

www. missionrk.com

పట్టించుకోకుండా తన పని తను చేసుకుంటూ పోతాడు. ఇప్పుడు అలాంటి వ్యవస్థని మనము తయారు చేయటానికి ప్రయత్నిస్తున్నాము. చేస్తే చేస్తాడు లేకపోతే మనము చేసుకుంటూ పోతాము. *vertical* మన లక్ష్యము అదే. కానీ మనమెప్పుడైతే *horizontal* గా అనగా యితరులను కూడా కలుపుకుందామనుకుంటామో అప్పుడు కొంపలంటుకుంటాయి. అది 'the Cross of the Saviour". క్రీస్తు యొక్క శిలువగా వర్ణిస్తున్నాడు. ఇతరులకి దీనిని గురించి చెబుతున్నప్పుడు మనము దిగజారకూడదు. *vertical* గా వున్నంతవఱకు అంటే లక్ష్య మున్నంతవఱకు ప్రమాదము లేదు. వాడు వస్తే వస్తాడు లేకపోతే యింకోడొస్తాడు వాడికీ చెపుతాము. కానీ వాడు రాలేదు కనుక మనము పని ఆపము. *horizontal* గా అనగా యితరుకి యీ విషయంగురించి చెబుతూ మనంకూడా వారిలాగా మారిపోకుండా మన లక్ష్యంవైపు ప్రయాణము ఉత్తరోత్తర పైకి కొనసాగిస్తూ వుండాలి. పూజ్యగురుదేవులు శ్రీరామశర్మఆచార్య యీ *vertical* ప్రయాణాన్ని ఉపాసన అన్నారు. సమాజంలో దీని ప్రచారాన్ని జ్ఞానయజ్ఞంగా అభివర్ణిస్తూ సామూహికముగా వారుచేసే ప్రయత్నాలను ఆరాధన అన్నారు. లక్ష్యసిద్ధిని కోల్పోకుండా చేసే ప్రయత్నాలను సాధన అన్నారు. ఈ సాధన కొనసాగించే సమూహాలే కల్కి అవతరణకు కేంద్ర బిందువులుగా వుంటాయి.

Yet if he can stand where the four arms meet, he will discover that he stands in the place of power, and at the "midway point" [*kutastha chaitanya*].

సాధనయొక్క పరిణితి – నీవు కూటస్థచైతన్యంలో నిరంతరము వుండిపోగలగడమే.

Let love be the keynote of all activities.

అన్ని పనులూ ప్రేమపూర్ణమైన వాతావరణంలోనే జరగాలి.

Remember that money is the consolidation of the loving, living energy of divinity, and that greater the realization and expression of love, the freer will be the inflow of that which is needed to carry forward the work. You are working with energy of love and not with the energy of desire, the reflection or distortion of love. There are many first ray workers wielding the power of desire and thus materializing money. many first ray workers wielding the power of desire.Unless these workers are swept by love, their first ray energy will wreck the work of the group.

ధనము దైవత్వముయొక్క ప్రేమపూర్ణమైన, జీవనీశక్తి లేక ప్రాణశక్తి. నువ్వు యెప్పుడైతే నీ ప్రేమను భావనలో చాలామందిని కలుపుకుని నడవగలుగుతావో అప్పుడు ఆ దివ్యశక్తి దానంతటదే నీ దగ్గఱికి వస్తుంది. నీ కార్యక్రమాలకి ధనము యింకా ఆకర్షింపబడటము లేదంటే నువ్వు యింకా కోరికల నుండి విముక్తుడివి కాలేదు అని అర్థము. నువ్వు గుర్తుంచుకోవల్సిందేంటంటే కోరిక అనే శక్తితో నువ్వు పనిచేయటము లేదు. కోరిక అనేది ఆ విషయము మీద వుండే ప్రేమ యొక్క చెదిరిన ప్రతిబింబము. కనుక నువ్వు ప్రేమయొక్క శక్తిని వుపయోగించుకోగలిగితే పనులన్నీ వాటంతట అవే జరిగిపోతాయి.

కానీ యేమి జరుగుతోందంటే మొదటి కిరణానికి సంబంధించిన శిష్యులు, ఔత్సాహికుల వలన కొంపలంటుకుంటాయి. ఏమి చేస్తున్నారు వాళ్ళు? మొదటి కిరణముతో పనిచేస్తున్నారు. వాళ్ళ కోరికల శక్తితో ధనమును సంపాదించుకోగలుగుతున్నారు. ఈ వ్యాపారస్తులు వాళ్ళందఱికి డబ్బు సంపాదననే యావ వుంది తప్ప ఆ డబ్బుని యెటు వాడుతున్నాము అని పట్టించుకోవటము లేదు. అప్పుడు గురువులేమి చేశారు? ఎవఱినో ఒక వార్తాహరుడిని పంపించి "నాయనా! నువ్వు ప్రతీసారి కొంత డబ్బు

www. missionrk.com
(అంశదానం) పంపకపోతే నీకు డబ్బు రాదు” అని చెప్తారు. నువ్వు పూర్తిగా నిస్వార్థముగా యిచ్చేయంటే కుదరటంలేదు. అది యిస్తే తప్పు పనులు జరగవు. మొదటి కిరణానికి సంబంధించిన కార్యకర్తలు కోరికల యొక్క శక్తిని వుపయోగించుకుంటున్నారు.

కానీ వీళ్ళలో ప్రేమరాహిత్య మున్నది. వీళ్ళు యే సమూహంలో చేరారో ఆ సమూహాన్ని సర్వనాశనము చేసేస్తున్నారు. అందరినీ తమ కోరికలవైపుకు లాక్కుపోతారు. ధన మున్నది, వనరులున్నాయి కనుక నేను చెప్పినట్లు నడుచుకోవాలంటారు. నడవకపోతే? అందుకని గురువులేం అన్నారు? ఎవరిని వాక్‌శక్తిని దురుపయోగము చేసుకోనివ్వరు. నువ్వు మంచివాడివి కనుక మాట్లాడకుండా కూర్చుంటే యెలా? అని అన్నారు.

శ్రీరామకృష్ణపరమహంస జీవిత చరిత్రలో యీ అద్భుతము జరిగింది. సరస్వతీదేవి నుండి వరదానము పొందిన ఒక మహా పండితుడు పడవ దిగి వస్తాడు. ఆ కథ మీకు తెలుసుకదా!! సరస్వతీదేవి వరదానము పొందిన వ్యక్తి వాదించటానికి వస్తే అతనేదో మంత్రము చదివితే శ్రీరామకృష్ణ పరమహంస అంతకంటే పెద్దగా అరుస్తాడు. ఇంక చివరికి అతను శ్రీరామకృష్ణపరమహంస అంత గట్టిగా అరవలేక ఓటమి ఒప్పుకుంటాడు. అందుచేత మొదటి కిరణము వాళ్ళకంటే మనము గట్టిగా అరవగలగాలి.

మొదటి కిరణము వాళ్ళతోనే గొడవ. రెండవ, మూడవ కిరణము వాళ్ళతో గొడవలేదు. మొదటి కిరణము వాళ్ళు సంకల్పశక్తి వున్నవాళ్ళు. అందుకని వాళ్ళెటు కావాలంటే అటు మిగతా వాళ్ళని లాగేస్తారు.

Yet they are needed at this time, for they have the strength to stand unmoved at the center. It is the conjunction of first ray and second ray

www. missionrk.com
workers which can carry the world through this CRISIS

కానీ మొదటి కిరణము వాళ్ళూ యిప్పుడు చాల అవసరము. ఎందుకంటే వాళ్ళకి సంకల్పశక్తి యెక్కువ కనుక. అప్పుడు వాడు కేంద్రంలో దృఢంగా నిలబడగలుగుతాడు. కనుక వాడి చుట్టూ వున్నవాళ్ళు వాడిని అల్లుకోవాలి తప్ప యింకేమి చేయలేరు. కానీ వాడొస్తే యేమి చేస్తాడు. వాడి కోరికలకు అనుగుణ్యంగా మిమ్మల్ని మార్చుకుంటాడు.

ఇటు మొదటి కిరణము వాళ్ళు, అటు రెండవ కిరణము వాళ్ళు కలిసి పనిచేయాలి. దృఢ సంకల్ప మున్నవాళ్ళు, ప్రేమ–ప్రజ్ఞ వున్నవాళ్ళు. అంటే ప్రేమ–ప్రజ్ఞ వున్నవాళ్ళ శక్తి మొదటి కిరణము వాళ్ళమీద పనిచేయాలి. సంకల్పశక్తి వున్న వాళ్ళ ప్రభావము రెండవ కిరణము వాళ్ళమీద పడాలి. ఈ రెండు కిరణాల వాళ్ళు కల్సి యీ సంక్షోభాన్ని దాటాలి. ప్రఖరప్రజ్ఞ (మొదటి కిరణము), సజలశ్రద్ధ( రెండవకిరణము) పరస్పరము సమన్వయము చెంది సంతులనతో పనిచేయగలగాలి.

1. The Will-to-succeed –ఎలాంటి కష్టము వచ్చినా నేను గెలిచి తీరుతాననే గట్టి సంక్పలము వుండాలి తప్ప పరిస్థితులు నాకు అనుకూలంగా మారాక నేను చేస్తానంటే కుదరదు.

2. the Will-to-good, మంచి చేద్దామనుకుంటే మహాకామనని రోజుకు మూడుసార్లు చేస్తూవుండాలి. ఈ సంకల్పశక్తి మంచి చేయటానికి వాడాలి తప్ప చెడు చేయటానికి కాదు.

3. the Will-to-organize మూడవ సంకల్పము యేమిటంటే సంస్థను వ్యవస్థీకృతముగా నడిపించాలనే కోరిక వుండాలి.

*The secret of Will lies in the recognition of the divine nature of man.*

www. missionrk.com

సంకల్పశక్తి దేనిమీద ఆధారపడుంటుందంటే మనిషి దైవీ సంకల్పశక్తి తెలుసుకోవటమ్మీద. అంటే మనిషి యొక్క దైవీ ప్రకృతే సంకల్పశక్తి.

The two key words to the use of Shamballa energy are: GROUP USE AND UNDERSTANDING.

శంబళాశక్తికి రెండు తాళపుచెవుల లాంటి పదములు ఉన్నాయి. 1. సామూహిక వుపయోగము, 2. అవగాహన.

శంబళాశక్తి యేదైతే వున్నదో అది తిన్నగా యిప్పుడు గురువుల యొక్క ప్రమేయము లేకుండా అందుతోంది. అదీ మొదటిసారి అందుతోంది. ఇది మీరు వుపయోగించుకోగలగాలంటే మీలో రెండు లక్షణాలుండాలి. ఆ శక్తిని GROUP USE సమూహంగానే వుపయోగించుకోగలరు.

తరువాత UNDERSTANDING. సామూహిక అవగాహనతో పని చేయగలగాలి.

Desire works from and through material form upwards;

కోరిక భౌతిక జగత్తునుండి పైకి వస్తుంది. పనిచేస్తుంది.

Will works <u>downwards into form</u>, bending from consciously to divine purpose.

సంకల్పశక్తి యేమి చేస్తుంది? పైనుంచి క్రిందికి దిగి దైవీ సంకల్పానికి అనుగుణ్యంగా పదార్థాన్ని మారుస్తుంది.

ధ్యానము అంటే అదన్నమాట. ధ్యానంలో యేమి ఆలోచించాలి?

**దైవీ సంకల్పం నాలో దిగి నా శరీరాన్ని ఆ దైవీ కార్యక్రమాలకి**

www. missionrk.com

**అనుగుణ్యముగా మార్చుకుంటోందని ఆలోచించాలి. ('ధియో యో నః ప్రచోదయాత్')**

అంతేకానీ మా అమ్మాయికి పెళ్ళవ్వాలి, మా అబ్బాయికి ఉద్యోగము రావాలి.... అని అనుకోకూడదు. మీ సంకల్పశక్తినిబట్టి అవీ తీరుతాయి. తప్పులేదు. కానీ యిక్కడ జ్వాలాకూల్ కోరుకునేది యేమిటంటే –Will works <u>downwards into from</u>, bending from consciously to divine purpose. ఈ శరీరాన్ని దేవాలయంలాగ మార్చుకునే సంకల్పశక్తిని ప్రోదిచేసుకునే ధ్యానము చేసుకోవాలి. అందువల్ల ప్రార్థన మాత్రమే అనేది స్వార్థపరమైన ప్రక్రియ. దీనిక్కూడా ప్రతిస్పందన evocation ఆ భగవంతుడి దగ్గఱనుండి చేస్తూంటాము. ముందు నీ స్వార్థపరమైన కోరికలు కోరుతూవుంటే అవి ఫలిస్తూంటే దాని అర్థమేమిటంటే– నీలో ప్రతిస్పందన పనిచేస్తోందని. అందుచేతనే శిర్డిసాయి ముందు నీ కోరికలు తీర్చుకో అన్నాడు. నీలో ప్రతిస్పందన శక్తి వస్తే అంటే గురుఅనుగ్రహము వుంటే కోరికలు తీరుతాయి. ఈ స్థాయికి వచ్చాక మాత్రమే సమర్పణ చేసుకోగలవు. తిరుపతిలో, శిర్డీలో, హరిద్వార్‌లో కోరికలు తీర్చుకునేందుకు వెళ్ళేవాఱంతా కచ్చితంగా సమన్వయ అవతార ప్రేరణవల్లే వెడతారు. ఇది పూర్వార్థము. కానీ ఉత్తరార్థముంది అని తెలియకపోవటం వల్ల ఆ సమన్వయ అవతారము నీ అహంకారమును చంపేస్తోంది. వ్యక్తిత్వాన్ని కోల్పోయేలా చేస్తోంది.

The one is invocative and the other is evocative ఒకటి ప్రార్థన, (evocation). రెండు ప్రతిస్పందన. (invocation)

కోరిక యొక్క శక్తి యేమి చేస్తుందంటే భౌతికశరీరాన్ని కోరికకి అనుగుణ్యంగా మారుస్తుంది. దీన్ని invocation అంటాము. సంకల్పశక్తి యేమి చేస్తుంది? శరీరాన్ని భగవంతుని కోరికకు అనుగుణ్యంగా

లోపలినుంచి మారుస్తుంది. దీన్ని evocation అంటాము. అందుచేత ఒకటి నీలోంచి వచ్చే evocative అయితే రెండవది బయటనుండి వచ్చే invocative. స్వస్తి ప్రజాభ్యః అనేది ఆ రెంటితో కలిపి చేస్తే దైవీ సంకల్పము అవుతుంది.

BE VERY CAREFUL, AS THERE IS A DANGER OF PROSTITUTION OF WILL TO SELFISH ENDS. IT SHOULD ALSO BE REMEMBERED THAT YOU WOULD HAVE TO WORK FOR THE DIVINE WILL TO MANIFEST. YOU CANNOT SIT IDLE AND GO ON PRAYING.

కోరికలతో మానసికంగా వ్యభిచరించే ప్రమాద మున్నది. భగవంతుని శక్తిని మీయొక్క స్వార్థపరమైన కోరికలకు వుపయోగించుకోవటమే మానసిక వ్యభిచారము. అందుకే పరాభక్తిని గురించి చెపుతూ అనేకమంది దేవతలని కొలిచేవాడు వ్యభిచారే అంటాడు నారదుడు. నువ్వు గుర్తుంచుకోవల్సిన దేంటంటే –

evocation అంటే ప్రతిస్పందన కోరుకోవాలి. సి.వి.వి. ప్రార్ధన యీ ప్రతిస్పందనకు ప్రముఖపాత్ర వహిస్తుంది.

భగవంతుని కోరిక నా ద్వారా బయటకి రావాలని నిరంతరము అడుగుతూనే వుండాలి తప్ప, వుత్తినే గంటలతరబడి ప్రార్థించటము invocation అవుతుంది.

చాలా పూజలు చేస్తున్నానండీ, చాలా ప్రార్ధనలు చేస్తున్నానండీ అనకూడదు. నువ్వు ఆ పనులన్నీ చేయలేకపోయినా, భగవంతుడి దగ్గతికి వెళ్ళి నువ్వు చెప్పినట్లే నేను వుంటానని అనకపోతే భగవంతుని గురించి నీకు యేమి అవగాహన వచ్చింది? ఏమీ రాలేదు. నీ కోరికే ముఖ్యమంటే నువ్వు రావణాసురుడికంటే యేవిధంగానూ తక్కువ కాదు. కానీ నువ్వు యెందుకు

www. missionrk.com

సిగ్గుపడాలంటే రావణాసురుడు కనీసము తన కోరిక తీర్చుకున్నాడు. నువ్వదీ చేయలేవు. నువ్వు వూరికే కూర్చున్నావు. నువ్వు యేమీ చేయకుండా అన్నీ నీ దగ్గఱికి వచ్చేయాలంటే యెలా?

Bear in mind that time and energy are interchangeable terms upon inner planes. Time is an event, and event is a focused expression of force of some type or kind.

ఇది చాలా ముఖ్యం. time and energy are interchangeable terms

కాలము మఱియు శక్తి అనేవి పరస్పరము మార్పు చెందుతాయి.

మీరు గుర్తుంచుకోవాల్సిందేంటంటే కాలము అన్నా శక్తి అన్నా ఒకటే. శక్తి కావాలంటే కాలాన్ని వుపయోగించుకోవాలి. కాలము కావాలంటే శక్తిని వుపయోగించుకోవాలి. అందుకే 'కాలోఽస్మిలోకక్షయకృత్ప్రవృద్ధో....నేనే కాలాన్ని అని చెపుతాడు శ్రీకృష్ణుడు. ఆ కాలము యేమి చేస్తుంది? నువ్వు పుట్టిన దగ్గఱ్నుండి నిన్ను క్షయము వైపు తీసుకువెడుతుంది. ఏది సృష్టింపబడినా అదిప్పుడు కాకపోయినా కొన్ని వేల సంవత్సరాల తరువాతైనా నాశనమైపోతుంది. నశింపచేసేది శక్తేకదా!

Bear in mind that time and energy are interchangeable terms upon inner planes.

కానీ యెక్కడ? ధ్యానంలో. కాలము మఱియు శక్తి అనేవి అంతఃతలాలలో పర్యాయవాచ్యాలు.

Time is an event, కాలము ఒక సంఘటన.

and event is a focused expression of force of some type or kind.

www. missionrk.com
జరిగిన సంఘటన అంటే యేమిటి? కొన్నిరకాల శక్తుల యొక్క బాహ్యా అభివ్యక్తీకరణ.

ఇది మననము చేసుకోవాలి.

మే, జూన్ పూర్ణిమలు

Two great streams of energy- one focused through the Buddha[wisdom] and the other focused through the Christ[Love] are to be blended in the Full Moon of May and June.

Both are of II Ray.

రెండు ప్రంచడమైన శక్తిధారలు వచ్చినాయి. ఒకటి బుద్ధుడు ద్వారా ప్రజ్ఞ, రెండవది క్రీస్తు ద్వారా ప్రేమ. అవి మే, జూన్ పూర్ణిమలలో బాహ్యా అభివ్యక్తీకరణ చెందుతాయి.

ప్రేమ– ప్రజ్ఞని కలిపి రెండవ కిరణము అని అంటాము.

This gives the clue to all healing processes and of using light scientifically.

కాంతిని వైజ్ఞానికంగా రోగ నివారణకి లేక బాధా నివారణకి వుపయోగించుకోవచ్చు అనే విషయము పైన చెప్పిన వాక్యాలలో రహస్యంగా క్రీస్తు మఱియు బుద్ధుడి శక్తిధారలు వున్నాయి.

SET NO DATES FOR THE APPERARANCE OF THE AVATAR, OR ANY SPECTACULAR AID. HE WILL COME AT THE NEEDED AND APPROPRIATE TIME.

www. missionrk.com

అవతారము రావటానికి తారీకులు యేమీ యిచ్చేసుకోకండి. అవతారము యెప్పుడు వస్తుందో! పైగా అది వచ్చినప్పుడు యేదో చమత్కారము జరిగిపోతుందని కూడా అనుకోకండి. అతను రావల్సిన అవసరము మఱియు సమయము యెప్పుడు వుంటుందో అప్పుడే వస్తాడు.

THE ANCIENT PROPHECIES ARE TRUE BUT RECOGNIZE THEIR PHRASEOLOGY IS SYMBOLIC AND SHOULD NOT TO BE TAKEN LITERALLY.

కల్కి అవతారము వస్తాడని చెప్పిన తారీకులు సంకేతాత్మకంగా చెప్పారు తప్ప అక్షరాలా తీసుకోకండి.

THE KEY LIES IN THE WORDS, " REACTION OF LIGHTED SUBSTANCE TO THE ATTRACTIVE POWER OF LOVE"

కాంతివంతమైన పదార్ధము ప్రేమ యొక్క ఆకర్షణ శక్తికి ప్రతిస్పందన దానియొక్క కీలకము యీ మాటలలో వున్నది.

The work of reconstruction will be the work of the intelligent men and women of goodwill, and theirs will be the task to restore new life and happiness and to humanity. To them I write

పునర్మిణము పట్ల అవగాహన వుండి మంచి పనులు చెయ్యాలి అనే సంకల్పమున్న స్త్రీ, పురుషుల వలన అది జరుగుతుంది. నూతన జీవితము మఱియు ఆనందమును మానవజాతికి అందించే బాధ్యత వారిది.

We should be prepared to offset the following dangers:

కొన్ని ప్రమాదకరమైన పరిస్థితులు రావచ్చు. అలాంటి పరిస్థితులు

www. missionrk.com
జరగకుండా చూసుకోవటానికి సిద్ధమవ్వాలి.

1. *The dangers of too prompt a peace settlement* సమయము రాకుండానే ముందు శాంతి మాటలు ఖాయపరచుకొనుట.

2. *The danger of a return to so-called normality.* అంటే అతి త్వరలో సాధారణ పరిస్థితులు నెలకొనుట జరగకూడదు.

3. *The dangers incident to the necessary adjustment between the nations.* రాష్ట్రముల మధ్య కావల్సిన సానుకూలత తీసుకొచ్చే ముందు వచ్చే ప్రమాదాలు.

4. *The dangers growing out of pain, hate and revenge.* బాధ, ప్రతీకారము, ద్వేషము, అసహ్యాము వలన వచ్చే ప్రతికూల పరిస్థితులు రాకుండా చూసుకొనుట. ఇది చాల ప్రముఖమైన సమస్య.

5. *The danger to humanity of the effects of war upon the children and the adolescents of the nations.* యుద్ధాల ప్రభావమువలన చిన్న పిల్లలు మఱియు నవయువకుల మీద పడే మానసిక ఒత్తిడి అతి జటిల సమస్య.

6. *The danger of re-emergence of nationalist spirit.* జాతివాదము – అనగా మేము భారతదేశానికి చెందిన వాము. మేము పాకిస్తాన్‌కి చెందిన వాళ్ళము.... అనే భావాలు రాకుండా చూసుకొనుట. రాష్ట్రవాదము రాకూడదు. ఒక రాష్ట్రము కోసము జీవించకూడదు. అది బాగ గుర్తుంచుకోవాలి.

*Humanity itself must be the goal of interest and effort, and not any particular nation or empire.*

మానవజాతి దాని మంచి యేదో అది చూసుకోవాలి తప్ప ఒక దేశమునకు కానీ ఒక రాజ్యమునకు కానీ ప్రాతినిధ్యము వహించకూడదు.

చెయ్యవల్సిన కార్యక్రమాలు

The task ahead falls into two categories: 1. Directing mass thought and energy into right lines, and 2. Educating those whose apathy and lack of vision impede progress.

రెండు రకాలైన కార్యక్రమాలు చేసుకోవాల్సి వస్తుంది.

1. Directing mass thought and energy into right lines, సామూహిక ఆలోచనలకి, శక్తికి సవ్యమైన దిశ చూపించుట.

2. Educating those whose apathy and lack of vision impede progress. నిర్వీర్యంగా, నిరుత్సాహంగా, పట్టించుకోకుండా వుండేవారివల్ల వచ్చే అవరోధాలను తొలగించుట.

Always remind yourselves that focused, determined, enlightened public opinion is the most potent force in the world.

focused –అంటే కేంద్రీకృతమైన, determined,–అంటే స్థిర నిశ్చయము కలిగిన, enlightened public opinion –సవ్యమైన అవగాహన కల్గిన ప్రజాభిప్రాయము. అంటే కేంద్రీకృతమైన, స్థిర నిశ్చయం కలిగిన, సవ్యమైన అవగాహన కల్గిన ప్రజాభిప్రాయము is the most potent force in the world ప్రపంచంలో అత్యంత శక్తివంతమైనది. స్వస్తిప్రజాభ్యః పరిపాలయన్తాం... అనే ప్రార్థన, ప్రతిస్పందనని సామూహిక ప్రజాశక్తిగా మార్చటానికి మనము తొందరగా పనిచేయాలి.

www. missionrk.com

The steps to achieve the task are:

దీనికి నాలుగు పనులు మనము చేయాలి.

1.Recoginition of individual responsibility, మొదట వ్యక్తిగత బాధ్యత గుర్తించాలి.

2. Replace emotion by practical love, expressed in self-less service. భావాలను, కోరికలను ప్రేమతో మఱియు నిష్కామసేవా భావంతో చేయాలి.

3. ష్ట్రలి–ళిజీవీబిదీరిచిలి ళితిజీ జిరిఖీలిరీ రీళి శినీబిశి గిలి బీబిదీ ఖిలి–ఖీళిశిలి లీబినిరిళీతిళీ శిరిళీలి తీళిజీ శినీరిరీ ళీతిబీనీ దీలిలిఖిలిఖి రీలిజీ–ఖీరిబీలి. ఈ పని చేయాలంటే మనము మన జీవితాలను యెలా వ్యవస్థీకృతము చేసుకోవాలంటే, యెక్కువ సమయాన్ని దీనికొఱకు మిగుల్చుకునేలా చూసుకోవాలి.

4. Develop in himself and evoke in others the *spirit of goodwill*.

అందఱికి మంచి జరగాలనే కోరిక అనగా స్వస్తిప్రజాభ్యః అనే ప్రార్థన నిరంతరము కొనసాగాలి. ఇది వ్యక్తిగతంగానూ అభివృద్ధి చేసుకోవాలి మఱియు యితరులలోనూ అభివృద్ధి చేయాలి. ఇది చాల ముఖ్యము.

THESE HE MUST DO AT ANY COST, EVEN AT THE COST OF LIFE.

ప్రాణమిచ్చైనా సరే పైన చెప్పిన యీ నాలుగు పనులు చేసి తీరాల్సిందే.

THE INDIVIDUAL IS OF SUPREME IMPORTANCE, AND YET AT THE SAME TIME WHAT HAPPENS TO HIM AS HE SERVES AND FIGHTS FOR HUMAN FREEDOM IS OF NO INDIVIDUAL IMPORTANCE AT ALL.

www. missionrk.com

వ్యక్తి యొక్క జీవితము ముఖ్యమైనదే కానీ సామూహిక మంచి కొరకు వ్యక్తిగతంగా తను యేమి కోల్పోయినా తప్పులేదు.

To the above we can add the following efforts:

పైన చెప్పిన దానికి యి క్రింది ప్రయత్నాలను కలుపుకోవాలి.

1. Study and reflect upon the many proposals which are being made by world leaders and thinkers as to the world rehabilitation.

ప్రపంచము యొక్క రాజ్యాధినేతలు యిచ్చే ప్రణాళికను చదివి, అవగాహన చేసుకోండి.

2. Gather people to discuss and study the coming world order, or cooperate with those who are already doing so.

రాబోయే ప్రపంచవ్యవస్థ గురించి చర్చించండి. నువ్వైనా ఒక సమూహాన్ని యేర్పరచు లేక సమూహము యేర్పడి వుంటే దానికి సహకరించు.

Look upon this meeting together as a definite contribution to the moulding of public opinion and a method of building up that reservoir of thought power, which can be used by those whose task it is to rebuild.

నిర్మాణకాయము అని థియోసఫీ ఒక వర్గము గురించి చెపుతుంది. వాళ్ళ పని నిర్మించటమే. ఆలోచనలు నిర్మిస్తారు. అందుకని మీరు సామూహికంగా స్వాధ్యాయము చేస్తున్నప్పుడు ఆకాశంలో లేక అంతరిక్షంలో ఆ ఆలోచనలను ప్రజాభిప్రాయానికి సవ్యమైన దిశ నిస్తున్నాయనే భావంతో చర్చించుకోండి తప్ప మొండిగా వాదించుకోకండి.

Even if two people cooperate with you in this matter, the effort will not be lost or futile.

ఈవిషయములో నీతోపాటు యింకొక యిద్దఱు సహకరించినా దాని యొక్క ప్రభావము నిష్ఫలము కాదు.

For you will be helping to change the content of world thought and impressing other minds, even if you do not know it.

ఎందువల్లనంటే యిది ఒకవేళ నీకు తెలియకపోయినప్పటికి, ఈవిధంగా చేసే ప్రయత్నము ప్రపంచముయొక్క ఆలోచనా సముద్రంలో కచ్చితమైన మార్పులు కలగచేస్తుంది.

3. Extend your interest to many countries and try to understand the diverse problems of those countries.

కేవలము నా రాష్ట్రము నా దేశము అని కూర్చోకుండా ప్రపంచముయొక్క అన్ని దేశముల సమస్యలని తెలుసుకొని అధ్యయనము చేయాలి.

4. Pray constantly, and to your prayers add meditation and reflection.

నిరంతరము ప్రార్థన చెయ్యి. evocation నీ యొక్క ప్రార్థనలకు మనన, చింతనలను, ధ్యానాలను కూడా కలుపుకో. దీన్ని invocation అంటారు.

5. Find two other people to work with you. There is a unique potency in this triple relationship. God Himself is a Trinity.

భగవంతుడే ఒక త్రిపుటి కనుక యింకో యిద్దఱు మనుష్యులను నీతో కలుపుకో. ముగ్గురు కలిసి ఒకటిగా పనిచేయటమనేది ఒక గొప్ప

www. missionrk.com

విలక్షణమైన శక్తి అన్నాడు.

6. Find out the methods, techniques and objectives of the various groups and organizations, which are interested in world reconstruction.

ప్రపంచ నవ నిర్మాణానికి పనిచేస్తున్న అనేక సంస్థలున్నాయి. వాళ్ళు వుపయోగించే విధానాలు, సక్రియమైన క్రియాకలాపాలు, లక్ష్యములు జాగ్రత్తగా వ్రాసి నీ దగ్గఱ పెట్టుకో. అదే గురుసత్తా ప్రణాళిక. వాళ్ళు చేస్తున్న కార్యక్రమాలు, various groups and organizations, which are interested in world reconstruction. ఆ సమూహాలు యెప్పుడు యెక్కడ యెలా పనిచేస్తున్నాయి మఱియు వారి నాయకుల వివరాలు నీ దగ్గఱుంచుకో. Establish helpful and friendly relations with them to the best of your ability. నీకు చేతనైనంతగా అటువంటి సంస్థ సభ్యులతో సత్సంబంధము పెట్టుకో. Best of your ability means maximim effort, remember this. అంటే నీకు చేతనైనంత అని కాదు. నువ్వు చేయగలిగే పరిపూర్ణమైన ప్రయత్నమని గుర్తుంచుకో.

7. Find and Keep a record also of the men and women of goodwill in your environment. నీ చుట్టుప్రక్కలున్న వాళ్ళలో మంచి చేద్దామనే కోరికున్న వాళ్ళని కనుగొని చిరునామాలు వ్రాసుకో.

Be spiritually aggressive in this matter and go out to discover them. Keep a register of their names and addresses, adding also their capacities and functions if any, and thus build up a mailing list.

ఇక్కడ ఆధ్యాత్మికంగా నువ్వు దూకుడుగానే వుండు తప్ప ముందుకు చొచ్చుకుపోవటానికి సిగ్గుపడకు. వాళ్ళని గుర్తుపట్టటానికి ప్రయత్నించు.

www. missionrk.com

వాళ్ళ పేర్లు, చిరునామాలు వ్రాసుకో. వాళ్ళు యేవిధంగా వాళ్ళ సంస్థలలో యే సామర్థ్యంతో పనిచేస్తున్నారో వ్రాసుకుని వాళ్ళతో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతూ వుండు.

8. Above everything else and growing out of all the above suggestions, plan definitely for the rehabilitation- physical, psychological and spiritual- of children of every country.

చిన్న పిల్లల యొక్క భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక వికాసము కొఱకు కచ్చితమైన కొన్ని ప్రణాళికలు వేసుకుని ఆచరించు.

9. Begin now to lay aside, no matter what the personality may demand, as much as possible and accumulate in preparation for the WORK.

రాబోయే రోజులలో చేయబోయే అత్యంత ప్రభావవంతమైన పనికి నీ వ్యక్తిత్వాన్ని, ధనాన్ని, శ్రమను, ప్రతిభను ప్రక్కన పెట్టుకో.

The invocative cry of Humanity and that of the Hierarchy jointly sounded at the time of the Full Moons of May and June will be effective if the 'cold light' of aspirants and disciples of the world and of all selfless workers, no matter WHO OR WHERE they may be found, is united with the 'clear light' of the initiates

మానవజాతి యొక్క అంతఃస్పందన మఱియు ఋషిపరంపర యొక్క అంతఃస్పందన, మే, జూన్ పూర్ణిమలలో ఔత్సాహికుల యొక్క చల్లనికాంతి, దీక్షితుల యొక్క స్పష్టమైన కాంతితో పరస్పరము మిళితమై వారెక్కడున్నా, ఏ పరిస్థితులలో వున్నా నిస్వార్థభావముతో చేసేవారికి స్ఫూర్తిని, ప్రేరణని ఇస్తుంది.

Two things are occupying the attention of the Hierarchy:

గురుసత్తా దృష్టి రెండు ముఖ్యమైన విషయాలమీద కేంద్రీకృతమైవున్నది.

1. The need to release mankind from past evil and open the door to a better future.

మానవజాతి యిదివఱకు తను చేసిన పిచ్చిపనుల ప్రభావమునుండి తప్పించుట మఱియు మంచి భవిష్యత్తుకు పునాది వేయుట.

2. The opportunity to lay the foundation for that new religion which will suffice to meet the need of mankind for many centuries ahead and for which all past religions have prepared him.

ఈనాటివఱకు ప్రపంచంలో ఆవిర్భవించిన మతాలన్నీకూడా, ధర్మాలన్నీకూడా ఒక నూతన ఏకైక ధర్మావిష్కరణ కొరకు చేసిన ప్రయత్నాలు అని గుర్తించి రాబోయే కొన్ని వందల సంవత్సరాల వరకు దారిని చూపే నూతన మతాన్ని స్థాపించుట.

Do not use prayers or invocations employing energy of desire, <u>but as channeling demands, employing the power of the will as you can muster it at a point of TENSION.</u> You can act as a meditating factor between humanity and the Hierarchy, bridging the gap between the mass of men (stunned by suffering, blind to the higher issues, and inert) and the spiritual Group which is seeking so earnestly to bring them help and life.

Do not use prayers or invocations employing energy of desire. కోరిక అనే శక్తిని వుపయోగించుకుని ధ్యానములు, ప్రార్థనలూ చేయవద్దు. అంటే

యీ మంచి జరగాలి, అందఱు సుఖంగా వుండాలని కోరుకోవద్దు. but as channeling demands, employing the power of the will నీ సంకల్పశక్తితో అలాంటి పరిస్థితులను నువ్వు నిర్మింప చేస్తున్నావు అనే భావనతో as you can muster it at a point of TENSION ఒక ఒత్తిడితో నువ్వు దాన్ని క్రిందకి దింపే ప్రయత్నము చేయాలి. You can act as a meditating factor between humanity and the Hierarchy నువ్వు మానవజాతికి మఱియు ఋషిపరంపరకి మధ్య ధ్యానమాధ్యమముగా ప్రవర్తించాలి.

bridging the gap between the mass of men (stunned by suffering, blind to the higher issues, and inert) మానవజాతి యెలా వుందంటే stunned by suffering, వాళ్ళవాళ్ళ బాధలతో దిమ్మదిరిగిపోయి వున్నది. blind to the higher issues, ఉచ్చఆధ్యాత్మిక లక్ష్యాల గురించి వాళ్ళకి అవగాహనే లేదు. వాళ్ళు పరిపూర్ణముగా చీకటిలోనే వున్నారు మఱియు inert స్పందించరు, జడత్వమున్నది వాళ్ళలో. ఇది జడసమూహము. the spiritual Group which is seeking so earnestly to bring them help and life. రెండవది ఆధ్యాత్మిక సమూహము. ఇది మానవజాతి జీవితము మఱియు సహాయము అందించటానికి ప్రయత్నిస్తున్నది. మానవజాతిలో దీనికి స్పందించగలిగే వ్యక్తులు – ఋషి పరంపరకి, ఆధ్యాత్మిక సమూహానికి మధ్య వారధిగా పనిచేయాలి.

రాబోయే ప్రపంచ ధర్మము మూడు సిద్ధాంతాల ఆధారంగా యేర్పడుతుంది

THE NEW WORLD RELIGION:

You will find the spiritual year divided into two periods, in which Sun moves

www. missionrk.com

northward and the period when it travels on the southern way. The month divides itself into two periods likewise, that of waxing and waning moon.

సాధారణ సంవత్సరము ఉత్తరాయణము, దక్షిణాయనముగా విభజింపబడి వుంటుంది. అలాగే నెల కృష్ణపక్షము, శుక్లపక్షముగా విభజింపబడుంటుంది. The future emphasis will be laid around Full Moon days. రాబోయే రోజులలో పూర్ణిమలకి ప్రాముఖ్య ముంటుంది. The new World religion will be based upon the following truths which have stood the test of the ages. They are:

నవ్యప్రపంచ ధర్మము కాలము అనే పరీక్షలకు నిలబడిన సత్యాల మీద ఆధారపడివుంది. అవి యేమనగా–

1. The Fact of God. భగవంతుడున్నాడు.

2. Man's relationship to God. మానవుడికి భగవంతుడికి మధ్యనున్న సంబంధము.

3. The Fact of Immortality and Eternal Persistence. అమరత్వము యొక్క సత్యము మరియు శాశ్వత ఉనికి.

4. The Continuity of Revelation and the Divine Approaches. అవసరమైనప్పుడు దైవీచేతనత్వము బహిర్గతమౌతూంటుంది. భగవచ్ఛక్తి మానవజాతి దగ్గరికి వస్తూంటుంది.

5. The Fact of our Relationship with each other. మన అందరి మధ్యా వుండే సంబంధ బాంధవ్యాలు ఋణానుబంధాలు.

6. The Fact of Path of God. ƒ•'Q®=`Ÿ మార్గానికి దారి కచ్చితంగా వుందనే

www. missionrk.com
విషయము.

The science of Invocation and Evocation will take the place of what we now call prayer and worship. **a)** The spiritual Hierarchy of the planet, **b)** the ability of mankind to contact its Members and to work in cooperation with Them, **c)** and the existence of the greater Hierarchy of spiritual energies of which our tiny planetary sphere is a part- these are the three truths upon which the coming world religion may be based.

ఈనాడు ప్రపంచములో పూజల యొక్క కర్మకాండ మఱియు తమ కోరికలను నివేదించే ప్రార్థనలు ఆధ్యాత్మికతగా చలామణి అగుచున్నవి. రాబోయే క్రొత్త మతములో పూజల కర్మకాండలకు బదులు The science evocation మంత్రవిజ్ఞానము వుపయోగించబడుతుంది. అనగా వాక్‌శక్తిని ఒక విజ్ఞానముగా వుపయోగించుకుని పదార్థములో మఱియు వాతావరణములో కావాల్సిన మార్పులు తెచ్చుకొనుట. దీనిలో ప్రాణాయామము ప్రముఖపాత్ర వహిస్తుంది. అందుకే భగవంతుని ఉచ్ఛ్వాస-నిచ్ఛ్వాసాలే సృష్టి అని చెప్పబడుతోంది.

ప్రార్థనల బదులు The science of evocation వుపయోగించడుతుంది. అనగా ధ్యానము. ధ్యానము ద్వారా సమాధిస్థితిలో అంతఃస్పందన ద్వారా నిరంతరము సమాధిస్థితిలో వుండగల్గుట. రాబోయే నూతన యుగములో ప్రార్థన మఱియు పూజలకు బదులు The science of evocation అనగా జప ప్రాణాయామములు మఱియు The science of invocation అనగా ధ్యానము అనగా సమాధియొక్క వివిధ స్థాయిలు ఉపయోగించబడతాయి.

www. missionrk.com

1. పృథ్వీగ్రహ గురుపరంపర.

2. భూమియొక్క ఆధ్యాత్మిక గురుపరంపర, మానవజాతిలో వున్న కొంతమంది వ్యక్తులు పరస్పరము సహకరించుకోగలుగుట.

3. అతి వుచ్చస్థాయి ఆధ్యాత్మిక పరంపరలో పృథ్వికి సంబంధించిన ఆధ్యాత్మికశక్తి పరంపర చాల స్వల్పము.

ఈ మూడింటిమీదా రాబోయే ధర్మము ఆధారపడుంటుంది.

రాబోయే పండుగ రోజులు 12 పూర్ణిమలు

At present different religions have different set of holy days.
ఈనాడు విభన్న మతాల వారికి విభిన్నమైన సెలవలున్నాయి.

In future all men of spiritual inclination and intention everywhere will keep the same holy days.

ఈనాడు విభిన్న మతాలకు విభిన్న సెలవు దినాలు(పవిత్ర దినాలు) ఉన్నాయి.

రాబోయే రోజులలో ఆధ్యాత్మిక అభిరుచి కలిగిన వారందఋ 12 పూర్ణిమలను పవిత్ర దినాలుగా పాటిస్తారు. అవి

1. The Full Moon of April.. The Festival of Easter. Hierarchy. Love aspect of God. Aries.

2. The Full Moon of May. The Festival of Wesak. Shamballa. Will aspect of God. Taurus

ఏప్రియల్ యొక్క పూర్ణిమ, మే యొక్క పూర్ణిమ.

www. missionrk.com

3. The Full Moon of June. The Festival of Goodwill. Humanity. Divine intelligence. Gemini జూన్ యొక్క పూర్ణిమ.

అంటే ఒకటి మేషపూర్ణిమ, రెండవది వృషభపూర్ణిమ. మూడవది మిధునరాశికి సంబంధించిన పూర్ణిమ. అందుచేత ఏప్రియల్, మే, జూన్ పూర్ణిమలు చాలా ప్రముఖమైన పూర్ణిమలుగా గుర్తించి, మనముకూడా యీ పూర్ణిమలని వుపయోగించుకుంటున్నాము. ఏప్రియల్, మే, జూన్ పూర్ణిమలను వుపయోగించుకుంటూ మిగతా పండుగలను ఎత్తివేయాలి. మన జీవితంలో మనకు 12 పూర్ణిమలు వస్తాయి. అందులో యీ 3 పూర్ణిమలను 5 రోజుల పూర్ణిమలుగా, మిగతా 9 పూర్ణిమలను 3 రోజుల పూర్ణిమలుగా అంటే 15+27=42 రోజులు ముఖ్యమైన రోజులుగా మారతాయి.

The remaining Full Moons will constitute lesser festivals, but will be recognized to be also of vital importance.

ఈ విధంగా ప్రతీ పూర్ణిమకు జరిగేటటువంటి పండుగలు కలిపితే - సంవత్సరానికి మొత్తము 12 పండుగలు భాగవతముయొక్క 12 స్కంధాలయొక్క అధ్యయనముగా 12 దీక్షలుగా మనము తెలుసుకోగలుగుతాము.

At the time of May Full Moon the Buddha will sound out a great mantra and become the 'absorbing agent' of the first ray force. He will use the magnetic power of the second ray to attract this force to Himself. The Christ will then-on behalf of Hierarchy-become the 'receiving agent' of this potent energy, and the seven groups of Masters Who work with the human and sub-human kingdoms will become the 'directing agents' for the

seven fold expression of this force.

మే పూర్ణిమనాడు బుద్ధుడు మొదటి కిరణపు శక్తిని ఒక గొప్ప మంత్రోచ్చారణ ద్వారా తనలోకి పీల్చుకుంటాడు. తనలో దూరినటువంటి శక్తిని తనవైపు ఆకర్షించుకోవటానికి రెండవ కిరణపు మంత్రాన్ని ఉచ్చారణ చేస్తాడు. అప్పుడు క్రీస్తు యీ శక్తిని ఋషిపరంపరల ప్రతినిధిగా బుద్ధుని నుండి స్వీకరించుకొని మిగతా ఏడు సమూహాల(సప్తర్షిమండలం)కి యిస్తాడు. ఈ యేడు ఆశ్రమాలు యీ శక్తిధారలను మానవజాతికి మఱియు అంతకంటే తక్కువస్థాయిలో వున్న చేతనత్వాలకి అందచేస్తాయి.

The three Full Moons of April, May and June, will release three groups of spiritual energies which will aid humanity in its major task of rebuilding the new and better world.

మూడు విశేషమైనటువంటి ఆధ్యాత్మిక శక్తులు ఏప్రియల్, మే, జూన్‌ల పూర్ణిమలనాడు మానవ జాతికి అందుతాయి. అది మానవజాతికి నూతన మఱియు మంచి ప్రపంచాన్ని నిర్మించే కష్టమైన పనిలో సహాయపడుతుంది.

1. *The Forces of Restoration-morale and health*

నీ యొక్క ఆరోగ్యాన్ని, మానసిక స్థితిని పెంపొందించే శక్తులు.

2. *The Forces of Enlightenment to get clear grasp of the Plan and* జ్ఞానప్రదాయినీ శక్తులు,

విశ్వపరిణామక్రమాన్ని స్పష్టంగా అర్థము చేసికునేటట్లు చేసే శక్తులు.

3. *The Forces of Reconstruction-creative activity.* నవనిర్మాణాత్మక శక్తులు సక్రియమైన శక్తులు.

అందుచేత ఏప్రియల్ శక్తి- ఆరోగ్యదాయకమైనటువంటిది.

మే శక్తి- పరిణామక్రమాన్ని అర్థము చేసికొనేది.

జూన్ శక్తి- సృజనాత్మకమైనటువంటి శక్తి.

ఆరోగ్య-జ్ఞాన-సృజనాత్మకమైనటువంటి మూడు శక్తులు. త్రిమూర్త్యాత్మకశక్తి లేక బ్రహ్మ, విష్ణు, మహేశ్వరాత్మక శక్తులు లేక గురుచేతనత్వశక్తి.

ఉపనిషత్ కాలంలో వున్న ప్రార్థనలు అత్యుత్తమమైన ఆధ్యాత్మిక భావనలు కలిగుంటాయి. ఏప్రియల్‌లో - మృత్యోర్మా అమృతజ్గమయ- ఆరోగ్యదాయకమైన శక్తి.

మే పూర్ణిమనాడు యే శక్తి వస్తుంది? తమసోమా జ్యోతిర్గమయ- జ్యోతి లేక జ్ఞానము.

జూన్ పూర్ణిమనాడు వచ్చే శక్తి అసతోమా సద్గమయ- అనే సృజనాత్మక శక్తి. వీటిని సవ్యంగా అర్థము చేసికోండి.

ఏప్రియల్ - ఆరోగ్యము,

మే - జ్ఞానము,

జూన్ - సృజనాత్మకత.

ఇవి పురాతన లక్ష్యాలు. వాటితోపాటు యింకో రెండు లక్ష్యాలను కలిపి జ్వాలాకూల్ అందించారు.

స్వార్థమునుండి పరమార్థము వైపుకు పయనిద్దామని,

www. missionrk.com

అవ్యవస్థనుండి సువ్యవస్థ వైపుకు పయనిద్దామని.

The work will not be easy. ఈ పనిచేయటము సులభము కాదు.

Mistakes will be made. There will be periods of indecision, of ineffective action and of negative yet deep discouragement. Workers will be prone to attitudes of despair, and at times the task will appear to them to demand too much, to be too difficult and the forces opposing what they seek to do too strong. The *fact* of His presence upon earth in physical form is known today by many hundreds of thousands, and will eventually be realized by as many millions.[ guru-satta]

ఈ పరిస్థితులు యేర్పడటానికి, నూతనధర్మము ఆవిష్కరింపబడటానికి చాలా యెక్కువ సహనము కావాలి. సబూరి కావాలి. తప్పులు జరుగుతూ వుంటాయి. నిర్ణయము తీసుకోలేని పరిస్థితులు వస్తాంటాయి. పనిచేస్తూవున్నా దాని ప్రభావము కనిపించదు. ఋణాత్మకమైన అత్యంత లోతైన నిరాశ వచ్చే పరిస్థితులు ఏర్పడుతూంటాయి. పనిచేసేవాళ్ళు చాలాసార్లు అసహాయతను ప్రకటీకరిస్తూ ఆ పనిచేయటము చాల కష్టంగా వుందని వారిని యెదిరించే శక్తులకు వారికంటేయెఎక్కువ శక్తివుందనీ అంటారు.

కానీ యీనాడు ఆ దివ్యచేతనత్వము పృథ్వీమీద వున్నదని అనేకమందికి తెలుసు. రాబోయే కాలంలో కొన్ని లక్షలమందికి యీ విషయము తెలుస్తుంది.

In 1942, the Hierarchy planned to withdraw for an unforeseen period of time.

www. missionrk.com
1942లో గురుసత్తా కొంతకాలము అదృశ్యమైపోదాము అని అనుకుంది.

But the working of 3rd, 5th and 7th. Ray masters, and by the release of atomic energy, by forces of Light before negative can take over, and unexpected steps taken by Lords of Liberation, the necessity to withdraw was averted.

కానీ 3, 5, 7 కిరణాల గురువులవల్ల మఱియు పరమాణుశక్తి యొక్క విస్ఫోటన వల్ల, కాంతి యొక్క శక్తివల్ల ఆసురీ శక్తులు ఓడిపోవటము వలన స్వేచ్ఛనిచ్చే గురువులు అనుకోనివిధంగా కొన్ని నిర్ణయాలు తీసుకోవటం వలన, వెనక్కి వెళ్ళిపోదామనుకున్న గురుసత్తా తన ప్రణాళికను మార్చుకుంది.

Little is known about the energies tapped.

ఏవిధమైన శక్తులు విడుదలయ్యాయో ప్రపంచములో చాలామందికి తెలియదు.

Each atom can release its own type of force.

అర్థము చేసుకోవల్సిందేంటంటే –పరమాణుశక్తి 92 రకాలుగా వుంటుందని. ప్రతి పరమాణువు తన ప్రత్యేకమైన శక్తిని విడుదల చేస్తుంది. హైడ్రోజన్ పరమాణువు తన శక్తిని విస్ఫోటన చేస్తే, నైట్రోజన్ పరమాణువు తన శక్తిని విస్ఫోటన చేస్తుంది. అన్నీ వేఱువేఱుగా వుంటాయి.

This is the secrets which the new age will in time reveal

రాబోయే కాలంలో యీ రహస్యాల గురించి తెలుస్తుంది.

www. missionrk.com

Pay attention to the words 'liberation of energy'. Create the required tension and release IT

శక్తి విడుదల అనే పదాన్ని జాగ్రత్తగా అర్థము చేసికోండి. చెయ్యవల్సిందేంటంటే–అవసరమైన ఒత్తిడిని తీసుకొచ్చి దాన్ని పదార్థము నుంచి విడదీయగలగాలి.

This point of tension involves the dynamic focusing of all mental, emotional and physical energies at a certain point of planned activity.

ఒక విశేష నిర్దిష్టమైన ప్రణాళికాబద్ధమైన మానసిక, కోరికల, భౌతిక శక్తులను కేంద్రీకృతంచేసి ఒక బిందువు వద్దకు తీసుకొనిరావాలి.

THIS, BY THE WAY, IS THE OBJECTIVE OF ALL TRUE MEDITATION.

నిజమైన ధ్యానముయొక్క వుద్దేశ్యముకూడా యిదే.

## 12. శిష్యులు– ఔత్సాహికుల సాధనాత్మక జీవనము

RELIGIOUS ORGANISATIONS IN THE NEW AGE

To facilitate the WORK, first, teach the law of evolution and its inevitable corollary, perfected men.

Secondly disciples and aspirants must on every land live harmoni-

ously and with *love.*

నూతన యుగములో మతసంస్థలు

1. సులభముగా పనిచేయటానికి మొదట పరిణామక్రమసిద్ధాంతమును మఱియు తప్పించలేని దాని ఫలితములను నమ్మి ఆచరించే వ్యక్తులకి యీ విషయము చెప్పాలి.

2. భూమ్మీద నివశిస్తున్న శిష్యులు మఱియు ఔత్సాహికులు కలిసి ప్రేమతో కలిసి సంతులనముతో జీవించాలి.

ఈ కాలంలో గురువులు తొందరతొందరగా పరిగెట్టుకుని వద్దామనుకుంటున్నారు కనుక మనకి పరిణామక్రమము తెలిస్తే మొదట్లో మనుష్యులుగా వున్న వాళ్ళిప్పుడు పరమగురువులుగా మారారు కనుక మనముకూడా పరమగురువులుగా మారగలము. ఈ మాటలు మనమే అనుకుంటున్నాము. మిగతావాళ్ళు యివి మాట్లాడకపోవటమే కాక యింత భయంకరమైన మాటలు అనకండి. మేము గురువులుగా మారటమేంటి అని అంటున్నారు. మీరు కచ్చితంగా గురువులుగా అవుతారు. కానీ యీ పరిణామక్రమమును అర్థము చేసుకుంటే.

మనలో రెండు రకాలైన మనుష్యులు కనిపిస్తారు. 1. వాళ్ళు గురువులతో తిన్నగా సంబంధమున్న శిష్యులు. 2. ఔత్సాహికులు. ఒకళ్ళు తిన్నగా ఆ గురువు యొక్క శిష్యులు. అనేక జన్మలబట్టీ ఆ గురువు శిష్యులు. పరిణామక్రమంలో మళ్ళీ ఆ గురువు దగ్గఱ అతుక్కుపోయారు. వీళ్ళు మొదటి రకము. అంటే ఆ సంస్థలో ఆ గురువుకి సంబంధించిన శిష్యులు. అంటే సాయిపరివార్‌లో సాయి శిష్యులుంటారు. గాయత్రీపరివార్‌లో శ్రీరామశర్మ ఆచార్య శిష్యులుంటారు..... శిష్యులని మనము వ్రేళ్ళమీద

www. missionrk.com

లెక్కపెట్టవచ్చు. ఒక సంస్థలో శిష్యుల స్థాయిలో వున్నవాళ్ళు ఆ కాలంలో 20, 30 మందికంటే యెక్కువుండరు.

సంస్థలో మిగతావాళ్ళు కొన్నివేలమంది వుంటారు. వీళ్ళు ఔత్సాహికులు. సాయిపరివార్‌లో కొన్ని వేలమందుంటారు. గాయత్రీ పరివార్‌లో కొన్ని వేలమందున్నారు. వేంకటేశపరివార్‌లో యెంతమందున్నారో మనము చెప్పలేము. ఎందుకంటే మొత్తము మానవ జాతిలో చాలామంది ఆయన పరివార్ వాళ్ళే. అందఱూ ఆయన అభిమానులే. అదీకాక భారతదేశంలో వేంకటేశ్వరస్వామిని గౌరవించని వ్యక్తి అసలుండరు. గౌరవమంటే యేమిటి? ఉత్సాహము. అంటే aspir-ants ఔత్సాహికులు. ఉత్సాహ మున్నవాళ్ళు. వీరికి శిష్య లవ్వాలనే కోరికుండవల్సిన అవసరము లేదు. అంటే సాధారణంగా సూత్రము యేమి చెపుతుందంటే ఒక 1000 మంది ఔత్సాహికులలో ఒక్కడు శిష్యుడౌతాడు. శిష్యరికము అంత కష్టము. ఔత్సాహికులవ్వటము అంత కష్టము కాదు. మీకు వుత్సాహ ముంటే చాలు.

అందుచేత యీ disciples and aspirants శిష్యులు – ఔత్సాహికులు యేదేశంలో వున్నాసరే సామూహికంగా కలిసి మెలసి ప్రేమమయ జీవనము జీవించగలగాలి. కానీ కొట్టుకుచచ్చేది వాళ్ళే. మిగతావాళ్ళు వాళ్ళు వుద్యోగము వాళ్ళు చేసుకుంటూ వుంటారు. గాయత్రీపరివార్‌లో వాళ్ళు, సాయిపరివార్ వాళ్ళు ఒకే బడిలో పనిచేస్తుంటే కచ్చితంగా వాళ్ళు కొద్ది రోజుల్లోనే కొట్టుకుంటారు. కొట్టుకోకుండా వుండవల్సిన వాళ్ళెవరూ? ఔత్సాహికులే కొట్టుకోకుండా వుండాలి. ఎందుకంటే మొదట ప్రేమ నేర్చుకోవాలి. వాళ్ళు తిడితే నేను తిట్టనా అని అనకుండా వాళ్ళు తిట్టినా, కొట్టినా మీరు పట్టించుకోకుండా వుండటము అనేది నేర్చుకోవాలి.

Thirdly esoteric organizations must stand for all that tends to unity.

సమైక్యత కోసము చేసే ప్రయత్నము వెనకాతల అన్ని ఆధ్యాత్మిక సంస్థలూ పనిచేయాలి. ప్రతి ఆధ్యాత్మిక సంస్థా యెక్కడ సమైక్యత కోసము కృషి జరుగుతున్నదో అక్కడ నిలబడగలగాలి. కానీ యేమి జరుగుతోంది? గాయత్రీపరివార్ వాళ్ళు యేదైనా ఒక కార్యక్రమము పెడితే మిగతా పరివార్ వాళ్ళు రారు. మిగతావాళ్ళు యేదైనా పెడితే గాయత్రీపరివార్ వాళ్ళు వెళ్ళరు. అందుచేత సమైక్యత కొఱకు కృషి చేయాలి. ఎలా చేస్తాము? పిలిచినా పిలవకపోయినా వెళ్ళిపోవటమే. మొన్నమొన్నటి వఱకు నేనిచ్చిన వుపన్యాసాలు ఆ సంస్థలకి వెళ్ళే యిచ్చాను. గుప్తవిద్య మీద యిచ్చిన వుపన్యాసంకూడా థియోసాఫికల్ సంస్థకి వెళ్ళి యిచ్చినదే. సావిత్రీ గురించి అరవిందో సంస్థకెళ్ళి చెప్పాను. ఆర్యసమాజమువాళ్ళ దగ్గఱకెళ్ళి దయానందసరస్వతీ గురించి చెప్పాను......సమైక్యత– వీళ్ళందఱూ ఒకటే విషయము గురించి చెపుతున్నారు, మనము దాన్ని గురించి అవగాహన చేసికోవాలి అనే తీవ్రమైన ప్రయత్నము చేయాలి.

కానీ Definite work must also be done. ఇది మనలో ప్రతిఒక్కఱు నేర్చుకోవాలి. ఏంటది?

in healing, exercising, భూతాలు పట్టినా, దయ్యాలు పట్టినా వాటిని నివారించటము.

in curing mental and astral diseases, మానసిక కామమయ క్షేత్రంలోనున్న రోగాలని నివారణ చేయటము.

and it must be demonstrated to the world that the ancient power to heal still lies in the hands of those who consistently follow the Christ.

www. missionrk.com

చేతుల ద్వారా రోగ నివారణ చెయ్యవచ్చని మీరు ప్రపంచానికి నిరూపించగలగాలి. లలితాసహస్రనామంలో దీనికి కావల్సిన అనేక చిట్కాలున్నాయి. పిల్లలు పుట్టని వాళ్ళు వెన్నపూస చేతిలో పెట్టుకుని లలితా సహస్రనామ పారాయణ చేయాలి. అది చదువుతారు కానీ దాన్ని మీరు చెయ్యటము లేదు. అందుకని లలితాసహస్రనామంలో చేతులని పెట్టి రోగ నివారణ యెలా చేయాలి? భూత ప్రేత పిశాచాలను యెలా పోగొట్టాలని చెపితే స్తోత్రాలు చదువుకుంటూ వెళ్ళిపోతారు తప్ప దాన్ని వుపయోగించుకుంటేకదా! పారాసిటామాల్ వేసుకుంటే జ్వరము తగ్గుతుందని చెపితే వుపయోగము లేదు. దాన్ని వేసుకుంటే జ్వరము తగ్గుతుంది. అవి వున్నాయండీ అని చెప్పినా వుపయోగము లేదు. అలాగే లలితాసహస్రనామము చదివితే లాభము లేదు. దాన్ని వుపయోగించుకోవాలి. ఉపయోగించుకోవాలంటే దాన్ని చదవాలి. చదవకుండా యెలా వుపయోగిస్తారు. చదవటము చాల ముఖ్యము. అలాగే గాయత్రీ యజ్ఞాలుకూడా. గా-ల- భా- యజ్ఞము 12 వారాలు చేసికుంటే ప్రతివారి కోరికలు కచ్చితంగా తీరతాయి. ఇంక అంతకంటే మీరే విధానాన్ని అభివృద్ధి చెయ్యగలరు? 3 నెలల్లో మీరేమి కోరుకుంటే అది తీరిపోతుందన్నాను. దానర్థ మేమిటి? కోరిక లేదని. కోరిక తీరాలంటే 12 వారాలేంటి 30 వారాలైనా వస్తారు.

అందుచేత మన వాళ్ళందఱికి ప్రతిచోటా మీరు గా-ల-భా-యజ్ఞము చేసుకోండని చెప్పాలి. దాని ఫలితాలు అద్భుతము. అసంభవమైనవి సంభవమౌతున్నాయి. జరుగుతున్నాయి, జరగబోతాయికూడా.

and it must be demonstrated to the world that the ancient power to heal still lies in the hands of those who consistently follow the Christ.

Preparation too must be given to the developing of the higher psychic powers, and through the trained expression of those powers can proof be given to scientists.

అందుచేత నమ్మనటువంటి భౌతికవాదులకి మనము ఆ దివ్యదృష్టి, దివ్యశ్రవణము....అవన్నీ తెచ్చుకుని వాళ్ళకు చూపించాలి. చూపించాలంటే గురువుగారు 2000 పేజీలున్న 'సాధన వలన సిద్ధి' అని రెండు భాగాలున్న పుస్తకాన్ని వ్రాశారు. ఆ పుస్తకాలు మనము చదువుకుని 2, 3 సంవత్సరాలు మనము కష్టపడితే ఆ దివ్య సామర్థ్యాలు సాధనకి తగినంత మనకొస్తాయి. అద్భుతమైన మహిమలు మనము చూపించలేకపోవచ్చుకానీ నిజంగా ఆధ్యాత్మిక శక్తి వున్నది. ఆ శక్తి ద్వారా మనము అవన్నీ చేసుకోవచ్చు అనే నిర్ధారణకు రాగలుగుతాము. కనుక సాధన వలన సిద్ధి అనే పుస్తకము తయారై సిద్ధంగా వున్నది కనుక దాన్ని అందఱూ తీసుకుని చదవుకోండి.

## పరమ గురువులే పురోహితులు

For millions of years, as a result of the triumph of evil in those days the Hierarchy has stood in silence behind the world events, occupied with the following:

95,000 సంవత్సరముల క్రితము మానవజాతితో కలిసివుండే పరమగురుసత్తా వుదాహరణకి దశరధుడు వున్నప్పుడు వశిష్టుడు, విశ్వామిత్రుడు అనే పరమగురువులు వాళ్ళకి సలహాదారులుగా పనిచేశారు. దశరధుడికి యిష్టము లేకపోయినా విశ్వామిత్రుడు అడిగితే వశిష్టుడు చెప్పాడు కనుక రాములక్ష్మణులను అతనితో అడవికి పంపించేశాడు. అంటే యేమిటి? పరమగురువులు ఆ రాజులతో కలిసి వుండేవారు.

www. missionrk.com

ప్రజలతో కలిసి తిరిగినా వాళ్ళు చెప్పింది ప్రజలు చెయ్యలేకపోయేవారు. రాజులు చెయ్యగలిగే వారు. ఏదైనా ఒక ఆజ్ఞని ప్రకటించాలంటే ప్రజలు యేమి చెయ్యగలరు? మంత్రులు చెయ్యగలరు. అందుకని పూర్వకాలపు రాజుల దగ్గఱ పురోహితులుగా, మంత్రులుగా వున్నవాళ్ళందఱూ పరమ గురువులే.

a] The Hierarchy stands as a wall between humanity and excess evil.

95,000 సంవత్సరముల క్రిందట మానవ జాతికి, వాళ్ళకి మధ్య విభేధాలు వచ్చాయి. ఏమి జరిగిందక్కడ విభేధాలు రావడానికి? గుప్తవిద్యలో దీని గురించి చాలా ఆసక్తిదాయకమైన కథని చెపుతారు.

అక్కడ జరిగిందేంటంటే చాల శక్తులని పరమ గురువులు రాజులకి యిచ్చేవారు. అనేక మంత్రాలు, తంత్రాలు, అనేక చమత్కారాలు యిచ్చారు. ఇవ్వటంలో అంతరార్థ మేమిటంటే వాటితో రాజులు ప్రజలను ఆకర్షించుకుని గురువులు చెపుతున్న మంచి మార్గంలోకి మళ్ళించి రాజ్యాన్ని పరిపాలించాలని. కానీ విశేష కారణాల వలన కొంతమంది మనుష్యులకి కూడా ఆ చమత్కారాలు చేయటము వచ్చేసింది. అది సహజమే. అందులో తప్పేమి లేదు. నేనుకూడా మిమ్మల్ని అవి నేర్చుకోమని చెపుతున్నానుకదా! మీరు లలితాసహస్ర నామము చదివి అందులో చెప్పినవి వుపయోగించుకోమని చెపుతున్నానుకదా! అయినా మీరు వాటిని వుపయోగించుకోలేరు. ఎందుకంటే 95,000 సంవత్సరాల శిక్ష చాలు యెవరికైనా. ఒక సంవత్సరమా! రెండు సంవత్సరాలా! 95,000 సంవత్సరాలు గడిచిపోయాయి. ఈ చమత్కారాలు నేర్చుకొనుట వలన యీ గురువులకి– మానవజాతికి అవగాహనలో మనస్పర్ధలు యేర్పడ్డాయి.

మనిషికి చమత్కారాలు చెయ్యటమైతే వచ్చుకానీ యే శక్తితో అవి

www. missionrk.com
జరుగుతున్నాయో తెలీదు. నాయనా! నువ్వు యే శక్తితో పనిచేస్తున్నావో నీకు తెలీదు. నువ్వు దాన్ని వుపయోగించుకోకు అని చెప్పారు గురువులు. కాదు నేను చేస్తానన్నాడు. చేశాడు. ప్రళయ మొచ్చింది. ఆ ప్రళయము, ప్రమాదము వలన వచ్చింది. అది గుర్తుంచుకొండి. గురువులు ప్రమాదము రావాలని యేమి కోరుకోలేదు. నాయనా! నువ్వు చెయ్యవద్దని చెపుతూనే వున్నారు గురువులు. ఇప్పుడు అణుబాంబుని తయారుచేస్తున్నప్పుడు కూడా దాని చరిత్ర చదివితే మీకు తెలుస్తుంది. ఐన్‌స్టీన్ మరో యిద్దఱు శాస్త్రవేత్తలతో కలిసి అణుబాంబుని తయారుచేశాడు. మెక్సికో ఎడారిలో తయారుచేశారు. అది అత్యంత రక్షణతో కూడిన రహస్య ప్రదేశము. అయినా వాళ్ళు ప్రయోగాలు చేస్తున్నప్పుడు ఐన్‌స్టీన్ బల్లమీద ప్రతిరోజు **'ఇది చాలా ప్రమాదకరమైనది. దయచేసి దీన్ని తయారు చెయ్య వద్దని'** వ్రాసుండేది. ప్రపంచ యుద్ధాలు జరుగుతున్న రోజులలో సైనిక స్థావరంలో యెవరు పెడుతున్నారిది? అంత జాగరూకతతోవున్నా యెవరు చేస్తున్నారు? **పరమ గురువులే.** సరే బాంబు తయారుచేసి జపాన్ మీద వేశారు. కొన్ని లక్షలమంది చనిపోయారు.

బాంబు వేశాక ఐన్‌స్టీన్ 'నేను రాజనీతిజ్ఞుల మాట విని చాలా తప్పు పని చేశాను. ఆ కాయితాలలో వున్నదే సరైనది' అని చెప్పి తను చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేశాడు. ఇప్పటికి కొంతమేరకు అంగవైకల్యాలు వున్నా సృష్టి నాశనము కాలేదు. కానీ మహాభారత కాలంలో జలప్రళయము వచ్చి ప్రపంచము మునిగిపోయింది. కానీ గురువులకి తెలుసు యిలాంటి ప్రమాద మొస్తుందని. అందుచేత వాళ్ళు చేసే రక్షణ వ్యవస్థని గురించి మత్స్య పురాణంలో మనము చదువుకుంటాము. ఈ 95,000 సంవత్సరాలబట్టీ పరమ గురువులు మానవుల జోలికి రాలేదు. ఎందుకంటే మానవులకి వాళ్ళే శక్తితో పనిచేస్తున్నారో అర్థము కాలేదు.

www. missionrk.com

కానీ వాళ్ళు వెనక్కి వెళ్ళిపోయినా యీనాటివఱకూ కూడా మౌనంగా వుండలేదు. వాళ్ళేమి చేస్తున్నారంటే–

a] The Hierarchy stands as a wall between humanity and excess evil.

అత్యంత చెడుకి– మానవ జాతికి మధ్య ఒక రక్షణ కవచంలాగా వాళ్ళు పనిచేస్తూ వచ్చారు. ఇప్పుడు చెప్పానుకదా! అణుబాంబు ఉదాహరణని.

పరిణామక్రమంలో ఱేపటి మానవుడు చెయ్యబోయే పని

b] The Hierarchy works constantly at the task of awakening the consciousness aspect in all forms.

ఖనిజ, వృక్ష, జంతు జగత్తులలో వున్న చేతనత్వాన్ని పరిణామక్రమానికి అనుగుణ్యంగా నడిపించే బాధ్యత కూడా పరమ గురువులదే. ఱేపు మనము యిదంతా సవ్యంగా అవగాహన చేసికుంటే రాబోయే 100 సంవత్సరాలలో మానవజాతి యీ పనిని తీసుకుంటుంది. ఏ పనిని? ఖనిజ, వృక్ష, జంతు జగత్తులకి మార్గదర్శనము చేసే పని యింక పరమగురువులు, భగవంతుడూ చెయ్యరు. మానవజాతే చేయాలి. అందుకే ఆ శక్తిని గాయత్రీమంత్రం ద్వారా మనికిచ్చారు. ఓం భూః ఓం భువః ఓం స్వః – ఖనిజ, వృక్ష, జంతు జగత్తులో సవితాశక్తిని అంటే పరిణామక్రమాన్ని నేను అర్థము చేసికుని దానికి సరిపోని వస్తువులని –భర్గః– వేయించేసి తీసేసి –ధియో యోనః ప్రచోదయాత్– మంచి మార్గంలో పరిణామక్రమాన్ని నడిపించే శక్తిని నాకివ్వు. అందుచేత యిది ఒక సామూహిక ప్రయత్నము. మానవజాతి మొత్తము ఆ స్థితికి యెదగాలి. ఆ స్థితికి కచ్చితంగా మానవజాతి యెదిగి తీరాల్సిందే. ఇంకో దారి లేదు.

ఇప్పుడున్నట్లే జీవిస్తామంటే యిలాగే వుండాలి. పుడుతూనే

www. missionrk.com

వుంటాము. చనిపోతూనే వుంటాము........ ఇంక మీరు నేర్చుకునేదేమి లేదు. మీరంతా యిందులో నిపుణులైపోయారు. పిల్లల్ని కనటంలో నిపుణులు. యుద్ధము చెయ్యటంలో నిపుణులు..... మళ్ళీ అదే చక్రము జరుగుతూ వుంటుంది కనుక మీరేదైనా నేర్చుకోదలచుకుంటే గాయత్రీ మంత్రమును నేర్చుకోవాలి. మాకు గాయత్రీమంత్రము తెలుసండీ! మీరు గాయత్రీమంత్రముతో ఖనిజ, వృక్ష, జంతు జగత్తులలో పరిణామక్రమంలో కలిసి పనిచేయగలిగితే మీరు గాయత్రీమంత్ర ద్రష్టలౌతారు. వశిష్టుడు, విశ్వామిత్రుడు ఆ పనిచేశారు. మనము ఆ స్థాయికి చేరగలిగారు.

c] The Hierarchy directs and controls, more than is realized, the unfolding cyclic cultures and their resultant civilizations.

మనకు పరిపూర్ణమైన అవగాహన లేకపోయినా, గురుసత్తా ప్రకృతి యొక్క చరిత్రలో అనేక సంస్కృతులు, దానివల్ల ఆవిర్భవించే నాగరికతల యొక్క కాలములోని చక్రీయతకు కారణమౌతున్నాయి.

b] The Hierarchy works constantly at the task of awakening the consciousness aspect in all forms.

ఏ మతము ఆవిర్భవించినా, కాలగర్భములో కలిసిపోయినా, ఏ మతము అభివృద్ధి చెందుతూన్నా దాని వెనకాతల ఋషిపరంపర వుంటుంది. తద్వారా చేతనత్వములోని మార్పులకు కారణమౌతున్నది.

d] The Hierarchy receives and transmits energies and consequent forces from Shamballa

శంబళ అంటే –నందనవనంలో గురుపరంపర నివసించే స్థల మని. అది సరైనది కాదు. కానీ మీరలా అనుకుంటే తప్పు లేదు. అక్కడ గురువుల

www. missionrk.com

యొక్క ఆశ్రమాలలో వాళ్ళు శక్తిని సంపాదించి దాన్ని ప్రపంచమంతా వెదజల్లుతారు. ఎలాగైతే భారతదేశము ఢిల్లీనుండి నియంత్రింపబడుతున్నదో అలాగే ఇదీను. భారతదేశానికి ఢిల్లీ శంబళ లాంటిది. మానవ శరీరంలో యేది శంబళ? మస్తిష్కము. అందుచేత ఆ శంబళ అనేది ఒక లక్షణానికి సంకేతమే కానీ ఒక స్థలము కాదు. మనని నియంత్రించేది మస్తిష్కము. ఊళ్ళలో కలెక్టర్ శంబళ........ అలాగ అర్థము చేసుకోండి.

అందుచేత ఈ గురు పరంపర యేమి చేస్తుందంటే శంబళనుండి ఆవిర్భవించే శక్తులని నియంత్రిస్తుంది. మనలో వున్న శంబళ, రాష్ట్రంలో వున్న శంబళ.......ఇవన్నీ కలిసి యెక్కడ శంబళ అవుతున్నాయంటే హిమాలయాలలో వున్న శంబళాలో. ఈ హిమాలయాలలో వున్న శంబళ యొక్క ప్రతిబింబము తిరుపతి కొండలలో పడుతుంది. అందుకని అక్కడ తిరుపతి కొండలని కూడా పెట్టాను(గురుసత్తా పటంలో). తిరుపతిలో 360 తీర్థాలున్నాయి. మన మస్తిష్కంలో కూడా 360 తీర్థాలున్నాయి. ఈ సమన్వయము యీ తరగతులలో మీరు పట్టుకోవాలి. అంటే అది రవాణాచేసే స్థలము లాంటిది. శక్తిధారలని నియంత్రణ చేసే కేంద్రము. మన శరీరంలో దాన్ని సహస్రారము అంటాము.

e] The Hierarchy directs world events as far as mankind will permit [for the freewill and free decision of mankind may not be ignored.

www. missionrk.com

మానవజాతి స్పందించేమేఱకు గురుపంరపర పరిణామక్రమంలో తన నిర్ణయాల నందచేస్తూంటుంది. ఒప్పుకుంటాడా, ఒప్పుకోడా అనేది నిర్ణయించుకోవల్సింది మీరే. అసలు గురువులు యేమి ఆలోచిస్తున్నారో మీకు తెలిస్తే మీరు వులాగ వుండరు. మనకి తెలీకపోయినా యీ మంత్రులమీద లేక యెవరైతే యేవిధంగానైనా శాసించగలిగే స్థానములో వున్నారో వాళ్ళ మీద శంబళాశక్తి పనిచేస్తూనే వుంటుంది. మన స్వార్థము, మన అహంకారంవలన యీ శంబళాశక్తికి స్పందించలేకపోతున్నాము.

f] The Hierarchy receives that esoteric ‘Fire of God’ which brings to an end cycles of ideologies, organizations and civilizations when the due and right time comes.

దీపము వెలిగించటము, యజ్ఞవిద్య, క్రొవ్వొత్తులు వెలిగించటము యిలా ప్రతి ధర్మంలో యెక్కడో అక్కడ అగ్నిని వుపయోగిస్తాము. భారతీయులు అగ్నిని యజ్ఞవిద్యలాగా అభివృద్ధి చేసుకున్నారు. దాన్ని గురించి చెపుతున్నాడు. ఈ అగ్నివిద్య ద్వారా సమయ మొచ్చినప్పుడు యిదివఱకున్న యిప్పుడు పనికిరాని సంస్కారాలను, వ్యవస్థలను, ఆలోచనా విధానాలను మంటగలిపేసి మళ్ళీ ఒక క్రొత్త జీవిత విధానాన్ని, క్రొత్త ఆలోచనలను గురుపరంపర మనకందచేస్తుంది.

హిమాలయాలలో వున్న ఆశ్రమాలు

g] The Hierarchy prepares people for initiation by

మానవజాతిని గురుపరంపర దీక్షావిజ్ఞానము స్వీకరించటానికి విశేషంగా క్రింది విధానాల ద్వారా పనిచేయుచున్నది.

i) Receiving them into the Ashrams of the Masters.

www. missionrk.com

సాయిపరివార్ హిమాలయాలలో వున్న ఒక గురువుయొక్క నిర్మాణము. హిమాలయాలలో వున్న ఆశ్రమాల్లో సాయిపరివార్‌కి చెందిన ఒక ఆశ్రమ మున్నది. వాటిలో ఒక చిన్న ప్రతినిధి సాయిబాబా. పరమ నిస్వార్థపరుడైతే తప్ప గురువుల యొక్క తరంగాలని పట్టుకోలేడు. కరిష్యే వచనం తవ అన్నవాడికి గురువు అర్థ మౌతాడుతప్ప నా పనులను మీరు చేసిపెట్టండి అనే స్వార్థపరులకు గురువులు కనిపించరు. పనిచేయరు. ఉపయోగపడరు. గురుపరంపర యిప్పటికీ హిమాలయాలలోనే వున్నది. వారికి స్పందించగలిగే నిస్వార్థపరులైన వ్యక్తులను వెతుక్కోవటము కొఱకు భౌతికశరీరధారి అయిన వారి వుచ్చస్థాయి శిష్యులను పంపిస్తారు.

హిమాలయాలలో వున్న ఒక ఆశ్రమముయొక్క ప్రతినిధిగా సాయిని పంపించారు. ఆయన పరంపరలోనే సత్యసాయికూడా వున్నారు. అదొక ఆశ్రమము. తరువాత పరమహంసయోగానంద యొక్క యోగదా సత్సంగ సొసైటీ– అది తిన్నగా హిమాలయాలనుండి పిలుపు వచ్చి యివ్వబడిన దీక్ష. దాదాగురుదేవులు లాహిరీమహాశయతో నాయనా! నేను నిన్ను యీ పనిచేయమని పంపిస్తే నీకు 42 యేళ్ళు వచ్చినా నాసంగతి పట్టించుకోకుండా వుద్యోగము అని కూర్చున్నావు. అందుకని నిన్ను బలవంతంగా హిమాలయాల దగ్గఱున్న రాణీఖేత్‌కి బదలీ చేయించి, నీ కోరిక తీర్చి దీక్షనివ్వవల్సి వస్తోందన్నారు. ఆయనకున్న కోరికేంటి? బంగారపు కోటలో దీక్ష తీసుకోవాలని. కోరికలున్న వారు దీక్షకి పనికిరారు. అందుకని ఆ కోరిక తీర్చి దీక్షనిచ్చారు ఆ దీక్ష శ్వాసకి సంబంధించిన దీక్ష.

శిరిడీసాయి సంకల్పానికి, విశ్వాసానికి, శ్రద్ధకి సంబంధించిన

www. missionrk.com
ఆశ్రమమునకు చెందినవారు. గురుమండలి నుండి వచ్చిన యింకొక చిన్న ప్రతినిధి లాహిరీమహాశయులు. పరమ గురువులకి ఆయన చిన్న పిల్లవాడు. దాదాగురుదేవులు లాహిరీమహాశయతో ‘ నీకు ఆఖరుకి నన్ను యెప్పుడు పిలవాలోకూడా తెలియదు. నువ్వు నన్ను పిలవకు. ఇంక నువ్వు పిలిస్తే నేను రాను. నీకు అవసర మొచ్చినప్పుడు నేనే నీ దగ్గఱికి వస్తానని’ చెప్పారు. మీకు ఆ స్థాయి అర్థమౌతోందా! ఎవరిని మనము మహా గురువులని అంటున్నామో వాళ్ళని పరమ గురువులు –‘ఎన్నిసార్లు చెప్పాలి నీకు, చెప్పినది నీకేమి అర్థము కాలేదని’ తీసిపారేస్తారు. అలాగ ఆ గురుసత్తాగా మనము యెన్నుకున్న గురువులు పెట్టిన సంస్థలే వ్యవస్థలుగా వచ్చాయి.

ఇవికాకుండా శ్రీకృష్ణాశ్రమము. ఆయన అన్నింటిని సమన్వయము చేస్తాడు. అందుకని యీ రాబోయే అవతారము పనులన్నింటిని సమన్వయపరిచే అవతారము. కల్కిఅవతారాన్ని గురించి మీకు స్పష్టమైన అవగాహన రావాలి. కల్కిఅవతారము అనే పేరు పెట్టుకుని నేనే కల్కిఅవతారాన్ని అని అనేవాడు తప్పు చెప్పటము లేదు. ఒకవిధంగా వీళ్ళందఱూ కల్కిఅవతారముయొక్క పనే చేస్తున్నారు. ఎందుకంటే వాళ్ళందఱూ ప్రజలను ఆ గురువుల దగ్గఱికి తీసికెడుతున్నారు. సమన్వయము అదే. ఎవరు యేది చెపుతున్నా కూడా ఆ పరమ జగద్గురువు యొక్క ప్రణాళికలో భాగంగానే చెపుతున్నారనే అవగాహన పూర్తిగా రావాలి.

హిమాలయాలలో వున్న పరమగురువుల ఆశ్రమాలలోకి వెళ్ళగలగాలి.

i) Receiving them into the Ashrams of the Masters.

అందుకని యేదో ఒక ఆశ్రమంలోకి మీరు దూరిపోవాలి. మీరు యెవరో ఒక గురువుని ఎన్నుకోవాలి. దానికి నేను గురుసత్తా అని పెట్టాను.

www. missionrk.com

మీరు గాయత్రీ మంత్రము యెన్నుకుంటే శ్రీరామశర్మ ఆచార్య పరంపరలోకి చేరతారు. అంటే మీరు అరవిందో సంస్థలోకి కూడా వెళ్ళినట్లే. ఎందుకంటే గాయత్రీ అన్నా సావిత్రీ అన్నా ఒకటే. లలితలో చేరతామంటే యీ రెండు ఆశ్రమాలలో చేరినవాళ్ళౌతారు. శిరిడీసాయి, సత్యసాయి పరివార్ లేక లాహిరీమహాశయ యొక్క శ్వాసవిజ్ఞానము నేర్చుకుంటారు. లేదు గురుసత్తాలోనే వుంటానంటే మీరు శ్రీరామకృష్ణపరమహంస, సి.వి.వి. సమూహానికి చెందుతారు. ఇదంతా నేను చాల బాగ ఆలోచించి చేసిందే కనుక ముందు మీరు యేదో ఒక సమూహంలోకి చేరి నేను చెప్పిన సాధనలు చేసుకోండి. అప్పుడు మీరు ఆ ఆశ్రమాలలోకి వెడతారు. కానీ యీ ఆశ్రమాల ద్వారా మీరు యెక్కడికి వెళ్ళాలి? హిమాలయాలలో వున్న పరమగురువుల ఆశ్రమాలలోకి వెళ్ళగలగాలి. అది మీ సమర్పణ, నిస్వార్థబుద్ధి మీద ఆధారపడి వుంటుంది.

నష్టోమోహః స్మృతిర్లబ్ధ్వా – అని చెప్పగలగాలి. నష్టోమోహః –ఆ మోహాలు పోయాయి. స్మృతిర్లబ్ధ్వా– నేను యెందుకోసము పుట్టానో గుర్తుకొచ్చింది. సి.వి.వి., లాహిరీమహాశయ వాళ్ళకే గుర్తుకురాకపోతే మీరేం సిగ్గుపడక్కర్లేదు. శ్రీరామశర్యఆచార్యాకే గుర్తురాలేదు. ఏదో మదన మోహన మాలావ్య దగ్గఱ గాయత్రీ మంత్రీదీక్ష తీసికుని దానిని నిష్ఠతో ఆచరిస్తున్నప్పుడు హిమాలయాలలో వున్న పరమగురువు దర్శనము అయ్యింది. అప్పుడు ఆయనకు నేను వాళ్ళ దగ్గఱకి చేరాలని తెలిసింది. మదన మోహన మాలవ్యా దానికి మార్గము చూపించాడంతే. అలాగే యీ ప్రేరణ నిస్తారంతే. అందుచేత మీకు వాళ్ళతో కళ్యాణమైపోవాలి. ఆత్మకళ్యాణమంటాము దాన్నే. కళ్యాణమంటే పెళ్ళికదా! మీకు వాళ్ళతో పెళ్ళి అయిపోవాలి.

చివటం అమ్మ మొదటినుండి ఆత్మజ్ఞాన సంపన్నురాలేమి

www. missionrk.com

కాదు. ఆవిడ 32వ యేటో యెప్పుడో హరిదాసు విసిరిన బట్ట ఆవిడ తలమీద పడటమువలన ఆవిడ అలా మారింది. అందుచేత సమయము రానంతవఱకు మనము మామూలుగానే జీవిస్తాము. మనకి తెలీదు మనలో వున్న ఆ చేతనత్వము మారాక నష్టోమోహః అయిన తరువాత, 'స్థితోస్మి గత సందేహః' అయిన తరువాత, అసలు నాకు యేవిధమైన సందేహము లేదని ఆ కూటస్థ చైతన్యంలో వున్నాక, అసలు పని జరుగుతుందని. ఏంటది? నువ్వేది చెపితే అది చేస్తాను– కరిష్యే వచనం తవ అని తయారైన వ్యక్తులకి రెండవ విషయం వర్తిస్తుంది.

ii) Offering their disciples opportunity to serve in relation to the emerging plan.

అందుకని వాళ్ళు వాళ్ళ ఆశ్రమాల్లో చేరితే ఒక విశేషమైన పనిని అప్పచెపుతారు. అరవిందో ఒకలాంటి పని చెపుతాడు, సత్యసాయి ఒకలాగ పని చెపుతాడు. మీరు యెవరిని యెన్నుకుంటే దానికి తగిన రీతిలో వారివారి పన్లను అప్పచెపుతారు. ఆ పనులు చేయండి.

iii) Inaugurating through the disciples of the period those new presentations of the training needed for initiation.

దీక్ష పుచ్చుకోవటానికి కావల్సిన నూతన విధానాలను ఔత్సాహికులకు నేర్పుతారు. అందుకని మూడు పనులు మనము చేయాలి.

1). ఆశ్రమాలగురించి మనకి తెలియాలి.

2). ఆశ్రమాల పనిని మనము బాహ్యాజగత్తులో చేయాలి.

3). మనము గురువుల దగ్గఱ దీక్ష తీసుకునే స్థాయికి ఎదగాలి. సూక్ష్మ

www. missionrk.com

శరీరాలతో వాళ్ళు మన దగ్గరికి వచ్చి శ్రీరామశర్మ ఆచార్యకి, సత్యసాయికి, లాహిరీమహాశయకీ యేవిధంగా దీక్షనిచ్చారో మనకీ ఆవిధంగా దీక్షనిస్తారు. దానికి మనము సిద్ధమవ్వాలి.

The present situation can be depicted as:

1.First Planetary centre.........Shamballa Working through

మన శిరస్సుకి సహస్రారము యెలాగో పృథ్వీగ్రహానికి నందనవనము అలాంటిది. మనము మన శిరస్సు ద్వారా నియంత్రించబడుతుంటే, భూమి హిమాలయాలలోని ఆ శంబళా కేంద్రము ద్వారా నియంత్రించబడుతుంది. ఈ శంబళ యెలా పనిచేస్తోంది?

1. The seven Rays or the seven spirits before the throne.

మనము దాన్ని సప్తఋషులు అంటాము.

2. Certain great Intermediaters.

తరువాత సప్తఋషులకి, యీ భూగ్రహాన్ని నియంత్రించే ఆధ్యాత్మిక అధికారులకి మధ్యనున్న సంబంధము తెలుస్తుంది. వాళ్ళనే సనక, సనంద, సనత్కుమార, సనత్సుజాతలు అని అంటారు. వీళ్ళు మధ్యవర్తులుగా పనిచేస్తారు.

3. The Council Chamber of the Lord of the World.

తరువాత సనకుడికి తనదైన ఒక విశేషమైన మంత్రివర్గము వున్నది. దాని ప్రకారము శంబళలో అది పనిచేస్తూంటుంది.

II. Second Planetary Centre..........Hierarchy Working thorugh

www. missionrk.com

భూగ్రహముయొక్క సహస్రారాన్ని గురించి చెప్పాడు. ఇప్పుడు రెండవ కేంద్రము గురించి చెపుతున్నాడు. అది ఋషిపరంపర. అంటే మస్తిష్కము. ఇది యేమి చేస్తుంది?

1. The seven major Chohans and Their Ashrams.

నందనవనంలో సప్తఋషుల యొక్క శిష్యుల యొక్క ఏడు ఆశ్రమాలు వున్నాయి.

2. The 49 Masters of the secondary Ashrams.

అక్కడ మళ్ళీ ప్రతి గురువుకి ఏడు, ఏడు ఆశ్రమాలుంటాయి. మొత్తం 49 ఆశ్రమాలుంటాయి. ఇవంతా యెక్కడున్నాయి? హిమాలయాలలోని నందనవనంలో వున్నాయి.

3. The Sumtotal of the secondary Ashrams.

ఇవంతా కలిపి యెంతమందౌతారో. అక్కడున్న శిష్యులు ఒకరు 6 ఆశ్రమాలు పెట్టుకోవచ్చు. ఇంకోడు 3 ఆశ్రమాలు పెట్టుకోవచ్చు......ఇంకొకరు మేము ఆశ్రమాలు పెట్టుకోము నారదుడిలాగ తిరుగుతూ వుంటామనవచ్చు. అలాంటివి యెన్నున్నాయో మీకు తెలీదు. ఇవంతా యేమిటి? గురుపరంపర. ఈ గురుపరంపరలో మార్పులు వచ్చాయి. వాటిని గమనించుకోవాలి మీరు.

III. Third Planetary Centre..............Humanity Working through

1. Disciples in manifestation of seven ray types.

2. New Group of World Servers.

www. missionrk.com

3. The sumtotal of humanitarians, educators and men of good-will.

తరువాత మానవజాతి. అంటే భ గ్రహంయొక్క శిరస్సు– పృథ్వీ గ్రహంయొక్క శంబళ లేదా సహస్రారము.

పృథ్వీగ్రహముయొక్క హృదయచక్రము – ఋషిపరంపర.

పృథ్వీగ్రహముయొక్క విశుద్ధిచక్రము – మానవజాతి.

అందుచేత శంబళలో యేమైనా మార్పులు జరిగితే మన సహస్రారంలో కచ్చితంగా ఆ మార్పులు జరిగితీరుతాయి. తప్పదు. ప్రభుత్వములో ఆదాయపుపన్నుశాఖ యేదైనా ఒక నిర్ణయము తీసికుంటే నువ్వు దేశంలో వుండకపోయినా నువ్వు దాని ప్రభావానికి లోనవుతావు. అలాగే గురువులు యేమైనా నిర్ణయము తీసుకుంటే మీ హృదయంలో మార్పులు వస్తాయి. గురువులు చేసిన మార్పులకి అనుగుణ్యంగా నువ్వు ప్రవర్తించటంలేదు కనుకే నీకు హృదయ సంబంధమైన రోగాలొస్తున్నాయి. ఆ హృదయ చక్రము అత్యంత శక్తివంతమైనది. మనది అత్యంత బలహీనమై చిన్న చక్రము. నువ్వు నేను మారను అంటావు. అందుకే మన హృదయాలు మారలేదు. గురువులు మారిపోయారు. గురువుల హృదయాలు మారాయి.

చివరికి యెవరు గెలుస్తారు? గురుపరంపరే గెలుస్తుంది. అందుకని తెలివైన వాళ్ళైతే యేమి చేయాలి? వాళ్ళు చెప్పినట్లే చేసెయ్యాలి. కాదు నేను వినను అంటే మళ్ళీ జన్మ తీసుకుంటావు. రోగాలతో అలమటిస్తావు. ఇప్పుడు కొందఱు పుట్టుకతోనే హృదయరోగంతోనే పుడుతున్నారు. దానికి కారణ మిదే. క్రిందటి జన్మల్లో ఆ దారిలో పడరు. మఱి యిప్పుడేమి చేస్తారు? ఏ హృదయరోగ ముందనో యే సాయి దగ్గఱికో వెడతారు.

www. missionrk.com

దారిలో పడతారు. లేకపోతే నువ్వు అక్కడికి వెళ్ళవుగా! నీ హృదయంలో చిల్లుపడింది. మేం శస్త్రచికిత్స చెయ్యలేమని వైద్యులు చెప్పినప్పుడు యెవరు గుర్తొస్తారు? బాబాలు. వాళ్ళ దగ్గఱికి వెడతారు. ఆ దెబ్బకి మీ హృదయ చక్రము సవరింపబడుతుంది. టి.బి.లు, డయాబెటిస్‌లు.... రావడానికి కారణము యీ మూడు చక్రాలలో వున్న లోపమువల్లనే.

**శంబళ - సహస్రారము సరిగ్గా పనిచేయకపోతే డయాబెటీస్ వస్తుంది. సంకల్పశక్తి అనగా ఆహార నియంత్రణ. అది సరిగ్గా లేకపోతే డయాబెటిస్ వస్తుంది. నిష్ఠతో దీన్ని సవరించుకోవచ్చు.**

**భావాల మీద నియంత్రణ లేకుండా మీరు గురువుల మాటకి అనుగుణ్యంగా మీ భావాలు మార్చుకోలేకపోతే బి.పి. వస్తుంది. సబూరీతో దీన్ని సవరించుకోవచ్చు.**

**విశుద్ధిచక్రము –వాక్ఛ్చక్తిని దుర్వినియోగము చేసికుంటే క్యాన్సర్ వస్తుంది. ఇవి సరిచేసుకుంటే మీకున్న రోగాలు పోతాయి. ఎలా సరిచేసుకుంటారు? మౌనంగా వుంటే వాక్ఛ్చక్తి దుర్వినియోగ మవ్వదుగా! దీన్ని మంచికి వుపయోగించుకోవచ్చు. చెడుకీ వుపయోగించుకోవచ్చు.**

అందుచేత మానవజాతి దేనితో పనిచేస్తోంది?

1. Disciples in manifestation of seven ray types.

మానవులలో భౌతికశరీరాలతో వున్న గురువుల, వారి శిష్యుల ద్వారా. యివి యేడు రకాలుగా వుంటాయి.

2. New Group of World Servers.

ఈనాడు మానవజాతికి సహాయపడే అనేక సంస్థలున్నాయి. ఉదా॥ రోటరీ

www. missionrk.com

క్లబ్, లైన్స్ క్లబ్.....ఇవి గురువులతో సంబంధం లేనివి. మానవజాతికి సంబంధించి నిర్ణయించుకున్నవి.

3. The sumtotal of humanitarians, educators and men of goodwill.

ఇవికాకుండా అనేకమంది గొప్పవాళ్ళు వుంటారు. మంచి చేసే వాళ్ళుంటారు. వాళ్ళకి పేరు రావక్కర్లేదు కానీ పరోపకారి పాపన్నలు అన్నమాట. కొన్ని విశేషమైన సంవత్సరాలను గుర్తుంచుకోండి.

1825, 1925, 2025 ఈ మూడు సంవత్సరాలలో 1825లో శంబళాశక్తి ఆవిర్భవించింది. 1925లో గురుపరంపర ఆవిర్భవించింది. 2025 నాటికి మానవజాతి, వాళ్ళతో కల్సి పనిచేయగలిగే స్థాయికి రావాలి. వచ్చితీరాలి. ఇంకో 20 సంవత్సరాలలో యీ మూడు కేంద్రాలు సక్రియమైపోతాయి.

ఋషిపరంపర బాహ్య అభివ్యక్తీకరణ 2025– చెయ్యవల్సిన పనులు

Because of adjustments and alignments in all the three centres, there is a fluid interplay between them. The doors are wide open so that *accepted disciples,* are taking initiation, *pledged disciples* are being accepted, and *accepting disciples* are taking pledges. This will go on until 2025 A.D. In the General Assembly of the Hierarchy in 2025 the date in all probability will be set for the first stage of the Externalisation of Hierarchy.

ఈ మూడు కేంద్రాలలో రకరకాలైన మార్పులుచేర్పులు జరుగవల్సివున్నది. కనుక వీటిమధ్యలో ఒక తరళమైన ప్రతిస్పందనలు జరుగుతున్నాయి. తలుపులు పూర్తిగా తెరువబడుట వలన అంగీకరించగలిన శిష్యులు దీక్షితులు (*accepted disciples*) తీసుకుంటున్నారు. ప్రతిజ్ఞాబద్ధులైన శిష్యులు (pledged *disciples*) అంగీకరించబడిన శిష్యులుగా మారుతున్నారు. స్వీకరించబడిన

శిష్యులు (*accepting disciples*) ప్రతిజ్ఞలు తీసుకుంటున్నారు. ఈ ప్రక్రియ 2025 ఏ.డి. వఱకు కొనసాగుతుంది. 2025 వ సంవత్సరములో జరిగే విశ్వగురుపరంపరా సమ్మేళనములో ఈ లలితాసహస్రనామములలో యీ సభ గురించే చెప్పబడింది. ఋషిపరంపర యొక్క బాహ్య ప్రకటీకరణకు సునిశ్చితమైన తేదీ యివ్వబడవచ్చు. నేటి పరిస్థితులను చూస్తే ఋషి పరంపర ప్రకటీకరణ శిర్డీసాయి కాలమునుండి తీవ్రగతిని పుంజుకున్నట్లుగా కనిపిస్తున్నది.

**ఇంక అప్పటినుంచి అదొక విచిత్రమైన యుగంగా వుంటుంది. ఎందుకంటే అంత అద్భుతమైన శక్తిసంపన్నులు భూమిమీద వున్నప్పుడు యింక ప్రమాదాలు జరగవు. యుద్ధాలు జరగవు. అశాంతి ఉండదు.** అంతవఱకు ఆ పరిస్థితులు నెలకొల్పటానికి మనము ప్రయత్నము చేయాలి.

ఒక ఇంజనీర్ కొన్ని సంవత్సరాలలో ఒక డామ్ కడితే కొన్ని వేలఎకరాల భూమి సుక్షేత్రంగా అయిపోతుం దంటాడు. తారీకు యిచ్చాడు సరే. దానికి కావాల్సిన వనరులు అవీ కూడా ప్రభుత్వము యిచ్చింది. కానీ కట్టాలిగా! కట్టకపోతే ఆ తారీకు యిచ్చి, వనరులు యేర్పరచినా అవి వుపయోగపడవు. మఱి ఆ ప్రమాదము మీరు తీసుకురావచ్చు. గురుసత్తా తారీకు యిచ్చేశారు. పని అదే జరుగుతుందిలే అని మీరు నిష్క్రియంగా మాత్రము కూర్చోవద్దని చెపుతున్నాడు.

The response and the subsequent activity of the Hierarchy in relation to Humanity may be enumerated as:

మానవజాతి పరంగా ఋషిపరంపర ప్రతిస్పందన తద్వారా జరుగవల్సిన కార్యక్రమాలు క్రిందివిధముగా వివరించుకొనవచ్చును.

1. The Three fold work of Hierarchy in nature.

ఋషిపరంపర ప్రకృతిలో ఖనిజ, వృక్ష, జంతు జగత్తుల మీద ప్రస్తుతము యెక్కువ పనిచేస్తోంది. మనము ఆ బాధ్యతలు స్వీకరించి వారు యింకా పెద్ద పన్లు చెయ్యటానికి వీలుకలిగించాలి. ఇంక మేము ఆ పని చేయగలము నాయనా! నువ్వు ఖనిజ, వృక్ష, జంతు జగత్తుల గురించి మర్చిపో. మీమీ యితర పనులమీద దృష్టి కేంద్రీకరించుకోండి. మేము ఆ పనులు చూసుకుంటాము, నువ్వు పెద్దవాడివై పోయావు అని చెప్పాలి. ఆ పనిని మొదట మీరు నేర్చుకోవాలి. అది యెలా నేర్చుకోగలరు? గాయత్రీ మంత్రము ద్వారానే నేర్చుకోగలరు. త్రిపదా గాయత్రీ తప్ప వేరే దాటిలేదు. అందుకని కచ్చితంగా మనందఱము గాయత్రీ చేసుకోవల్సిందే. అందుకే గాయత్రీ సమూహము వాళ్ళని నేను రోజుకి 8 మాలలు చేసుకోమంటే మిగతావాళ్ళని కూడా మూడు మాలలు చేయమంటున్నాను. ఎందుకంటే అదే యీనాడు చాల ముఖ్యము కనుక.

(a) A constant effort to set up a closer and more understanding relation with Shamballa. DHYANA

ధ్యానము చేస్తే మన దృష్టి యెక్కడకి వెడుతుంది? సహస్రారము మీదకి. అంటే మన శరీరములోని శంబళా మీదకెడుతుంది. అక్కడున్నప్పుడు సహజంగానే మన దృష్టి హిమాలయాలలోని శంబళా మీదకి వెడుతుంది. అంతేకదా! ఇక్కడ దాటి తెరవబడితే అక్కడ తలుపు దానంతటదే తెరవబడుతుంది. టి.వి. చానెల్స్‌లాగా అన్నమాట. ధ్యానము ద్వారా నువ్వు శంబళ శక్తితో కలపబడతావు. అందుచేత మొదట ధ్యానము చేయమన్నాను. అది మొదటి నియమము. ధ్యానము చేస్తుంటే శంబళా శక్తి మనిషిని పరిణామక్రమంలో యేమి చేయమంటున్నదో మీకు

www. missionrk.com

అర్థమైపోతుంది. కరిష్యే వచనం తవ –అది చెప్పింది చేయటమే తప్ప మీరేమి చేయలేరు. అది యేమి చెప్పిందో మీకు అర్థము కాదు కనుక మానసిక స్థితి యెలా వుంటుంది? నువ్వు యేది చెపితే నేను అది చేస్తా. నా మనస్సు, నా శరీరము, నా వాక్కు నీకు అర్పణ చేసేశాను అని చెప్పటమే ధ్యానము. అది రోజుకి 15 నిమిషాలు చేయాలి.

(b). To unfold a life, a plan and a technique which will train all who find their way to the Ashram.(PATANJALI YOGA SUTRAS.)

ఆశ్రమానికి వెళ్ళాలంటే మీకు కొంత ఆధారభూతమైన జ్ఞానము కావాలి. ఆ జ్ఞానము దేని ఆధారంగా వస్తుంది? పతంజలి యోగసూత్రాలు. అందుకని అవీ అధ్యయనము చేయాలి.

(c).To externalize the seven major Ashrams. SOLAR SCIENCE.

ఋషిపరంపర ఆశ్రమాలు బాహ్య అభివ్యక్తీకరణ చెందాలంటే మీకు సూర్య కిరణాల గురించి తెలియాలి. ఎందుకంటే సూర్యకిరణాలలో ఆ యేడు ఆశ్రమాలు వున్నాయి. సప్తఋషి ఆశ్రమాలన్నీ కూడా సూర్యునియొక్క కిరణాలతోనే నిర్మించబడి వున్నాయి. కాబట్టి మీరు సూర్యకిరణ విజ్ఞానము నేర్చుకోవాలి. అందుకని 1. ధ్యానము, 2. పతంజలి యోగ సూత్రాలు, 3. సూర్య విజ్ఞానము నేర్చుకోవాలి. 1. ధ్యానము, 2. పతంజలి యోగ సూత్రాలు, 3. సూర్య విజ్ఞానముగురించి విభిన్న కోణాలలో చెప్పిన అనేకమంది గురువులున్నారు. అది బ్లావెట్స్కీ సమూహము కావచ్చు, అరవిందో సమూహము కావచ్చు...... అందటివి చెయ్యకపోయినా మనము యెన్నుకున్న గురుపరంపరలో మనము అవగాహన చేసికున్న దానితో, మనకున్న సామర్థ్యమును బట్టి మనము యేది చేసికోగలమో అది చేయమని చెప్పాను. ఉదా॥ గాయత్రీ చేయమన్నాను. లలిత చెయ్యమన్నాను.

www. missionrk.com

## సాధకుని అవరోధాలు బద్ధకము - ధనము లేకుండుట

గురుపరంపర ఆశ్రమాల గురించి పనిచేసేవారికి మామూలుగా వచ్చే రెండు అవరోధాల గురించి మనము చర్చించుకోవాలంటాడు జ్వాలాకూల్ మహర్షి. మీరు ఆ రెండు అవరోధాలు దాటగలిగితే మిగతావన్నీ మీరు సులభంగా దాటేయ్యగలుగుతారు.

1. The inertia of the average aspirant or spiritually minded man.

అందులో మొదటిది బద్ధకము, జడత్వము. మూడు గంటలు జపము చేయాలని కూర్చుంటాడు. కానీ 15 నిమిషాలు అవ్వగానే లేచి బయటికి వెళ్ళిపోతాడు. స్థిరత్వము వుండదు. ఏ ఆధ్యాత్మిక సంస్థలో అయినా, ఏ మతానికి సంబంధించిన దానిలో అయినా వ్యక్తిలో వచ్చే పెద్ద అవరోధము యేంటంటే బద్ధకము. ఎంతో చెయ్యాలనుకుంటాడుగానీ, స్వార్థముకొఱకు ప్రయత్నించినంత తీవ్రముగా పరమార్థముకొఱకు ప్రయత్నించడు.

2. The lack of money for the work of preparation.

తరువాత ధనము, వనరులు లేకుండుట. ఏ ఆధ్యాత్మిక సంస్థకైనా యిది ఒనగూరటము కష్టము. ఉదా॥ పుస్తకాలు ముద్రించాలంటే డబ్బు కావాలి. ఏది? అన్నింటికంటే ముఖ్యము డబ్బే కాదు, వనరులు కూడా ముఖ్యమే. పనిచేసేవాళ్ళూ కావాలి. చక్క పెట్టేవాళ్ళూ కావాలి. ఇవి రెండేగా సమస్యలు. వాటిని యెలా ఎదుర్కోవాలో జ్వాలాకూల్ మహర్షి తెల్పుతున్నారు.

### THE INERTIA OF THE ASPIRANT

బద్ధకమును యెలా పోగొట్టుకోవాలో చెపుతున్నాడు.

The average aspirant, man of good will, or disciple, is constantly aware of

www. missionrk.com

the challenge of the times and the opportunity which spiritual events may offer. He is doing so little that probably one hour out of twenty four hours would cover the time given to Master's work: he hides behind the alibi that his home obligations prevent his doing more. He does not realise that, given tact and loving understanding, his home environment can and must be the field in which he triumphs. He forgets that *there exists no circumstances in which the spirit of man can be defeated* or in which the aspirant cannot meditate, think, talk and prepare a way for the coming of the Christ. *Circumstances and environment offer no true obstacle to the spiritual life.*{prahalada}

ఆధ్యాత్మిక పరిస్థితులు యీనాడిస్తున్న సవాల్ మఱియు అవకాశాన్ని మంచి చెయ్యాలనే వుద్దేశ్యముగల వ్యక్తులు, సాధారణస్థాయీ ఔత్సాహికులు, శిష్యులు, నిరంతరము అవగాహనలో వుంచుకున్నారు. కానీ గురువుల కార్యక్రమానికి 24 గంటలలో ఒక గంట కాలము కేటాయించటము వీరికి కష్టమైపోతున్నది. కుటుంబబాధ్యతల వంకపెట్టి యెక్కువ పని చెయ్యలేకపోతున్నానంటూ తప్పించుకోజూస్తారు. ప్రతిఒక్కరు అర్థము చేసికోవల్సిందేమిటంటే లక్ష్యశుద్ధి, వివేకము, అవగాహన వుంటే తను గెలువవల్సిన క్షేత్రము, తన కుటుంబము, చుట్టూరా వున్న వాతావరణమే అని అర్థమౌతుంది. రాబోయే సమన్వయ అవతారము అవతరించుటకు తగిన ధ్యానము, ఆలోచనావిధానము, మాటలు, చేతలు యెటువంటి పరిస్థితులలోనైనా కలుగజేయవచ్చు. ఇవి ఆధ్యాత్మిక జీవితానికి యేమాత్రమూ అడ్డంకులు కాజాలవు. ఉదా॥ ప్రహ్లాదుడు.

2. The lack of money. తరువాతది డబ్బు లేకపోవటము. మన దగ్గఱికి డబ్బు అనేక రకాలుగా అంటే ఉద్యోగము ద్వారా, యితర వనరుల ద్వారా

www. missionrk.com

వస్తుంది. కానీ గురువుల కార్యక్రమాలకిమాత్రము డబ్బుండదు. ఏవిధమైన మానసికస్థితి తెచ్చుకుంటే గురువుల కార్యక్రమాలకి వనరులు సమకూరుతాయో జ్వాలాకూల్ మహర్షి చెపుతున్నారు.

*The first prerequisite is courage.*

ముందు ధైర్యము కావాలి. మీకు ముందు 'యీ పనికి నేను యింత డబ్బు ఖర్చుపెట్టదలచుకున్నాను' అని చెప్పగలిగే ధైర్యము లేదు. సిగిరెట్ త్రాగటానికి కానీ, సినిమాలు చూడటానికి కానీ...... ధైర్య ముంటుంది, కానీ యీ పని చేయటానికి ధైర్యము లేదు. పనికిఊని అలవాట్లకు మీరు డబ్బుని వుపయోగించుకుంటున్నారు కదా! అలాగే గురువుల ప్రణాళికకి నేను యింత డబ్బు యివ్వాలి అనే ధైర్యము తెచ్చుకోవాలి. సిగిరెట్ త్రాగేవాడు ధైర్యము తెచ్చుకోనవసరము లేదు. అవి మానేసి ఆ డబ్బుని దీనికివ్వండి. ఎందుకంటే మీకిది చాల ముఖ్యమనిపిస్తే దీని కివ్వండి. ఏదోవిధంగా యివ్వగలరు. సిగిరెట్ త్రాగటమే ముఖ్యమనుకుంటే అదే త్రాగండి. అందుకని మొదటిది ధైర్యంగా గురువుల ప్రణాళికకి డబ్బులివ్వగలగటము.

*3. The second prerequisite is for everyone to give as they can.*

మీరు యివ్వగలినంత యివ్వటము నేర్చుకోండి. ఇస్తానన్న సమయాన్ని దాటించేసి తరువాత యిస్తాననకుండా యెప్పుడు యివ్వగలరో అది అప్పుడు తక్షణమే యిచ్చేయండి. తరువాత నా చేతిలో లేదనకుండా మనస్ఫూర్తిగా యెంత యెక్కువైనా యివ్వండి.

*3. The third prerequisite is the service of the one humanity.*

మొత్తము మానవజాతికి వుపయోగపడే పనులకి మాత్రమే యీ ధనశక్తిని

www. missionrk.com

వుపయోగించాలి.

*4.The fourth prerequisite must be the careful presentation of the cause.*

ఇప్పుడున్న అనేక సంస్థలు అన్నీ మంచి పనులే చేస్తున్నాయి. అందులో మనకి అనుమానము లేదు. రోటరీ క్లబ్ వారూ, లైన్స్ క్లబ్ వారూ, అందఱూ మంచే చెపుతున్నారు. వాళ్ళు చెపుత్నుది సరైనదే. కానీ మానవజాతి మొత్తానికి ఆ పనులు యెలా వుపయోగపడుతున్నాయన్నది మనము ఆలోచించి చెప్పలేకపోతున్నాము. దాన్నే మనము యీ మాటల ద్వారా, పుస్తకాల ద్వారా నేర్చుకుంటున్నాము. సమన్వయ దృష్టి వుండాలి.

*5. The fifth prerequisite: a vital and sure belief in humanity as a whole.*

మీకేమి నమ్మకము వుండాలి? పరిస్థితులు యిప్పుడెలా వున్నా రాబోయే రోజులలో కచ్చితంగా మానవజాతి యీ మార్గము వైపే మళ్ళుతుంది. ఈనాడు నువ్వు చేస్తున్న పని ఱేపు అనేకమందికి మార్గదర్శన మౌతుంది అని మీరు నిరంతరము విశ్వసించాలి. అప్పుడు బద్ధకమును దాటగలరు, ఆర్థక యిబ్బందులను దాటగలరు.

మానవజాతికి స్థూల శరీర మున్నది. తమతమ పనులు చేసికోవటానికి స్థూల శరీరాన్ని వుపయోగించుకోవాలి కనుక గురువులు మానవజాతికి సమయాన్ని యిస్తున్నారు. మెల్లిమెల్లిగా యీ పరిణామక్రమాన్ని మీరు అర్థము చేసికోండి. ఇప్పటికే మూడు ఆశ్రమాలు బాహ్య జగత్తులోకి వచ్చేశాయి. అగస్త్యుడు, మౌర్య మొదలైన గురువులు అప్పుడే తమ ఆశ్రమాలలో శిష్యులని చేర్చుకోవటం మొదలెట్టారు. ఇప్పుడు మానవ

www. missionrk.com

జాతిలో వున్న రాజకీయ నాయకులని, ఇంకాకొంతమంది శాస్త్రవేత్తలని, ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వారిని అందునా ధర్మము గురించి చెప్పే వారిని గురువులు అప్పుడే తమ ఆశ్రమంలో చేర్చేసుకున్నారు. అందుకని మీరు చాల సులభంగా వాటిని గుర్తించవచ్చు. గురువుల ఆశ్రమంలో చేరిన రాజకీయ నాయకులు యెవరెవరు యే భాషలో మాట్లాడుతున్నారో, ఎవరైతే దానికనుగుణ్యంగా చేయటానికి ప్రయత్నిస్తున్నారో వాళ్ళకి తెలియదు వాళ్ళు ఫలానా గురువు ఆశ్రమంలోని కార్యక్రమాలలో చేరామని. కానీ మీకు మాత్రము అర్థమౌతుంది. అలాగే శాస్త్రవేత్తలలో డేవిడ్ బూమ్ మొదలైన వారు ఐదవకిరణము యొక్క ఆశ్రమంలో చేరారు. గురువుల యొక్క అనేక ఆశ్రమాలున్నాయి. వాళ్ళ ముద్ర యేంటంటే సర్వమత సమ్మతాయ నమః . ముఖ్యంగా సాయిపరివార్, మోహర్‌బాబాపరివార్ వాళ్ళకిది చాలా ముఖ్యము. అందుకని యీ మూడు ఆశ్రమాలూ యిప్పటికే పనిని ప్రారంభించాయి. దాన్ని గమనించుకోండి. గురువులు మిగతా ఆశ్రమాలనుండి శిష్యులని పంపిస్తున్నారు. కానీ శిష్యులకి భౌతిక శరీరంలోకి వచ్చాక వాళ్ళు యీ వుద్దేశ్యంతోనే ప్రపంచంలోకి వచ్చారని తెలియటము లేదు. శ్రీరామశర్మ ఆచార్యతో సహా. ఆయనకి కూడా పుట్టిన దగ్గఱ్నుండి యేమి తెలీదు. తరువాత ఆయన గురువొచ్చి ఆయన్ను తట్టి నాయనా! నువ్వు యీ పని చెయ్యాలి అంటే అప్పుడు చెయ్యటము మొదలెట్టాడు. అంతవఱకు ఆయనా అందఱిలానే నవ్వుతూ, ఆడుతూ పాడుతూ జీవితాన్ని గడిపేశాడు. 'నా 16 సంవత్సరాలు అలా గడిచాయని' ఆయనే చెప్పుకున్నారు తన ఆత్మకథలో. చాలామంది అంతే. అందుచేత మీలో యెంతమంది ఆ స్థితిలో వున్నారో తెలీదు. మీరు ఆ గాడిలో పడితే యేమో మఱి యెంతమంది ఆ స్థితికి వెడతారో! అందుకే జ్వాలాకూల్ మహర్షి యిలా వ్రాశారు. మీరు యీ మాటలని వింటున్నారు. వినే అదృష్టము వున్నది అంటేనే గురువులు మిమ్మల్ని తట్టి పిలుస్తున్నారు అని.

www. missionrk.com

వారే కలలోకి వచ్చి మిమ్మల్ని భూతంలా భయపెట్టక్కర్లేదు. జ్వాలాకూల్ రూపంలో, ఆయన ప్రత్యక్షంగా తెలియని మనము ఆయన పుస్తకాలు చదువుకుంటున్నామంటేనే పెద్ద అదృష్టము కదా! ఎంతమందికి తెలుసు ఆయన పుస్తకాల గురించి? నా జీవితంలో జరిగిన అద్భుతము యేమిటంటే నేను యే గురువుని పట్టుకున్నా ఆయన వ్రాసిన పుస్తకాలు నాకు కచ్చితంగా లభించాయి. పైగా నాకు తెలియని పుస్తకాలు వస్తాయి. మీరుకూడా ఆ పని చెయ్యటము మొదలెడితే కచ్చితంగా దానికి కావల్సిన వనరులు లభిస్తాయి. వనరులు రాలేదంటే మీరు దానిని మొదలెట్టలేదని. కాబట్టి అడుగు ముందుకు వెయ్యండి.

అందుకని మీరు కూపస్థమండూకంలాంటి జీవింతంలో వున్నాకూడా యింత అద్భుతమైన విషయాలు వింటున్నారు అంటేనే కచ్చితంగా ప్రకృతి మీకా అవకాశము యిచ్చిందని అర్థము.

అంతరిక్షం నుండి ఒక శబ్దము మీకు వినిపిస్తోంది. నిలదీస్తోంది. సమయము ఆసన్నమైనది అని. అది శంబళనుండి వస్తున్న శబ్దము. సంకల్పము. కృష్ణుడు కూడా అదే మాట చెపుతాడు.

కాలోస్మి లోకక్షయ కృత్ప్రవృద్ధో

లోకాన్సమాహర్తుమిహ ప్రవృత్తః ।

ఋతే పిత్వా న భవిష్యన్తి సర్వే యేవస్థితాః ప్రత్యనీకేషు యోధాః ॥ (గీత 11 )

అర్థము ః– నేను జన నాశనము చేయుటకై ప్రబలిన కాలుడనై యున్నాను. ఈ యుద్ధభూమియందు చేరియున్న జనులను సంహరించుటకొఅకు ప్రవర్తుడనై యున్నాను. ఎదుటి సైన్యములందు యే యోధులున్నారో వారు నీచే విడువబడినను జీవింపజాలరు. అనగా కాలముచే నశింపబడెదరు.

శాంబళనుండి, ఇచ్ఛాశక్తి కేంద్రము నుండి సమయమాసన్నమైనది అనే

www. missionrk.com

పిలుపు వచ్చేసరికల్లా గురుపరంపరలో వున్న వ్యక్తులనుండీ యేమని పిలుపు తిరిగి వెళ్ళింది? అల్లామాలిక్ – కరిష్యే వచనం తవ –

మీ సంకల్పము యేముందో దాన్ని మేము పూర్తి చేస్తాము అని. గురువుల యొక్క పరంపర నిర్ణయించుకుందలా. ఆ పిలుపుకి ప్రతిస్పందన యిచ్చి అనేకమంది గురువులు తమ క్రియాకలాపాలు మొదలెట్టారు.

దానికే ఒకరు ధ్యానము చేసుకోమని చెపుతారు. ఇంకోరు పతంజలి యోగ సూత్రాలు చదవమంటారు........ కనుక మేము యేమి చెయ్యాలి? అని అడుగుతారు. అందుకని గందరగోళ పరిస్థితిలో వున్న మానవజాతికి గురువుల దగ్గఱ్నుండి, శంబళనుండి వచ్చిన పిలుపుకి ప్రతిస్పందన యేంటంటే కరిష్యేవచనంతవ– అనండి అని చెపుతోంది.

కాబట్టి శంబలశక్తి, గురుపరంపరశక్తి, మానవజాతిశక్తి అని మూడు రకాలున్నాయి. ఈ మూడింటిని కలిపి మనము దత్తాత్రేయుడంటాము. రాబోయే మహానుభావుడికి కావల్సిన సేవా సమూహవము తయారు చెయ్యటానికి దత్తతత్త్వము నిద్రలేచింది. తన పని తాను చేసుకుంటూ ముందుకు సాగుతున్నది. ఐదు సాయి అవతారాలు వచ్చేశాయి. ఐదు అనేది మకరరాశి సంఖ్య. మానవజాతి చాలా ముందుకెళ్ళిపోయింది. మకరరాశి కూడా ముందుకెళ్ళింది అని జ్యోతిషశాస్త్ర పరిజ్ఞాన మున్న వాళ్ళకి అర్థమౌతుంది. కానీ యిదంతా జరగాలంటే రెండు రకాలైన అడ్డంకులున్నాయి.

1. ఆధ్యాత్మికత గురించి ఆసక్తి వున్నది, మంచి చెయ్యాలని వున్నది మనుష్యులలో. కానీ వాళ్ళెందులో వున్నారు? ఘోరమైన జడత్వంలో వున్నారు. ఘోరమైన అలసత్వంలో వున్నారు. ఇప్పుడు కాదులే తర్వాత చేద్దామనుకుంటారు.

www. missionrk.com

2. ఈ పనులు చెయ్యాలంటే దానికి కావల్సిన ధనశక్తి లేదు. పెద్ద ప్రణాళిక వేసుకుని లక్షా ఇరవై ఐదు వేలమందితో యజ్ఞము చెయ్యాలని మన కోరిక. కానీ ఆ కోరికను తీర్చుకునే ధనశక్తి, వనరులు మన దగ్గఱ లేవు.

కానీ యీ రెంటిని అధిగమించేదెలా అని చెపుతున్నాడు జ్వాలాకూల్ మహర్షి. ఎట్టి పరిస్థితులలోను యేదో ఒక సాకు చెప్పి గురువుల పని ఎగ్గొట్టడము మానెయ్యి అని అంటున్నాడు. సాధారణంగా యీ జడత్వము, అలసత్వము వున్న వ్యక్తి నా కుటుంబ పరిస్థితులవల్ల గురువుల పని చేయలేకపోతున్నాను అని అంటాడు.

దీనికి జ్వాలాకూల్ యేమి చెపుతాడంటే– ఎటువంటి పరిస్థితులు కానీ, ఎటువంటి వాతారవణము కానీ ఆధ్యాత్మిక కార్యక్రమాలు చెయ్యటానికి అడ్డంకులు కావు. కేవలవము నీ యొక్క మానసిక బలహీనతే దానికి అడ్డంకి. ప్రహ్లాదుడికి మూడు లోకాలను జయించిన తండ్రి అడ్డు తగిలినా అతణ్ణి యేమి చెయ్యలేకపోయాడు. ఇక  మీ కుటుంబ పరిస్థితులు మిమ్మల్నేమి చేస్తాయి? అందుచేత ఆ దృఢత్వవము తెచ్చుకోండి. దాన్నే సాయిపరివార్ యేమని చెపుతుంది? నిష్ఠ, విశ్వాసము. బాహ్య పరిస్థితులు యెట్టి పరిస్థితుల్లోను నన్ను యీ పని చెయ్యటానికి ఆపలేవు అని గమనించుకోండి.

తరువాత సమస్య యేమిటంటే ధనము. ఈ ధనము యీనాడు ప్రపంచంలోకి నాలుగు రూపాలలో వెడుతోంది. 1. కుటుంబాన్ని పోషించడానికి వుద్యోగమో లేక వ్యాపారమో లేక యేదో ఒకటి చేసి కుటుంబాన్ని పోషించుకుంటున్నారు.

2. పారిశ్రామిక వేత్తలు. వాళ్ళు ధనాన్ని చాల పోగుచేసుకుంటున్నారు.

www. missionrk.com

3. సంస్థలలో చాల డబ్బులున్నాయి. ఉదా॥ సాయిసంస్థానవము, కంచి పీఠము.....

4. బడులు, వైద్యశాలలు, అనేక రకాలైన కార్యాలయాలు.....మొదలైనవి కూడా డబ్బుని వుపయోగించుకుంటున్నాయి.

మనం యిన్ని రకాలైన ధనాల గురించి మాట్లాడుతున్నాము కానీ ధనము యొక్క అసలైన కేంద్రవవము ఒకటుంది, కానీ దానిని మనవవము వుపయోగించుకోవటము లేదని జ్వాలాకూల్ చెపుతున్నాడు. ఏమిటా శక్తి అంటే – మనిషి యొక్క శరీరమే. మధ్యతరగతి మనిషి ముఖ్యంగా. వాడు ఒక ముఖ్యమంత్రి కాదు, ప్రధానమంత్రి కాదు....... వాడొక సాధారణమైన నాగరికుడు, అంతే. అతను తన యొక్క అంశదానమును యివ్వగలిగితే ప్రపంచాన్ని మార్చేయవచ్చు. ధనాన్ని సమకూర్చుకోవటానికి మీరు గందరగోళము పడనవసరము లేదు. ఎందుకూ పనికిఱానివాళ్ళు కానీ, గొప్పవాళ్ళు కాని, యీ ఆర్తి వున్నవాళ్ళు రోజుకి యింతని దాచిపెడితే యెంతవుతుంది అది? కోట్ల రూపాయిలవుతుంది. కానీ రోజుకొక రూపాయి ప్రక్కన పెట్టాలనే సంకల్పము వుండాలిగా! ఇలా చేస్తే అప్పుడు యెవ్వరినీ యేమీ అడగనవసరము లేదు. మనమే ప్రపంచాన్ని పోషించవచ్చు అన్నది మీరు నేర్చుకోండి అని జ్వాలాకూల్ మహర్షి చెపుతున్నాడిక్కడ.

కాబట్టి సాధకుడు ఋషిపరంపర బాహ్య అభివ్యక్తీకరణకి చెయ్యవల్సిన పనులు, చెయ్యవల్సిన సాధనలు, వచ్చే అవరోధాల గురించి జ్వాలాకూల్ మహర్షి పూర్తి అవగాహనని యీ పుస్తకముద్వారా అందించారు కనుక సాధకులు, నూతన ప్రపంచము రావాలని కోరుకునే శిష్యులు, ఔత్సాహికులు యీ పుస్తకాన్ని బాగా మధించి గురువుల కార్యక్రమాలలో మీ సమయం, అంశ, ప్రతిభా దానాలని నాటుకుంటారని

www. missionrk.com

ఆశిస్తూ.................స్వస్తి.

www. missionrk.com

www. missionrk.com

www. missionrk.com

www. missionrk.com

www. missionrk.com

www. missionrk.com

www. missionrk.com

www. missionrk.com

www. missionrk.com

www. missionrk.com

www. missionrk.com

www. missionrk.com

www. missionrk.com